ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
4-7-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 153 పేజీలు: 16 వెల: 6.50

**కొవిడ్ టీకాపై ఆందోళన వద్దు: ఎయిమ్స్** 5లో

**హమాస్‌ను పూర్తిగా తుడిచిపెట్టేస్తాం: నెతన్యాహు**

# 'బనకచర్ల'తో నష్టం లేదు..

## ఆంధ్ర, తెలంగాణ 200 టిఎంసిల నీరు వాడుకోవచ్చు

### తెలంగాణ ప్రాజెక్టులకు ఎప్పుడూ అడ్డు చెప్పలేదు

### కమీషన్లు కొట్టినవాళ్లు రైతుల గురించి మాట్లాడడమా?

### పేదరిక నిర్మూలనకే పి-4: సిఎం చంద్రబాబు



గురువారం కుప్పంలో మీడియాతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**కుప్పం, జులై 3 ప్రభాతవార్త :** రెండువేల టిఎంసిల నీళ్లు సముద్రం పాలవుతున్నపుడు కేవలం రెండువందల టిఎంసిల నీటిని వాడుకునేందుకు గాను బనకచర్ల ప్రాజెక్టుతో ఎవరికీ ఎలాంటి నష్టం లేదని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గురువారం కుప్పం నియోజకవర్గం శివపురంలోని తన స్వగృహంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బనకచర్లపై ఎవరెవరో ఏదేదో మాట్లాడుతున్నారన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మిస్తే ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలు 200టిఎంసిల వంతున నీటిని వాడుకోవచ్చన్నారు. సమైకా ్యంధ్రలో తన హయాంలోనే దేవాదుల లిఫ్ట్ఇరిగేషన్ ప్రాజెక్టు పెట్టామన్నారు. పుష్కర, తాడిపూడి ప్రాజెక్టులు తెచ్చామన్నారు. వైఎస్ సిఎంగా ఉన్నపుడు ఎల్లంపల్లి ప్రాజెక్టు అన్నారని అయితే రాలేదన్నారు. తాను ఏనాడూ తెలంగాణా ప్రాజెక్టులకు అడ్డు చెప్పలేదని చెప్పేది కూడా లేదని సిఎం పేర్కొన్నారు.

**మామిడి రైతులగురించి కేంద్రంతో మాట్లాడా :** కమీషన్లు కొట్టేసిన వారు నేడు రైతుల గురించి మాట్లాడుతున్నారని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఈసారి మామిడి దిగుబడి అధికంగా వచ్చిందని అలాగే అంతర్జాతీయ మార్కెట్లో ధరలు లేవన్నారు. మామిడి రైతులకు రాయితీ కింద 250కోట్లు ఇస్తున్నామన్నారు. మామిడి రైతుల విషయంగా కేంద్ర ప్రభుత్వంతో సైతం చర్చించామన్నారు. మామిడి రైతులకు రాయితీతో కవర్లు సైతం అందించామన్నారు. ఏమీచేయక శవరాజకీయాలు చేసేవారు చిత్తూరు జిల్లా రైతులకు ఒక్క రూపాయి ఇచ్చారా? అని ప్రశ్నించారు. 3950 కోట్లతో రైతులసౌకర్యార్థం హంద్రీ-నీవా ప్రాజెక్టుకు చర్యలు చేపట్టామన్నారు. రైతులకు బిందు సేద్యానికి 90శాతం రాయితీ ఇస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 14వేలు, కేంద్రం 6వేలు ఇస్తోందన్నారు. తమది బాధ్యత గల ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో అనేక ఇబ్బందులను అధిగమిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం ఇచ్చామన్నారు. 64లక్షల మందికి ప్రతినెలా 1వతేదినే 34వేల కోట్లరూపాయలు పెన్షన్లరూపంలో అందిస్తున్నట్లు పేర్కొన్నారు. 5 ఏళ్లలో 250రూపాయల పెన్షన్ పెంచడం గొప్పా? అని ప్రశ్నించారు. నాడు వాలంటీర్లు లేకుంటే పింఛన్లు ఇవ్వలేం అన్నారు. నేడు సవ్యంగా పంపిణీ జరుగుతోందన్నారు. పెన్షన్లలో అనర్హుల్నితీసేస్తే గొడవ చేస్తున్నారన్నారు.

**రాష్ట్ర ఆదాయం.. వనరుల్ని కొల్లగొట్టారు**

ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో రాష్ట్ర ఆదాయం, వనరుల్ని కొల్లగొట్టారని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న భూముల రికార్డులు తారుమారు చేశారన్నారు. నేడు >>2



## ప్రధాని మోడీకి 'ఘనా' మేటి పురస్కారం

### అత్యున్నత జాతీయ అవార్డు అందించిన అధ్యక్షుడు మహామా

**అక్రా,(ఘనా),జులై3 :** భారత ప్రధాని నరేంద్ర మోడీ తన విదేశీ పర్యటనలో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ఆయన విశిష్ఠ రాజనీతిజ్ఞతకు, ప్రపంచవ్యాప్తంగా ప్రభావవంతమైన నాయకత్వానికి గుర్తింపుగా పశ్చిమ ఆఫ్రికా దేశమైన ఘనా తమ దేశ అత్యున్నత జాతీయ పురస్కారం 'ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా'తో సత్కరించింది. ఘనా రాజధాని అక్రాలో జరిగిన కార్యక్రమంలో ఆ దేశ అధ్యక్షుడు జాన్ ద్రమాని మహామ స్వయంగా ఈ అవార్డును ప్రధాని మోడీకి అందజేశారు. ఈ గౌరవం పట్ల ప్రధాని మోడీహర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారాన్ని తాను 140 కోట్ల మంది భారతీయుల తరఫున స్వీకరిస్తున్నానని తెలిపారు. భారత యువత ఆకాంక్షలకు, దేశ సాంస్కృతిక వైవిధ్యానికి, అలాగే భారత్ ఘనా మధ్య ఉన్న చారిత్రక బంధానికి ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ ప్రత్యేక గౌరవం అందించినందుకు ఘనా ప్రభుత్వానికి, ప్రజలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. ఘనా అత్యున్నత పురస్కారం అందుకోవడం గౌరవంగా ఉంది. ఇది భారత్‌ఘనా మధ్య ఉన్న బలమైన, చిరకాల సంబంధాలకు నిదర్శనమని ప్రధాని మోడీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ప్రధాని మోడీకి ఈ పురస్కారం లభించడంపై భారత విదేశాంగ శాఖ కూడా స్పందించింది. గ్లోబల్ సౌత్ దేశాల వాణిని బలోపేతం చేయడానికి మోడీ చేస్తున్న >>2

**మాదేశంలో 2500 రాజకీయ పార్టీలున్నాయి.. ఘనా పార్లమెంటులో ప్రధాని మోడీ** 2లో

## కోటిపల్లి రైల్వే లైన్ భూ సేకరణపై స్టే తొలగింపు

**విజయవాడ, జులై3, ప్రభాతవార్తప్రతినిధి:** కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్ భూసేకరణపై దాఖలైన పిటిషన్లపై అమలులో ఉన్న స్టే ఉత్తర్వులను హైకోర్టుఎత్తివేసింది. రీ అలైన్‌మెంట్‌కు సంబంధించి సర్వే చేసేందుకు అధికారులకు వెసులుబాటు కల్పించింది. సాధ్యమైనంత త్వరగా సర్వే పూర్తిచేసి ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లాలని రైల్వే అధికారులను ఆదేశించింది. రైల్వేలైన్ రీఅలైన్‌మెంట్ ద్వారా ఎవరైనా రాజకీయ నాయకులు, బడా వ్యక్తులు లబ్ధిపొందుతున్నారా? అనే విషయాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు సూచించింది. విచారణను వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది.రాజకీయ నాయకులు, పెట్టుబడుదారుల లబ్ధి కోసం కోనసీమజిల్లా, అమలాపురం సమీపంలోని భట్నవిల్లి గుడిమెల్లంక మధ్య కోటిపల్లి నరసాపురం రైల్వేలైన్ అలైన్‌మెంట్ మారుస్తున్నారని, ముందుగా నిర్ణయించిన అలైన్‌మెంట్ ప్రకారం ట్రాక్ నిర్మాణం చేపట్టేలాఆదేశాలు ఇవ్వాలని >>2



తీవ్రవాదుల నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలను చూపుతున్న కర్నూల్ డిఐజి కోయ ప్రవీణ్, అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

## ఇద్దరు టెర్రిస్టుల ఇళ్లలో భారీగా పేలుడు పదార్థాలు

### రాయచోటిలో స్వాధీనం చేసుకున్న పోలీసులు

### దేశవ్యాప్తంగా జరిగిన పేలుళ్లలో 5 కేసులు

### ఆ ఇద్దరికి 'అల్ ఉమా' ఉగ్ర సంస్థతోనూ సంబంధాలు

### కర్నూలు డిఐజి కోయి ప్రవీణ్ వెల్లడి

**రాజంపేట, జులై 3 ప్రభాతవార్త :** తమిళనాడు యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ మూడు రోజుల క్రితం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో అరెస్టు చేసిన ఇద్దరు తీవ్రవాదుల ఇళ్లలో భారీ ఎత్తున ప్రాణ నష్టం చేకూర్చే విస్ఫోటక పేలుడు పదార్థాలు, టిన్‌బాంబులు, సూట్ కేస్ బాంబులతోపాటు అత్యంత భారీ పేలుళ్లకు అమర్చే అధ్యాధునిక ఐఇడి పరికరాలు ఉన్నట్లు కర్నూలు డిఐజి కోయ ప్రవీణ్ వెల్లడించారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉగ్రవాదుల ఇళ్లలో స్వాధీనం చేసుకున్న >>2

## నిర్దిష్ట ప్రణాళికతో నీటి ప్రాజెక్టులు పూర్తి

- పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను గాడిన పెడుతున్నాం
- గత ప్రభుత్వం ఉత్తరాంధ్రకు తీరని ద్రోహం చేసింది: మంత్రి నిమ్మల రామానాయుడు



గురువారం ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,జులై3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటి నిర్దిష్ట కార్యచరణ ప్రణాళికను అనుసరించి పూర్తి చేస్తామని ఎపి జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఉత్తరాంధ్ర ప్రజలకు సాగు, మంచినీరందించే పెండింగ్ ప్రాజెక్టులను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గురువారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్టుల సిఇలు, ఎస్ఇలు ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. గత ఐదేళ్లఉత్తరాంధ్ర ప్రాజెక్టులను వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని మంత్రి నిమ్మల ఆరోపించారు. వంశధార నాగావళి, నాగావళి, చంపావతి అనుసంధానం బ్యాలెన్స్ పనులపై సమీక్షించారు.

హీరమండలం లిఫ్ట్, మద్దువలస స్టేజ్2, జంఝ్యావతి రిజర్వాయర్ పనుల వేగవంతంపై చర్చించారు. జైకా నిధులతో నత్తనడకన సాగుతూ నిలిచిపోయిన ఆంధ్ర రిజర్వాయర్, రైవాడ, పెద్దంకలం, పెద్దగడ్డ, వట్టిగెడ్డ పూర్తిచేయడానికి ఉన్న అవాంతరాలపై సమీక్షలో చర్చించారు. 90శాతం పనులు పూర్తైన వంశధార స్టేజ్2, ఫేజ్2 మరియు తోటపల్లి బ్యారేజ్ పనులను గత ప్రభుత్వం గాలికొదిలేయడం దుర్మార్గమన్నారు. వైకాపా గడిచిన ఐదేళ్లలో ఉత్తరాంధ్రకు చేసిన ద్రోహం అంతా ఇంతా కాదన్నారు. వంశధార నాగావళి మరియు నాగావళిచంపావతి అనుసంధానం బ్యాలెన్స్ పనులపై మంత్రి సమీక్షించారు. ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హీరమండలం లిఫ్ట్, మద్దువలస స్టేజ్ 2, జంఝావతి రిజర్వాయర్ పనులు >>2

## చెవిరెడ్డి మోహిత్‌కు హైకోర్టులో చుక్కెదురు

### అరెస్టునుంచి రక్షణ కల్పించేందుకు నిరాకరణ

**విజయవాడ, జులై3, ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నిందితుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు న్యాయస్థానం నిరాకరించింది. తీవ్రమైన ఆరోపణలున్న ఇలాంటి కేసులో అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వలేమని తేల్చి చెప్పింది. పోలీసులు అరెస్ట్ చేస్తారనే ఆందోళన ఉంటే హైకోర్టులో ముందస్తు బెయిలు పిటీషన్ దాఖలు చేసుకోవాలని సూచించింది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని, నిందితుల జాబితా నుంచి తన పేరును >>2



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీ అయిన వైఎస్సార్సీ నేతలు

## బ్యాలట్‌తో ఎన్నికలు జరపండి

### కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరిన వైసిపి నేతలు

### చివరి గంటలో పోలింగ్ శాతంపై చర్చ

### బీహార్ తరహాలో ఎపిలో స్పెషల్ ఇంటెన్సివ్‌పై రివిజన్‌కు ఓకే

**విజయవాడ జులై 3 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ నేతల బృందం ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసింది. ఈ సందర్భంగా గతంలో ఇవిఎంల పనితీరుపై ఎన్నికల కమిషన్‌కు వైఎస్సార్సీ బృందం ఫిర్యాదు చేసింది. దీంతో ఈ అంశాలపై వివరణ ఇచ్చేందుకు వైఎస్సార్సీ ఇసి ఆహ్వానించింది. దీంతో, ఇసి దృష్టికి పలు కీలక అంశాలను తీసుకెళ్లినట్టు తెలిపారు. వైఎస్సార్సీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి వైఎస్సార్సీ లోక్‌సభ పక్ష నేత మిథున్ రెడ్డి మాజీ ఎంపీబెల్లాన్న చంద్రశేఖర్ , పార్టీ నేత లోకేశ్ రెడ్డిల బృందం గురువారం ఉదయం ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీ అయ్యింది. ఈ సందర్భంగా గత ఎన్నికల్లో చివరి గంటల్లో అకస్మాత్తుగా పోలింగ్ శాతంగ పెరగడం, అసాధారణంగా ఓటర్లు పెరగడం తదితర అంశాలను ఈసీ దృష్టికి నేతల బృందం తీసుకెళ్లింది.

ఇవిఎంల పనితీరుపై ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఫిర్యాదులపై వివరణ ఇచ్చేందుకు వైఎస్సార్సీ బృందాన్ని ఇసి ఆహ్వానించింది. దీంతో ఇసితో పార్టీ నేతలు చర్చించారు. ఈ సమావేశం అనంతరం ఎంపీ మిథున్‌రెడ్డి, మాజీ ఎంపి బెల్లాన్న చంద్రశేఖర్‌లతో కలిసి వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ఈవీఎంలకు సంబంధించిన టెక్నికల్ అంశాలు, కొన్ని పోలింగ్ బూత్‌ల్లో చోటుచేసుకున్న అసంబద్ధ విషయాలను ఎన్నికల సంఘంకు గతంలో ఫిర్యాదు చేశాం. వీటిపై మా సందేహాలకు వివరణ ఇచ్చేందుకు ఎన్నికల సంఘం సమావేశం ఏర్పాటు చేసి, ఆహ్వానించింది. ఈ మేరకు సమావేశంలో ఓటర్ లిస్టు పెరుగుదల, ఇవిఎం టెక్నికాలిటీస్, పోలింగ్ సరళి >>2

## టిటిడి నకిలీ నెయ్యి కేసు

## ముగ్గురు నిందితులకు బెయిలు మంజూరు

### దర్యాప్తునకు సహకరించాలని ఆదేశించిన హైకోర్టు

**విజయవాడ,జులై3,ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి నకిలీ నెయ్యి సరఫరా చేసిన వ్యవహారంలో బోలేబాబా డెయిరీ డైరెక్టర్లు పోమిల్ జైన్ (ఏ3), విపిన్ జైన్ (ఏ4), వైష్ణవి డెయిరీ సిఇఒ అపూర్వ వినయ్ కాంత్ చావడా (ఏ5)లకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దర్యాప్తుకు సహకరించాలని, దర్యాప్తు అధికారి కోరినప్పుడు విచారణకు హాజరుకావాలని పిటిషనర్లకు న్యాయస్థానం స్పష్టం చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానానికి (టిటిడి)నకిలీ నెయ్యి సరఫరా చేసిన వ్యవహారంలో ఈ ముగ్గురుకూడా జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ క్రమంలో బెయిల్ మంజూరు చేయాల్సిందిగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయగా.. ఇటీవల వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వ్ చేసిన న్యాయమూర్తి. ఈరోజు పిటిషనర్లకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తిరుమల శ్రీవారి లడ్డు తయారీకి ఉపయోగించే కల్తీ నెయ్యి కేసులో నిందితులకు బెయిల్ ఇచ్చిన తరువాత న్యాయమూర్తి జస్టిస్ కె శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టిటిడికి నకిలీ నెయ్యి సరఫరా చేసిన వ్యవహారంలో బోలేబాబా డెయిరీ డైరెక్టర్లు పోమిల్ జైన్ (ఏ3), విపిన్ జైన్ (ఏ4), వైష్ణవి డెయిరీ సీఈవో అపూర్వ వినయ్ కాంత్ చావడా (ఏ5) లకు హైకోర్టు బెయిల్ >>2



## విద్యార్థులకు రవాణా ఖర్చులు

### మూడునెలలకోసారి జమ

**విజయవాడ,జులై 3,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇళ్ళకు దూరంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రవాణా చార్జీలు చెల్లించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. విద్యాహక్కు చట్టం ప్రకారం 1-8 తరగతుల విద్యార్థులకు పాఠశాల తప్పనిసరిగా నిర్ణీత దూరంలో ఉండాలి. బడి దూరంగా ఉంటే పిల్లలు వెళ్ళి, వచ్చేందుకు రవాణా ఛార్జీలు చెల్లించాలి. ఈ రవాణా ఛార్జీల్లో కేంద్రం 60% ఇస్తే రాష్ట్రప్రభుత్వం 40% భరించాలి. 2025-26 విద్యాసంవత్సరానికి ఇప్పటికే కేంద్రం ఏడాది మూడు నెలలకోసారి రవాణా ఛార్జీలను తల్లిదండ్రులబ్యాంకు ఖాతాల్లో జమచేయాలని భావిస్తున్నట్లు సమగ్ర శిక్షాభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు >>2



## తొక్కిసలాట ఘటనపై తుది నివేదిక సిద్ధం!

### జస్టిస్ సత్యనారాయణ మూర్తి రెండు రోజులుగా తిరుపతిలో బిజీబిజీ

**తిరుపతి, జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** సరిగ్గా ఏడునెలల క్రిందట తిరుపతిలో జరిగిన తిరుమల భక్తుల తొక్కిసలాట ఘటనకేసులో బాధ్యులపై చర్యలకు నియామకమైన జస్టిస్ సత్యనారాయణమూర్తి కమిటీ తుది నివేదికలు సమర్పించేందుకు సిద్ధమవుతోంది. గత రెండురోజులుగా జస్టిస్ సత్యనారాయణమూర్తి తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లోని ప్రత్యేక ఛాంబర్‌లో బిజీగా సమగ్రసమాచారం సిద్ధం చేస్తున్నారు.నివేదికలు ప్రభుత్వానికి అందితే చివరగా ఇంకెందరిపై వేటుపడతుందనేది మళ్ళీ భయంగొల్పిస్తోంది. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలు కల్పించే సమయంలో ఈ ఏడాది జనవరి8వతేదీ రాత్రి తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్న విషయం విదితమే. ఈ ఘటనలో ఎనిమిది మంది యాత్రికులు ప్రాణాలు >>2

04-07pg2exHMNWJQE.qxd:04-07pg2exHMNWJQE.qxd 1/1/02 8:10 AM Page 1






తీవ్రవాదుల నుంచి స్వాధీనం చేసుకున్న ఐఇడి పేలుడు పరికరాలు, మారణాయుధాలు

# పేలుడు పదార్థాలు

>> పేలుడు పదార్థాలు దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల మ్యాపులు ,పేలుడు పదార్థాలకు తయారీకి ఉపయోగించే పరికరాలు, పెట్రోల్ గ్యాస్ బాంబుల తయారీకి వాడే పేలుడు పదార్థాలు మీడియాకు ప్రదర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నమయ్య ఎస్పీ విద్యాసాగర్‌తో కలిసి డిఐజి మాట్లాడుతూ 2025 జూన్ 30న తమిళనాడు పోలీసులు పలు బాంబు పేలుళ్ల కేసుల్లో నిందితులైన ఇద్దరిని చెన్నై తీసుకెళ్లి అరెస్ట్ వారెంట్లను అమలు చేశామన్నారు. ఈ నిందితులు 1999 నుండి పరారీలో ఉండగా, వారు గత 20 సం.గా రాయచోటి పట్టణంలో తప్పుడు పేర్లతో అబూ బకర్ సిద్దిక్ - అమానుల్లా పేరుతో, మహమ్మద్ అలీ-మంసూర్ పేరుతో నివసిస్తున్నారన్నారు. ఈ ఇద్దరు ఉగ్రవాదులకు తమిళనాడుతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన పేలుళ్లకు సంబంధించి ఐదు కేసులు నమోదయి ఉన్నాయన్నారు. ఈ ఇద్దరు ఉగ్రవాదులు అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ అల్ ఉమాతో సంబంధాలు ఉన్నాయని తెలిపారు. వీరి ఇళ్లలో శోధాలు చేసినప్పుడు భారీ మొత్తంలో విస్ఫోటక పదార్థాలు లభించాయన్నారు., వీటిని ఉపయోగించి పేలుడు పరికరాలు ఇజిడి తయారు చేయవచ్చన్నారు. ఈ పదార్థాలు భారతదేశ పౌరుల ప్రాణాలకు తీవ్ర ప్రమాదాన్ని కలిగించే స్థాయిలో ఉన్నాయని అన్నారు. ఉగ్రవాదుల అరెస్ట్‌తో దేశ స్థాయిలో ప్రమాదం నివారించబడిందన్నారు అబూ బకర్ సిద్దిక్ అమానుల్లా మరియు మహమ్మద్ అలీ మంసూర్ అనే ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన ఈ సామగ్రిని పోలీస్ బృందం స్వాధీనం చేసుకున్నారు. వీరు "అల్ ఉమ్మా" అనే తీవ్రవాద సంస్థతో అనుబంధం కలిగినవారిగా గుర్తించామన్నారు.ఉగ్రవాదుల ఇళ్లలో ఫ్యూయల్ ఆయిల్‌తో కలిపిన అమ్మోనియం నైట్రేట్, ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ ఎక్స్‌ప్లోసివ్, టిఫిన్ నిండి ఉండే బాంబు - 20 కేజీల సూట్ కేసులో, మరొక సూట్ కేసులో ఐఇడి అయ్యి ఉండవచ్చన్నారు, టైమర్ల కోసం గడియార యంత్రాలు,పుల్ స్విచ్‌లు, ప్రెషర్ స్విచ్‌లు,స్పీడ్ కంట్రోలర్లు,గ్యాస్ ట్యూబ్ అరెస్టర్లు, పేలుళ్ల సమయంలో గాయాలకు ఉపయోగించే బాల్ బెరింగ్స్, నట్‌బోల్ట్‌లు, మానిటరింగ్ కోసం బైనాక్యులర్స్,వాకీటాకీలు, రేడియో పరికరాలు, అనేక మొబైల్ ఫోన్లు, అనేక చెక్ పుస్తకాలు, ఆర్థిక లావాదేవీల సమాచారం, డిజిటల్ స్టోరేజ్ పరికరాలు, ముస్లిం తీవ్రవాద సాహిత్యం, భారతదేశంలోని నగరాల మ్యాపులు,ట్రైనింగ్ సర్క్యూట్లు, మాన్యువల్స్, కోడింగ్ బుక్స్, ఉన్న మరియు ప్రయాణ పత్రాలు, హ్యాకింగ్ సాఫ్ట్‌వేర్‌లు లభ్యమైనట్లు తెలిపారు. ఉగ్రవాదుల ఇళ్లలో శోధించేసందర్భంగా, నిందితుల భార్యలు ఆయిన సైరా భాను (అబూ బకర్ సిద్దిక్ భార్య), షేక్ షమీం (మహమ్మద్ అలీ భార్యలు) పోలీసులపై ప్రతిఘటన చేయడమే కాకుండా మహిళా పోలీసులపై దాడికి యత్నించారన్నారు.. పోలీసుల నిరంతర క్రమంలో ఇంటిని శోధించి పై విస్ఫోటక సామగ్రిని స్వాధీనం చేసుకున్నారన్నారు.ఈ ఘటనపై రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. సైరా భాను షమీంలను శోధనను అడ్డుకునందుకు, మహిళా పోలీసులపై దాడికి ప్రయత్నించినందుకు అరెస్ట్ చేసి కడప సెంట్రల్ జైలుకు రిమాండ్‌కి పంపారు. వీరికి నిందితుల ఉగ్రవాదుల్లో ఎంత సంబంధముందో అనే దానిపై దర్యాప్తు కొనసాగుతుందన్నారు. నిందితులపై గతంలో సామూహికదాడులు, ఉగ్రవాద చట్టాల ప్రకారం కేసులు నమోదయ్యాయి. బాంబు అమరిక, పాంప్లెట్‌లతో కలిసి పోలీస్ కమిషనర్ కార్యాలయం వద్ద బాంబు ఉంచడం ఈ కేసులు జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగించే ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించినవిగా నమోదయ్యాయి. ఎగ్మోర్ ఘటన రోజు అనేక ఇతర బాంబులు వివిధ ప్రాంతాలలో (చెన్నై, త్రిచీ, కోయంబత్తూర్‌లో పేలుళ్లు జరిగాయన్నారు.1999లో కోచికోడ్ ఎక్స్‌ప్రెస్‌లో ఈ నిందితులు పేలుడు పదార్థాలను అక్రమంగా తరలించబోతుండగా, ఆ ట్రైన్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. అవి కాసరగోడ్ వద్ద స్వాధీనం చేసుకున్నారు. ఈ ఇద్దరు నిందితులు గత 20 సంవత్సరాలుగా రాయచోటి పట్టణంలో తప్పుడు గుర్తింపులతో నివసిస్తూ, స్థానికంగా వివాహాలు చేసుకుని చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఉన్నారు. అన్నమయ్య జిల్లా పోలీసుల చొరవతో ఒక పెద్ద ఉగ్ర కుట్రను భగ్నం చేయడంలో విజయం సాధించారని వివరించారు. ఈ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించదంలో రాజంపేట, మదనపల్లి, రాయచోటి సబ్ డివిజన్ పోలీసు అధికారులు. ఎస్పి సీఐ, సీఐ రాయచోటి అర్బన్ సీఐ రాయచోటి రూరల్ సీఐ సైబర్ సెల్ ఆర్ఐ సైబర్ సెల్ స్పెషల్ బ్రాంచ్ సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



గురువారం అక్రాలోని ఘనా పార్లమెంటులో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

# ప్రధాని మోడీకి 'ఘనా' మేటి పురస్కారం

>> నిరంతర కృషికి లభించిన గుర్తింపు ఇదని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. ఘనాతో మన స్నేహానికి, సహకారానికి ఇది నిదర్శనమని ఆయన 'ఎక్స్' లో పోస్ట్ చేశారు. ఈ పురస్కారం ఇరు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేస్తుందని, ద్వైపాక్షిక సంబంధాలను ముందుకు తీసుకెళ్లేందుకు తనపై కొత్త బాధ్యతను పెంచిందని ప్రధాని మోడీ పేర్కొన్నట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. ఐదు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని మోడీమొదటగా ఘనా చేరుకున్నారు. గత మూడు దశాబ్దాల కాలంలో ఒక భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోడీ, ఘనా అధ్యక్షుడు మహామ మధ్య విస్తృత స్థాయి చర్చలు జరిగాయి. అనంతరం ఇరు దేశాలు తమ సంబంధాలను 'సమగ్ర భాగస్వామ్య' స్థాయికి పెంచుకుంటున్నట్లు ప్రకటించాయి. తన చారిత్రక పర్యటన భారత్‌ఘనా సంబంధాలకు కొత్త ఊపునిస్తుందని ప్రధాని మోడీవిశ్వాసం వ్యక్తం చేశారు.

# మాదేశంలో 2500 రాజకీయ పార్టీలున్నాయి..

**ఆక్రా(ఘనా),జులై 3:** భారత్‌లో 2500కిపైగా రాజకీయ పార్టీలున్నాయని భారత్‌లోని మారాష్ట్రాలను వివిధ పార్టీలు పాలిస్తున్నాయని చెపుతూ 22 అధికారిక భాషలున్నాయని చెప్పారు. ఘనాదేశ పార్లమెంటులో సభ్యులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఇక దేశంలో విదేశీభాషలు వేలాదిగా ఉన్నాయని, భారత్‌కు వచ్చే పర్యాటకులను విశాలహృదయంతో స్వాగతించడానికి ఈ భిన్నత్వమే కారణమని ఆస్ఫూర్తివల్లనే భారతీయులు ఎక్కడికి వెళ్లినా అక్కడి ప్రజలతో సులభంగా మమేకం అవుతున్నారని చెప్పారు.రాజకీయపార్టీల సంఖ్యను చెప్పినవెంటనే ప్రధానిమోడీ వ్యాఖ్యలకు ఘనా పార్లమెంటు సభ్యులు మొత్తం విస్తుపోయారు. ప్రపంచంలోనే అతిపెద్దప్రజాస్వామ్య దేశప్రతినిధిగా 140 కోట్లమంది భారతీయుల శుభాకాంక్షలు మీకు నావెంట తెచ్చానని, ఘనా దేశ పురస్కారాన్ని అందుకోవడం గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. రెండుదేశాల సంబంధాలకు ఈ పురస్కారాన్ని అంకితం ఇస్తున్నట్లు తెలిపారు. మాకు ప్రజాస్వామ్యం ఒక వ్యవస్థ మాత్రమే కాదని, ప్రాథమిక విలువల్లో అదిభాగమని, రెండోప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పడిన ప్రపంచక్రమం వేగంగా మారుతోందని సాంకేతికతలో విప్లవం, గ్లోబల్‌సౌత్‌లో ఎదుగుదల ఈమార్పునకు దోహదంచేస్తున్నాయని, గ్లోబల్ సౌత్ గళం వినిపించకుండా ఈ అభివృద్ధి, పురోగతి సాధ్యంకాదన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా మార్చాలనిమా ప్రజలు సంకల్పంతో ఉన్నారని బలమైన భారత్, సుస్థిరమైన ప్రపంచానికి దోహదంచేస్తుందని ఆఫ్రికా అభివృద్ధి దిశగాచేసే ప్రయాణంలో మా సహాయాన్ని అందిస్తామన్నారు. మనదేశాల పురోగతికి పరస్పరం సహకరించుకుందామని ప్రధానిమోడీ పిలుపునిచ్చారు. జి20కి భారత్ సారథ్యం వహిస్తున్న తరుణంలోనే ఆగ్రూప్‌లో ఆఫ్రికా యూనియన్ శాశ్వత సభ్యత్వం పొందడం ఆనందకరమన్నారు. ఈ పర్యటనలోభాగంగా రెండుదేశాలమధ్య పరిశోధన అభివృద్ధి, ఔషధ ఉత్పత్తి సరఫరా తదితరరంగాలకు సంబంధించిన ఒప్పందాలు చేసుకున్నారు.

# నష్టం లేదు..

>> అత్యధికంగా తనకు భూసమస్యలపైనే వినతులు వస్తున్నాయన్నారు. ఏడాదిలోగా ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఒకప్పుడు ఎపిలో బ్రిటీష్ చట్టంకు లోబడి భూరికార్డులు బాగా ఉండేవన్నారు. తాను ఏనాడూ ఫేక్‌ఫెలోస్‌తో రాజకీయం చేయలేదన్నారు. ఇలాంటి వారు అబద్ధాల్ని నిజం చేయాలని చూస్తారన్నారు.నేడు ఫేక్‌ఫెలోస్ రాష్ట్రానికి పెనుసవాల్‌గా మారారన్నారు. ఇలాంటి వారి విషయంలో చట్టం తనపనితాను చేసుకుపోతుందన్నారు. కారుకింద పడ్డ సింగయ్యను ఆస్పత్రికి తరలించలేదన్నారు. పేదరికం లేని సమాజమే తన ధ్యేయం అని అందుకోసమే పి4 కార్యక్రమంను తీసుకొచ్చామన్నారు. 2029నాటికి జీరో పావర్టీ ఉండాలనే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. గతంలో జన్మభూమి కార్యక్రమం సైతం తీసుకొచ్చామని పేర్కొన్నారు. నేడు చిల్లిగవ్వ కూడా ఇవ్వనివారు పి4పై విమర్శలు చేస్తున్నారన్నారు. గతంలో తానుచేసిన ఆర్థికసాయంతో బాగా చదువుకున్న ఓ కుటుంబం తిమ్మరాజుపల్లిలో పేదలను ఆదుకునేందుకు ముందుకువచ్చిందనిగుర్తు చేశారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్ర మంను రాష్ట్రవ్యాప్తంగా చేపట్టామన్నారు.

# టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ వైద్య రంగంలో గేమ్ ఛేంజర్

## గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలో ఏర్పాటు

**కుప్పం, జులై 3 ప్రభాతవార్త :** వైద్య ఆరోగ్య రంగంలో టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ గేమ్ ఛేంజర్ అని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గురువారం కుప్పం ఏరియా ఆస్పత్రిలో బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటైన టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ (డిఐఎన్‌సి)ను సిఎం చంద్రబాబునాయుడు పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఆధునిక సా ంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వైద్య ఖర్చులు తగ్గించేలా చూడాలని సూచించారు. బడ్జెట్‌లో వైద్య, ఆరోగ్య రంగాలకు 19వేల కోట్ల వ్యయం అవుతోందన్నారు. టెకా ్నలజీ వాడకంతో దీన్ని గణనీయంగా తగ్గించవచ్చన్నారు. డేటా లేక్,డేటా కలెక్షన్ ద్వారా వ్యక్తులకు అందించాల్సి న చికిత్సకు అవసరమైన ఔషధాలు కూడా అందించవచ్చన్నారు. ప్రివెంటివ్ హెల్త్, రియల్ టైం మానిటరింగ్ లాంటి అంశాలు పరిశీలించాలన్నారు. గర్భిణుల ఆరోగ్యాన్ని నిరంతరం తనిఖీ చేసేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా ప్రతి మూడు నెలలకు రక్త పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. రెండో దశలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా డిఐఎన్‌సి సెంటర్‌ను అన్ని పిహెచ్‌సిలకు అనుసంధానిస్తామన్నారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. ఆయుష్మాన్ భారత్‌తో పాటు ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని సమన్వయం చేస్తామన్నారు.

**ప్రపంచానికే నమూనా డిఐఎన్‌సి కేంద్రం :**

కుప్పంలో అమలు చేస్తున్నడిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రపంచానికే నమూనాగా మారుతుందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా వైద్య రంగంలో అత్యుత్తమ సా ంకేతికతను సమన్వయం చేస్తామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని అనుసంధానిస్తామన్నారు. ఎఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కేంద్రాలను కూడా డిఐఎన్‌సి సెంటర్‌తో అనుసంధానం చేయాలని సిఎం ఆదేశించారు. వ్యక్తిగత వైద్య రికార్డుల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉండేలా సేవలు అందించనున్నట్లు చెప్పారు. వర్చువల్ విధానంలో సైతం రోగికి వైద్య నిపుణుల్ని అందుబాటులో తీసుకువచ్చి చికిత్స అందించే వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈసందర్భంగా సిఎం చంద్రబాబునాయుడు వర్చువల్ విధానంలో రోగులు, వైద్యులతో మాట్లాడారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ వైద్య సేవలు మెరుగుపరచుకునేందుకు సిఎం చంద్రబాబునాయుడు అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చారన్నారు. వైద్య సేవలను డిజిటల్ నెర్వ్ సెంటర్‌తో అనుసంధానించే ఈకార్యక్రమం భవిష్యత్తులో చరిత్ర సృష్టిస్తుందన్నారు. రోగుల పట్ల ఆత్మీయంగా వ్యవహరిస్తూ ప్రత్యేక సేవలు అందించేందుకు ఈ కార్యక్రమం అవకాశం ఇస్తుందన్నారు. కార్యక్రమాల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, సిఎం కార్యదర్శి ప్రద్యుమ్న, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ప్రత్యేక కార్యదర్శి కృష్ణబాబు, వైద్య, ఆరోగ్య శాఖ కమీషనర్ వీర పాండియన్, టాటా కన్సల్టెన్సీ ప్రతినిధులు, ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ పి.డి. వికాస్ మర్మత్, జాయింట్ కలెక్టర్ విద్యాధరి, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, డిఎంహెచ్‌ఒ సుధారాణి పాల్గొన్నారు.

# తుది నివేదిక సిద్ధం!

>> కోల్పోయిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఘోరతప్పిదాలకు ఇంకెందరు కారణమనేది తెలియాల్సి ఉంది. తొక్కిసలాటఘటనలో అప్పట్లో ఏకంగా తిరుపతిలోని బైరాగిపట్టెడ రామానాయుడు పాఠశాల కౌంటర్ల ప్రాంతంలో బందోబస్తు విధుల్లో ఉన్న తిరుపతి నగరక్రైమ్ డిఎస్పీ రమణకుమార్, టిటిడి ఎస్వీగోశాల డైరెక్టర్ హరనాథరెడ్డిని అదేరోజు సస్పెండ్ చేసిన విషయం విదితమే.ఐఎఎస్, ఐపిఎస్‌లను తక్షణం బదిలీ వేటుపడింది. ఆ తరువాత తిరుపతి నగర డిఎస్పీనికూడా ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ తొక్కిసలాటఘటనకు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీకి ముందు తగిన జాగ్రత్తలు, ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించలేకపోవడమే కారణమని పలువురు క్షతగాత్రులైన బాధితులు స్విమ్స్,రుయా ఆస్పత్రుల్లో చికిత్స పొందిన సమయంలోనే సిఎం చంద్రబాబుకు ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు టిటిడి ఆర్థికసాయం భారీ మొత్తంలో అందించింది. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణమూర్తిని విచారణ కమిషన్ ఛైర్మన్‌గా నియమించింది. ఆయన నేతృత్వంలోని కొందరు సిబ్బంది ఏకంగా నాలుగునెలలు తిరుపతి జిల్లాకలెక్టరేట్‌లో ప్రత్యేక ఛాంబర్ నుండి విధులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవిమనోహరచారి, అప్పటి జెఇఒ గౌతమి, సివిఎస్‌ఒ శ్రీదర్‌లను పలు దఫాలుగా విచారణ చేశారు. దీనిపై ప్రత్యేక నివేదిక రూపొందించారు. పూర్తిగా పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తొక్కిసలాట, ఆరుగురు ప్రాణీలు తీసిందనేది బాధితుల ఆరోపణలు.

# విద్యార్థులకు రవాణా ఖర్చులు

>> పేర్కొన్నారు. పాఠశాల విద్యాశాఖ ఈ ఏడాది సంస్కరణల్లో భాగంగా పాఠశాలల హేతుబద్ధీకరణ చేసింది. తొమ్మిది రకాల బడులను తీసుకొచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 9,600 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసింది. ఇందుకోసం సమీపం లోని 3,4,5 తరగతులను ఆదర్శ ప్రాథమిక పాఠశాలలకు తరలించారు. కొన్ని చోట్ల విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో ప్రాథమికోన్నత బడుల స్థాయిని తగ్గించారు. దీంతో 6,7,8 తరగతుల విద్యార్థులు సమీపం లోని ఉన్నత పాఠశాలలకు వెళ్ళాల్సి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 79,860 మంది విదాఆ్యర్థులకు రవాణా ఛార్జీలను చెల్లించనున్నారు. 1-5 తరగతులు ఉండే ప్రాథమిక పాఠశాల ఆవాసానికి కిలోమీటరు కంటే ఎక్కువ దూరం ఉన్నా 6,7,8 తరగతుల పాఠశాలలు 3 కిలోమీటర్ల దూరం కంటే ఎక్కువ ఉన్నా ఒక్కో విద్యార్థికి నెలకు రూ.600 చొప్పున రవాణా ఛార్జీలు చెల్లిస్తారు. గతంలో విద్యా సంవత్సరం ముగింపు సమయంలో ఒకేసారి రూ.6వేలు చెల్లించేవారు. ఈ సారి మూడు నెలలకో సారి చెల్లిస్తే విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు ఉపయోగపడతాయని భావిస్తున్నారు.

# నీటి ప్రాజెక్టులు పూర్తి

>> వేగవంతంపై వివరాలు అడిగారు జైకా నిధులతో నత్తనడకన సాగుతూ నిలిచిపోయిన ఆంధ్ర రిజర్వాయర్, రైవాడ, పెద్దంకలం, పెద్దగడ్డ, వట్టిగెడ్డ, పూర్తిచేయడానికి ఉన్న అవాంతరాలపై ఆరా తీశారు వెలిగొండ ప్రాజెక్ట నిర్మాణంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా సొరంగాల్లో బెంచింగ్, లైనింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రెండో టన్నెల్‌లో ఉన్న టన్నెల్ బోరింగ్ మెషిన్ తొలగింపుకు కోర్టుకేసు అడ్డంకిగా ఉన్న నేపథ్యంలో మిషన్ విలువ నిర్ణయించేందుకు సాంకేతిక నిపుణుల కమిటీని నియమించామని తెలిపారు. ఫీడర్ కెనాల్, లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి పాలనా పరమైన అనుమతులు రాగానే టెండర్లు పిలిచి పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు.ఇంక పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనుల్లో హైవే బ్రిడ్జి, పంపా ఆక్విడెక్ట్, కృష్ణవరం సైఫన్ వంటి క్లిష్టతర పనులు వేగంవంతం చేయాలి అని అధికారులు, ఏజెన్సీలకు నిర్దేశించారు ముఖ్య మంత్రి సమీక్ష నాటికి ఏ ఏ పనులకు ఎంతెంత ప్రాధాన్యం ఇవ్వాలి.

ఎంత కాలంలో పూర్తి చేస్తారు, తదితర వివరాలతో సమగ్ర నివేదికలతో సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులకు, ఇంజనీర్లకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సి, నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్టల సిఇలు, ఎస్ఇలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్టే తొలగింపు

>> కోరుతూ హైకోర్టులో పలు వ్యాజ్యాలు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లు హైకోర్టులో విచారణకు వచ్చాయి. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది సత్యప్రసాద్ వాదనలు వినిపించారు. ముందుగా ప్రతిపాదించినరైల్వేలైన్ అలైన్‌మెంట్‌ను మార్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) ఎస్. ప్రణతి, రైలేశాఖ తరఫు న్యాయవాది రుద్ర ప్రసాద్ వాదనలు వినిపిస్తూ.. రైల్వే అలైన్‌మెంట్ మార్పు కోసం జిల్లా కలెక్టర్ ప్రతిపాదన చేశారని తెలిపారు. సర్వే నిర్వహణపై హైకోర్టు స్టే విధించడంతో ప్రక్రియ ముందుకు సాగలేదన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 04-07-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
నవమి సా.4.32
చిత్త సా.4.50
వర్జ్యం రా.11.08-12.56
దు.ఉ.8.17-9.09, 2) మ.12.39-1.31
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**వృషభం :** టెంపరరిగా ఉన్న ఉద్యోగం పర్మినెంట్ అవుతుంది. రాజకీయరంగాల వారికి ప్రభుత్వరంగం నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మిథునం:** సోదరుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు పొందు తారు.

**కర్కాటకం:** ప్రముఖుల నుండి వచ్చిన ఆహ్వానం ఆశ్చర్యపరుస్తుంది. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**సింహం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**కన్య :** జీవిత భాగస్వామితో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**తుల :** ప్రముఖుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి.సంతానం, విద్యా,ఉద్యోగావకాశాలు పొందుతారు.

**వృశ్చికం:** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండటం మంచిది. సంతానం నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**ధనుస్సు:** ఉద్యోగులకు ఎదురైన చికాకులు కొంతవరకు తొలుగుతాయి. కళా, సినిమా రంగాలవారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**మకరం:** సోదరుల నుండి వచ్చిన వార్తవల్ల ఆనందం కలుగుతుంది. పెట్టుబడులకు తగిన లాభాలు కష్టమే.

**కుంభం :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటాయి. జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బ్యాలట్‌తో ఎన్నికలు జరపండి

>> తదితరంశాలపై చర్చలు జరిగాయి. ఏపీలోని కొన్ని నియోజకవర్గంలో ఈవీఎంల ఓట్లకు , వివి ప్యాట్ లతో పోల్చి చూడాలని కోరినా ఎన్నికల సంఘం స్పందించలేదు. నిబంధనల ప్రకారం డబ్బులు కట్టినా కూడా మ్యాచింగ్ చేయడానికి కౌంటింగ్ చేయడం లేదనే విషయంపై ఎన్నికల అధికారులను ప్రశ్నించాం. అలాగే ఈవీఎంలలో బ్యాటరీల పైన కూడా సందేహాలు ఉన్నాయి. పోలింగ్ పూర్తయ్యే సరికి బ్యారీల్లో 80 శాత చార్జింగ్ ఉంటే, నలబై రోజుల తరువాత కౌంటింగ్ సమయానికి దాదాపు 98 శాతం చార్జింగ్ ఉన్నట్లు గుర్తించాం. దీనిపైన కూడా విచారణ జరగాలని కోరాం. ఏపీలో సాయంత్రం 6 గంటల తర్వాత ఎక్కువ నియోజకవర్గాలలో పోలింగ్ శాతం పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4 కోట్ల ఓట్లలో దాదాపు 51 లక్షల ఓట్లు చివరి గంటలో పోలవ్వడం అనేక సందేహాలకు తావిస్తోంది. దీనిపై విచారణ జరపాలని కోరాం. అయితే ఎన్నికల సంఘం అధికారులు మాత్రం వివి ప్యాట్ ల కంపారిజన్ చేయడంకుదరదని తెగేసిచెప్పారు. బ్యాటరీ చార్జింగ్‌విషయంలో అవి రీచార్జ్‌బుల్ బ్యాటరీలు కావడం వల్ల చార్జింగ్ పెరగడం, తగ్గడం అంటూ జరగదని ఎన్నికల సంఘం అధికారులు వివరణ ఇచ్చారు. ఆరు తరువాత పోలింగ్ జరిగిన చోట్ల, ఎక్కువ శాతం పోలింగ్ నమోదైన ఘటనలపై డేటా తెప్పించుకుని పరిశీలిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అలాగే కొన్ని నియోజకవర్గాల్లో ఓట్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాయచోటి నియోజకవర్గంను ఉదాహరణగా చూపించడం జరిగింది. దీనికి ఎన్నికల కమిషన్ సానుకూలంగా స్పందించింది. ఈ నియోజకవర్గం నుంచి డెటా తెప్పించుకుని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఓటర్ల పెంపుదలపై బీహార్ తరహాలో ఏపీలో కూడా స్పెషల్ ఇంటెన్సి ఫై రివిజన్ చేయాలని కోరిన నేపథ్యంలో దానికి ఎన్నికల అధికారులు అంగీకరించారు. హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం పోలింగ్ బూత్ నెంబర్ 157, 28వ పోలింగ్ బూత్ ల్లో అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులకు భిన్నమైన పోలింగ్ నమోదు అయ్యింది. 28 వ బూత్‌లో వైయస్ఆర్‌సీపీ పార్లమెంట్ అభ్యర్థికి 472 ఓట్లు వస్తే, అసెంబ్లీ అభ్యర్థికి కేవలం 1 ఓటు మాత్రమే వచ్చింది. అలాగే రాష్ట్రంలో నామమాత్రంగా ప్రభావం చూపించే కాంగ్రెస్‌పార్టీకి చెందిన పార్లమెంట్ అభ్యర్థికి 1 ఓటు వస్తే, అసెంబ్లీ అభ్యర్థికి 464 ఓట్లు వచ్చాయి. అలాగే టిడిపికి పార్లమెంట్ అభ్యర్థికి 8 ఓట్లు వస్తే, అసెంబ్లీకి 95 ఓట్లు వచ్చాయి. ఈ ఓటింగ్ సరళిని గమనిస్తేనే అనేక సందేహాలు వ్యక్తమవుతు న్నాయి. వీటిపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరడంతో, దీనిపై డేటా తెప్పించుకుని పరిశీలిస్తామని ఇసి హామీఇచ్చింది. ఇటువంటి ఘటనల నేపథ్యంలో ఇవిఎంలపై అనుమానాలు ఉన్నాయని వివరించాం. అందుకే రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో అన్ని ఎన్నికలు బ్యాలెట్ విధానంలో జరగాలని సూచించాం. అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో బ్యాలెట్ విధానం అమల్లో ఉంది. యూఎస్, జర్మన్, యూరోప్ దేశాల్లో బ్యాలెట్ ద్వారానే ఎన్నికలు జరుగుతున్నాయి. కాబట్టి రాబోయే రోజుల్లో ఎన్నికలు పారదర్శకంగా జరగాలంటే, బ్యాలెట్ పేపర్ తో ఎన్నికలు జరగాలనేదే వైయస్ఆర్సీ ఉద్దేశమని వివరించాం. ఇప్పటికే మాజీ ఎంపి బెల్లాన్న చంద్రశేఖర్ తన నియోజకవర్గంలో వీవీప్యాట్‌లను లెక్కించా లని కోర్టులో కేసువేశారు. కానీ ఎన్నికలఅధికారులు మాక్ పోలింగ్ నిర్వహించి చేతులు దులుపుకున్నారు. వివి ప్యాట్‌లను లెక్కించేది లేదని చెబుతున్నారు. కనీసం సీసీ ఫుటేజీ అడిగినా ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. మా మార్గదర్శకాలు ఇలాగే ఉన్నాయని స్పష్టం చేస్తున్నారు. ఈఅనుమానాలను తొలగించేందుకు బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరపాలనికోరామని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు.

# మాజీ సిఎం జగన్‌తో వంశీ దంపతుల భేటీ



గురువారం మాజీ సిఎం జగన్‌తో భేటీ అయిన గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ దంపతులు

**విజయవాడ, జులై3, ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ దంపతులు వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను తాడేపల్లి నివాసంలో గురువారం కలిశారు. నిన్న జైలు నుంచి బెయిల్‌పై వంశీ విడుదలయ్యారు. ఆయనపై కిడ్నాప్, బెదిరింపులు, గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి, నకిలీఇళ్లపట్టాలు, అక్రమ గనుల తవ్వకాలు వంటి ఆరోపణలతో 11 కేసులు నమోదయ్యాయి. ఆయనపై నమోదైన అన్ని కేసుల్లో బెయిల్ మంజూరు కావడంతో నిన్న జైలు నుంచి విడుదల య్యారు. ఆయన గురువారం నేరుగా కుటుంబ సభ్యులతో కలిసి మాజీ సిఎం వైఎస్ జగన్ నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. తనకు కష్టకాలంలో అండగా నిలిచినందుకు వైయస్ జగన్‌కు వల్లభనేని వంశీ దంపతులు ధన్యవాదాలు తెలిపారు. వంశీకి పార్టీ అన్నివేళల అండగా ఉంటుందని వైఎస్ జగన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. వంశీకి అన్ని విధాలుగా అండగా ఉన్న ఆయన సతీమణి పంకజశ్రీని జగన్ అభినందించారు.ఆరోగ్య విషయంలో తగిన శ్రద్ధ దీసుకోవాలని వంశీకి జగన్ సూచించారు.తాను పార్టీ కార్యకలాపా లల్లో చురుగ్గానే పాల్గొంటానని జగన్‌కు వంశీ వెల్లడించారు.తనపై ఆరోపణలు,కేసులు చంద్ర బాబు ఆయన బృందం వత్తిడితో పోలీసులు పెట్టారని వంశీ వివరించారు.

# హైకోర్టులో చుక్కెదురు

>> తొలగించేలా ఆదేశించాలని మోహిత్ చేసిన అభ్యర్థనను తోసిపుచ్చింది. పిటీషన్‌పై విచారణను ఈ నెల 9కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. మద్యం కుంభకోణం కేసులో సిఐడి పోలీసులు తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ వైకాపా నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి కుమారుడు తుడా మాజీ చైర్మన్ మోహిత్‌రెడ్డి(ఎ39)హైకోర్టులో క్వాష్ పిటీషన్ వేసిన విషయం తెలిసిందే. బుధవారం జరిగిన విచారణలో సీనియర్ న్యాయవాది సి.నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ...ఓ వైపు పిటీషనర్‌ను కేసులో నిందితుడిగా పేర్కొంటూ మరో వైపు సాక్షిగా విచారణకు హాజరుకావాలని దర్యాప్తు అధికారి(ఐఒ) నోటీసు ఇచ్చారన్నారు. ఇలాంటి చర్య సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమన్నారు.

ఈ వాదనలపైన్యాయమూర్తి స్పందిస్తూ...దర్యాప్తులో భాగంగా వివరాలు తెలుసుకునేందుకు సాక్షిగా ముందు హాజరుకావాలని మోహిత్‌రెడ్డికి నోటీసు ఇచ్చే అధికారం ఐఒకు ఉందన్నారు. 'నందిని'సత్పతి' కేసులో సుప్రీం కోర్టు ఈ విషయాన్ని స్పష్టం చేసిందని గుర్తు చేశారు. అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వలేమని వెల్లడించారు.

# బెయిలు మంజూరు

>>మంజూరుచేసింది. దర్యాప్తుకు సహకరించాలని, దర్యాప్తు అధికారి కోరినప్పుడు విచారణకు హాజరుకావాలని పిటిషనర్లకు న్యాయస్థానం స్పష్టం చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానానికి (టిటిడి)నకిలీ నెయ్యి సరఫరా చేసిన వ్యవహారంలో ఈ ముగ్గురు కూడా జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ క్రమంలో బెయిల్ మంజూరు చేయాల్సి ందిగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయగా.. ఇటీవల వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వ్ చేసిన న్యాయమూర్తి .. ఈరోజు పిటిషనర్లకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఉత్తర్వుల అనంతరం బెంచ్ మీదనే న్యాయమూర్తి జస్టిస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పల్నాడు జిల్లా రెంటపాల్లలో జగన్ పర్యటన సందర్భంగా ఆయన కారుకిందే పడి సింగయ్య అనే వృద్ధుడు మృతి చెందారు. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో జగన్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో తనపై నమోదైన కేసులను కొట్టి వేయాలంటూ మాజీ సిఎం హైకోర్టును ఆశ్రయించారు. గత వారం సింగయ్య కేసులో జగన్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. దీంతో ఈ వ్యవహారంలో జస్టిస్ శ్రీనివాస్ రెడ్డిని సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. ఈ ట్రోల్స్‌పై బెంచ్ మీదనే జస్టిస్ కె.శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. నన్ను గత రెండురోజులునుంచి సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. సారీ స్టేట్ ఆఫ్ అఫ్ఫైర్స్ అంటూ వ్యాఖ్యానించారు. ఇప్పుడు కల్తీ నెయ్యి కేసులో నిందితులకు బెయిల్ ఉత్తర్వులు కూడా ట్రోల్స్‌కు బాగా పనికి వస్తాయంటూ జస్టిస్ శ్రీనివాస్ రెడ్డి కామెంట్స్ చేశారు. అలాగే వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి బెయిల్ కేసులను వచ్చే మంగళవారానికి న్యాయమూర్తి వాయిదా వేశారు. అంతేకాకుండా తన ముందున్న బెయిల్ కేసుల అన్నీ వచ్చే వారం వేరే బెంచ్ ముందు చూసుకోవాలని జస్టిస్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు.



## రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలన లక్ష్యంగా అడుగులు : ఆకె రవికృష్ణ

**విజయవాడ, జులై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయి సరఫరా చేసిన అడ్డుకొని తీరుతామని ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ స్పష్టం చేశారు. గంజాయి సప్లై చేస్తున్న వారిని గుర్తించి ఆస్థులను అటాచ్ చేశామని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి అమ్మినా, కొన్నా, సరఫరా చేసినా ఎవ్వరినీ వదిలి పెట్టమని రవికృష్ణ హెచ్చరించారు. ఏపీ డిజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు డ్రగ్స్ రవాణాపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రైల్వే స్టేషన్లలో రైళ్ళలో ఈగల్, జీఆర్పీ, ఆర్పీఎఫ్ విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఇతర రాష్ట్రాలకు కోరమాండల్ రైలులో తరలిస్తున్న గంజాయి చాక్లెట్లను, గంజాయినీ ఈగల్ అధికారులు పట్టుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా రవి కృష్ణ మీడియాతో మాట్లాడారు. గంజాయి సాగుకు ప్రత్యామ్నా యంగా ఇతర పంటలు సాగుచేయిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీలో ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయి సరఫరా చేసినా అడ్డుకొని తీరుతా మని ఆకే రవికృష్ణ స్పష్టం చేశారు. గంజాయి సప్లై చేస్తున్న వారిని గుర్తించి వారి ఆస్థులను అటాచ్ చేసామని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి అమ్మినా, కొన్నా, సప్లై చేసిన ఎవ్వరిని వదిలి పెట్టమని హెచ్చరించారు. గంజాయి, నిషేధిత డ్రగ్స్ సప్లై చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. రూ. 21 వేల గంజాయిని ఆరు నెలల్లో పట్టుకున్నామని తెలిపారు. గంజాయిని రైళ్ళ ద్వారా ఇతర రాష్ట్రాకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించామని చెప్పుకొచ్చారు. ఆర్పీఎఫ్, జీఆర్పీ, రైల్వే, ఈగల్ సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టిందని ఆకే రవి కృష్ణ వెల్లడించారు.

## గుంతకల్లు రైల్వే డివిజన్ మెడికల్ బడ్జెట్‌ను దక్షిణ మధ్య రైల్వేలోనే కొనసాగించాలి

### రైల్వే కార్మికులు




**గుంతకల్లు రైల్వే, జూలై 3, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం మేరకు కొత్తగా ఏర్పడిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో విలీనం చేసిన గుంతకల్లు డివిజన్‌లోని డివిజనల్ రైల్వే ఆసుపత్రికి వచ్చే రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే జోన్‌లోనే కొనసాగించాలని రైల్వే కార్మికులు, కార్మిక కుటుంబాలు కోరుతున్నాయి. రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో 98వేల మంది రైల్వే కుటుంబాలు చికిత్స నిమిత్తం నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. డివిజన్‌లో మెడికల్ బడ్జెట్ కింద రూ. 15కోట్లు కేటాయిస్తున్నారు. ఇందులో సాధారణ మెడికల్ బడ్జెట్‌లో రూ. 7కోట్లు, రెఫరల్ ఆసుపత్రులకై చెల్లించేం దుకు మరో రూ. 8కోట్ల వ్యయం చేస్తున్నారు. గుంతకల్లు డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో 131బెడ్లు ఉండేవి, డివిజన్ పరిధిలోని తిరుపతిలోని సబ్ డివిజన్ ఆసుపత్రికి 30పడకలను బదలాయించడంతో గుంతకల్లు రైల్వే ఆసుపత్రిలో ప్రస్తుతం 101పడకలు న్నాయి. అలాగే రాయచూరు, డోన్, గుత్తి, కడప, నందలూరు, రేణిగుంట, పాకాల, మదనపల్లి, ధర్మవరంలలో మరో 9 ఆరోగ్య కేంద్రాలు రైల్వే కుటుంబాలకు సేవలందిస్తున్నాయి. ఇదిలావుండగా గుంతకల్లు రైల్వే డివిజన్‌ను విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో విలీనం చేయడంతో రైల్వే కార్మిక కుటుంబాల్లో ఆందోళనలు మొదలయ్యాయి. ఇకపై రైల్వే సెంట్రల్ ఆసుపత్రికి రెఫర్ చేస్తే 786కి.మీల దూరంలో ఉన్న విశాఖ రైల్వే సెంట్రల్ ఆసుపత్రికి వెళ్లాల్సి ఉంటుంది. రైల్వే కార్మిక కుటుంబాల జీవన్మరణాల సమస్యలను దృష్టిలో ఉంచుకొని గుంతకల్లు రెఫరల్, మెడికల్ బడ్జెట్ రూ. 15కోట్లను 366కి.మీ దూరంలోని సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు కేటాయించి రైల్వే కుటుంబాల ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత రైల్వే యాజమాన్యంపైనే ఉంది. ఈ విషయమై దక్షిణ కోస్తా రైల్వే/దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న సందీప్ మాథూర్ ప్రత్యేక దృష్టి సారించి రైల్వే కుటుం బాలను రక్షించవలసిన బాధ్యత ఉంది.

# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ‘మీడియేషన్ ఫర్ ది నేషన్’ క్యాంపైన్

### రాష్ట న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ బి.ఎస్.వి.హిమబిందు



**విజయవాడ, జులై 3, ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలనే ఉద్దేశంతో సుప్రీం కోర్టు మీడియేషన్, కన్సిలియేషన్ ప్రాజెక్ట్ కమిటీ ఈ నెల 1 వ తేదీ నుండి 90 రోజుల పాటు నిర్వహిస్తున్న దేశవ్యాప్త మధ్యవర్తిత్వ క్యాంపైన్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యారు సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ (డిస్ట్రిక్టు అండ్ సెషన్స్ జడ్జి) బి.ఎస్.వి.హిమ బిందు విజ్ఞప్తి చేశారు. సివిల్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ప్రీలిటిగేషన్ కేసులను పరిష్కరించేందుకు ఈ నెల 5 వ తేదీన నిర్వహించే 2 వ జాతీయ లోక్ అథాలత్‌ను కూడా సద్వినియోగం చేసుకోవాలన ఆమె కోరారు. బుధవారం రాష్ట్ర సచివాలయం దగ్గర్లోనున్న రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ మీడియేషన్ ఫర్ ద నేషన్ క్యాంపైన్ మరియు లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీచేసుకుంటే ఇరు పక్షాలు విజయం సాధించినట్లే అన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులను పరిష్కరించుకునేందుకు ఈ నెల 1 వ తేదీ నుండి సెప్టెంబర్ 30 వ తేదీ వరకు 90 రోజులపాటు దేశవ్యాప్తంగా మీడియేషన్ ఫర్ ద నేషన్ క్యాంపైన్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెలలో పరిష్కరించ దగ్గ కేసులను గుర్తించి, మధ్యవర్తిత్వం ద్వారా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకై మధ్యవర్తిత్వంలో శిక్షణ పొందిన దాదాపు 893 మంది విశ్రాంత న్యాయ మూర్తులు, సమాజ సేవకులు మరియు న్యాయవాదులకు ఆయా కేసులను అప్పగించి, వారి మధ్యవర్తిత్వంలో పరిష్కారమైన కేసులకు కోర్టులో రాజీ మార్గంలో తీర్పు ఇవ్వడం జరుగుతుందన్నారు. సాధారణంగా ఏ కోర్టులో అయినా తీర్పు చెపితే, ఎవరో ఒకరు మాత్రమే విజయం సాధించే అవకాశం ఉంటుందని, దాని పైన అప్పీళ్లకు కూడా వెళ్ళే అవకాశం వుందని ఆమె తెలిపారు. అలా కాకుండా మధ్యవర్తిత్వం ద్వారా కానీ లేదా లోక్ అదాలత్ ద్వారా గాని పరిష్కరించుకున్నట్లైతే, కక్షిదారులు ఇరువురూ విజయం సాధిస్తారన్నారు. అదే విధంగా, జాతీయ న్యాయసేవాధికారి సంస్థ ఆదేశాల మేరకు ఏడాదికి 3 నుండి 4 జాతీయ లోక్ అథాలత్ లను నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 5 వ తేదీన 2వ జాతీయ లోక్ అథాలత్ ను రాష్ట్రంలోని అన్ని న్యాయస్థానాల్లోనూ, హైకోర్టులోనూ మరియు విశాఖపట్నంలోని డెట్ రికవరీ ట్రిబ్యునల్ లోనూ ఈ అథాలత్ లను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ అథాలత్‌తో వివాహ, ఆస్తి, సివిల్ తగాదాలు, మనీ సూట్లు, వాహన ప్రమాదాల ఇన్సూరెన్స్ కేసులు. చెక్ బౌన్స్ కేసులు రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులను కూడా రాజీ చేసుకోవచ్చని ఆమె వివరించారు. హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ, 13 డిఎల్ఎస్ఏ లు మరియు 147 ఎంఎల్ఎస్ఏ లు గత కొద్ది కాలంగా కృషి చేసి లోక్ అదాలత్ లో రాజీపడ దగ్గ కేసులు మొత్తం 1,15,071 రాష్ట్రంలో ఉన్నట్లు గుర్తించడం జరిగిందని ఆమె తెలిపారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడంవల్ల కక్షిదారుల సమయం డబ్బు కూడా ఆదా అవుతుందని, మానవ సంబంధాలు మెరుగు పడతాయని ఆమె వివరించారు.

## బాలాజీ యాదవ్, నవీన్ కృష్ణలు గుంటూరు జిల్లా జైలుకు తరలింపు

**విజయవాడ, జులై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో అరెస్టు అయిన వైకాంగ్రెస్ పార్టీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి అనుచరులు బాలాజీకుమార్ యాదవ్ (ఎ-35), ఎద్దల నవీన్ కృష్ణలకు(ఎ-36) ఈ నెల 15 వరకు రిమాండు విధిస్తూ విజయవాడ ఎసిబి న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. వీరిని గుంటూరు జిల్లా జైలుకు తరలించాలని ఆదేశాలిచ్చింది. ఈ నేపథ్యంలో వారిద్దరినీ పోలీసులు గుంటూరు జిల ఆ జైలుకు తరలించారు. అంతకు ముందు ఏసీబీ న్యాయ స్థానంలో సిట్, నిందితుల తరపు న్యాయవాదులు సుదీర్ఘంగా వాదనలు వినిపించారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆదేశాల మేరకు మద్యం ముడుపుల సొమ్ము తరలింపులో వీరిద్దరూ ప్రత్యక్షంగా పాల్గొన్నారని సిట్ తరపు న్యాయవాది, ప్రాసిక్యూషన్స్ జెడీ రాజేంద్రప్రసాద్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. సాధారణ ఎన్నికల సమయంలో తీసుకొచ్చిన ఈ ముడుపుల సొమ్మును వీరు ఎవరెవరికి చేర్చారనేది రాబట్టాల్సి ఉందని, అందుకే వారికి రిమాండు విధించాలని కోరారు. అనంతరం నిందితుల తరపున న్యాయవాది శివప్రసాద్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, వీరికి అవినీతి నిరోధక చట్టం లోని సెక్షన్లు వర్తించవని, మిగతావి ఏడేళ్ళ లోపు జైలు శిక్ష పడే సెక్షన్లే కనుక రిమాండు అవసరం లేదన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయాధికారి... నిందితులకు 14 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులిచ్చారు. మరో వైపు సిట్ అధికారులు తనను దూషించారని, తెల్ల కాగితంపై సంతకాలు చేయాలని బెదిరించారని బాలాజీ యాదవ్ న్యాయాధికారికి ఫిర్యాదు చేశారు. ఇప్పటి వరకు మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన తొమ్మిది మంది విజయవాడ కారాగారంలో ఉన్నారు. తాజాగా రిమాండుకు వెళ్ళిన ఇద్దరితో కలిసి అరెస్ట్ అయిన వారి సంఖ్య 11కు చేరింది. కీలకమైన ఈ కేసులో ఒకే జైలులో ఇంత మందిని ఉంచడం క్షేమం కాదని భావించి బాలాజీ, నవీన్‌లను గుంటూరుకు తరలించారు.

## సీమాంధ్ర మీదుగా తిరిగే పలు రైళ్లు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, జూలై 3, ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ రాయలసీమ జిల్లాల మీదుగా బెంగళూరు-బీదర్-బెంగళూరుల మధ్య ప్రస్తుతం నడుపుతున్న ప్రత్యేక బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబరు 1వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి బీదర్ వెళ్లే నెంబర్ 06539ప్రత్యేక బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 4నుండి ఆగస్టు 31వరకు పొడిగించారు. బెంగళూరు-నారంగీ మధ్య తిరిగే ప్రత్యేక రైళ్ల ఈ నెల 19వరకు పొడిగింపు :- అలాగే బెంగళూరు నుంచి నారంగీ(గౌహతి) వెళ్లే నెంబర్ 06559ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15వరకు పొడిగించారు. తిరుగు ప్రయాణంలో నారంగి నుంచి బెంగళూరు వెళ్లే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ 19వరకు పొడిగించారు. బెంగళూరు-మల్దా టౌన్ మధ్య తిరిగే ప్రత్యేక రైళ్లు 16వరకు పొడిగింపు : బెంగళూరు నుంచి పశ్చిమ బెంగాల్ లోని మాల్డా టౌన్ మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ 13వరకు పొడిగించారు. తిరుగు ప్రయాణంలో మాల్డా టౌన్ నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 06566ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16వరకు పొడిగించారు.

## తోమాలసేవ, అభిషేకం దర్శనాల పేరుతో దళారీ మోసం

**తిరుమల, జూలై 3 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దగ్గరగా తమ కళ్ళారా వీక్షించుకోవాలనే తపన ప్రతి భక్తునికి కలుగు ంది. అలాంటి భక్తుల అమాయకత్వాన్ని, దర్శ నాలను ఆసరాగా చేసుకుంటున్న కొందరు దళా రులు సులభంగా తమ వలలోవేసుకుని వేలల్లో, లక్షల్లో డబ్బులు తీసుకుని చివరకు చేతులెత్తే స్తుండటం కొందరైతే, మరికొందరు ఏకంగా నకిలీ దర్శన టిక్కెట్లు సృష్టించి భక్తులను మోసం చేస్తున్నారు. ఇలాంటి కోవకు చెందిన ఓ దళారీ తెలంగాణ సిరిసిల్ల వాసులను భారీగా మోసం చేశాడు. ఆ భక్తులు తమకు తోమాలసేవ దర్శనం అదృష్టమని భావించి తిరుమలకు చేరు కుంటే అసలు మోసంజరిగిందని తెలుసు కున్నారు. తిరుమల పోలీసుల కథనం మేరకు సిరిసిల్లకు చెందిన విజయ్ కుటుంబంతో శ్రీవారి తోమాల, అబిషేకసేవలు దర్శనం కావాలని కోరాడు. ఇందుకు అతనికి తెలిసిన వ్యక్తిద్వారా బాలాజీ అనే వ్యక్తి నంబర్‌ను తీసుకుని కోరిన దర్శనం చేయిస్తాడని నమ్మించాడు. బాలాజీని ఫోన్‌లోనే సంప్రదించడంతో కోరిన దర్శన టిక్కెట్లు ఇప్పిస్తానని అందుకు 65వేల రూపాయలు నగదును రెండు దశల్లో తీసుకున్నాడు. గత వారం క్రిందట విజయ్ తన కుటుంబంలోని ఐదుగురు సభ్యుల పేర్లతో టిటిడి లోగోతో ఉన్న నకిలీ తోమాలసేవ టిక్కెట్‌ను జైలా 3వతేదీ గురువారం(నేడు)దర్శనానికి, మరుసటిరోజు 4వతేదీ శుక్రవారం రోజుకు 6మంది భక్తులకు అభిషేకం సేవ టిక్కెట్‌ను ఇప్పించాడు. భక్తులకు అనుమానం రాకుండా ఈ టిక్కెట్లను ఓ ఇంటర్‌నెట్ దుకాణం నుండి డౌన్లోడ్ చేయించి విజయ్ మొబైల్‌కు పంపించాడు. ఇది నిజమేనని నమ్మిన విజయ్ కుటుంబం సంతోషంగా తిరుమలకు బయలుదేరారు. అయితే ఇవి నకిలీ దర్శన టిక్కెట్లు అని తెలియకపోవడంతో తిరుపతిలో ముందస్తుగా టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా పొందారు. ఈ నకిలీ దర్శన టిక్కెట్లతో తిరుమలకు వచ్చిన భక్తులు గురువారం వేకువ జామున తోమాలసేవకు హాజరవడానికి రావడంతో నకిలీవిగా తేలింది. వసతి కోసం సూట్ రూమ్ బుక్‌చేశాడని చెప్పిన బాలాజీ చివరకు ఫోన్ తీయకపోగా స్పందించలేదు. దీంతో భక్తులు మోసపోయామని గ్రహించి తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుమల పోలీసులు తదుపరి జరిగిన సంఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అయితే సాధారణంగా కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి మంగళ, బుధ, గురువారాల్లోనే తోమాల, అర్చనసేవలు గృహస్థ భక్తుల మధ్య జరిపిస్తారు. మిగిలిన మూడు రోజులు ఏకాంతంగా జరిపిస్తారు. అయితే రాజ్యాంగ పరిధిలోని విఐపిల సిఫార్సు లేఖలపై పరిమితంగా ఒకటిలేదారెండు తోమాల సేవా టిక్కెట్లు, ఒకటి అభిషేకంసేవ టిక్కెట్ మంజూరవుతాయి. అలాంటిది ఏకంగా దళారీ బాలాజీ ఎక్కువమంది భక్తులకు తోమాల, అభిషేకం సేవ టిక్కెట్లు నకిలీవి సృష్టించి పంపడంతో ఇప్పుడు దళారీ దందా మరోసారి టిటిడి విజిలెన్స్‌ను ఆశ్చర్యపరిచింది.

## వ్యవసాయ శాఖలో అందుబాటులోకి వచ్చిన అజైల్ యాప్

**విజయవాడ, జూలై 3, ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ శాఖ కొత్తగా రూపొందించిన అగ్రి ఇన్‌పుట్ లైసెన్స్ ఇంజిన్ (అజైల్) యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చింది . వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీ రాజశేఖర్ ఈ విషయాన్ని మీడియా సమావేశంలో వివరిస్తూ ఈ యాప్ ద్వారా పల్నాడు జిల్లాకు చెందిన మహిళా డీలర్‌కు ఎరువుల తయారీకి అవసరమైన తొలి డిజిటల్ లైసెన్స్ జారీ చేసినట్లు వివరించారు.. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వంటి ఇన్‌పుట్స్ వ్యాపారానికి సంబంధించిన లైసెన్స్‌ల కోసం అజైల్ ఫ్లాట్ ఫాం తప్పనిసరిగా వినియోగించాలని వ్యాపారులకు సూచించారు. ఇది సెంట్రలైజ్డ్ డిజిటల్ ఇన్‌పుట్ మేనేజ్‌మెంట్ సిస్టం అని వివరించారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ... ఈయాప్ ద్వారా అందుబాటులోకి వచ్చే పర్యవేక్షక కార్యకలాపాలను, వ్యాపారులు, రైతులకు అందుబాటులోకి వచ్చే సేవలను తెలిపారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు, రైతు సాధికార సంస్థ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, వ్యవసాయ, ఉద్యాన వర్సిటీల వీసీలు శారదా జయలక్ష్మి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## 6 నుంచి డిఇఇసెట్ ప్రవేశాల కౌన్సెలింగ్

**విజయవాడ జులై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** డీఈఈసెట్ ప్రవేశాల కౌన్సెలింగ్ ఈ నెల 6 నుంచి ప్రారంభించనున్నారు. మొదలి విడత కౌన్సెలింగ్‌కు సంబంధించి సీట్ మ్యాట్రిక్స్‌ను 6,7 తేదీల్లో సిద్ధం చేస్తారు. కళాశాలల ఎంపిక కోసం వెబ్ ఐచ్ఛికాలకు 8 నుంచి 12 వరకు అవకాశం కల్పించారు. సీట్ల కేటాయింపు, ప్రొవిజనల్ లెటర్ల జారీ 13 నుంచి 16 వరకు కొనసాగనుంది. డైట్లలో సర్టిఫికెట్ల పరిశీలన 17 నుంచి 22 వరకు నిర్వహిస్తారు.

## న్యాయవాదులకు రూ.4.42 కోట్ల ఆర్థిక ప్రయోజనాలు

**విజయవాడ జులై 3 ప్రభాతవార్త ప్రతినిధి:** న్యాయవాదుల మరణ ప్రయోజనాలు, వైద్య ఖర్చుల కోసం ఆర్థికసాయం అందించాలంటూ వచ్చిన దరఖాస్తులను పరిష్కరిస్తూ ఏపీ న్యాయ వాదుల సంక్షేమ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఇటీవల జరిగిన సంక్షేమ కమిటీ సమావేశంలో హైకోర్టు, ఏపీ న్యాయశాఖ ప్రతినిధులతో పాటు ఏపీ బార్ కౌన్సిల్ ఛైర్మన్ నల్లారి ద్వారకానాథరెడ్డి సభ్యులు ముప్పాళ్ల సుబ్బారావు, పి.నరసింగరావు పాల్గొన్నారు. మృతి ప్రయో జనం కింద 75 మంది న్యాయవాదుల కుటుంబసభ్యులకు రూ. 3.77 కోట్లు వైద్య ఖర్చుల నిమిత్తం 85 మంది న్యాయవాదులకు ఆర్థిక సాయంలో రూ. 50.40 లక్షలు, పదవీవిరమణ ప్రయోజనం కింద ఐదుగురు న్యాయ వాదులకు రూ. 15లక్షలతో మొత్తం కలిపి రూ. 4.42 కోట్లను మంజూరుచేసింది.

## తల్లికి వందనం రెండో విడత నగదు విడుదలకు తేదీ ఖరారు!

### - జులై 10న విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి..

**విజయవాడ, జులై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం రెండో విడత డబ్బుల విడుదలకు తేది ఖరారు అయ్యింది. జులై 10న విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే లబ్ధిదారుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. తొలి విడతలో డబ్బులు వాని వారితో పాటు ఒకటో తరగతి, ఇంటర్ ఫస్ట్ఇయర్‌లో చేరిన వారు ఈ విడతలో లబ్ధి పొందనున్నారు. మొదటి విడతలో 67.27 లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందారు. ఒకటో తరగతి, ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్‌కు అడ్మిషన్లు ఇంకా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎక్కువ మంది లబ్ధి పొందేందుకు వీలుగా జులై 10న మెగా పేరెంట్-టీచర్స్ సమావేశం జరిగే రోజు రెండో విడత నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ‘సుపరిపాలనలో తొలి అడుగు’ కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం లోని పలు ప్రాంతాల్లో మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. ఇంటింటికీ వెళ్ళి ప్రజా సమస్యలను అడిగి మంత్రి తెలుసుకున్నారు. వీధి దీపాలు వెలగడం లేదని, తాగునీరు దుర్వాసన వస్తోందని మంత్రికి పలువురు మహిళలు ఫిర్యాదు చేశారు. నెలల తరబడి వీధి దీపాలు వెలగడం లేదని మహిళలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుండా అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తక్షణం వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కమీషనర్‌ను ఆదేశించారు. స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాలు జారీ చేశారు. అధికారులు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మున్సిపల్, సచివాలయం అధికారులను మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

# తిరుమల సమాచారం

## జగన్ ప్రభుత్వం తిరుమల పవిత్రతను దెబ్బతీసింది: బిజెపి ఎంపి లక్ష్మణ్



**తిరుమల, జూలై 3 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత ఐదేళ్ళ వైసిపి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తిరుమల పుణ్యక్షేత్ర పవిత్రతను దెబ్బతీసిందని బిజెపి ఎంపి లక్ష్మణ్ ఆరోపించారు. దేవుని లడ్డూప్రసాదంలో జరిగిన నకిలీనెయ్యి కల్తీ భక్తులను ఆందోళనకు గురిచేసిందని అన్నారు. గత ప్రభుత్వంలో తిరుమలలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరపాలని సిఎం చంద్రబాబు నాయుడ కు లేఖరాస్తానని ఆయన తెలిపారు. గతంలో ఉన్న టిటిడి పాలకమండళ్ళు భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడ్డాయని విమర్శించారు. గురువారం ఉదయం ఎంపి లక్ష్మణ్ కుటుంబం, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డితో కలసి తిరుమల ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. శ్రీవారి ఆశీస్సులందుకున్న లక్ష్మణ్‌కు ఆలయ అదికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారిసేవలో తెలంగాణ డిజి సౌమ్యామిశ్రా



**తిరుమల, జూలై 3 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం తెలంగాణా డిజి సౌమ్యామిశ్రా దర్శించుకున్నారు. ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వర స్వామి ని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులు

### 22 వాహనాలకు రూ.1.31లక్షలు జరిమానా



**తిరుమల, జూలై 3 ప్రభాతవార్తప్రతినిధి:** రవాణాశాఖ, పోలీసుశాఖ సంయుక్తంగా తిరుమలలో మోటారువాహనాల నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలను తనిఖీచేసి భారీగా జరిమానా విధించారు. తిరుపతి జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్, తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజుల ఆదేశాలతో తిరుమలకు యాత్రికులను తీసుకువస్తున్న వాహనాలు అన్ని నిబంధనలు మేరకు నడుస్తున్నాయా, మోటారువాహనాల నిబంధనల ప్రకారం రికార్డులు కలిగిఉన్నారా అని జిఎన్‌సి టోల్‌గేట్‌లో తనిఖీచేశారు. ఆకస్మిక తనిఖీల్లో రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లపైన డ్రైవ్ నిర్వహించి మొత్తం 45వాహనాలు తనిఖీ చేయగా నిబంధనలు ఉల్లంఘించిన 22వాహనాలను గుర్తించి , 1,31,220రూపాయలు జరిమానా విధించారు. తిరుమలకు వచ్చే అన్ని రకాల వాహనాల రిజిస్ట్రేషన్‌నంబర్‌ప్లేట్లు హెచ్ఎస్ఆర్‌పి నిబంధనలకు లోబడి ఉండాలని రవాణాశాఖ అదికారి మురళీమోహన్ తెలిపారు. ఈ తనిఖీల్లో తిరుమల ట్రాఫిక్ సిఐ పి.హరిప్రసాద్, ఎంవిఐలు శ్రీనివాసరావు, మోహన్‌కుమార్, వెంకటరమణనాయక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి సంసిద్ధత కార్యక్రమం

**విజయవాడ జులై 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 1 నుంచి 6 తరగతుల విద్యార్థులకు తరగతి సంసిద్దత కార్యక్రమాన్ని నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. సాఫీగా తరగతి మార్పు, పునాది దశ విద్య నేర్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. ఒకటి, రెండు తరగతులకు 45, మూడు నుంచి ఐదు తరగతులకు 30, ఆరో తరగతి విద్యార్థులకు 40 రోజుల పాటు ప్రత్యేకంగా రూపొందించిన సిలబస్‌ను బోధించాలని ఆదేశించింది. ఒకటి రెండు తరగతులకు తెలుగు, గణితం, ఆంగ్లంతోపాటు రంగులు గుర్తించడం శబ్దాలు విని స్పందించడం లాంటివి నేర్పిస్తారు. 3 నుంచి 6 తరగతులకు తెలుగు, గణితం, ఆంగ్లం ఈవీఎస్‌ను బోధిస్తారు.

## ఎపిపిఎస్సీ కేసులో మధుసూధన్‌కు రిమాండు పొడిగింపు

**విజయవాడ, జులై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీపీఎస్సీ ప్రశ్నాపత్రాల అవకతవకల కేసులో ఏ2గా ఉన్న మధుసూధన్ రిమాండ్‌ను పొడిగించారు. ఈ కేసులో ఏ1గా పీఎస్సార్ ఆంజనేయులు, ఏ2గా శ్యామ్ షైన్ సంస్థ డైరెక్టర్ మధుసూధన్ ఉన్నారు. పీఎస్సార్ ఆంజనేయులు మధ్యంతర బెయిలుపై విడుదల కాగా మధుసూధన్ మంత్రం జైలులోనే ఉన్నారు. రిమాండ్ గడుదు ముగియడంతో అయన్ను ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ముందు బుధవారం హాజరు పరిచారు. 16 వరకు రిమాండును పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

నంబర్/ఇండియన్ పోలీస్ ఫోర్స్/56వ బెటాలియన్/ఇండియన్ ఆర్మీ/బహిరంగ వేలం/2025-3513-14
కమాండెంట్ కార్యాలయం 56వ బెటాలియన్
ITCPU ఫోర్స్
భారత ప్రభుత్వ గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
తపాలా కార్యాలయం - పందలపాక, విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్)
పిన్ కోడ్ -530052

**వేలం ప్రకటన** తేది: 27/06/25

పలు వివిధ రకాల స్టోర్స్ యొక్క బహిరంగ వేలం సేనాని 56వ బెటాలియన్ ITCP ఫోర్స్ తపాలా కార్యాలయం, పందలపాక విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్) పిన్ కోడ్-530052 వద్ద, 14.07.2025 నుండి 16.07.2025 వరకు ప్రతిరోజూ ఉ.10.00 గం.లకు నిర్వహించబడుతుంది. వినియోగించని ఐటమ్‌లు పాత్ర సామాను, టెంట్‌లు, ప్లాస్టిక్ వస్తువులు, IT పరికరాలు మరియు విద్యుత్ ఐటమ్‌లు వగైరా వేలం వేయబడతాయి.

వేలం నిబంధనలు:-

1. ఏది ఎక్కడ ఎలా ఉన్నదీ అక్కడ అలా ప్రాతిపదికపై ఈ స్టోర్ వేలం వేయబడుతుంది. వేలంలో పాల్గొనడానికి బిడ్డర్లు అందరూ బిడ్డింగ్‌కు ముందు రూ. 10,000/- (పది వేలు మాత్రమే) సెక్యూరిటీ డిపాజిట్‌ను డిపాజిట్ చేయవలెను. బిడ్డింగ్ పూర్తి అయిన వెంటనే బిడ్డర్‌కు అది తిరిగి ఇవ్వబడుతుంది. సెక్యూరిటీ డిపాజిట్‌ను డిపాజిట్ చేయకుండా బిడ్డర్లు అనుమతించబడరు.
2. అత్యధిక బిడ్డర్ బిడింగ్ ముగిసిన వెంటనే అమ్మకపు పన్నుతో సహా రద్దు చేయబడిన స్టాక్ మొత్తం ధరను అక్కడికక్కడే డిపాజిట్ చేయాలి మరియు రద్దు చేయబడిన స్టాక్‌ను 24 గంటల్లోపు వేలం సైట్ నుండి తొలగించాలి, లేకుంటే గంటకు రూ. 500/- చొప్పున ఛార్జ్ చెల్లించాలి.
3. విజయవంతమైన బిడ్డర్ వెంటనే అమ్మకపు పన్నును అదనంగా తక్షణం అక్కడే డిపాజిట్ చేయాల్సి ఉంటుంది.
4. వేలం ప్రారంభమయ్యే ముందు వస్తువులను తనిఖీ చేయవచ్చు.
5. ఎటువంటి కారణాలు చెప్పకుండానే బిడ్‌ను రద్దు చేసే హక్కు 56వ కార్ప్స్ కమాండర్ లేదా అతని అధీకృత అధికారికి రిజర్వ్ అయి ఉంది.

మరిన్ని వివరాలకు **itbpolice.nic.in** వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వండి.

సం/- సేనాని
56వ బెటాలియన్
B.C.P. ఫోర్స్

CBC 19112/11/0042/2526

# బిసిల ఆత్మగౌరవ భరోసా సభను విజయవంతం చేయండి

## - ఆల్మైన్ రాజు, పరసారత్నం పిలుపు

**తిరుపతి కలెక్టరేట్, జూలై 03 ప్రభాతవార్త:** తిరుపతి ఇందిరా మైదానంలో ఈనెల 6న ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీ ఆత్మ గౌరవ భరోసా సభను విజయవంతం చేయాలని బీసీ సంఘాల దక్షిణాది రాష్ట్రాల కన్వీనర్ ఆల్మైన్ రాజు, అంబేద్కర్ పూలే వ్యవస్థాపకులు పరసారత్నం పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పెద్ద కాపులేఅవుట్ ఓ రెసిడెన్సీలో నాగరాజుగౌడ్ అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. ఆల్మైన్ రాజు మాట్లాడుతూ ఇందిరామైదానంలో సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటలకు సభ జరుగుతుందన్నారు. అంతకు ముందు మధ్యాహ్నం 2 గంటలకు పూలే విగ్రహం నుంచి నగర వీధులుగా గుండా ర్యాలీగా బీసీ సోదరులు పెద్ద ఎత్తున ఇందిరా మైదానానికి చేరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నలుగురు మంత్రులు హాజరు కానున్నారని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలోని బీసీ సోదరులు, సోదరీమణులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పరసారత్నం మాట్లాడుతూ ఈ సభ ద్వారా ఎస్సీ, ఎస్టీ బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీ ప్రజలు పడుతున్న కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సోదరులు, ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా, నగర నేతలు, సభ్యులు, బీసీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సభకు కేంద్ర మంత్రి రాందాస్‌ను ఆహ్వానిస్తున్న కల్లూరి నాగరాజు గౌడ్



ఎపి ఛాంబర్స్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ ఆడియో విజువల్‌ని, అవార్డుల బ్రోచర్ ను విడుదల చేసిన మంత్రి పార్థసారథి, మంత్రి కొల్లు రవీంద్ర

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తల్లో అవార్డుల ప్రకటన ఉత్సాహాన్నిస్తుంది

## -మంత్రి కొలుసు పార్థసారథి

**విజయవాడ, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎక్సలెన్స్ అవార్డ్స్ ప్రకటన ఉత్సాహినిస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏపీ ఛాంబర్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 పరిచయ కార్యక్రమంను విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు హోటల్ లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉండే ఇండస్ట్రీస్ కి ప్రోత్సాహకాలు పై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. రాష్ట్రం లో రిజిస్టర్ కాబడిన కంపెనీ లను గుర్తించి ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అవార్డ్స్ ఇవ్వడటం జరుగుతుందని మొత్తం గా 14 రంగాల్లో నామినేటెడ్ చేయటం జరుగుతుందన్నారు. అవార్డు గ్రహీతల ఎంపిక అత్యంత పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. మన రాష్ట్రం లో మెరుగైన వనరులు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవడంపై ఛాంబర్ ఆఫ్ కామర్స్ దృష్టి సారించాలన్నారు. మన రాష్ట్రంలో మరో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నారు. పీ4 మోడల్ ద్వారా సామాన్యుడిని సైతం పైకి తేవాలని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మన ముఖ్యమంత్రి విజన్ మన రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని, ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా హైదరాబాద్ ను గమనించవచ్చని మంత్రి అన్నారు. గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖామాత్యులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలకు 12 రంగాల్లో 15 అవార్డులను అందించనున్నారని వివరించారు. ప్రభుత్వానికి, పరిశ్రమలకు మధ్య వారధిలా ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ పనిచేస్తుందన్నారు. మన రాష్ట్రంలో 13 పోర్ట్స్ ను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు వెళుతున్నారన్నారు. డబల్ ఇంజన్ సర్కార్ కాదు ఫోర్ ఇంజన్ సర్కార్ మన రాష్ట్రంలో ఉందని, టర్బో ఇంజన్ రూపం లో చంద్రబాబు, లోకేష్, పవన్, బీజేపీ లు లాంటి ఫోర్ ఇంజన్ లు కలిగి ఉన్నాయని ఇక అభివృద్ధిలో వెనకడుగు వేసే పరిస్థితి లేదన్నారు. పారిశ్రామిక వేత్తల తో పాటు ఉద్యోగస్తులకు కూడా అవార్డ్స్ ఏర్పాటు చేస్తే ఉద్యోగులకు, పారిశ్రామిక వేత్తలకు మధ్య సత్సంబంధాలు పెరుగుతాయని మంత్రి కొల్లు రవీంద్ర అభిప్రాయ పడ్డారు. సభలో తొలుత మంత్రి పార్థసారథి ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ ఆడియో విజువల్(ఏవీ)ని విడుదల చేయగా, మంత్రి కొల్లు రవీంద్ర అవార్డుల బ్రోచర్ ను విడుదల చేశారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అవార్డుల లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఛాంబర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో రిజిస్టర్ / పనిచేస్తున్న సంస్థలు తమ నామినేషన్లను ధాఖలు చేయడానికి అర్హులని అన్నారు. నామినేషన్లను జూలై 30 లోపు ధాఖలు చేయాలని సూచించారు. నామినేషన్ల ధాఖలు కోసం వెబ్ సైట్ ను సందర్శించాల్సిందిగా కోరారు.

విజేతలను ఈ ఏడాది ఆగస్టు 30న నిర్వహించే కార్యక్రమంలో అవార్డులతో సత్కరించనున్నామని తెలిపారు. ఇతర వివరాలకు 9121221473, 9121221474, 9912092222 నెంబర్లను సంప్రదించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చని 'కూటమి' ప్రభుత్వం

## కౌన్సిల్‌లో విపక్షనేత బొత్స



**విజయనగరం, జులై 3 (ప్రభాతవార్త ప్రతినిధి) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు, ఇచ్చిన మాటను అమలు చేయకుండా ఏడాది కాలంలో రాష్ట్ర ప్రజలను మోసం, దగా చేసిందని మాజీ మంత్రి, శాసన మండలిలో ప్రతిపక్ష పార్టీ నాయకుడు బొత్స సత్యనారాయణ విమర్శించారు. గురువారం వైసీపీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం స్థానిక జగన్నాథ ఫంక్షన్ హాల్ లో వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఇంత వేగంగా ప్రతిపక్షానికి పని చెబుతారని అనుకోలేదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రణాళిక చాలా పవిత్రమైందన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తారని నమ్మిన ప్రజలను మోసం చేసిందన్నారు. అధికార పక్షం ఇచ్చిన వాగ్దానాలను మెడలు వంచి అమలు చేయాల్సిన బాధ్యత ప్రతిపక్ష పార్టీపై ఉందన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలు ఇచిన నమ్మకాన్ని త్రికరణ శుద్ధితో అమలు చేస్తామని ప్రమాణ పత్రం విడుదల చేసి నేడు అమలు చేయకుండా మోసం చేసారన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రతిపక్ష పార్టీ గా తాము అడిగితే తాట తీస్తామని బెదిరిస్తున్నారన్నారు. ఎవరు తాట తీస్తారో ప్రజలే తేలుస్తారన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ప్రతి సారి మహిళలు, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రతి మహిళకు నెలకు 1,500 ఇస్తామని చెప్పారని, ఎక్కడ ఇచ్చారని, నిరుద్యోగ భృతి మూడు వేలు అన్నారని, ఇంత వరకూ ఎంతమంది కి ఇచ్చారని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఇలా అడిగితే బెదిస్తున్నారని, ఇలాంటి తాటాకు చప్పుళ్లకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడేది లేదన్నారు. ఏడాది కాలంలో రైతులకు ఇస్తామన్న అన్నదాత సుఖీభవ డబ్బులు ఏవని ప్రశ్నించారు. చంద్రబాబు 100 అబద్ధాలు ఆడితే లోకేష్ 200 అబద్ధాలు ఆక్షేపించారు.

# స్వర్ణాంధ్ర 2047లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనిత

## పి 4లో భాగంగా 264 కుటుంబాలను దత్తత తీసుకుంటా - మంత్రి కొండపల్లి శ్రీనివాస్

### స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రణాళిక, పి4 కార్యక్రమాలపై సమీక్షించిన మంత్రులు



**విజయనగరం, జూలై 3 ప్రభాతవార్త ప్రతినిధి:** స్వర్ణాంధ్ర 2047లో భాగంగా రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం విజన్ ప్రణాళిక రూపొందించిందని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రణాళిక, పి.4 కార్యక్రమాలపై మంత్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి వచ్చే ఐదేళ్లకు ఒక ప్రణాళిక, 2047 నాటికి మరో ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. 3 సెక్టార్లు, 5 సబ్ సెక్టార్లలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా చేసుకోవడం జరిగిందన్నారు. రానున్న ఐదేళ్లలో వ్యవసాయంలో రెట్టింపు అభివృద్ధిని సాధించాలనే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించామన్నారు. ఇందుకోసం వ్యవసాయ, అనుబంధ రంగాలలో సాగులో లేకుండా ఉన్న భూములను గుర్తించి, ప్రత్యామ్నాయ పంటలు, అంతర పంటలు వేసి సాగును పెంచి, దిగుబడిని కూడా పెంచి, మార్కెటింగ్‌కు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అందుకోసం వ్యవసాయ, అనుబంధ శాఖలు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సమగ్ర ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. జిల్లాకు వ్యవసాయాధారిత పరిశ్రమలు వచ్చేలా క్షేత్ర స్థాయిలో ప్లానింగ్ ఉండాలని, ప్రణాళికలను కార్యాచరణలోకి తేవడం ముఖ్యమని మంత్రి తెలిపారు. ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఉద్యాన పంటలకు ఎక్కువగా అవకాశం ఉందని, అందులో వాణిజ్య పంటలకు ఎక్కువ గిరాకీ ఉంటుందని, ఈ పంటల పై ప్రభుత్వం సబ్సిడీ కూడా అందిస్తోందని, దీనిపై విస్తృత ప్రచారం జరగాలని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ కోసం కేంద్ర ప్రభుత్వం క్లస్టర్ మాపింగ్ క్రింద సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో మ్యాంగో క్లస్టర్ మాపింగ్ చేస్తున్నట్లు తెలిపారు. సర్వీస్ సెక్టార్ క్రింద పర్యాటక రంగంలో సన్ రే రిసార్ట్స్ 150 కోట్లతో, ఎయిర్ పోర్ట్ నందు జి.ఎం.ఆర్ వారు 150 కోట్లతో అదాని గ్రూప్ 100 కోట్లతో హోటళ్ళను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు.

అలాగే ఎకో టూరిజం క్రింద తాటిపూడి జలాశయంను అభివృద్ధి చేయడానికి 23 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున మాట్లాడుతూ జిల్లా పర్యాటక కేంద్రాలను వెబ్‌సైట్‌లో పెట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని తెలిపారు. పి4 లో భాగంగా తాను ఒక కుటుంబాన్ని దత్తత తీసుకున్నట్లు జిల్లా ఇంచార్జ్ మంత్రి అనిత వెల్లడించారు. పి4 అంటే ఆర్థిక అంశాలే కాదని, విద్య తదితర ఆర్థికేతర అంశాలలో కూడా సహాయ పడవచ్చునని తెలిపారు. జిల్లాలో 6700 బంగారు కుటుంబాలు ఉన్నాయని, అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ దత్తత తీసుకునేందుకు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు.

# ఇంటర్మీడియట్ ప్రవేశాల గడువు పొడిగింపు

**విజయవాడ జులై 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల గడువును ఈ నెల 31 వరకు పొడిగించినట్లు ఇంటర్మీడియట్ విద్యా శాఖ డైరెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 30 తో ప్రవేశాలకు గడువు ముగిసింది. కొన్ని కళాశాలల అభ్యర్థన మేరకు ప్రవేశాల గడువును పొడిగించారు. పదో తరగతిలో సప్లిమెంటరీ పరీక్షలతో కలిపి మొత్తం 5,92,602 మంది ఉత్తీర్ణత సాధించగా ఇప్పటి వరకు ఇంటర్మీడియట్‌లో 4.90 లక్షల మంది చేరారు. కొంత మంది ఐటీఐ, పాలిటెక్నిక్, ఇతరత్రా కోర్సుల్లో ప్రవేశాలు పొందారు.

# శాంతినారాయణకు ప్రతిభా పురస్కారం

## - పలు సాహితీ సంస్థల శుభాకాంక్షలు



**అనంతపురము, జూలై 3 ప్రభాత వార్తబ్యూరో** ప్రసిద్ధ నవలా కథా రచయిత, కవి, కాలమిస్టు, సాహిత్య సేవకుడు డా. శాంతి నారాయణకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం 2023వ సంవత్సరానికి నవలా/కథా విభాగంలో ప్రతిభా పురస్కారం ప్రకటించింది. ఈ సందర్భంగా డా. శాంతి నారాయణకు శ్రీశ్రీ కళావేదిక, అభ్యుదయ రచయితల సంఘం, సాహిత్య భారతి, ఉమ్మడిశెట్టి సాహిత్య ట్రస్ట్, జిల్లా రచయితల సంఘం, తెలుగు వెలుగు, సాహిత్య భారతి, స్పందన అనంతకవుల వేదిక, సాహితీ స్రవంతి, మానవత, అనంత సాహితీ ప్రస్థానం ట్రస్ట్, ఉమరాలీషా సాహిత్య సంస్థ, తెలుగు భాషా సంరక్షణ సమితి, తపన సాహిత్య వేదిక మొదలైన సాహితీ సాంస్కృతిక సామాజిక సంఘాలు శుభాకాంక్షలు చెప్పాయి. డా. శాంతి నారాయణ దాదాపు 70 కథానికలు, నాలుగు నవలలు రచించారు. రెండు సంపుటాలు కవిత్వం రాశారు. నాగలకట్ట సుద్దులు రెండు సంపుటాలు ప్రచురించారు. అనంతపురం జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా అద్భుతంగా పనిచేశారు. విమలాశాంతి సాహితీ సామాజిక సేవాసమితి ద్వారా రచయితలకు పురస్కారాలను, సీనియర్ రచయితలకు జీవిత సాఫల్య పురస్కారాలను ప్రదానం చేస్తున్నారు.

# 'సింగిల్స్ మూవీ పైరసీ విక్రేత అరెస్ట్

## తూర్పుగోదావరి జిల్లా నుంచి వచ్చి యేడాదిగా అక్రమ వ్యవహారం

## 40 సినిమాలు పైరసీ చేసినట్లు పోలీసులు వెల్లడి

## తెలుగు సినీపరిశ్రమకు రూ. 3,700 కోట్ల నష్టం



**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** ఓ తెలుగు చిత్రాన్ని సింగిల్ స్క్రీన్‌పై డిజిటల్ వీడియో తీసి అదే ఆన్‌లైన్‌లో అక్రమంగా విక్రయించిన పైరసీ దారుడును గురువారం నగర సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఏడాదిలో నలభై వరకు చిత్రాలను పైరసీ చేసినట్లు గుర్తించారు. ఇన్‌స్పెక్టర్ నరేశ్ తెలి పిన వివరాల ప్రకారం ఏపీ ఈస్ట్‌గోదావరి జిల్లాకు చెందిన జన కిరణ్‌కుమార్ (29) నగరానికి వచ్చి వనస్థలిపురంలోని ఎన్జీవో కాలనీలో ఏసీ టెక్ని షియన్‌గా పనిచేస్తున్నాడు. ఈజీమని సంపాదించేందుకు మూవీ పైరసీ చేయ డం మొదలెట్టాడు. ఇందుకు సంబంధించిన పైరసీ మూవీలను కొనుగోలు చేసేవారిని పరిచయం చేసుకున్నాడు. దీంతో ఏడాదిగా పైరసీలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. అయితే మూవీ కంటెంట్‌ల లింక్‌లు పంపించి ఒప్పందం చేసుకుంటాడు. తాజాగా గత నెలలో 'సింగిల్స్ తెలుగుచిత్రం విడు దలైంది. అయితే నగరంలోని ఓ థియేటర్‌లోనే బ్లాక్‌లో టికెట్టు కొను గోలు చేసి మొబైల్‌తో సినిమాను అక్రమంగా వీడియో తీశాడు. ఆ తర్వాత ఈమెయిల్‌లో ముందు సమాచారం ఇవ్వడం ఆపై ఎవరికీ అనుమానం రాకుండా భద్రత చర్యలు చేపట్టి ఆన్‌లైన్ టెలిగ్రామ్‌లో పంపిస్తున్నాడు. పైరసీ గ్రూపులు అయిన తమిళ్‌ఎంవీ, తమిళ్‌బ్లాస్టర్స్‌తో పాటు మరొకటి దానికి పంపించి ఒక్కో సినిమాకు క్రిప్టో కరెన్సీలో చెల్లింపులు జరిగేలా రాజీ కుదుర్చుకొని వాటిని భారత్ కరెన్సీలోకి మార్చుకుంటున్నాడు. ఇటీవల సినిమాపై అనుమానం తలెత్తడంతో టీఎఫ్‌సీసీ ప్రతినిధి మణీంద్రబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతేడాది తెలుగు ఇండస్ట్రీ రూ.3700కోట్లు నష్టపోయిందని ఆయన పేర్కొన్నారు. వెంటనే దర్యాప్తు చేపట్టిన సీసీఎస్ పోలీసులు నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లను స్వాధీనపరుచుకొని రిమాండ్‌కు తరలించారు.

**పైరసీపై కఠినచర్యలు: ఎఫ్‌డిసి చైర్మన్ దిల్‌రాజు**

సినీ పరిశ్రమలో పైరసీని అరికట్టేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని, ఇందు కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. ఎఫ్‌డీసీ ఎండీ సిహెచ్ ప్రియాంక తో మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఉప ముఖ్యమంత్రితో పలు కీలక సమావేశాలు నిర్వహిం చామని, సినిమా ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. అవసరమైతే నూతన నిబంధనల రూపకల్పన కూడా చేస్తామని చెప్పారు. ఎఫ్‌డీసీ నోడల్ ఏజెన్సీగా, ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సైబర్ సెల్, పోలీస్ శాఖల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, సినిమా షూటింగ్ లకు ఆన్‌లైన్ అనుమతుల ప్రాసెస్‌తో పాటు వీడియో పైరసీ నియంత్రణకు కఠిన చర్యలు ఉంటాయని దిల్ రాజు పేర్కొన్నారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందరం కలిసి ఈ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని వివరించారు. ఎఫ్‌డీసీ ఎండీ సిహెచ్. ప్రియాంక మాట్లాడుతూ సినిమా జర్నలిస్టుల అక్రిడిటేషన్ అంశంపై సమీక్ష జరిపి, సాధ్యసాధ్యాలపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇండస్ట్రీ సమస్యలపై ఎవరైనా తమ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి తప్పకుండ తాము కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

# కురిడి గ్రామంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మామిడి పండ్లు పంపిణీ

**అరకు రూరల్, డుంబ్రిగుడ, జులై 3, ప్రభాత వార్త :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంతంపై ప్రత్యేకమైన అభిమానాన్ని చూపిస్తున్నారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను అల్లూరి జిల్లా పర్యటన ద్వారా తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నారు. అలాగే గిరిజన గ్రామాల్లో సందర్శించి గ్రామస్థులతో ఆప్యాయతగా మాట్లాడి వారి అవసరాలను గుర్తిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకులోయ నియోజకవర్గం పరిధిలోని కురిడి గ్రామస్తులకు డిప్యూటీ సీఎం తన సొంత తోట లో ఆర్గానిక్ పద్ధతి న పండించిన మామిడి పండ్లను తన సిబ్బంది ద్వారా పంపించి ప్రతి ఒక్కరికి అందజేశారు. కాగా ఇటీవల అల్లూరు జిల్లా పర్యటన అనంతరం ఉప ముఖ్యమంత్రి అరకులోయ నియోజకవర్గం డుంబ్రిగుడ మండలం పరిధిలోని పెదపాడు గ్రామానికి పాదరక్షలు ( చెప్పులు ) పంపించి తన అభిమానాన్ని చూపించిన సంగతి విధితమే. అదేవిధంగా మరోసారి అదే మండలం పరిధిలోని కురిడి గ్రామస్తులకు తన సొంత తోట లో పండించిన మామిడి పండ్లను తన సిబ్బంది ద్వారా ప్రత్యేకంగా పంపించి పంపిణీ చేసి మరోసారి తన అభిమానాన్ని గిరిజనులతో పాలుపంచుకున్నారు. డిప్యూటీ సీఎం హోదాలో ఉంటూ మారుమూల గిరిజన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి, తమ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, తమ అవసరాలను గుర్తిస్తుండడం తమకు ఎంతో ఆనందంగా ఉందని, పవన్ బాబు పది కాలాలపాటు చల్లగా ఉండాలని ఈ సందర్భంగా గిరిజనులు డిప్యూటీ సీఎం కి తమ ఆశీస్సులను అందజేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన సొంత తోటలో పండించిన మామిడి

పండ్లను ప్రత్యేకంగా తమ గ్రామానికి పంపించి మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారని కురిడి గ్రామస్తులు ఆనందంగా చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజనులపై తన ప్రత్యేక అభిమానాన్ని చూపిస్తున్నారనడానికి, గిరిజన గ్రామాల్లో ఆయన చేపడుతున్న కార్యక్రమాలే నిదర్శనంగా పేర్కొనవచ్చు.

# రెవెన్యూ అంశాలపై వ్యవసాయ అధికారులు అవగాహన కలిగిఉండాలి : వ్యవసాయ సంచాలకులు ఢిల్లీరావు

## - అన్నదాత సుఖీభవ పథకం నకు గ్రీవెన్స్ మాడ్యులు నేడు విడుదల

**విజయవాడ, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కు సంబంధించి ల్యాండ్ మాడ్యూల్స్ లో గ్రామ స్థాయిలో ఎదురయ్యే వివిధ రెవెన్యూ అంశాలపై క్షేత్ర స్థాయిలోనీ వ్యవసాయ అధికారులు సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు తెలియచేశారు. క్షేత్ర స్థాయిలో గ్రామం మొత్తంగా పరిష్కారం కానీ రెవెన్యూ రికార్డులు 1బి లో లేని గ్రామాలు, మునిసిపాలిటీ లలో కలవటం వల్ల వెబ్లాండ్ లో లేని గ్రామాలు, భూముల రీసర్వే వల్ల పరిష్కారం కానీ గ్రామాలు, ఎస్టేట్ మరియు ఇనామ్ భూముల రద్దు చట్టం పరిధిలోని గ్రామాలు సొసైటీ భూముల నోషనల్ ఖాతాలు తదితర అంశాలపై వెబ్లాండ్ లో ఏర్పడుతున్న కొన్ని ప్రతిబంధకాలను ప్రస్తావిస్తూ లేని గ్రామాలు భూముల రీసర్వే వల్ల పరిష్కారం కానీ గ్రామాలు, ఎస్టేట్ ఇనామ్ భూముల రద్దు చట్టం పరిధిలోని గ్రామాలు సొసైటీ భూముల నోషనల్ ఖాతాలు అంశాలపై వెబ్లాండ్ లో ఏర్పడుతున్న కొన్ని ప్రతిబంధకాలను ప్రస్తావిస్తూ ఖాతాదారు బ్రతికే ఉన్నా, ఆధార్ తప్పుగా వెబ్ల్యాండ్ 1.0 మరియు 2.0లో నమోదయిన నేపథ్యం లో .క్రియాశీలకంగా లేని ఖాతాదారులు (సరైన లేదా తప్పుగా ఆధార్ పొందుపరిచినవారు) ల అంశమును పరిశీలిస్తే మరణించిన ఖాతా దారులు ఇంకా వెబ్ల్యాండ్‌లో ప్రత్యక్షమవు తుండటం. వీరిలో కొందరి ఆధార్ ఖాతాదారు స్వంతంగా ఉండటం మరియు ఇతరుల ఆధార్ ఉండటం వల్ల సమస్య ఎదు రవడం వల్ల మ్యుటేషన్ లలో వారసత్వ మార్పు లు చేసు కునేం దుకు ఆ టం కం ఏర్పడటం వల్ల ప్రభుత్వం నుండి ప్ర యో జ నా ల లబ్ధిలో సమస్యలు ఏర్పడుతున్నాయి ఇటువంటి వాటికి పరిష్కారం గా ఫీల్డ్‌లో మరణ



ధృవీకరణ జత చేసి, వెబ్ల్యాండ్‌లో మ్యుటేషన్ ద్వారా ఖాతా మార్చాలి. పట్టా భూమిని ఎవరి ఖాతాకి కేటాయించకుండా మిగులు భూమిగా చూపడం 1 లక్ష సిరీస్‌లో ఖాతాలు ఉండి ఆధార్ ను పొందుపరచకపోవడంఆధార్ లింక్ లేకపోవడం వల్ల, లబ్దిదారుల గుర్తింపు సాధ్యం కాకపోవడం జరుగుతుంది .ఆటో మ్యుటేషన్ గ్రామాలలో 5000+ సిరీస్ ఖాతాలుఫీల్డ్ సిబ్బంది నోషనల్‌గా భావించే అవకాశం ఉండటం ఆటోమేటెడ్‌గా వచ్చిన సిరీస్ ఖాతాలను కొన్ని సందర్భాల్లో ఫీల్డ్ సిబ్బంది తప్పుడు అర్థంతో నోషనల్‌గా పరిగణిస్తున్ననందు దీన) సాంకేతిక లోపం వల్ల వాస్తవంగా భూమి ఉన్న ఎటువంటి భూమి లేని ఖాతాలు గా నమోదు అవ్వటం డేటా లోపాల వల్ల విస్తీర్ణమును చూపించకపోవడం విచారకరం.

# దుర్గమ్మకు వెండి పట్టీల కానుక

**ఇంద్రకీలాద్రి, జూలై 3, ప్రభాతవార్త** దుర్గమ్మ వారికి పలువురు భక్తబృందాల వారు గురువారం ఆషాడం సారెను సమర్పించారు. మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ పలు ప్రాంతాలకు చెందిన బృందాలు తమ ఇంటి ఆడపడుచుగా భావించి దుర్గమ్మవారికి సారె సమర్పించారు. ఆషాడం సారె సమర్పించిన భక్తుల బృందాలకు దుర్గమ్మవారి దర్శనంఏర్పాటు చేసిన అధికారులు అన్నప్రసాదాలు అందించారు. శుక్రవారం నాడు గురుపూర్ణిమ సందర్భంగా పెద్ద ఎత్తున దుర్గమ్మవారి దర్శనానికి భక్తులు వచ్చే అవకాశమున్నందున అంతరాలయ, విఐపి దర్శనాల రద్దు యోచన చేస్తున్నట్లు ఇఓ తెలిపారు. శాకంబరి ఉత్సవాల ముగింపు ఈనెల 10 న జరిగే వరకు ఈ రద్దీ వుంటుందని భావిస్తున్నా మన్నారు. శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిర్వహిస్తున్న పోరంకిలోని వేదపాఠశాలను ఇఓ వికె శీనా నాయక్ గురువారం పరిశీలించారు. గతనెలలో తాను చేసిన పరిశీలన సందర్భంగా చెప్పిన పనుల స్థితి గురించి విచారించారు. మరుగుదొడ్ల రిపేర్, ఆర్వోప్లాంట్, కిటికీల రిపేర్లు పూర్తయ్యాయయని ఉపాధ్యాయులు ఇఓకు తెలిపారు. విద్యార్థులకు ఆటమైదానంలో కలుపు మొక్కలు తొలగింపు, బిల్డింగ్ స్లాబ్ రిపేర్లు త్వరగా పూర్తి చేయాలని ఇఓ ఆదేశించారు. కార్యక్రమంలో వేదపాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వేదపండితులు, ఆలయ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి మాజీ మంత్రి సిద్దా రాఘవరావు గురువారం రు1లక్ష 1వెయ్యి లను విరాళంగా ఈఓకు అందించారు. శిద్దారాఘవరావు దంపతులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం వారికి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు.



వెండి పట్టీలు కానుక అందిస్తున్న దాతలు

# జోలెపట్టిన రఘువీరారెడ్డి..

## ఆధ్యాత్మికతలో మునిగి తేలుతున్న మాజీ మంత్రి

**అనంతపురం, జులై 3, (ప్రభాతవార్త బ్యూరో)** శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం లో షిరిడి సాయి మందిరంలో ఈనెల 10వ తేదీన గురు పౌర్ణమి సందర్భంగా అన్నదానం చేసేందుకు వీలుగా సిడబ్ల్యుసి సభ్యుడు, మాజీమంత్రి నీలకంఠాపురం రఘు వీరారెడ్డి గురువారం బిచ్చటన చేశారు. శ్రీ నీలకంఠాపురం గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ హోదాలో రఘువీరారెడ్డి ఇతర భక్తులతో కలిసి జోల బట్టి నీలకంఠాపురం, గోవిందపల్లి, ముద్దలపల్లి, సంకె పాలెం గ్రామాల్లో బిచ్చడం చేసి డబ్బులు, బియ్యము తదితర వాటిని భక్తులతో స్వీకరించడం విశేషం.. ఈ కార్యక్రమంలో ఎస్కెయూ ప్రొఫెసర్ సదాశివరెడ్డి , తదితర గ్రామస్తులు కూడా పాల్గొన్నారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, కొణిజేటి రోశయ్య మంత్రివర్గాల్లో కీలక మంత్రిగా , పిసిసి అధ్యక్షుడు , తదితర పదవులలో రాణించి ప్రస్తుతం సిడబ్ల్యుసి సభ్యునిగా కొనసాగుతున్నారు.



భిక్షాటన చేస్తున్న సిడబ్ల్యుసి సభ్యుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డి దృశ్యాలు

# 5వ తేదీన బి.టి.పి పనులు తిరిగి ప్రారంభిస్తాం

## కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

**అనంతపురం, జులై 3, (ప్రభాతవార్త బ్యూరో)** కళ్యాణ్ దుర్గం ప్రాంతానికి జీవనాడి అయిన బీటీపీ ప్రాజెక్టు పనులుఈ నెల 5న తిరిగి పునఃప్రారంభం చేస్తున్నామని, ఇక శ్రీరామిరెడ్డి నీళ్లు ఒకటి రెండు రోజుల్లో అన్ని గ్రామాలకు అందుతాయి కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు వెల్లడించారు.. ఎంపీ అంబికా లక్ష్మినారాయణతో కలిసి కళ్యాణ్ దుర్గం నియోజకవర్గము సెట్టూరు మండలంలో గురువారం ఎమ్మెల్యే సురేంద్రబాబు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం కింద ఎంపీ ,ఎమ్మెల్యే తదితర టిడిపి నేతలు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఉషాశ్రీ చరణ్ ఇక్కడ ఉన్న వనరులను పూర్తిగా దోచేసి, ఇక్కడి నుంచి పలాయనం చిత్తగించింది అని ఆరోపించారు. ఆమెకు భయపడి ఎంపీగా ఉన్న తలారి రంగయ్య కళ్యాణదుర్గం ప్రాంతంలో తిరగడానికి కూడా రాలేదు అని, నేడు ఆర్డీటీ పేరు చెప్పి పాదయాత్ర చేశారు అంటే కేవలం ఆయన ఉనికి కోసం మాత్రమే అన్నారు.

ఆర్డీటీ కి ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు ఇప్పించే విషయంలో రాష్ట్ర యువనాయకులు మంత్రి నారా లోకేష్ , కేంద్రమంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారని, కేవలం ఒక్క ఆర్డీటీకే ఇలాంటి చారిటి ట్రస్టులు అన్నింటికీ ఇబ్బందిగా ఉంది.. ఇంకా కొందరు ఎదో క్యూ ఆర్ కోడ్ అంటూ గ్రామాల్లోకి వస్తున్నారని, వారికి అక్రమాలు చేయడం స్కాములు చేయడమే తెలుసని మరి క్యూ ఆర్ కోడ్ అని మీ అకౌంట్లలో డబ్బులు కొట్టేస్తారు జాగ్రత్తగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

04-7Pg5.qxd:04-7Pg5.qxd 1/1/02 7:43 AM Page 1



# కొవిడ్ టీకాపై ఆందోళన వద్దు



## ఆకస్మిక మరణాలకు ఆ టీకాతో సంబంధం లేదు..

### వ్యాక్సిన్లు పూర్తిగా సురక్షితం: సీరమ్ ఇన్‌స్టిట్యూట్, ఎయిమ్స్

**న్యూఢిల్లీ,జులై 3:** కొవిడ్ వ్యాక్సిన్‌లపై మరోసారి ఆందోళనలు నెలకొంటున్న వేళ ప్రముఖ టీకాల తయారీ సంస్థ సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎస్‌ఐఐ) స్పందించింది. వ్యాక్సిన్లు సురక్షితమేనని, శాస్త్రీయంగానూ రుజువైందని స్పష్టం చేసింది. ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలకు మధ్య సంబంధం లేదని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే రెండు సమగ్ర అధ్యయనాల్లో తేలిక విషయాన్ని గుర్తు చేసిన సీరమ్.. వాటిని ధ్రువీకరిస్తున్నామని పేర్కొంది. కర్ణాటకలోని హాసన్ జిల్లాలో గుండె సంబంధిత సమస్యలతో ఇటీవల నెల రోజుల వ్యవధిలోనే 20 మంది మరణించడాన్ని కొవిడ్ టీకాతో ముడిపెడుతూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆందోళనలకు దారితీశాయి. వీటిపై కేంద్ర ఆరోగ్య శాఖ ఇప్పటికే స్పష్టతనివ్వగా తాజాగా ఎయిమ్స్ వైద్యులు కూడా టీకాల పనితీరుపై మాట్లాడారు.

**టీకాలతో సంబంధం లేదు: గులేరియా**

'ఆకస్మిక గుండెపోటు కారణంగా యుక్తవయసు వారు చనిపోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. వీటిపై ఇప్పటికే అధ్యయనాలు జరిగాయి. భారతీయ వైద్య పరిశోధన మండలి (ఐసిఎంఆర్), ఎయిమ్స్ ఆధ్వర్యంలో జరిగిన రెండు సమగ్ర అధ్యయనాల్లో ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలకు సంబంధం లేదని తేలింది. అన్ని టీకాలు, ఔషధాలతో కొన్ని దుష్పరిణామాలు ఉన్నట్లే.. ఈ టీకాలకు కొన్ని ఉంటాయి. కానీ, గుండెపోటు మరణాలకు వీటికి సంబంధం లేదు. ఈ విషయాన్ని ఏ అధ్యయం వెల్లడించలేదు' అని ఢిల్లీ ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ డా. రణ్‌దీప్ గులేరియా పేర్కొన్నారు.

**ఎటువంటి హాని లేదు: డాక్టర్ రాజీవ్ నారంగ్**

'గుండెపోటుకు సంబంధించి యువకులు, వృద్ధులకు కారణాలు వేరుగా ఉంటాయనే విషయం మనందరికీ తెలుసు. వాస్తవానికి ఆకస్మిక గుండెపోటు ముప్పు కొవిడ్ టీకాలు తీసుకున్న వారికి తక్కువగా ఉన్నట్లు ఐసి ఎంఆర్, ఎయిమ్స్ అధ్యయనాల్లో తేలింది. కొవిడ్ వ్యాక్సిన్‌తో ప్రయోజనం తప్ప ఎటువంటి హాని లేదని స్పష్టంగా రుజువైంది' అని ఎయిమ్స్ కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజీవ్ నారంగ్ వెల్లడించారు. మరోవైపు యుక్తవయసువారి ఆకస్మిక మరణాలకు జీవనశైలి, ముందస్తు ఆరోగ్య సమస్యలే కారణం తప్పితే కొవిడ్ వ్యాక్సిన్ కాదని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది. దేశీయంగా తయారైన కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితంగా, సమర్థంగా పనిచేస్తున్నాయని, తీవ్ర దుష్పరిణామాలు సంభవించిన ఉదంతాలు అత్యంత అరుదుగా కనిపించాయని ఐసిఎంఆర్, జాతీయ రోగ నియంత్రణ కేంద్రం (ఎన్‌సిడిసి) అధ్యయనాలు వెల్లడించినట్లు వివరించింది.



## హమాస్‌ను పూర్తిగా తుడిచిపెట్టేస్తాం..

### -ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

**టెల్‌అవీవ్, జులై 3:** హమాస్‌ను పూర్తిగా తుడిచిపెట్టేస్తామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. గాజాలో 60 రోజులపాటు కాల్పుల విరమణకు అవసరమైన షరతులను ఇజ్రాయెల్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన తరుణంలో ఈ స్పందన వచ్చింది. 'హమాస్ ఉండదు.. హమస్థాన్ ఉండదు. ఆ విషయంలో మేం వెనక్కి తగ్గబోం. ఆ సంస్థను తుడిచి పెట్టేస్తాం' అని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ నెతన్యాహు వ్యాఖ్యలు చేశారు. యుద్ధాన్ని నిలువరించడానికి ఈజిప్టు, ఖతార్‌నుంచి వస్తున్న కాల్పుల విరమణ ఒప్పందాలను హమాస్ పరిశీలిస్తున్నదశలో ఈవ్యాఖ్యలుచేయడం గమనార్హం. కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ఓకే చెప్పిందని, హమాస్ కూడా అంగీకరించాలని ఇటీవల ట్రంప్ ప్రతిపాదించారు. అందుకు తాము సిద్ధమేనని చెప్పిన హమాస్.. గాజాపై యుద్ధాన్ని శాశ్వతంగా ఇజ్రాయెల్ ముగిస్తామంటేనే సంధి చేసుకుంటామని స్పష్టం చేసింది. గాజా భూభాగాల నుంచి ఇజ్రాయెల్ సైన్యం పూర్తిగా వెనక్కి వెళితే దానికి బదులుగా మిగిలిన 50 మంది బందీలను విడుదల చేస్తామని తీవ్రవాద సంస్థ ప్రతినిధి తాహెర్ అల్-నును తెలిపారు. యుద్ధాన్ని ముగిస్తామంటే చర్చలకు సిద్ధమేనని వెల్లడించారు. అయితే, ఆయుధాలు అప్పగించి హమాస్ లొంగిపోవాలని పాలస్తీనాను వీడి వెళ్లిపోవటానికి అంగీకరిస్తేనే 60 రోజుల కాల్పుల విరమణకు అంగీకరిస్తామని ఇజ్రాయెల్ తెలిపింది. యుద్ధానంతరం గాజాలో హమాస్ కనిపించడానికి వీల్లేదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పష్టం చేశారు.

## వైట్‌హౌస్‌నుంచి జుకర్‌బర్గ్‌ను బయటకు పంపించేసారా?

### ట్రంప్‌పై వైరల్ అవుతున్న సంచలన కథనాలు

**వాషింగ్టన్,జులై 3:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యంత కీలకమైన సమావేశంలో ఉండగా మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ అనూహ్యంగా ప్రత్యక్షం కావడం, ఆయన్ను బయటకు పంపించేశారంటూ భారీ ఎత్తున ప్రచారంలోకి వచ్చింది. ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది. అయితే, ఈ ఆరోపణలను అప్పటి వైట్‌హౌస్ వర్గాలు తోసిపుచ్చడంతో అసలు ఏం జరిగిందనే దానిపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఓవల్ ఆఫీస్‌లో డొనాల్డ్ ట్రంప్ అమెరికా వైమానిక దళానికి చెందిన ఉన్నతాధికారులతో తర్వాతి తరం యుద్ధ విమానాల గురించి అత్యంత రహస్యంగా చర్చిస్తున్నారు. ఆ సమయంలో మార్క్ జుకర్‌బర్గ్ హఠాత్తుగా సమావేశంలోకి వచ్చారని మీడియా వార్తలొచ్చాయి. అత్యంత కీలకమైన ఈ భేటీలో పాల్గొనేందుకు జుకర్‌బర్గ్‌కు ఎలాంటి భద్రతా అనుమతులు లేవు. దీంతో ఆయన్ను అక్కడ చూసిన సైనిక అధికారులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారని ఆ కథనం తెలిపింది. పరిస్థితిని అర్థం చేసుకున్న అధికారులు, సమావేశం కొనసాగించడానికి వీలుగా జుకర్‌బర్గ్‌ను గదిలో నుంచి బయటకు వెళ్లి వేచి ఉండాల్సిందిగా కోరినట్టు సమాచారం. ఓవల్ ఆఫీస్‌లో గోప్యత కొరవడటంపై అధికారులు ఆశ్చర్యపోయారని ఒక అధికారి ఈ పరిస్థితిని 'వింత ప్రపంచంలా ఉంది' అని వ్యాఖ్యానించారు. సమావేశం నుంచి జుకర్‌బర్గ్‌ను బయటకు పంపించారనే వార్తల్లో వాస్తవం లేదని, అసలు విషయాన్ని తప్పుగా చిత్రీకరిస్తున్నారని ఆయన తెలిపారు. అధ్యక్షుడు ట్రంప్ అభ్యర్థన మేరకే జుకర్‌బర్గ్ కేవలం పలకరించడానికి మాత్రమే లోపలికి వచ్చారని ఆ అధికారి వివరించారు. సైనిక అధికారులతో సమావేశం ముగిసిన తర్వాత జుకర్‌బర్గ్‌తో ట్రంప్‌కు వేరేభేటీ ఖరారైందని, అందుకే పలకరించి బయటకు వెళ్లి తన మీటింగ్ కోసం వేచి ఉన్నారని స్పష్టం చేశారు.



## అమెరికాలోని షికాగోలో కాల్పులు..

### నలుగురు మృతి, 14 మందికి గాయాలు!

**వాషింగ్టన్, జులై 3:** అమెరికాలోని షికాగోలో కాల్పులు కలకలం రేపాయి. ఓ గుర్తు తెలియని దుండగుడు జరిపిన కాల్పుల్లో నలుగురు మృతి చెందగా 14 మందికి గాయాలయ్యాయి. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. చికాగోలోని రివర్ నార్త్ పరిసరాల్లో ఉన్న ఓ రెస్టారెంట్ దగ్గర ఓ ఆల్బమ్ రిలీజ్ పార్టీ జరుగుతోంది. అదే సమయంలో అక్కడ లాంజ్‌లో ఉన్న వారిపై ఓ దుండగుడు కాల్పులు జరిపి పారిపోయినట్లు పోలీసులు వెల్లడించారు. మొత్తంగా 13 మంది మహిళలు, అయిదుగురు పురుషులపై కాల్పులు జరగ్గా వీరిలో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. బాధితుల వయసు 21-32 మధ్య ఉందని వీరిని స్థానిక ఆసుపత్రులకు తరలించినట్లు పేర్కొన్నారు.

## వారసుని ఎంపికలో దలైలామాకు మాత్రమే పూర్తి అధికారం

### కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ,జులై 3:** టిబెటన్ బౌద్ధ గురువు దలైలామా వారసుడి ఎంపిక విషయంలో చైనా చేస్తున్న వాదనలను భారత్ తీవ్రంగా ఖండించింది. 15వ దలైలామాను ఎన్నుకునే అధికారం పూర్తిగా ప్రస్తుత దలైలామాకు, ఆయన సంస్థకు మాత్రమే ఉంటుందని, ఈ విషయంలో ఇతరుల జోక్యానికి తావులేదని గురువారం స్పష్టం చేసింది. చైనా డిమాండ్‌ను తోసిపుచ్చుతూ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. తన వారసుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని, దీనిపై నిర్ణయం తీసుకునే అధికారం గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టుకు మాత్రమే ఉందని దలైలామా ప్రకటించారు. ఈ ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే చైనా స్పందించింది. తదుపరి దలైలామా ఎంపికకు తమ ఆమోదముద్ర తప్పనిసరి అని, తమ విధానాలకు అనుగుణంగానే ఈ ప్రక్రియ జరగాలని డిమాండ్ చేసింది. చైనా వాదనపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. "దలైలామా వారసుడిని నిర్ణయించే అధికారం విషయంలో జోక్యం చేసుకునే హక్కు ఎవరికీ లేదు. ఆ నిర్ణయం పూర్తిగా ఆయన చేతుల్లోనే ఉంటుంది. దలైలామా స్థానం కేవలం టిబెటన్లకే కాక, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అనుచరులందరికీ ఎంతో ముఖ్యమైనదని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు తేల్చిచెప్పారు.

## జపాన్‌లో రెండు వారాల్లో 900 సార్లు భూప్రకంపనలు!

**టోక్యో, జులై 3:** రెండువారాల వ్యవధిలో గంటకు సగటున మూడు కంటే ఎక్కువసార్లు భూమి కంపిస్తుంటే ఎలా ఉంటుంది? ఏ క్షణాన ఏం జరుగుతుందో అని ఆందోళనతో క్షణక్షణం గడపాల్సి వస్తుంది. ఇదే పరిస్థితి జపాన్‌లో నెలకొంది. అక్కడ టొకార దీవుల్లో జూన్ 21 నుంచి భూఫలకాల కదలికలు చురుగ్గా ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. బుధవారం కూడా ఇక్కడ 5.5 తీవ్రతతో భూకంపం వచ్చింది. సునామీ హెచ్చరికలు జారీ చేసినా.. తర్వాత ఆపేశారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటల సమయానికి గత రెండు వారాలుగా నమోదైన భూ ప్రకంపనల సంఖ్య 900 అని జపాన్ వాతావరణ శాఖ ఏజెన్సీ అధికారి అయాటకా ఎబిటా పేర్కొన్నారు. మిగిలిన ప్రాంతాలతో పోలిస్తే టొకార దీవుల్లో జనావాసాలు తక్కువగా ఉండటం ఒక్కటే కొంచెం ఊరటనిచ్చే అంశం. ఇక్కడి వారిని ఏ క్షణమైనా తరలించేందుకు వీలుగా అధికారులు సిద్ధం చేశారు.


## అమెరికా స్వాతంత్ర్య వేడుకలకు ఇరాన్ దాడుల ముప్పు



**వాషింగ్టన్,జులై 3:** అమెరికా స్వాతంత్ర్య వేడుకల వేళ దేశవ్యాప్తంగా ఉగ్రదాడుల భయం నెలకొంది. ముఖ్యంగా లోన్ వుల్ఫ్ (ఒంటరిగా దాడులకు పాల్పడేవారు) దాడులు జరగవచ్చని ఫెడరల్ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా ఈ ముప్పు మరింత పెరిగిందని, దీంతో రేపటి వేడుకల సందర్భంగా అత్యంత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ వంటి సంస్థలు సంయుక్తంగా ఒక బులెటిన్‌ను విడుదల చేశాయి. న్యూయార్క్‌లో జరిగే మేసీస్ జులై 4 బాణసంచా వేడుకలకు ఒంటరి వ్యక్తులు లేదా చిన్న చిన్న బృందాల నుంచే ప్రధాన ముప్పు ఉంది. జాతి, మత, రాజకీయ, ప్రభుత్వ వ్యతిరేక లేదా వ్యక్తిగత కారణాలతో దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఆ బులెటిన్‌లో హెచ్చరించింది. ఈ హెచ్చరికలు కేవలం న్యూయార్క్‌కే పరిమితం కాదని, దేశంలోని ఇతర ప్రాంతాల్లో జరిగే పెద్ద కార్యక్రమాలు కూడా లక్ష్యంగా ఉండవచ్చని స్పష్టం చేశాయి. ఈ హెచ్చరికల నేపథ్యంలో న్యూయార్క్ గవర్నర్ కేథీ హోచుల్ స్పందించారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్తతల దృష్ట్యా గత కొన్ని వారాలుగా భద్రతా పరిస్థితిపై నాకు నిరంతరం నివేదికలు అందుతున్నాయి. జులై 4 సెలవుల సందర్భంగా లోన్ వుల్ఫ్ దాడుల ముప్పు ఎక్కువగా ఉందని మా ఫెడరల్ భాగస్వాములు నిన్న మరోసారి స్పష్టం చేశారు. ఈ సెలవుల్లో కుటుంబాలు సంతోషంగా గడిపేలా చూడటం, న్యూయార్క్ వాసుల భద్రతే నా ప్రథమ ప్రాధాన్యత అని ఆమె తెలిపారు. ఇరాన్‌తో ఉద్రిక్తతల తర్వాత రాష్ట్రంలోని భద్రతా బలగాలు ఇప్పటికే అప్రమత్తంగా ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద కార్యక్రమాల వద్ద స్టేట్ పోలీసుల మోహరింపును మరింత పెంచుతామని గవర్నర్ తెలిపారు. ప్రధాన రవాణా కేంద్రాలు, వంతెనలు, సొరంగాల వద్ద నేషనల్ గార్డ్ సిబ్బందిని మోహరించామని, సోషల్ మీడియా కార్యకలాపాలను, సైబర్ దాడుల ముప్పును నిశితంగా గమనిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. ఇటీవల ఇజ్రాయెల్‌తో జరిగిన ఘర్షణలో భాగంగా అమెరికా సైన్యం జూన్ 22న ఇరాన్‌లోని మూడు కీలక అణు కేంద్రాలపై బాంబు దాడులు చేసింది. ఆ తర్వాత గతనెల 23న కాల్పుల విరమణ ఒప్పందం కుదిరి, జూన్ 24 నాటికి అది పూర్తిగా అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలోనే డీహెచ్‌ఎస్ గతనెల 22న ఒక బులెటిన్‌ను విడుదల చేసింది. 2020 జనవరిలో తమ సైనిక కమాండర్ మృతికి కారణమైన అమెరికా అధికారులను ఇరాన్ లక్ష్యంగా చేసుకోవచ్చని అందులో హెచ్చరించింది. ఇజ్రాయెల్ఇరాన్ ఉద్రిక్తతలు అమెరికాలోని కొందరిని దాడులకు పురిగొల్పవచ్చని కూడా పేర్కొంది. దాదాపు 2 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉన్న శాన్ ఫ్రాన్సిస్కో జులై 4 బాణసంచా కార్యక్రమంపై కూడా ఫెడరల్ అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని సామూహిక ప్రాణనష్టం కలిగించే దాడులకు అనువైన సాఫ్ట్ టార్గెట్స్ సముదాయంగా ఎఫ్‌బీఐ, డీహెచ్‌ఎస్ నివేదిక అభివర్ణించింది. ఈ ఏడాది జనవరి 1న న్యూ ఓర్లీన్స్‌లో ఐసిస్ ప్రభావంతో ఒక వ్యక్తి ట్రక్కుతో జనంలోకి దూసుకెళ్లి 14 మందిని చంపిన ఘటనను గుర్తుచేస్తూ, అలాంటి కాపీక్యాట్ దాడులు జరగవచ్చని అధికారులు హెచ్చరికలు జారీచేసారు.

## గుజరాత్‌లో బిజెపికి కాంగ్రెస్ సహకారం

### కాంగ్రెస్‌తో మాకు పొత్తు లేదు : కేజ్రీవాల్



**గాంధీనగర్, జులై3:** కాంగ్రెస్‌తో తమకు పొత్తు లేదని ఆప్ జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో అధికార బిజెపికి కాంగ్రెస్ సహకరించిందని ఆరోపించింది. కాంగ్రెస్ సారథ్యంలో విపక్ష పార్టీలతో ఏర్పాటైన ఇండియా కూటమి కేవలం గత ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ఉద్దేశించింది. మాత్రమేనన్నారు. గురువారం ఆయన అహ్మదాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. 2027లో జరగనున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పోటీ చేసి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అక్కడి ప్రజలు ఇప్పుడు బిజెపి, కాంగ్రెస్‌లను కాకుండా ఆప్‌వైపే చూస్తున్నారన్నారు. కాంగ్రెస్‌తో మాకు పొత్తు లేదు. ఒకవేళ ఏదైనా పొత్తు ఉందనుకుంటే, విశావదర్ ఉప ఎన్నికల్లో వాళ్లెందుకు మాపై పోటీ చేశారు? మమ్మల్ని ఓడించాలని చూశారు. ఓట్లు చీల్చి ఆప్‌ను ఓడించేందుకు కాంగ్రెస్‌ను బిజెపి పంపించింది. కాంగ్రెస్ విఫలం కావడంతో బిజెపి వారిని కూడా చీవాట్లు పెట్టింది. ఇండియా కూటమి కేవలం లోక్‌సభ ఎన్నికల కోసమే. ఇప్పుడు మా వైపు నుంచి ఎలాంటి పొత్తు లేదు అన్నారు. ఇటీవల గుజరాత్‌లోని విశావదర్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ నేత గోపాల్ ఇటాలియ విజయం సాధించిన విషయం తెలిసిందే. బిజెపి అభ్యర్థి కిరిట్ పటేల్‌పై 17 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి నితిన్ రణ్‌పారియాకు కేవలం 5501 ఓట్లు మాత్రమే వచ్చాయి. గుజరాత్‌లో నేటి నుంచి గుజరాత్ జోడో అభియాన్‌ను ప్రారంభిస్తున్నట్లు కేజ్రీవాల్ తెలిపారు. దీని ద్వారా ప్రజలు తాము ఇచ్చిన నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా ఆప్‌లో చేరవచ్చన్నారు. తమ కార్యకర్తలు కూడా ప్రతి ఇంటిని సందర్శిస్తారన్నారు. ఆప్ యువకుల పార్టీ అని, అవినీతి రహిత గుజరాత్‌ను కోరుకునే యువత పెద్ద సంఖ్యలో తమతో కలిసి రావాలని ఈ సందర్భంగా కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు.

## విమానం గాల్లో ఉండగానే.. నేలపై పడిన రెక్క విడిభాగం!



**వాషింగ్టన్, జులై 3:** విమానం గాల్లో ఉండగానే దాని రెక్కలోని ఓ భాగం ఊడిపోయి రోడ్డుపై ఘటన అమెరికాలోని నార్త్ కరోలినాలో చోటుచేసుకుంది. ఈ విషయాన్ని అమెరికాలోని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ కూడా ధ్రువీకరించింది. మంగళవారం రాత్రి హార్ట్స్‌ఫీల్డ్-జాక్సన్ అట్లాంటా ఇంటర్నేషన్ ఎయిర్ పోర్టు నుంచి డెల్టా ఫ్లైట్ నెంబరు 3247 బోయింగ్ 737-900 విమానం నార్త్ కరోలినాలోని రెలీ-డర్హం ఎయిర్‌పోర్టుకు బయల్దేరింది. ఈ విమానం ప్రయాణం మొత్తం సాఫీగానే సాగింది. కానీ, రెలీ ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ సమయంలో అత్యంత కీలకమైన విమానం రెక్కలోని ఫ్లాప్‌కు సంబంధించిన విడిభాగం ఊడిపోయింది. ఇది కింద ఉన్న రోడ్డుమార్గంపై పడింది. అదృష్టవశాత్తు విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. ఆ సమయంలో 109 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది దానిలో ఉన్నారు. ఎయిర్‌పోర్టులో సదరు విమానం ఎడమ రెక్క వెనుక ఫ్లాప్‌లో కొంత భాగం కనిపించడం లేదు. పూర్తి స్థాయి తనిఖీలు నిర్వహించగా.. ప్రయాణం సమయంలోనే ఆ భాగం ఊడిపోయి మార్గం మధ్యలో పడిపోయినట్లు గుర్తించారు. ఈ ఘటనపై డెల్టా ఎయిర్‌లైన్స్ ఎఫ్‌ఎఎకు సమాచారం అందించింది. దీనిపై బుధవారం ఎఫ్‌ఎఎ స్పందిస్తూ.. రెలీలోని ఓ మోటార్‌వేలో వింగ్ ఫ్లాప్‌లోని విడిభాగం దొరికిందని ప్రకటించింది. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించింది. దీనిపై డెల్టా ఎయిర్ లైన్స్ స్పందిస్తూ దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని చెప్పారు.
ఫ్లాప్స్ అనేవి విమానం రెక్క వెనకభాగంలో ఉంటాయి. వీటిని కదిలించే అవకాశం ఉంటుంది. ల్యాండింగ్, టేకాఫ్ సమయంలో లిఫ్ట్, డ్రాగ్‌ను నియంత్రించడానికి వీటిని వినియోగిస్తారు. వీటి నియంత్రణలు పైలట్ చేతిలో ఉంటాయి. ఇటీవల కాలంలో బోయింగ్ విమానాల్లో భద్రతా లోపాలు తరచూ బయటపడుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని బోయింగ్‌పై న్యాయస్థానంలో కేసులు వేసిన సంస్థలో పనిచేసే న్యాయవాదికి చెందిన బీచ్‌హౌస్ ఎదుటే డెల్టా ఎయిర్‌లైన్స్ విమానం ఫ్లాప్ పడిపోవడం కొసమెరుపు. ఫ్లాప్ ఊడిపడిన ఘటనలో ఎవరూ గాయపడలేదు.

## అమర్‌నాథ్‌యాత్రకు పటిష్టమైన బందోబస్తు



**జమ్ము,జులై 3:** జమ్మూకశ్మీర్‌లో 36 రోజుల పాటుజరిగే పవిత్ర అమర్‌నాథ్ యాత్ర ఘనంగా ప్రారంభమైంది. దేశం నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లమధ్య మంచులింగాన్ని దర్శించుకునేందుకు బయలుదేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వం, భారత సైన్యం కల్పించిన సౌకర్యాలు, భద్రతపై యాత్రికులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది ఏర్పాట్లు చాలా అద్భుతంగా ఉన్నాయని భక్తులు ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా, భారత సైన్యం తమకు పూర్తి భద్రతా భరోసా కల్పిస్తోందని, వారి అండతోనే తాము నిర్భయంగా యాత్ర చేయగలుగుతున్నామని పలువురు యాత్రికులు తెలిపారు. ఒకప్పుడు ఉగ్రదాడుల భయంతో తక్కువ మంది వచ్చేవారని, కానీ ఇప్పుడు ప్రభుత్వం కల్పించిన భద్రతతో పెద్ద సంఖ్యలో యాత్రకు వస్తున్నామని ఆనందంవ్యక్తం చేశారు. గురువారం ఉదయం బల్తాల్, పహల్గామ్ బేస్ క్యాంపుల నుంచి యాత్రికుల తొలి బృందాలు బయలుదేరాయి. 5,246 మంది భక్తులతో కూడిన రెండో బృందం జమ్మూలోని భగవతి నగర్ యాత్రి నివాస్ నుంచి ప్రత్యేక భద్రతా కాన్వాయ్‌ల నడుమ కశ్మీర్ లోయకు బయలుదేరింది. అంతకుముందు, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం యాత్రను అధికారికంగా ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో ఈసారి అధికారులు కనీవినీ ఎరుగని రీతిలో భద్రతా చర్యలు చేపట్టారు. భారత సైన్యం, పారామిలటరీ బలగాలతో పాటు అదనంగా 180 కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలను (సిఆర్‌పిఎఫ్) మోహరించారు. యాత్రికులు తప్పనిసరిగా భద్రతా కాన్వాయ్‌లలోనే ప్రయాణించాలని, ఒంటరిగా వెళ్లవద్దని అధికారులు కఠినమైన ఆదేశాలు జారీ చేశారు. సముద్ర మట్టానికి 3,888 మీటర్ల ఎత్తులో ఉన్న పవిత్ర గుహకు భక్తులు పహల్గామ్ లేదా బల్తాల్ మార్గాల గుండా చేరుకోవచ్చు. అయితే, ఈ ఏడాది భద్రతా కారణాల దృష్ట్యా హెలికాప్టర్ సేవలను నిలిపివేశారు. ఈ యాత్ర శ్రావణ పౌర్ణమి రోజైన ఆగస్టు 9న ముగియనుంది.

## స్టూడెంట్ వీసాలకు దరఖాస్తుల స్వీకరణ షురూచేసిన అమెరికా!

**వాషింగ్టన్,జులై 3:** అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే విదేశీ విద్యార్థులకు సుమారు నెల రోజుల విరామం తర్వాత విద్యార్థి వీసా దరఖాస్తుల స్వీకరణను పునఃప్రారంభించినట్లు అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. ఈసారి దరఖాస్తుదారులకు కొన్ని కఠినమైన నిబంధనలతో పాటు తీవ్రమైన హెచ్చరికలు జారీ చేసింది. వీసా మంజూరు ప్రక్రియలో కీలక మార్పులు చేసినట్లు స్పష్టం చేసింది. అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మిగ్నాన్ హ్యూస్టన్ మాట్లాడుతూ విద్యార్థి వీసా దరఖాస్తులు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అయితే, ఒక విషయాన్ని విద్యార్థులు స్పష్టంగా గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. విద్యార్థులు ఏ ఉద్దేశంతో వీసా కోసం దరఖాస్తు చేసుకున్నారో, ఆ పని కోసమే దానిని ఉపయోగించుకోవాలి. అమెరికాకు వచ్చిన తర్వాత చదువును మధ్యలో వదిలేయడం లేదా క్యాంపస్‌లలో విధ్వంసానికి పాల్పడటం వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని ఆమె స్పష్టం చేశారు.
దేశ జాతీయ భద్రత, వలస చట్టాలను దృష్టిలో ఉంచుకునే తమ విధానాలు ఉంటాయని, అమెరికా ఇమిగ్రేషన్ వ్యవస్థ అత్యున్నత ప్రమాణాలతో కొనసాగేలా చూస్తామని ఆమె వివరించారు. ఈ నిబంధనలు కేవలం అమెరికా పౌరులకే కాకుండా, వారితో కలిసి చదువుకునే ఇతర దేశాల విద్యార్థుల భద్రతకు కూడా అవసరమని అన్నారు. సోషల్ మీడియా ఖాతాల పరిశీలన ప్రక్రియ (వెట్టింగ్ ప్రాసెస్) కోసం గత నెల రోజులుగా నిలిపివేసిన దరఖాస్తుల స్వీకరణను జూన్ 18 నుంచి తిరిగి ప్రారంభించినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తమ అన్ని సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను తప్పనిసరిగా పబ్లిక్ వ్యూలో ఉంచాలని ఆదేశించింది. ఈ నిబంధనను పాటించని వారి దరఖాస్తులను తిరస్కరించడమే కాకుండా, భవిష్యత్తులో వారు అమెరికాకు వచ్చే అవకాశాలనుకూడా కోల్పోతారని తేల్చిచెప్పింది. మరోవైపు విద్యార్థి వీసాలకు కూడా నిర్దిష్ట కాలపరిమితి విధించాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయడం విదేశీ విద్యార్థుల్లో కొత్త ఆందోళనకు కారణమవుతోంది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే ఎఫ్1, జె1 వీసాలపై అమెరికాలో ఉంటున్న వారిపై ప్రత్యక్ష ప్రభావం పడుతుంది. దీని ప్రకారం వీసా గడువు ముగిసిన ప్రతిసారీ విద్యార్థులు పొడిగింపు కోసం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలు ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్ విభాగం సమీక్షలో ఉన్నాయి.

# 8వ వేతన సంఘం కమిటీని వెంటనే నియమించాలి

## నేవల్ డాక్‌యార్డు ఎంవోవీ గేట్ల ఎదుట ఐఎన్‌సీ మజ్దూర్ సంఘం ఆందోళన

విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త




8వ వేతన సంఘం కమిటీనీ తక్షణమే నియమిం చాలని డిమాండ్ చేస్తూ గురువారం నేవల్ డాక్‌యార్డ్ ఎంవోవీ గేట్ల ఎదుట ఐఎన్‌సీ మజ్దూర్ సంఘ్ ఆధ్వ ర్యంలో ఉద్యోగులు ఆందోళన చేపట్టా రు. అంతే కాకుండా ఉద్యోగు లందరికీ పాత పెన్షన్ పథకం (ఓపీఎస్)నే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐఎన్‌సీ మజ్దూర్ సంఘ్ గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు, బీపీఎంఎస్ ఫెడరేషన్ ఉప ప్రధాన కార్యదర్శి పుట్టా విద్యా సాగర్, సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.రాజేష్, గౌరవాధ్యక్షుడు పైలా దేముడు నాయుడు నాయకత్వం వహించి మాట్లాడారు. సమాన స్థాయిలో ఉన్న నాన్ పిటిషనర్ ఉద్యోగులకు కోర్టు తీర్పుల ద్వారా న్యాయ రక్షణ అంశాల్ని విస్తరింపజేయాలని, హెచ్ఆర్ఏపై ఓవర్ టైం అలవెన్సు లెక్కించాలనే అంశాలతో కూడిన వినతిపత్రాన్ని తూర్పు నావికా దళం సీసీపీవోకు అందజేశారు. తమ వినతిని ప్రధాని మోడీకి పంపించాలని కోరారు. ఆందోళన కార్యక్రమంలో ఐఎన్‌సీ మజ్దూర్ సంఘ్ నేతలు, నేవల్ డాక్‌యార్డు మెటీరియల్ ఆర్గనైజేషన్ వర్క్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షులు మాధవ్‌కు ఘన స్వాగతం

గాజువాక, జూలై 3, ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర రథసారదిగా బాధ్యతలు చేపట్టి మొదటి సారిగా గురువారం విశాఖ వచ్చిన పివిఎన్ మాధవ్‌కి విశాఖ విమానా శ్రయంలో బాజపా శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో గాజువాక లంకా మైదానం నుండి బైకు కారు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖకి చెందిన నాయకులు పివిఎన్ మాధవ్‌కి రాష్ట్ర అధ్యక్ష పదవి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. బారీ గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ర్యాలీలో బీజేపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ ఇంజనీరింగ్ ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించిన జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త

విశాఖ నగర అభివృద్ధి ప్రాజెక్టులపై దృష్టి సారిం చాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిం చారు. గురువారం ఆయన బీచ్ సమీపంలో ఉన్న స్మార్ట్ సిటీ కార్యాల యంలో జీవీఎంసీ ఇంజ నీరింగ్ అధికారులతో విశాఖ నగరాభివృద్ధి దిశగా పలు ఇంజనీరింగ్ ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధి దిశగా జీవీఎంసీ అన్ని జోన్లలో ఇప్పటికే ప్రతిపాదించిన రోడ్లు యాన్యుటి మోడల్ ప్రతిపాదనలపై , అభివృద్ధిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. రోడ్లు, కాలువలు, కల్వర్టులు ,కూడళ్ళ అభివృద్ధి, రోడ్డు సెంటర్ మీడియనులు, విద్యుత్ దీపాలు, నీటి సరఫరా నిర్వహణ, డిసాలినేషన్ ప్లాంట్లు తదితర ఇంజనీరింగ్ పనుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇంజనీరింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశించారు. నగరంలో పలు పార్కులను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, తాగునీటి ప్రాజెక్టు అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని, నగరంలో నిర్మాణంలో ఉన్న భూగర్భ డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రుషికొండ వద్ద డ్రైనేజీ స్కీమ్ పనులు పై కార్యాచరణ చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిస్తూ విశాఖ నగరాన్ని సుందరంగా, ఆకర్షణీయంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు జీవీఎంసీ ఇంజనీరింగ్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించేలా చర్యలు చేపట్టాలని ప్రధాన ఇంజనీర్ పల్లమరాజుకు కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ అందరు పర్యవేక్షక ఇంజనీర్లు, స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్, ఏపీయుఐఎంఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాండ్రంగిలో ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

పద్మనాభం, జూలై 3, ప్రభాతవార్త



మండలంలో పాండ్రంగి గ్రామంలో ఉన్న పిఏసిఎస్ కార్యాల యంలో గురువారం సిఈఓ తాటిపూడి సన్యాసి రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార దినోత్సవం ను రైతులు, అధికా రులు ఘనంగా నిర్వహించారు. భీమిలి సబ్ డివిజన్ సీనియర్ ఇన్స్పెక్టర్ డి రమణమ్మ మాట్లాడుతూ సహకార సంస్థ ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. నాయకులు, రైతులు మొక్కలు నాటారు. నాయకులు అప్పల రమణ, బార్లా శ్రీనివాసరావు, మహేష్, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

# పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో ఏపీలో బిజెపికి ఉజ్వల భవిష్యత్తు

## వికసిత్ భారత్ జిల్లా కో కన్వీనర్ మూల వెంకటరావు



మాధవధార, జూలై 3, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ఏపీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన పివిఎన్ మాధవ్ సారధ్యంలో ఏపీలో పార్టీకి ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని ఆ పార్టీ బీసీ సెల్, వికసిత్ భారత్ జిల్లా కో కన్వీనర్ మూల వెంకటరావు అన్నారు. అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి తొలిసారి విశాఖ వచ్చిన మాధవ్ కు మూల వెంకటరావు సహా బీజేపీ నాయకులు కార్యకర్తలు విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. ఎయిర్ పోర్ట్ నుండి నగరంలోని పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి మాధవ్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మూల వెంకటరావు మీడియాతో మాట్లాడుతూ తండ్రి స్వర్గీయ పీవీ చలపతిరావు ఏపీలో భారతీయ జనతా పార్టీకి పట్టుకొమ్మగా నిలిచారని, ఆయన అడుగుజాడల్లోనే నడుస్తున్న మాధవ్ రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టడం ఆనందదాయకమన్నారు. ఉమ్మడి ఏపీ అధ్యక్షుడిగా పివి చలపతిరావు ఏపీలో బిజెపి బలపడడానికి బీజాలు వేయగా, ఇప్పుడు పివిఎన్ మాధవ్ పార్టీని ఉన్నత స్థానాలకి చేరుస్తారని ఆశాభావం వెలిబుచ్చారు. రాజకీయాల్లో అడుగిడినప్పటి నుండి మాధవ్ బిజెపి కోసమే పని చేశారని అలాంటి వ్యక్తులు నేటి రాజకీయాల్లో అరుదుగా ఉంటారని వెల్లడించారు. నిజాయితీగా పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న పివిఎన్ మాధవ్ రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం బిజెపి శ్రేణులకు శుభ సూచకమని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్షలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపిని పటిష్టం చేస్తారని పేర్కొన్నారు. సుదీర్ఘకాలం బిజెపి కోసమే పని చేసిన మాధవ్‌కు కిందిస్థాయి కార్యకర్తలు నాయకులతో మంచి పరిచయాలు ఉన్నాయని రానున్న రోజుల్లో ఓ ఉన్నత ఆశయంతో ఏపీలో బీజేపీని నడిపించి బిజెపిని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకు వస్తారని మూల వెంకటరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలే

## మత్తు పదార్థాల జోలికెళ్లద్దు -వన్ టౌన్ సీఐ జి.డి. బాబు - ఏఎంసీ ప్రాంగణంలో యాంటీ ర్యాగింగ్ , మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

"ర్యాగింగ్‌కు పాల్పడినట్లయితే చట్టపరంగా తీవ్రమైన చర్యలు తీసుకుంటామని వన్ టౌన్ సీఐ జి.డి. బాబు అన్నారు. గురువారం సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు ఆంధ్రా మెడికల్ కాలేజ్ ప్రాంగణంలో "యాంటీ ర్యాగింగ్ మరియు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం" నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ,యువత మత్తుపదార్థాల జోలికెళ్ళవద్దని సూచించారు. మత్తు పదార్థాలు వ్యక్తిగత జీవితాన్నే కాకుండా కుటుంబం, సమాజాన్ని నాశనం చేస్తాయి. ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవిస్తూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి ప్రిన్సిపాల్ , హెచ్ఓడీలు గీతాంజలి , రవీందర్ కిషోర్ , భవాని , ప్రొఫెసర్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు ర్యాగింగ్, డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ , సిబ్బంది , విద్యార్థులు కలిసి ఇన్స్పెక్టర్ జి.డి. బాబు ని ఘనంగా సత్కరించారు.



# నేటి నుండి సౌత్ జోన్ మత్తు మందు వైద్య నిపుణుల సదస్సు



విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త

రోగులకు శస్త్ర చికిత్స సమయంలో మత్తు ఇంజక్షన్లు ఇవ్వడంలో వస్తున్న నూతన పోకడలు, అధునాతన వైద్య విధానాలపై చర్చించేందుకు ఈ నెల 4నుండి ఆరవ తేదీ వరకు మధురవాడలోని వైజాగ్ కన్వెన్షన్‌లో ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్థిషి యాలజీ 40వ సౌత్ జోన్ మరియు ఏపీ రాష్ట్ర 30వ వార్షిక సదస్సును నిర్వహిస్తున్నట్లు సదస్సు చీఫ్ ప్యాట్రన్ డాక్టర్ కుచేల్ బాబు, చైర్మన్ డాక్టర్ డి.రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వి రవి మరియు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ కూర్మనాథ్ గురువారం ఇక్కడ తెలియజేశారు ఈ వార్షిక సదస్సుకు ఏడు రాష్ట్రాల నుండి 1500 మంది మత్తుమందు వైద్య నిపుణులు హాజరవుతారని వైద్య విద్యలో వస్తున్న మార్పులు మరియు మెలుకవలపై ఈ సదస్సులో చర్చిస్తామని తెలిపారు మత్తు ఇంజక్షన్లు ఇవ్వడంపై వస్తున్న మార్పులు ఈ సదస్సులో చర్చకు రానున్నాయని ప్రయోగాత్మకంగా కూడా పలు అంశాలపై చర్చ జరుగుతుందని రోగులకు మెరుగైన వైద్యం అందివ్వడమే ధ్యేయంగా సదస్సులో నిర్ణయాలు తీసుకుంటామని వారు తెలిపారు మత్తుమందు వైద్య నిపుణులు పెద్ద సంఖ్యలో సదస్సుకు హాజరుకావాలని కోరారు.

# జీవీఎంసీ 68వ వార్డులో రేషన్ డిపోలు ప్రారంభం

గాజువాక, జూలై 3, ప్రభాతవార్త



ఎండియూ (మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్) రేషన్ వాహనాల విధానం ద్వారా ప్రజల చెంతకు రేషన్ పంపిణీ చేసే వ్యవస్థను కూటమి ప్రభుత్వం రద్దు చేయడంతో జులై 1 నుంచి డిపోల ద్వారా ప్రజలకు రేషన్ అందిస్తున్న విషయం తెలిసిందే. అయితే వార్డులోని రాజీవ్ నగర్, గిరిప్రసాద్ కాలనీ, కాళికా నగర్ ప్రజలు అసౌకర్యంతో ఇబ్బంది పడుతుండడంతో విషయాన్ని డిఎస్ఒ, ఎఎస్‌ల దృష్టికి వార్డ్ వైకాపా కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ తీసుకొని వెళ్లడంతో నెలకు 15రోజులు వారున్న ప్రాంతంలోనే రేషన్ అందించే విదంగా రేషన్ డిపోలను ఏర్పాటు చేయించగా, ఆ డిపోలను వైఎస్సార్ సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్, ఎఎస్ఒలు ప్రారంభించారు. దింతో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేసారు.

# 9వ వార్డులో 'సూపరిపాలనకు తొలి అడుగు'

ఆరిలోవ, జులై 3, ప్రభాతవార్త



చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా తూర్పు నియోజకవర్గం పరిధిలోగల స్థానిక 9వ వార్డ్ సింహగిరికాలనీ పెదగదిలిలో వార్డు ఇంచార్జి బుదుమూరి గోవింద్ ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమములో వార్డు ప్రజలు తెలుగుదేశం పార్టీ పాలనపట్ల హర్షం వ్యక్తం చేశారు. వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని గోవింద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బాదరు బాలరాజు, ఒమ్మి రాజు, నల్ల ఈశ్వరరావు, కానూరి ఆదినారాయణ పాల్గొన్నారు.

# సెంట్రల్ జైలును సందర్శించిన ఏపీ రాష్ట్ర జైలు శాఖ డీజీపి అంజని కుమార్



ఆరిలోవ, జులై 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కారాగార, సంస్కరణ సేవల ప్రధాన అధికారి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ అంజని కుమార్, కోస్తాంధ్ర రేంజ్ ఎం.అర్.రవి కిరణ్‌తో కలిసి గురువారం విశాఖ సెంట్రల్ జైల్‌ను సందర్శించారు. ఈ సం దర్భంగా కారాగరంలోని అన్ని బ్లాకులు తనిఖీలు నిర్వహించి ఖైదీలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీల నైపుణ్య అభివృద్ధి పునరావసంపై ఎక్కువ దృష్టి సారించాలని, కార్పొరేట్ సంస్థలతో భాగస్వామ్యం ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఖైదీల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా కూడా పలు సూచనలు తెలియజేశారు. అనంతరం ఆసుపత్రి బ్లాక్‌లో ఏర్పాటు చేసిన డి-అడక్షన్ సెంటర్ను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం కేంద్రకారాగారం సిబ్బందితో సమావేశం నిర్వహించి కారాగార సిబ్బందికి 24 గంటల పర్యవేక్షణ అవసరమని, ఉద్యోగులంతా నిబంధనతో పనిచేయాలని, అలాగే ఉద్యోగులు ఆరోగ్యకర మైన జీవన శైలి పాటించాలని మద్యపానం, పొగత్రాగడం వంటి అనారోగ్యకరమైన అలవాట్లను నివారించాలని సూచించారు. జైల్ పర్యవేక్షణ అధికారి మహేష్‌బాబుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరిలోవలో యువకుడు ఆత్మహత్య

ఆరిలోవ, జులై 3, ప్రభాతవార్త



ఆరిలోవ దుర్గా బజార్‌లో ఓ యువకుడు ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. హెడ్ కానిస్టేబుల్ ఎం రమణ తెలిపిన వివరాలు ప్రకారం... యలమంచిలి సురేంద్ర(24) అనే యువకుడు గత కొంతకాలంగా మధ్యానికి బానిసై పనికి వెళ్లక రోడ్లపై తిరుగుతూ మద్యం సేవించేవాడని, ఈ క్రమంలో బుధవారం రాత్రి త్రాగి వచ్చిన కొడుకును తల్లి పూర్ణ మందలించడంతో మనస్థాపం చెంది తల్లికి నూడిల్స్ తెమ్మని చెప్పి ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు. ఈ కేసు సిఐ హెచ్. మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వర్షాకాలం దృష్ట్యా పారిశుద్ధ్య చర్యలపై దృష్టి సారించాలి

8వ పేజీలో

చర్యలు, పీ4 విధానం, ప్రజాభిప్రాయ సేకరణ, జీవనోపాధి, బాలసంజీవని, బయోగ్యాస్, సూర్యఘర్ పథకాల అమలు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి కార్యక్రమంలో భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్ జిల్లాలో చేపట్టిన చర్యలపై సీఎస్‌కు వివరించారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా పారిశుద్ధ్య చర్యలు పక్కాగా చేపట్టాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి ట్యాంకులను, మురుగు కాలువల పక్కన ఉండే పైప్ లైన్లను శుభ్రం చేయాలని చెప్పారు. డ్రెయిన్లలో పూడికలు తొలగించాలన్నారు. నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. బాలసంజీవని పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని, అంగన్వాడీల్లో ఫేసియల్ అథెంటికేషన్ వేయాలని చెప్పారు. చిన్నారులకు, తల్లులకు, గర్భిణులకు క్రమం తప్పకుండా ఆహారం అందజేయాలని ఆదేశించారు. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మరిన్ని ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్నా క్యాంటీన్లను పక్కాగా నిర్వహించాలని సూచించారు. తరచూ తనిఖీలు నిర్వహించి మెనూ పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. కలెక్టర్‌తో పాటు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, వివిధ శాఖల అధికారులు వీసీలో పాల్గొన్నారు.

# బ్లూ ఫ్లాగ్‌కు ఢోకా లేదు

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 3, ప్రభాతవార్త

రుషికొండ బీచ్ బ్లూ ఫ్లాగ్ స్థాయి ప్రమాణాలను కొనసాగించడంతో పాటు మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. గురువారం రుషికొండ బీచ్‌లో సౌకర్యాలను పరిశీలించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో రుషికొండ బీచ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. సముద్రంలోకి కొట్టుకు వస్తున్న చెత్తను ఏ రోజుకా రోజు శుభ్రం చేస్తున్నామని, పాడైపోయిన కంటైనర్.. షెడ్లు.. కొత్తవాటితో మార్పు చేస్తామన్నారు. శుభ్రత, సుందరీకరణ, సౌకర్యాలు, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. బీచ్ పర్యాటకానికి ప్రపంచ వ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ ఉందని.. 975 కిలోమీటర్ల పొడవున్న ఆంధ్రప్రదేశ్ తీరంలో పర్యాటక ప్రాజెక్టులకు అవకాశముందని పేర్కొన్నారు. ఏడాది పొడవునా క్రూయిజ్ షిప్ నడిచే స్థాయికి విశాఖ పర్యాటకం పెరగాలని ఆకాంక్షించారు. ఈవీ డబుల్ డెక్కర్ బస్సును ఈనెలలోనే ప్రారంభించనున్నామని, దీని టూర్ లో రుషికొండ ప్యాలెస్ ను కూడా భాగం చేయాలనే ఆలోచన ఉందన్నారు. ఐటీ.. రియల్ ఎస్టేట్.. సహా టూరిజం అభివృద్ధికి విశాఖలో పెద్ద ఎత్తున అవకాశాలున్నాయని చెప్పారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత ఎవరూ ఊహించినంత వేగంగా విశాఖ అభివృద్ధి జరుగుతుందన్నారు. అంతకుముందు రుషికొండ బీచ్ లో వసతులను మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే గంటా, జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పరిశీలించారు. సాగర్ నగర్ దగ్గర డబుల్ డెక్కర్ బస్సు ఈవీ చార్జింగ్ పాయింట్ ను ప్రారంభించారు. బస్సులో సౌకర్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, శాఖారి శ్రీనివాస్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ రీజనల్ డైరక్టర్ జగదీష్, అసిస్టెంట్ మేనేజర్ బసంత్, జిల్లా టూరిజం ఆఫీసర్ మాధవి, కార్పొరేటర్ లొడగల అప్పారావు, రాంబాబు, సారిపల్లి శ్రీనివాస్, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ జిల్లా తెదేపా కార్యాలయంలో మాజీ ఎంపీ స్వర్గీయ ఎంవివిఎస్ మూర్తి విగ్రహం ఏర్పాటు చేయాలి

గాజువాక, జులై 3,ప్రభాతవార్త:



విశాఖ మాజీ ఎంపీ,గీతం విద్యా సంస్థల వ్యవస్థాపకులు ఎంవివిఎస్ మూర్తి 87వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగరంలోని తెదేపా కార్యాలయంలో గురువారం జరిగిన ఈ జయంతి కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు పాల్గొని చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం మాజీ ఎంపీ, గీతం విద్యాసంస్థల వ్యవస్థాపకులు, స్వర్గీయ ఎం వి వి ఎస్ మూర్తి కాంస్య విగ్రహాన్ని విశాఖ జిల్లా తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేయాలని కోరారు. విశాఖ తెదేపా భవనం నిర్మాణమునకు మూర్తి చేసిన కృషి ఎనలేనిదని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఆయన చేసిన సేవలు నేటి తరం నాయకులు స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జీ,మాజీ ఎమ్మెల్యే కె.ఏ.నాయుడు, కోరాడ రాజబాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోలమరశెట్టి శ్రీనివాస్, మూర్తి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 5న బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ పేరుతో జిల్లా పార్టీ సమావేశం

విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త





విశాఖ జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో విశాఖ ఉత్తర నియోజక వర్గం సమావేశం నిర్వహించారు. విశాఖ జిల్లా అధ్యక్షులు ఉత్తర నియోఆజకవర్గం సమన్వయకర్త కె కె రాజు ఆధ్వర్యంలో నియెఆజకవర్గం సమావేశం నిర్వహించారు. ఈనెల 5న బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తు చేస్తూ జిల్లా పార్టీ సమావేశం నిర్వ హించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గం స్దాయి నుంచి వార్డు, గ్రామస్దాయి వరకు తీసుకువెళ్లాలని అన్నారు. డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, బర్కత్ అలీ, శశికళ, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి, సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు నియెఆజకవర్గం అనుబంద విభాగాల అధ్యక్షులు నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# హర్యానాలో పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధుల మొదటి జాతీయస్థాయి సమావేశం

విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త



రాజ్యాంగ బద్ధత ప్రజాస్వామ్యంను బలోపేతం చేయడం కోసం, పట్టణ స్థానిక సంస్థల నిర్వ హణ, పనితీరు, విధులు నిర్వర్తించడంలో తీసుకోవలసిన సూచలను, సలహాలను, సమస్యలు, అవరోధాలను అధిగమించడం ఎలా అనే విషయాలపై హర్యానా విధానసభ సహకారంతో "రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని దేశ నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర "పై గౌరవ లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ముఖ్యఅతిథిగా, హర్యానా రాష్ట్ర ముఖ్యమంత్రి నయాబ్ సింగ్, రాష్ట్ర స్పీకర్ హర్విందర్ కళ్యాణ్ అతిథులుగా 2025 జూలై 3-4, తేదీల్లో ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ (ఐసిఏటి), సెంటర్-2 ఐఎం టిమనేసర్ గురుగ్రామ్ నందు నిర్వహించిన వర్క్ షాప్ నందు గురువారం విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు విశాఖ నగర అభివృద్ధి దిశగా జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రసంగించారు. నగర మేయరు పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు తలమానికమైనటువంటి "సిటీ ఆఫ్ డెస్టిని"గా పిలువబడే విశాఖ నగరం విజయ గాథలకు, కొత్త పథకాలకు శ్రీకారం చుట్టడంలో ఎల్లప్పుడూ మొదటి స్థానంలో ఉంటుందని, స్వచ్ఛభారత్ అభియాన్, మురుగు నీటి నిర్వహణ, సోలార్ ఎనర్జీ, కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్వహణ, వ్యర్థాల నుండి విద్యుత్తు తయారీ ప్రాజెక్టు, విశాఖ నగర సుందరీకరణ పనులు మరియు పచ్చదనం పరిరక్షణ, ఇటీవల ప్రపంచ రికార్డు సాధించినటువంటి యోగాంధ్రా కార్యక్రమం నిర్వహణ, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం హర్యానా రాష్ట్ర స్పీకర్ హర్విందర్ కళ్యాణ్ విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్యదర్శి బి.వి.రమణ, యుఎన్‌డిపి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి సుపరిపాలనకు జన నీరాజనాలు



విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం ఇంటిఇంటికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం విశాఖ దక్షిణ నియోజక వర్గం 29వ వార్డ్‌లో టీడీపీ దక్షిణ ఇంచార్జి, ఎన్.టి.ఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకొన్నారు. గత ప్రభుత్వానికి ఇప్పుడున్న మంచి కూటమి ప్రభుత్వానికి తేడాను వివరించారు.. అనంతరం ప్రజల నుండి ప్రభుత్వ పనితీరును ఆరా తీశాను. అడుగడుగునా కూటమి ప్రభుత్వానికి జనం నీరాజనాలు పలికారు. ఇంత మంచి కార్యక్రమం ద్వారా ప్రజలను కలుసుకుని అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్‌కు సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేటర్ ఉరుకకూటి నారాయణరావు, శేఖర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టింగ్ల కోసం కలెక్షన్ కింగ్‌ల ఆరాటం..!

## టాస్క్ ఫోర్స్‌కు వచ్చేందుకు విశ్వప్రయత్నాలు -సీపీ శంఖబ్రత బాగ్చి అడ్డుకట్ట వేయాల్సిందే

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ పోలీస్? శాఖలో పలువురు లంచగొండి సిబ్బంది, ధికారులు తయారవుతున్నారు. అధికారుల చేతి వాటం ఆ శాఖ ఉన్నతాధికారులను ఆయోమయంలో పడేస్తోంది. కొంతమంది చేస్తున్న తప్పులకు విశాఖ పోలీస్ శాఖే తలదించుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ఇటీవల కాలంలో అవినీతికి పాల్పడిన కొంత మంది సిబ్బంది, అధికారులపై పోలీస్ బాస్ శంఖబ్రత బాగ్చి వేటు వేసిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా జనరల్ విధుల పేరిట అవినీతికి మార్క్ గా నిలిచే సిబ్బందిపై కొరడా ఝుళిపించి ప్రక్షాళన చేసారు. పోలీస్ స్టేషన్లలో జనరల్ (కలెక్షన్ కింగ్స్) పోస్టలలో ఉంటూ వసూళ్లకు పాల్పడిన పలువురిని వేరే విభాగాలకు బదిలీ చేసిన సంగతి కూడా తెలిసిందే. అయితే వసూళ్లకు అలవాటు పడిన కలెక్షన్ కింగ్స్ జీర్ణించుకుపోలేక పోతున్నట్టు తెలుస్తుంది. ఎలాగైనా కలెక్షన్ తెచ్చిపెట్టే పోలీస్ స్టేషన్ల కు బదిలీపై వెళ్లేందుకు ప్రయత్నాలు జరుపుతున్నట్టు సమాచారం. ముఖ్యంగా సిటీ టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్ పోస్టింగ్ కోసం శతవిధాలా ప్రయత్నాలు జరుపుతున్నట్టు సమాచారం.. గతంలో టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్లో పనిచేసిన వసూళ్ల రాజాలే తిరిగి సిటిఎఫ్‌కు వచ్చేందుకు అన్ని మార్గాల్లో ప్రయత్నాలు జరుపుతున్నట్టు తెలుస్తుంది.. అలాగే ముఖ్యమైన పోలీస్ స్టేషన్లకు (వసూళ్లు తెచ్చిపెట్టే పోలీస్ స్టేషన్లు) కూడా బదిలీ పై వెళ్లేందుకు మరికొంత మంది ప్రయత్నాలు చేస్తునట్టు తెలుస్తుంది.. గతంలో పనిచేసే వాళ్ళే తిరిగి టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్ కు వచ్చి రెండు చేతులా సంపాదించుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తునట్టు సమాచారం.. కావున నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి కలెక్షన్ కింగ్స్ ప్రయత్నాలకు మొదటిలోనే అడ్డుకట్ట వేస్తే బాగుటుందని సంభందిత శాఖలోనే చర్చించుకుంటున్నారు.

# కేజీహెచ్‌లో ఆర్చ్‌ను, 8 ఆర్ ఓ ప్లాంట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 3, ప్రభాతవార్త



విశాఖ కేజీహెచ్ ఓపీ గేటు వద్ద ఆర్చ్‌ను, 8 ఆర్.వో. ప్లాంట్లను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేస్తున్న దివిస్ ల్యాబ్ వారికి కృతజ్ఞతలని అన్నారు. కేజీహెచ్‌లో అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. 45 లక్షల వ్యయంతో ముఖద్వారం, కోటి 28 లక్షల వ్యయంతో 8 ఆర్ఓప్లాంట్‌లు ప్రారంభించడం జరిగిందని అన్నారు. కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈరోజు కేజీహెచ్‌లో రోగులు వారి సహాయకులు, ఆస్పత్రి సిబ్బందికి మెరుగైన సౌకర్యాలు అందించే సదుద్దేశంతో నూతన నిర్మాణాలను ప్రారంభించామని తెలిపారు. ముందుగా కేజీహెచ్ ఆసుపత్రి ప్రధాన ద్వారం దగ్గర స్వాగత ఆర్చి ప్రారంభించారు. అనంతరం దివిస్ ల్యాబ్ తమ కార్పొరేటర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో కోటి 28 లక్షల నిధులతో 12 యూనిట్లుతో కూడిన 8 సురక్షిత త్రాగునీటి ఆర్ ఓ ప్లాంట్ ను ప్రారంభించామని వివరించారు. సౌత్ టీడీపీ ఇంచార్జ్ సుధాకర్, డివీస్ ల్యాబ్ జీ.ఎస్. కోటేశ్వరరావు, సూపరింటెండెంట్ వాణి, స్థానిక కార్పొరేటర్ అప్పల రత్నం, మాజీ కార్పొరేటర్ జ్యోతి, జనసేన పార్టీ అధ్యక్షురాలు యజ్ఞశ్రీ, టిడిపి అధ్యక్షులు సీఎం రమణ, కూటమి నేతలు పవన్, పలువురు నాయకులు కార్యకర్తలు, ప్రిన్సిపల్ సంధ్యారాణి, డిప్యూటీ సూపరింటెండ్ వాసవి లత, పెద్దలు డివి రమణ, బంగారయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



## 5న జిల్లా స్థాయి, 6న గాజువాక నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం

### నియోజకవర్గ సమన్వయకర్త దేవన్ రెడ్డి

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 3, ప్రభాతవార్త

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 5వ తేదీన ఉదయం 09:30 గంటలకు వెంకోజిపాలెం సిఎంఆర్ ఫంక్షన్ హాల్లో, గాజువాక నియోజకవర్గం 8వ పేజీలో


## డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తికి గీతం ఘన నివాళి



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 3, ప్రభాతవార్త

గీతం విద్యా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ విద్యావేత్త, పార్లమెంట్ మాజీ సభ్యుడు స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి 87వ జయంతిని గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయం ఆవరణలోని డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్ మూర్తి విగ్రహం మరియు స్మృతివనం వద్ద విశాఖ పార్లమెంట్ సభ్యుడు మరియు గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధర రావు, ప్రో%-%వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రొ వైస్ ఛాన్సలర్ బి.గీతాంజలి, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, ఆంధ్రప్రదేశ్ నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సంస్థ (ఏపి ఆయిల్ ఫెడ్) పర్సన్ ఇంచార్జి గండి బాబ్జీ, గీతం సలహదారు ప్రొఫెసర్ జి.సుర్యనారాయణ వివిధ కళాశాలల డైరక్టర్లు, బోధన, బోధనేతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.విఎస్.మూర్తి గీతం వంటి విద్యాసంస్థను ఉన్నత సరస్వతీ పీఠంగా తీర్చిదిద్దారని విశాఖ, హైదరాబాద్, బెంగళూరు గీతం ప్రాంగణాలలో ఉన్నత విద్య అభ్యసించిన వేలాది మంది విద్యార్థులు దేశ, విదేశాలలో ఉన్నత స్థానాలలో ఉన్నారని పేర్కొన్నారు, స్వర్గీయ డాక్టర్ మూర్తి ఆశయ సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

## విశాఖలో త్వరలోనే టూరిజం యూనివర్సిటీని ఏర్పాటు చేస్తాం..




రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

## నరసింహ స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి దంపతులు

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 3, ప్రభాతవార్త

మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జ్ఞానేశ్వరి దంపతులు గురువారం శ్రీ వరహా లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్నారు. వారికి సింహాచలం దేవస్థానం ఉద్యోగులు సాదర స్వాగతం పలికారు. దేవస్థానం లో కొలువైన శ్రీ వరహా లక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో కప్ప స్తంభంని ఆలింగనం చేసుకుని అనంతరం వేద పండితులు మంత్రోచ్చారణ మధ్యలో భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ సన్నిధిలో ఉన్నంత 8వ పేజీలో



## పనులు కోసం దూకుడు పెంచుతున్న స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ప్రక్రియ..

### భూములను పరిశీలించిన జపాన్ బృందం.! రైల్వే లైన్ కోసం భూసేకరణ..!






## గిరిజన గ్రామాలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక అభిమానం

### నాడు పెదపాడులో పాదరక్షలు - నేడు కురిడి గ్రామంలో మామిడి పండ్లు పంపిణీ






## వర్షాకాలం దృష్ట్యా పారిశుద్ధ్య చర్యలపై దృష్టి సారించాలి

### జిల్లా అధికారులను ఆదేశించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్



విశాఖపట్టణం ప్రతినిధి, జూలై 3, ప్రభాతవార్త

వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాల్లో వర్షాకాలం దృష్ట్యా చేపట్టాల్సిన 6వ పేజీలో

## బ్లూ ఫ్లాగ్‌కు ఢోకా లేదు

### డబుల్ డెక్కర్ టూర్‌లో రుషికొండ ప్యాలెస్‌ను భాగం చేస్తాం : మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే గంటా




## రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు మాధవ్‌కు ఘన స్వాగతం

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 3, ప్రభాతవార్త

రాష్ట్ర బిజెపి అధ్యక్షుడుగా తొలిసారి విశాఖ చేరుకున్న పివియన్ మాధవ్‌కు ఎయిర్ పోర్ట్‌లో ఘన స్వాగతం పలికారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజు, యన్ ఈశ్వరరావు. సాగి విశ్వనాథ్ రాజు, విశాఖ అధ్యక్షులు పరశరామరాజు, సురేంద్ర, డిఎస్ వర్మలు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. అనంతరం ఎయిర్ పోర్ట్ నుంచి భారీ స్వాగతం పలుకుతూ బీజేపీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. ఎయిర్ పోర్ట్ నుంచి విశాఖ బిజెపి పార్టీ కార్యాలయానికి ర్యాలీ చేరుకుంది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పి.వి.యన్ మాధవ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించిన నరేంద్ర మోదీకి, పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు అని అన్నారు. పార్టీ అధ్యక్షుడిగా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, ఉత్తరాంధ్రతో పాటు 8వ పేజీలో





## గంట్ల శ్రీను బాబును అభినందించిన ఏ.యూ అధికారులు

### వరుసగా మూడు పీజీ కోర్సులు పూర్తి -ఎంఎ తెలుగులో 8.31 సీజీపీఏతో ఉత్తీర్ణత



విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త

విద్యపై ఆసక్తితో విశ్వవిద్యాలయంలో మూడు పీజీ కోర్సులను పూర్తి చేసిన గంట్ల శ్రీను బాబును అధికారులు అభినందించారు. గురువారం ఉదయం ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయరావులు గంట్ల శ్రీను బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఏ సోషల్ వర్క్, ఎంఎస్సీ సైకాలజీ కోర్సులను శ్రీనుబాబు పూర్తి చేశారు. తాజాగా ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి తెలుగు విభాగంలో ఎం.ఏ కోర్సును 8.31 సిజిపిఏతో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబును ఏ.యూ విసి ఆచార్య రాజశేఖర్ అభినందించారు. ఉన్నత విద్యపై ఆసక్తితో కోర్సులను అభ్యసించడం పట్ల వీసీ సంతోషం వ్యక్తం చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి సైకాలజీ విభాగంలో పీహెచ్డీ విద్యార్థిగా శ్రీనుబాబు ఉన్నారు. చవండేళ్ల ఘన చరిత్ర కలిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదువుకోవడం తన పూర్వజన్మ సుకృతంగా గంట్ల శ్రీనుబాబు తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయస్థాయిలో అత్యుత్తమ స్థానంలో నిలుస్తోంది, ఇటువంటి విశ్వవిద్యాలయంలో చదువుకోవడం, శతాబ్ది సంవత్సరంలో విద్యార్థిగా విద్యాలయంలో ఉండటం తనకు లభించిన గొప్ప అవకాశం అని అన్నారు. విశ్వవిద్యాలయంలో తనను ప్రోత్సహించిన ఆచార్యులకు, అధికారులకు ఈ సందర్భంగా శ్రీను బాబు కృతజ్ఞతలు తెలియజేశారు. విశ్వవిద్యాలయానికి తాను రుణపడి ఉంటానని, ఎల్లప్పుడూ తన వంతు సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉంటానని తెలిపారు.

## 5న జిల్లా స్థాయి, 6న గాజువాక నియోజకవర్గం

7వ తరువాయి ..

విస్తృతస్థాయి సమావేశం ఈనెల 6వ తేదీన ఉదయం 10 గంటలకు శ్రీ కృష్ణదేవరాయలు జంక్షన్ (జగ్గు జంక్షన్) దగ్గర గల గాజువాక క్లబ్ నందు నిర్వహిస్తున్నట్లు పార్టీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి తెలిపారు. గురువారం నియోజకవర్గం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తు చేస్తూ కూటమి ప్రభుత్వ మోసాలను ఎండగడుతూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ విధంగా కూటమి ప్రభుత్వం ఎగనామం పెడుతుందో ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశానికి పార్టీ శ్రేణులంతా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజాన వెంకటరావు, గుడివాడ లతీష్, భూపతిరాజు సుజాత, పల్లా చిన్నతల్లి, వార్డు అధ్యక్షులు ధర్మాల శ్రీను, మద్దాల అప్పారావు, పెదిరెడ్ల ఈశ్వర రావు, పల్లా సురేష్, సంగ్రాన నూకరాజు, కొణతాల రాము, భూపతిరాజు శ్రీనివాస రాజు, షౌకత్ అలి, గొందేసి బుజ్జి, మంత్రి శంకర నారాయణ, రావాడ శివ, మహాలక్ష్మి నాయుడు, పూర్ణానంద శర్మ, దాడి నూకరాజు, కోమటి శ్రీను, బొడ్డ గోవింద్, రంభా నారాయణ మూర్తి, జీలకర్ర నాగేంద్ర, గొందేసి వెంకటరమణ రెడ్డి, మొహమ్మద్ గౌస్, శిరీష, వరలక్ష్మి, రోజా రాణి, పల్లా పెంటారావు, చిత్రాడ వెంకట రమణ, ఇజ్జపు రాము, బోడి వెంకటేష్, జాన్ ప్రసాద్, తిప్పల స్వాతి, మళ్ళా కుమార్, నక్క రమణ, సంపంగి ఈశ్వర రావు, పితాని అన్నవరం, అమ్మోరు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో త్వరలోనే ..

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 3, ప్రభాతవార్త

పర్యాటక రంగంలో అనేక అవకాశాలు ఉపాధి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి ఎంతో తోడ్పాటును అందిస్తుందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. విశాఖను అంతర్జాతీయ స్థాయిలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.గురువారం సన్ క్యాంపస్ లో ప్రత్యేకంగా పర్యాటకరంగా అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను – వివి విధానాలు– విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిభను ప్రత్యేకంగా పరిశీలించారు. తదుపరి విద్యార్థులతో టూరిజం రంగంలో ఉపాధి అవకాశాలు ఎటువంటి లాభాలు అంశంపై ముఖాముఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, సన్ సీఎండీ శ్రీకాంత్ జాస్తి లతో కలిసి ఇంట్రాక్షన్ లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని సన్ కళాశాల టూరిజం రంగంలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. గడిచిన రెండు దశాబ్దాలుగా వేలాది మంది విద్యార్థి, విద్యార్థులను పర్యాటక రంగంలో ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఘనత సన్ కళాశాలకు దక్కుతుందన్నారు. రాబోయే కాలంలోని పర్యాటక రంగ యూనివర్సిటీ సైతం విశాఖలో నెలకొల్పనుందను చర్యలు తీసుకున్నట్లు తెలియజేశారు. ప్రధాని మోడీ సైతం విశాఖ కు ప్రత్యేక స్థానం కల్పించారని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సైతం విశాఖపట్నం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని పెట్టారన్నారు. ప్రస్తుతం పర్యాటక రంగంలో అనేక అవకాశాలతో పాటు ఉపాధి అవకాశాలు ఎన్నో ఉన్నాయి అన్నారు. జీవితంలో విద్యార్థులు సరైన నిర్ణయాన్ని తీసుకుంటేనే కళాశాల సమయంలోనే కనుక లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల వెనక్కు వదలవద్దన్నారు. మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పర్యాటక రంగానికి ఎంతో పేరు ఉందన్నారు. ప్రస్తుతం విద్యార్థులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకుంటున్నారని అందులో పర్యాటక రంగం వైపు వచ్చేందుకు అమితంగా ఇష్టపడుతున్నారన్నారు. ఏపీలోని సన్ కాలేజ్ ది బెస్ట్ అని ఎన్నో ఏళ్లుగా వింటూ వస్తున్నామన్నారు. క్రమశిక్షణ నిబద్ధత ఒకటే దీనికి కారణమన్నారు. భీమిలో సైతం టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. సన్ సీఎండీ శ్రీకాంత్ జాస్తి మాట్లాడుతూ విద్యార్థులను నిరంతరం ఉన్నతవంతులుగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయడమే తమ లక్ష్యం అన్నారు. చదువుతోపాటు క్రీడ సంస్కృతి సాంప్రదాయాలపై ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. విద్యార్థులకు ఈ రంగంలో రాణించాలంటే కేవలం ఇష్టం, పట్టుదల ఉంటే చాలని తమ వంతు సహకారం పూర్తిగా అందిస్తామన్నారు. వివిధ దేశాల నుంచి సైతం ప్రత్యేకంగా ఉన్న ప్రముఖులతో ఎప్పటికప్పుడు విద్యార్థులతో ఇంట్రాక్షన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో సైతం విశాఖ పేరును ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. సన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అశా జాస్తి నిరంతరం విద్యార్థిని విద్యార్థులతో మమేకమై వారి అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ఫ్యాకల్టీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం హయంలోనే రాష్ట్రంలో సుపరిపాలన

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 3, ప్రభాతవార్త



విశాఖ తూర్పు నియోజకవర్గంలో 18 వార్డు పరిధిలో ఎమ్మెల్యే వెలగ పూడి రామకృష్ణ బాబు ఆధ్వర్యంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్య క్రమాన్ని నిర్వహించారు. గురువారం ఉదయం ఎంవిపి కాలనీ సెక్టార్–9లో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ పాల్గొని ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. కూటమి ప్రభుత్వం హయంలోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది ఐన నేపథ్యంలో పరిపాలన జరుగుతున్న విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అందుతున్న సంక్షేమ పథకాలు కోసం ప్రజల అభిప్రాయాలను తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ గొలగాని మంగవేణి, నాయకులు పోలారావు, రవి కుమార్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నరసింహ స్వామిని దర్శించుకున్న..

7వ తరువాయి ..

ప్రశాంతత మరెక్కడ దొరకదని నాకు ఎన్ని ఆస్తులు అంతస్తులు ఉన్నా విద్యా ఖ్యాతులు ఉన్నా పేరు ప్రఖ్యాతులు ఉన్నా నా జీవితంలో దైవ సన్నిధి ఆధ్యాత్మిక నాకు ప్రాముఖ్యత అని అవంతి సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రారంభమైన గురుపౌర్ణమి ఉత్సవాలు



విశాఖపట్నం, జూన్ 3 ప్రభాతవార్త

స్వస్తిశ్రీ చాంద్రమానేన విశ్వావసు నామ సంవత్సర ఆషాడ శుద్ధ పౌర్ణమి గురు పౌర్ణమి సందర్భంగా ఉత్సవాలను గురువారం నుండి ఈస్ట్ సాయిబాబా ఆలయంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 10వ తేదీ గురు పౌర్ణమి సందర్భంగా గురువారం నుండి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా మొదటిరోజు ఉదయం 7.30 గంటలో నుండి ముందుగా వినాయక పూజతో ప్రారంభించారు. అనంతరం సచ్చరిత్ర పారాయణం, సప్తాహ దీక్ష స్వీకరణ చేశారు. గురుపౌర్ణమి వరకు ప్రతిరోజు సాయి గురు దత్త హెూమము తోపాటు నీరాజనం మంత్రపుష్పము కార్యక్రమం నిర్వహించనున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు స్వామివారి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## తీగ లాగితే డొంక కదిలింది

### ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు -బెంగుళూరు కేంద్రంగా బెట్టింగ్ డెన్ -రెడ్డిఅన్న462, బెట్ బాయ్ బుక్ 52 బెట్టింగ్ వెబ్సైట్స్ తో అమాయకులకు వల-సీపీ శంఖబ్రత ఆదేశాలతో రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు - 13 మంది నేరస్తులు అరెస్ట్ -57 మొబైల్ ఫోన్లు,137 బ్యాంకు పాస్ పుస్తకాలు, 11 ల్యాప్ ట్యాప్‌లతోపాటు 132 ఏటీఎం కార్డులు, 4 సీసీ కెమెరాలు, కౌంటింగ్ మిషన్ స్వాధీనం




(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కేసుల దర్యాప్తులో తీగలు లాగే కొద్దీ డొంకలు కదులుతూనే ఉన్నాయి.. మాయ మాటలు చెప్పి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, బెట్టింగ్ వెబ్ సైట్ లలో డబ్బు పెట్టేలాగా అలవాటు చేస్తూ అనేక మంది జీవితాలను నాశనం చేస్తున్న బెట్టింగ్ నేరస్తులపై విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఉక్కుపాదం మోపి ఇప్పటికే అనేక మందిని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. విచారణలో నేరస్తుల నుండి సేకరించిన సమాచారం ఆధారంగా సైబర్ క్రైమ్ పోలీసుల దర్యాప్తులో భాగంగా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టు అయ్యింది. బెంగుళూరులో బెట్టింగ్ డెన్ నిర్వహిస్తూ ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ముఠాను విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసారు. గురువారం మధ్యాహ్నం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ శంఖబ్రత బాగ్చి వివరాలను తెలియజేసారు. డబ్బు అవసరం ఉన్న వారిని గుర్తించి వారి బ్యాంక్ ఖాతాలు సేకరించి బెంగళూరు వెళ్లే ట్రావెల్ బస్సులు, కొరియర్ ద్వారా వాటిని బెంగుళూరు చేరవేస్తున్నటు పోలీసులు తెలుసుకున్నారు. దీంతో ప్రత్యేక పోలీస్ బృందం రంగంలోకి దిగి బెంగళూరులో బిలేకహల్లి ప్రాంతాల్లో బెట్టింగ్ డెన్‌ను గుర్తించారు. అనంతరం దాడి చేసి 13 మంది నేరస్తులను అదుపులోకి తీసుకొన్నారు.. వారి నుండి 57 మొబైల్ ఫోన్లు,137 బ్యాంకు పాస్ పుస్తకాలు, 11 ల్యాప్ ట్యాప్‌లతో పాటు 132 ఏటీఎం కార్డులు, 4 సీసీ కెమెరాలు, కౌంటింగ్ మిషన్ స్వాధీనం చేసుకున్నారు. బెట్టింగ్ నేరస్తులు మధ్యప్రదేశ్, చత్తిష్ ఘర్, ఝార్ఖండ్–, బీహార్ – రాష్ట్రాలుకు చెందినవారిగా గుర్తించారు. నిందితులను అరెస్ట్ చేసి విశాఖకు తీసుకొచ్చి రిమాండ్ కు తరలించారు. విశాఖపట్నం వాసి రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసును సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ చేపట్టారు. నగదు అవసరం ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుని.. వారి బ్యాంకు ఖాతాలను ఈ బెట్టింగ్ ముఠా సేకరించినట్లు విచారణలో నిందితులు వెల్లడించారు.

### బెట్టింగ్ వెబ్సైట్స్‌తో అమాయకులకు వల..

వివిధ రాష్ట్రాలకు చెందిన బెట్టింగ్ నేరస్తులు ఆన్లైన్ ద్వారా పరిచయం ఏర్పాటు చేసుకొని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో ముఠాగా ఏర్పడ్డారు. రా మ్యుల్ బ్యాంక్ అకౌంట్లను కొరియర్ ద్వారా సేకరించి వాటిని ఆన్లైన్ బెట్టింగ్ కార్యకలాపాలకు ఉపయోగిస్తూ అమాయకులైన వారిని బెట్టింగ్ ఊబిలోకి లాగి అప్పులపాలు చేయిస్తూ వారి వద్ద నుంచి డబ్బులు దోచుకుంటున్నట్టు విచారణలో తేలింది.. నేరస్తులు కొన్ని టీమ్‌లుగా ఏర్పడి ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్టు సీపీ తెలిపారు. ఒక టీమ్ రెడ్డిఅన్న462, మరో టీమ్ బెట్ బాయ్ బుక్ 52 బెట్టింగ్ వెబ్సైట్స్ నడుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. ప్రతి టీంలో షిఫ్ట్‌కు ఇద్దరు చొప్పున 24 గంటలు పని చేస్తారు. ఈ బెట్టింగ్ నడపడానికి ప్రధాన ముద్దాయి అందరికీ వారం రోజులు ఆన్లైన్ ట్రైనింగ్ ఇచ్చినట్టు తేలింది. ఈ బెట్టింగ్ నడపడానికి బ్యాంక్ అకౌంట్స్, సిమ్ కార్డ్స్ ప్రధాన నేరస్తుడు కొరియర్ ద్వారా పంపుతాడు. ఆ బ్యాంక్ అకౌంట్స్ ద్వారా మొబైల్స్‌లో లాగిన్ అయ్యి ఈ అకౌంట్స్ వెబ్సైట్స్‌కు యాడ్ చేసి. పంటర్స్ పై బెట్టింగ్ వెబ్సైట్స్ క్లిక్ చేసినపుడు వారి వాట్సాప్‌కు ఈ బెట్టింగ్ వెబ్సైట్స్ లో అన్ని బెట్టింగ్ గేమ్స్ వివరాలు, బ్యాంకు అకౌంట్ నెంబర్, యుపిఐ ఐడి లు ఆటోమేటిక్‌గా పంపబడతాయన్నారు. పంటర్స్ ఆ అకౌంట్లో బెట్టింగ్ అమౌంట్ వేస్తారనీ, వారికి యూజర్ నేమ్ పాస్వర్డ్ క్రియేట్ చేసి వారి యూజర్ ఐడికి వారు డిపాజిట్ చేసినటువంటి అమౌంట్ను యాడ్ చేస్తారన్నారు. ఆ అమౌంట్‌తో పంటర్స్ క్యాసినో, క్రికెట్ బెట్టింగ్ మొదలగు అనేక రకాల బెట్టింగ్ గేమ్స్ ఆడుతారనీ నేరస్తులు విచారంలో తెలిపారు. పంటర్స్ గెలిచినట్లైతే బెట్టింగ్ అమౌంట్ విత్డ్రాకు రిక్వెస్ట్ పెడతారనీ, వాటికీ డిపోజిట్ చేస్తారనీ లేకపోతే విత్ డ్రా ఉండదన్నారు. అలాగే రోజు వారి వచ్చిన ప్రాఫిట్ ను ప్రతి రోజూ ఉదయం వాట్స్యాప్ గ్రూప్‌లో ప్రధాన ముదాయి అకౌంట్ వివరాలు పెట్టి ఆ అమౌంట్ ట్రాన్స్ఫర్ చేయమంటాడనీ పోలీసుల విచారంలో తేలింది

## పనులు కోసం దూకుడు పెంచుతున్న ..

(నక్కపల్లి, ప్రభాతవార్త)

పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం లో నెలకొల్పే ఆర్సిలర్ మెటల్ స్టిల్ ప్లాంట్ పనుల నిమిత్తం ఒక మాట చెప్పాలంటే వేగవంతంగా పూర్తి చేసేందుకు దూకుడు పెంచినట్లు కనిపిస్తుంది. ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు విషయమై ఒకపక్క మండలంలోని ప్రజలే కాకుండా జిల్లా మొత్తం దృష్టి అంతా ఇటుసైడే మళ్ళించారు ఈ ఉక్కు పరిశ్రమ ఏర్పాటైతే ఈ ప్రాంతంలోని ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలతోపాటు, దీని పరిసర ప్రాంతాలన్నీ ఆర్థికాభివృద్ధి దిశగా అభివృద్ధి చెందుతాదని ఆశలు చిగురిస్తున్నాయి. మరోపక్క ఈ ఉక్కు పరిశ్రమ నెలకొల్పే విషయమై రెండు రోజుల నుంచి జపాన్ కు చెందిన ముగ్గురు సభ్యుల బృందం మండలంలోని తీర ప్రాంతం తో పాటు రాజయ్యపేట మొదలుకొని డిఎల్ పురం, అమలాపురం ,వేంపాడు, బోయపాడు, చందనాడ ప్రాంతాల్లో పర్యటించినట్లు నేరుగా భూములను చూసినట్లు అధికారుల ద్వారా తెలిసింది.! ఈ కంపెనీకి సంబంధించిన ప్రత్యేక ప్రతినిధి కూడా ఈ బృందంతోపాటు ఉన్నట్లు తెలిసింది. ఇది ఇలా ఉండగా తాజాగా ఉక్కు పరిశ్రమకు అవసరమైన రహదారి మార్గాలతో పాటు రైల్వే లైను కోసం ఇప్పటికే భూసేకరణ చేసిన భూములతో పాటు మరో 111 ఎకరాలు కేటాయిస్తూ పరిశ్రమల శాఖ కార్యాలయం నుంచి తాజాగా ఉత్తర్వులు జారీ వెలుపడ్డాయి. ఈ ఉత్తర్వులు రావడంతో పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం ఊహించిన విధంగా పరిశ్రమ ఏర్పాటుకు ముందడుగులు చేసేందుకు రంగాన్ని సిద్ధం చేసినట్లు బోగట్ట.! గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయం లో పరిశ్రమలు నెలకొల్పేందుకు ఏపీఐఐసీ ద్వారా సుమారు 4000 ఎకరాలు భూమి సేకరించారు ఆ భూముల్లో ఇప్పటికే 1800 ఎకరాల వరకు బల్క్ డ్రగ్ పార్కుకు కేటాయించడం అందుకు సంబంధించి పరిశ్రమ ఏర్పాటుకు సిద్ధం అవ్వడం వేగవంతంగా సాగింది. ఈ ఏడాది జనవరిలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కలిసి డ్రగ్స్ పార్క్ పనులు ప్రారంభించేందుకు విశాఖపట్నం నుంచి వర్చువల్ ద్వారా శంకుస్థాపన చేసిన విషయం పాఠకులకు తెలిసినదే. అప్పటి నుంచి ఈ బల్క్ డ్రగ్స్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. జాతీయ రహదారి నుంచి బల్క్ డ్రగ్ పార్కు ఇతర పరిశ్రమలకు అవసరమైన రహదారి పనులు కూడా శరవేగంగా మొదలుపెట్టి పనులు కొనసాగిస్తున్నారు. బల్క్ డ్రగ్ ఇతర పరిశ్రమల కోసం ఆ ప్రాంతాల్లో భూములు ఇచ్చిన నిర్వాసితుల పునరావాసం కోసం మండలంలోని పెద్ద బోధిగలం సమీపంలో సుమారు 136 ఎకరాలు సిద్ధం చేసి అక్కడ లే–అవుట్ పనులు కూడా చక.. చక.. కొనసాగిస్తున్న విషయం తెలిసినదే .!అటు బల్క్ డ్రగ్స్ ఇటు ఉక్కు పరిశ్రమ మరో ప్రక్క బొమ్మల పరిశ్రమ కూడా వచ్చే అవకాశం ఉండడంతో జిల్లా స్థాయి అధికారులు భూముల సేకరణ విషయంలోనే కాకుండా మిగతా పనుల్లో పూర్తిస్థాయిలో దృష్టి పెట్టినట్లు కనిపిస్తుంది. మరోవైపు ఉక్కు పరిశ్రమను రాష్ట్రానికి రప్పించడంలోనూ ప్రభుత్వం పూర్తిస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సఫలీకృతమైంది చెప్పవచ్చు. దీనికోసం నక్కపల్లి మండలం లోనే రెండు వేల ఎకరాలకు పైగా కేటాయించడంతో పాటు మిగతా వాటికోసం ఏపీఐఐసీ అదనపు భూముల నిమిత్తం సర్వే ప్రారంభించింది అందులో భాగంగా ఉక్కు పరిశ్రమకు అవసరమైన రైల్వే లైనుకు 111 ఎకరాలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పనులు ప్రారంభానికి సంబంధించి అనుమతులు ఇవ్వడానికి కేబినెట్లోనూ తీర్మానించారు. అప్పటి నుంచి ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించిన పనులను సంబంధిత అధికారులు సిద్ధమయ్యారు. ఈ మేరకు టౌన్ షిప్ నిమిత్తం సుమారు 500 ఎకరాలు, రెండో విడతలో అదనపు భూముల కోసం మూడు వేల ఎకరాలకు పైగా అవసరం కాగా, ఆ దిశగా అధికార యంత్రాంగం చర్యలు మొదలుపెట్టింది. రెండోవిడత సేకరణ పనులు కొద్దిరోజుల క్రితం నుంచే బృందం మొదలు పెట్టారు. ప్రస్తుతం రైతుల నుంచి దీనిపై అభ్యంతరాలు వస్తున్న నేపథ్యంలో వారితో చర్చించి ముందుకెళ్లేలా రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పూర్తిస్థాయిలో చర్చలు ప్రారంభించారు. మరో వైపు మిట్టల్ పరిశ్రమను వీలైనంత వేగంగా మొదలు పెట్టేలా మరో అడుగు ముందుకు వేసేందుకు రైల్వే ప్రధాన కార్యాలయం నుంచి ఉత్తర్వులు రావడంతో ప్రధాన లైను నుంచి పరిశ్రమలకు వేసే లైను 111 ఎకరాలు కేటాయిస్తూ ఆదేశాలు వచ్చాయి. మండలంలోని గుల్లిపాడు రైల్వే లైన్ నుంచి ఉక్కు పరిశ్రమ ఏర్పాటైతే ఎగుమతులు. దిగుమతుల నిమిత్తం కచ్చితంగా అవసరమైన రవాణా సదుపాయం అవసరమై ఉన్నది. ప్రస్తుతం కేటాయించిన భూములు తీరప్రాంతాన్ని అనుకుని ఉండటంతో క్యాపిటల్ పోర్టు ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు గతంలో ఇచ్చిన విషయం తెలిసినదే.! అందు నిమిత్తం రైల్వే లైను ఏర్పాటుకు విషయమై వేగవంతంగా ముందుకు వచ్చారు. ఆ మేరకు 111 ఎకరాలను కేటాయించారు. ముందుగా కాగిత జాతీయ రహదారిని అనుకొని జాతీయ రహదారి పైనున్న న్యాయం పూడి గ్రామాన్ని కలుపుకొని మండలంలోని పెద్దదొడ్డిగల్లు శివారు సీతంపాలెం గ్రామం దగ్గరలో ప్రత్యేక రైల్వే లైన్ ఏర్పాటు జరుగుతున్నట్లు ప్రచారం జరిగిన విషయం తెలిసినదే.! మరి ప్రస్తుతం నక్కపల్లి మండలానికి సంబంధించి గుల్లిపాడు. రైల్వేస్టేషన్ ఉండగా, ఇక్కడ ప్యాసింజర్ రైళ్ళు మాత్రమే ఆగు తాయి. ఈ స్టేషన్ అభివృద్ధి పనులు మూడేళ్ల క్రితం నుంచి చేపడుతూ వస్తున్నారు. ఆ గుల్లిపాడు రైల్వే స్టేషన్ పనులు దాదాపు పూర్తయినట్లు తెలిసింది. సముద్రతీర ప్రాంతంలో పలు గ్రామాలు కలుపుకొని ఏర్పాటు అయ్యే ఉక్కు పరిశ్రమ లకు ఈ స్టేషన్ సుమారు 6 నుంచి 8 కిలో మీటర్ల ఉంటుందని చెప్పవచ్చు. దీని ద్వారా ప్రత్యేక లైను వేసే అవకాశం ఉన్నట్లు అధికారులు ఆలోచిస్తున్నారు. స్టేషన్ నుంచి లైను వేస్తే , వేంపాడు చిన్న దొడ్డి గళ్ళు అమలాపురం రెవెన్యూ పరిధిలోనే దాదాపుగా భూములు అవసరం కావచ్చు అని అధికారులు ఆలోచిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో పరిశ్రమకు అవసరమైన భూమి లను జిల్లాస్థాయి అధికారులు, ఏపీఐసి అధికారులు పరిశీలించిననట్లు జోగట్ట.! రైల్వే లైను అవసరం అయితే జాతీయ రహదారి దాటి వెళ్లాల్సిందే..! జాతీయ రహదారిని ఏ విధంగా దాటిస్తారో లేక లైన్ వెళ్లే ప్రదేశంలో ప్రత్యేక బ్రిడ్జ్ ఏర్పాటు చేస్తారు చూడాల్సిందే.! జాతీయ రహదారి దాటి ఆయా గ్రామాలకు వెళ్లేందుకు రాకపోకలు కొనసాగించాలంటే పై వంతెన అవసరమే అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు రైల్వే అధికారి ఒకరు చెప్పినట్లు తెలిసింది..! మరి ఈ ఉక్కు పరిశ్రమ విషయమై భూములు ఇచ్చే రైతులకు ఎకరాకు 51.39 లక్షలు మూడు దశల్లో చెల్లించేందుకు ఉత్తర్వులు వెలువడిన విషయం తెలిసినదే.! మరి రైతులు ఏ విధంగా స్పందిస్తారో ఇప్పటికే పునరావాస నిర్మాణం కోసం ప్రకటించిన ప్యాకేజీ న్యాయబద్ధం కాదంటూ ఆందోళన చేస్తున్న విషయం తెలిసినదే ఒకపక్క నిర్వాసితులు వారి వారి గోడు వినిపిస్తున్నప్పటికీ జిల్లాస్థాయి అధికారులు పలుదపాలుగా చర్చలు జరుపుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ పనులు మాత్రం చక చక జరుగుతూనే కనిపిస్తున్నాయి.. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో జిల్లా ప్రజల దృష్టి అంత నక్కపల్లి టౌన్ షిప్ పైనే చర్చ జరుగుతూ వస్తుంది. మరి అధికారులు ఈ విధంగా ముందడుగులు వేస్తారో వేచి చూడాల్సిందే.?

## హరి హర వీరమల్లు ట్రైలర్ చూసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 3, ప్రభాతవార్త

శ్రీకాంతి థియేటర్లో హరిహర వీరమల్లు ట్రైలర్ ప్రదర్శన కార్యక్రమంలో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిహర వీరమల్లు ట్రైలర్ శ్రీకాంతి థియేటర్లో అభిమానుల మధ్య చూడటం అద్భుతంగా ఉందని అన్నారు. చాలా రోజుల తర్వాత థియేటర్లో పవన్ కళ్యాణ్ అభిమానులతో ట్రైలర్ చూడడం ఆనందంగా ఉందని, పవన్ కళ్యాణ్ అభిమానిగా రాజకీయాల్లోకి రావడం జరిగిందని అన్నారు. ట్రైలర్ చూస్తే చాలా సంతోషంగా, అద్భుతంగా ఉందని, పవన్ కళ్యాణ్ అద్భుతంగా నటించారని అన్నారు. 24వ తేదీన దేశవ్యాప్తంగా హరిహర వీరమల్లు చిత్రం విడుదలవుతున్న సందర్భంగా ఇదే థియేటర్లో సినిమా అభిమానుల మధ్య చూస్తానని, అద్భుతమైన ఈ సినిమాని ప్రేక్షకులు చూసి తప్పకుండా ఎంజాయ్ చేస్తారని తెలిపారు. పవన్ కళ్యాణ్ అభిమానులకు ఇది పండుగ వాతావరణం లాంటిదని, ఈ సినిమా నూటికి నూరు శాతం విజయవంతం అవుతుందని అన్నారు.

## గిరిజన గ్రామాలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక అభిమానం

అరకులోయ, అరకు రూరల్, డుంబ్రిగుడ, జులై 3, ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంతంపై ప్రత్యేకమైన అభిమానాన్ని చూపిస్తున్నారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను అల్లూరి జిల్లా పర్యటన ద్వారా తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నారు. అలాగే గిరిజన గ్రామాల్లో సందర్శించి గ్రామస్థులతో ఆప్యాయతగా మాట్లాడి వారి అవసరాలను గుర్తిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ నియోజకవర్గం పరిధిలోని కురిడి గ్రామస్తులకు డిప్యూటీ సీఎం తన సొంత తోటలో ఆర్గానిక్ పద్ధతి పండించిన మామిడి పండ్లను తన సిబ్బంది ద్వారా పంపించి ప్రతి ఒక్కరికి అందజేశారు. కాగా ఇటీవల అల్లూరు జిల్లా పర్యటన అనంతరం ఉప ముఖ్యమంత్రి అరకులోయ నియోజకవర్గం డుంబ్రిగుడ మండలం పరిధిలోని పెదపాడు గ్రామానికి పాదరక్షలు (చెప్పులు) పంపించి తన అభిమానాన్ని చూపించిన సంగతి విధితమే. అదేవిధంగా మరోసారి అదే మండలం పరిధిలోని కురిడి గ్రామస్తులకు తన సొంత తోటలో పండించిన మామిడి పండ్లను తన సిబ్బంది ద్వారా ప్రత్యేకంగా పంపించి పంపిణీ చేసి మరోసారి తన అభిమానాన్ని గిరిజనులతో పాలుపంచుకున్నారు. డిప్యూటీ సీఎం హెూదాలో ఉంటూ మారుమూల గిరిజన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి, తమ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, తమ అవసరాలను గుర్తిస్తుండడం తమకు ఎంతో ఆనందంగా ఉందని, పవన్‌బాబు పది కాలాలపాటు చల్లగా ఉండాలని గిరిజనులు డిప్యూటీ సీఎంకి తమ ఆశీస్సులను అందజేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన సొంత తోటలో పండించిన మామిడి పండ్లను ప్రత్యేకంగా తమ గ్రామానికి పంపించి మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారని కురిడి గ్రామస్తులు ఆనందంగా చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజనులపై తన ప్రత్యేక అభిమానాన్ని చూపిస్తున్నా రనడానికి, గిరిజన గ్రామాల్లో ఆయన చేపడుతున్న కార్యక్రమాలే నిదర్శనంగా పేర్కొనవచ్చు.

## రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు మాధవ్‌కు ఘన స్వాగతం

7వ తరువాయి ..



రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. అలాగే కూటమి నాయకులతో కలిసి సమిష్టిగా పనిచేస్తానని అన్నారు. తన నియామకం ద్వారా కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని నిరూపణ అయిందని అన్నారు. తనకు ఘన స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం**
గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020, ఆంధ్రప్రదేశ్

**ఐఎ నెం.195/2025, కేస్ నెం. ఓ.ఎ.1154/2023**

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్ యొక్క రూల్ 5 లోని సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు

దిగువ వారి మధ్యన :

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎమ్ఇ బి.హెచ్.పి.వి. బ్రాంచ్, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు అధీకృత అధికారి బిహెచ్‌పివి బ్రాంచ్, విశాఖపట్నం

మరియు

1. మెస్సర్స్ రామ్ మోహన్ ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్, 2. శ్రీ గుంట వెంకట రామ్ మోహన్ బాబు, తండ్రి : సూర్యనారాయణ

వీరికి,

1. మెస్సర్స్ రామ్ మోహన్ ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ గుంట వెంకట రామ్ మోహన్ బాబు, తండ్రి : సూర్యనారాయణ, నివాసం : డి.నెం. 60-29-34, జనత కాలనీ, మల్కాపురం, విశాఖపట్నం.
2. శ్రీ గుంట వెంకట రామ్ మోహన్ బాబు, తండ్రి : సూర్యనారాయణ, నివాసం : డి.నెం. 60-29-34, జనత కాలనీ, మల్కాపురం, విశాఖపట్నం.

**పేపరు ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు**

గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ వారి సమక్షమున ఓ.ఎ.నెం.1154/2023 లోని ఐఎ/195/2025, తేది.04.09.2025న జాబితా (లిస్టెడ్) చేయటమైనది.

ఆస్తి అటాచ్‌మెంట్ కొరకు మీ పైన వేసిన దావా ఓ.ఎ - 1154/2023 ననుసరించి, చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పైన గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్లు / నోటీసు జారీ (దరఖాస్తు డాక్యుమెంట్లు కాపీలు వగైరాతో మా సమక్షమున అందచేయబడతాయి) చేయడమైనది. చట్టం యొక్క 19వ సెక్షన్ (4)వ సబ్-సెక్షన్ తదనుగుణంగా, మీరు, ప్రతివాదులు ఈ క్రింది అంశాలు గమనించవలెను:

1) సమన్లు జారీ చేసిన 30 రోజులలోగా కోరిన ఉపశమనం ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి.
2) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన ఎస్సెట్స్ లేదా ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు మరియు ఎస్సెట్స్ వివరాలను వెల్లడించాలి.
3) ఆస్తులు ఎటాచ్‌మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్పోజల్ పెండింగ్‌లో ఉన్నందున, సెక్యూర్డ్ ఎస్సెట్స్ లేదా అటువంటి ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన వాటితో లావాదేవీలు చేయుట లేదా విక్రయించుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది.
4) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన లేదా బహిరంగ పరచిన సెక్యూర్డ్‌గా ఇచ్చిన ఎస్సెట్స్ మరియు / లేదా ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు పైన మీరు సాధారణ వ్యాపారం మినహా, వాటిని ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా విక్రయించుట, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా మీరు బదిలీచేయు వీలులేదు.
5) సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అట్టి విక్రయ ఆదాయాన్ని సదరు ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగియున్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నందు నిర్వహిస్తున్న ఖాతా నందు జమ చేయవలెను.

ఇందుకు సంబంధించి కౌంటర్‌ను దాని కాపీని దరఖాస్తుదారునికి దాఖలు చేస్తూ **తేది.04.09.2025న ఉదయం 10.30 గంటలకు** ప్రిసైడింగ్ ఆఫీసర్/ రిజిస్ట్రార్ సమక్షంనకు హాజరు కావలసినదిగా కూడా మీకు సూచించడమైనది అట్లు చేయనిచో దరఖాస్తు మీ పరోక్షమున విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.

(ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 26 జూన్, 2025న ఇవ్వడమైనది)

సం/- అధీకృత అధికారి వారి సంతకం
సమన్లు జారీ చేయు వారు



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. వరప్రసాద్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.77028 77188,
ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 8330952080

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

**ఋణగ్రహీతలు: శ్రీ యలమంచిలి లక్ష్మణరావు,** తండ్రి : వై. కుమార్, దయాకాంత్ మెడిసన్స్ & సర్వీసెస్, డి.నెం.6-72/5, ఫ్లాట్ నెం.522, ఎమ్‌కె గ్రాండ్ అపార్ట్‌మెంట్స్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ప్రక్కన, బిహెచ్‌పివి పోస్ట్, షీలా నగర్, విశాఖపట్నం - 530012. **వేరొక చిరునామా: శ్రీ యలమంచిలి లక్ష్మణరావు,** తండ్రి : వై. కుమార్, ఫ్లాట్ నెం.403, 4వ ఫ్లోర్, బ్లాక్-6, ప్లాట్ నెం.134, నేచర్ వ్యూ అపార్ట్‌మెంట్స్, చోడపాలెం గ్రామం, అచ్యుతాపురం మండలం, విశాఖపట్నం - 531011. **వేరొక చిరునామా: శ్రీ యలమంచిలి లక్ష్మణరావు,** తండ్రి : వై. కుమార్, స్టార్ జెన్ హాస్పిటల్ & డయాగ్నోస్టిక్స్, లక్కీ స్టార్ ఎంటర్‌ప్రైజెస్, యలమంచిలి రోడ్డు, సిండికేట్ బ్యాంక్ ప్రక్కన, అచ్యుతాపురం, విశాఖపట్నం - 531011. **వేరొక చిరునామా: శ్రీ యలమంచిలి లక్ష్మణరావు,** తండ్రి : వై. కుమార్, డోర్ నెం.12-88/1, బాలాజీ నగర్, పాత డెయిరీ ఫారమ్, విశాఖపట్నం - 530040. **డిమాండ్ నోటీసు తేది: 13-01-2022**

**డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.12-01-2022** నాటికి **రూ.24,61,332/- + తేది.13-01-2022** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (తదుపరి జమలు ఉన్నచో మినహాయించబడును).

షెడ్యూల్ ఆస్తుల వివరములు :

విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం, అనకాపల్లి, యలమంచిలి సబ్ రిజిస్ట్రార్, అచ్యుతాపురం మండలం, చోడపల్లి గ్రామం & పంచాయితీ వద్ద సర్వే నెం.218 (డిటిసిపి, హైదరాబాద్ సి.నెం.1091/2009/పి, రిఫరెన్స్ నెం.338/2008/పి1, తేది.16.07.2009 ఆఫ్ ఆర్‌డిడిటిపి, విఎస్‌పి, కన్‌ఫర్మ్‌డ్ టి.ఎల్.పి.నెం.50/2009/వి ద్వారా ఆమోదం పొందిన లే అవుట్ లోని ప్లాట్ నెం.134 మరియు ప్లాట్ నెం.135 యొక్క తూర్పు భాగం) లోని 750 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 460 చ॥గ॥ల మొత్తంలో 37.50 చ॥గ॥లు లేదా 31.354 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "నేచర్ వ్యూ టవర్స్" బ్లాక్-6, నాల్గవ అంతస్తు నందు 900.06 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు నెం.19గా మార్క్ వేసిన 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.403 యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2923/2020, తేది.15.07.2020 ప్రకారం యలమంచిలి లక్ష్మణరావు, తండ్రి : యలమంచిలి కుమార్ గారికి చెందినది. **స్థలమునకు హద్దులు: తూర్పు** : ప్లాట్ నెం.133 - 90 అ॥లు, **దక్షిణం** : ప్లాట్ నెం.138 & 139 - 75 అ॥లు, **పడమర:** ప్లాట్ నెం.135లో మిగిలిన స్థలం - 90 అ॥లు, **ఉత్తరం** : 40 అ॥ల వెడల్పు రోడ్డు - 75 అ॥లు., **ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు** : సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్, **దక్షిణం:** ఫ్లాట్ నెం.404 ఆ తరువాత లిఫ్ట్ & సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం** : సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్.

| | | |
|---|---|---|
| రిజర్వు ధర : రూ.18,63,000/- | ధరావత్తు : రూ.1,86,300/- | బిడ్ పెంపుదల : రూ.10,000/- |

**ఇ-వేలం తేదీ : 06-08-2025** సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:04-07-2025 నుండి 05-08-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు**

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి., వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

*గమనిక* : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

*గమనిక -2* : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 03-07-2025 ప్రదేశం: విశాఖపట్నం        సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Main tab page 62_Main tab page 62.qxd 7/3/2025 11:20 PM Page 1






## నేటి వైకాపా విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

**- ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య**

**చింతపల్లి జూలై 3 ప్రభాతవార్త**



నేడు పాడేరులో జరిగే వైఎస్ఆర్సిపి పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని చింతపల్లి మండల ఎంపీపీ కోరాబు అనూష దేవి ,జడ్పిటిసి పోతురాజు బాలయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లూరి జిల్లా అధ్యక్షుడు,పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ సమావేశం పాడేరు కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి ఉత్తరాంధ్ర పార్టీ పరిశీలకులు కురసాల కన్నబాబు మరియు శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నరన్నారు . జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ అధ్యక్షులు సర్పంచులు అలాగే వివిధ విభాగాల్లో పనిచేస్తున్న నాయకులు సీనియర్ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి పార్టీ అధ్యక్షుడు పాంఘన బాబు, సర్పంచ్ దురియ పుష్పలత పాల్గొన్నారు.

## అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం: ఎమ్మెల్యే ఎం.శిరీషదేవి

**రాజవొమ్మంగి, జూలై 3, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. గురువారం రెండో రోజు కార్యక్రమం మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన రాజవొమ్మంగి, దూసరపాము, వట్టిగడ్డ గ్రామాల్లో సాగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే ఇంటింటికీ వివరించారు. సమస్యలను తెలుసుకొన్నారు.. దూసరపాము గ్రామంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, సర్పంచ్ కోండ్ల సూరిబాబులు గొంటువానిపాలెం.. రమణయ్యపేట గ్రామాలు మధ్య రెండు జిల్లాలను కలిపి రహదారి పరిస్థితితో బాటు నిత్యం ఎదుర్కొనే ప్రయాణ ఇబ్బందులపై అర్జీని ఎమ్మెల్యేకు ఇచ్చారు. రహదారి పూర్తి అవ్వడానికి సహకరించాలని కోరారు.. జడ్డంగి గ్రామానికి చెంది రోడ్డు ప్రమాదానికి గురై వైద్యసేవలు పొంది ఇంటివద్దే ఉన్న జిల్లావాణి రిపోర్టర్ ముడుసు విజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. రూ. 20 వేలును ఎమ్మెల్యే విజయ్ కుమార్ కుటుంబీకులకు ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం. శిరీషదేవి, జి. సి. సి. డైరెక్టర్ గొర్లె సునీత, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, జెట్టి మధు, పెదిరెడ్ల సత్యనారాయణ, షేక్ బాజీ, ముప్పన సావిత్రి, మార్కెట్ కమిటీ మెంబర్ గట్టు మాణిక్యం, బారంగి అనుదీప్, చెక్కా పండు, పల్లి నానాజీ, మాకిరెడ్డి లోవరాజు, ఉటా చిన్నబాబు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## 8 మంది సూపర్ వైజర్స్‌కు సిడిపిఓలుగా ఉత్తర్వులు: జిల్లా పి. డి జాన్సీబాయ్

**రాజవొమ్మంగి, జూలై 3, ప్రభాతవార్త**

జిల్లాల్లో తొమ్మిది ఐసిడియస్ ప్రాజెక్ట్ కార్యాలయాల్లో సి. డి. పి. ఓ లు బదిలీలపై వెళ్ళిన కారణంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాలు తో తొమ్మిది ప్రాజెక్ట్ ల్లో ఎఫ్. ఎ. సి తో సి. డి. పి. ఓ లను నియమించడం జరిగిందని జిల్లా పి.డి.జాన్సీబాయ్ తెలిపారు. ఎనిమిది ప్రాంతాల్లో గ్రేడ్. 1 సూపర్ వైజర్లకు, ఒక ప్రాంతంలో ప్రక్క ప్రాజెక్ట్ సి. డి. పి. ఓ లను పరిపాలన సౌలభ్యం కోసం ఉత్తర్వులను ఇచ్చారన్నారు. పెదబయలు ప్రాజెక్ట్ గ్రేడ్. 1 సూపర్ వైజర్ పి. మంగమ్మ, మారేడుమిల్లి గ్రేడ్ 1 కె. రవళి, రాజవొమ్మంగి ప్రాజెక్ట్ కు ఎల్ దేవమణి ( కొయ్యూరు సి. డి. పి. ఓ ), అడ్డతీగల ప్రాజెక్ట్ గ్రేడ్. 1 పి. అరుణలత, రంపచోడవరం గ్రేడ్. 1 సూపర్ వైజర్ జి. కుసుమకుమారి, చింతూరు ప్రాజెక్ట్ గ్రేడ్ 1 డి. సంగమిత్ర, గంగవరం ప్రాజెక్ట్ గ్రేడ్. 1 కె. కుమారి, కూనవరం ప్రాజెక్ట్ గ్రేడ్. 1 సూపర్ వైజర్ ఏ. నయోమిరాణి, ఎటపాక ప్రాజెక్ట్ కు గ్రేడ్. 1 సూపర్ వైజర్ పి. పావని లను నియమించడం జరిగిందన్నారు.

## గిరిజన విద్యార్థినులకు చట్టాలపై అవగాహన

**రాజవొమ్మంగి, జూలై 3, ప్రభాతవార్త**



గురువారం జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో హెచ్. యం. వారాతి శైలజ ఆధ్వర్యంలో విద్యార్థినులకు చట్టాలపై జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ చిన్నబాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, హెచ్.ఎం. శైలజ, వార్డెన్ సత్యనారాయణమ్మ, ఉపాధ్యాయులు లక్ష్మమ్మ, వినయ్య, శ్రీ దేవి, ఆశ, సత్యవతి, వెంకట రత్నం, నూకరత్నం పద్మ, హైమ, దుర్గ దేవి, సత్యనారాయణరెడ్డి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మంచానికే పరిమితమైన పాత్రికేయుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

**రాజవొమ్మంగి, జూలై 3, ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదానికి గురై వైద్యసేవలు పొంది జడ్డంగి గ్రామంలో ఇంటి వద్దే జిల్లావాణి విలేఖరి ముడుసు విజయకుమార్ ని గురువారం రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషదేవి పరామర్శించారు. విజయ్ కుమార్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రూ. 20 వేలు నగదు సహాయాన్ని ఎమ్మెల్యే అందించారు. విజయ్ కుమార్ తండ్రి ముడుసు వీర్రాజు ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, రాష్ట్ర జీసీసీ డైరెక్టర్ గొర్లె సునీత, మాజీ సొసైటీ అధ్యక్షుడు గణజాల తాతారావ్, వాసంశెట్టి గంగాధర్, బారంగి అనుదీప్, చెక్కా పండుబాబు, కంతపురెడ్డి వీరబాబు, చవల కుమార్, గట్టి మాణిక్యం, గణజాల మల్లిఖార్జున్ పాల్గొన్నారు. సి.ఐ. సన్యాసినాయుడు, జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు. సి. యం. ఆర్. ఎఫ్ నుండి విజయ్ కుమార్ కుటుంబానికి సహాయం అందించాలని రాజవొమ్మంగి అల్లూరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏ. సూరిబాబు, పాత్రికేయులు ఎమ్మెల్యేని కోరారు.

## అంగన్వాడి సెంటర్ తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్

**హుకుంపేట, జూలై 3 ప్రభాతవార్త**



మండల పరిధిలోని కుల్పాడు గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని అసిస్టెంట్ కలెక్టర్, సాహిత్. గురువారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. కేంద్రం కార్యకలాపాలను పరిశీలించారు. బాలల హాజరు, పోషకాహార పంపిణీ, కేంద్రంలో నిర్వహిస్తున్న పాఠ్యచర్యలు, శుభ్రత వంటి అంశాలపై సమగ్రంగా సమీక్ష జరిపారు. సెంటర్‌లో కొంతకాలంగా పిల్లల సంఖ్య తక్కువగా ఉండడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వంటగది పరిశుభ్రత, ఆహారం నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు పాలనాపరమైన వివరాలను అసిస్టెంట్ కలెక్టర్, సాహిత్ కు అందించారు. ఏవైనా లోపాలు ఉంటే తక్షణమే సరి చేయాలని, పిల్లల ఆరోగ్యానికి, విద్యాభివృద్ధికి ఎటువంటిఇబ్బందులు ఉండకూడదని ఆయన సూచించారు.అనంతరం స్థానికులతో మాట్లాడి వారి అభిప్రాయాలు విన్నారు. స్థానికులు అధికారులు ప్రత్యక్షంగా సెంటర్‌ను తనిఖీ చేయడాన్ని ఆనందం వ్యక్తం చేశారు. ఇది అంగన్వాడి సేవల్లో మెరుగుదలకు దారితీస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యార్థుల ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

**- విద్యార్థులు మరణాలు జరిగితే ఉపేక్షించను**
**- జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**

**పాడేరు, జూలై 3, ప్రభాతవార్త**



గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత అధికారులందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. ఆశ్రమ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని విద్యార్థులు అనారోగ్యంగా ఉంటే వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యం అందించాలన్నారు. ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వలన విద్యార్థులు మరణించకూడదన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యా శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, వైద్యారోగ్య శాఖ అధికారులతో విద్యార్థుల ఆరోగ్యంపై సమన్వయ సమావేశం నిర్వహించారు. జూమ్ కాన్ఫరెన్సు లో ఆశ్రమ పాఠశాలల, గురుకులాల ప్రధానోపాధ్యాయులు, పిహెచ్సి వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ని ఆసుపత్రులు, మందులు అందుబాటులో ఉన్నప్పటికి విద్యార్థులు మరణిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. విద్యార్థులు మరణిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఆశ్రమ పాఠశాలల్లో స్కూల్ హెల్త్ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల హెల్త్ రికార్డుపై ఉపాధ్యాయులకు, వైద్యాధికారులకు అవగాహన ఉండటం లేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. ప్రతీ నెలా ఆశ్రమ పాఠశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రతీ నెలా నివేధికలు సమర్పించాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహణకు సూక్ష్మ కార్య చరణ ప్రణాళికలు తయారు చేయాలని చెప్పారు. ఆశ్రమాల్లో ప్రతీ విద్యార్థికి వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్యసేవలు అందించాలని పేర్కొన్నారు. ఆర్బి ఎస్కే పుస్తకంలో విద్యార్థి ఆరోగ్య వివరాలు సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. కాస్ టీచర్, వైద్యాధికారి, సూపర్ వైజరీ అధికారులు ఆర్‌బిఎస్‌కె పుస్తకంలో సంతకం చేయకపోతే షోకాజ్ నోటీసు జారీ చేస్తామని హెచ్చరించారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో మోనటరింగ్ సెల్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల సికిల్ సెల్ ఎనిమియా పరీక్షలపై వైద్యాధికారులను ప్రశ్నించారు. సికిల్ సెల్ ఎనిమియా పరీక్షలు అన్ని పాఠశాలలో ఈనెలాఖరు నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేసారు. ఆశ్రమపాఠశాలల్లో సిక్ రూం ఏర్పాటు చేయాలని సూచించారు. సికిల్ సెల్ ఎనిమియా పిల్లలకు అదనపు పోషకాహారం అందించాలన్నారు. ఆర్చరీ, రెజ్లింగ్, వాలీబాల్, అథ్లెటిక్, కబడ్డీ తదితర క్రీడలతో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.జిల్లా వైద్యాధికారి డా.టి.విశ్వేశ్వరనాయుడు మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు నివారణకు నిర్దేశించిన కార్యచరణ ప్రణాళికలు పక్కాగా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో రంపచోడవరం పిఒకె. సింహాచలం, డిఇఒ పి.బ్రహ్మాజీరవు, డియంహెచ్ఒ డా.టి. విశ్వేశ్వరనాయుడు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజని, డిసిహెచ్ ఎస్ డా.కె.లక్ష్మీ, అదనపు జిల్లా వైద్యాధికారి డా.పి.ఎన్ ప్రతాప్, పిఒడిటిటి డా.భారతి, డా. బాజ్జి, తులసి వైద్యాధికారులు పాల్గొన్నారు.

## గిరిజనులపై డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ప్రత్యేక అభిమానం

**- నాడు పెదపాడులో పాదరక్షలు.. నేడు కురిడి గ్రామంలో మామిడి పండ్లు పంపిణీ**

**అరకులోయ, అరకు రూరల్, డుంబ్రిగుడ, జూలై 3, ప్రభాతవార్త**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంతంపై ప్రత్యేకమైన అభిమానాన్ని చూపిస్తున్నారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను అల్లూరి జిల్లా పర్యటన ద్వారా తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నారు. అలాగే గిరిజన గ్రామాల్లో సందర్శించి గ్రామస్థులతో ఆప్యాయతగా మాట్లాడి వారి అవసరాలను గుర్తిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ నియోజకవర్గం పరిధిలోని కురిడి గ్రామస్తులకు డిప్యూటీ సీఎం తన సొంత తోట లో ఆర్గానిక్ పద్ధతి న పండించిన మామిడి పండ్లను తన సిబ్బంది ద్వారా పంపించి ప్రతి ఒక్కరికి అందజేశారు. కాగా ఇటీవల అల్లూరు జిల్లా పర్యటన అనంతరం ఉప ముఖ్యమంత్రి అరకు లోయ నియోజకవర్గం డుంబ్రిగుడ మండలం పరిధిలోని పెదపాడు గ్రామానికి పాదరక్షలు (చెప్పులు ) పంపించి తన అభిమానాన్ని చూపించిన సంగతి విధితమే. అదేవిధంగా మరోసారి అదే మండలం పరిధిలోని కురిడి గ్రామస్తులకు తన సొంత తోటలో పండించిన మామిడి పండ్లను తన సిబ్బంది ద్వారా ప్రత్యేకంగా పంపించి పంపిణీ చేసి మరోసారి తన అభిమానాన్ని గిరిజనులతో పాలుపంచుకున్నారు. డిప్యూటీ సీఎం హోదాలో ఉంటూ మారుమూల గిరిజన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి, తమ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, తమ అవసరాలను గుర్తిస్తుండడం తమకు ఎంతో ఆనందంగా ఉందని , పవన్ బాబు పది కాలాలపాటు చల్లగా ఉండాలని ఈ సందర్భంగా గిరిజనులు డిప్యూటీ సీఎం కి తమ ఆశీస్సులను అందజేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన సొంత తోటలో పండించిన మామిడి పండ్లను ప్రత్యేకంగా తమ గ్రామానికి పంపించి మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారని కురిడి గ్రామస్తులు ఆనందంగా చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజనులపై తన ప్రత్యేక అభిమానాన్ని చూపిస్తున్నారనడానికి, గిరిజన గ్రామాల్లో ఆయన చేపడుతున్న కార్యక్రమాలే నిదర్శనంగా పేర్కొనవచ్చు.

## మన్యం మారుమూల పాఠశాలకు జమాల్ ఖాన్ వితరణ

**చింతూరు జూలై 3 ప్రభాతవార్త**




చింతూరు మండలంలోని ఏడుగురాళ్లపల్లి పంచాయతీ పరిధిలోని అల్లివాగు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు సరైన భవనం లేదు దాంతో గిరిజన విద్యార్థులు ఎండకు వానకు ఇబ్బందులు పడుతున్నారని ఆ పాఠశాల ఉపాధ్యాయులు సవలం చైతన్య గత వారం రోజుల క్రితం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్‌కు సమస్య ను విన్నవించారు. పాఠశాలకు భవనం లేని కారణంగా విద్యార్థులు అనేక ఇబ్బందులు గురి అవుతున్నారని పాఠశాల ఏర్పాటుకు సహాయం చేయవలసిందిగా కోరడమైనది. దానికి జమాల్ ఖాన్ సానుకూలంగా స్పందించి పాఠశాల నిర్మాణానికి కావలసిన సిమెంటు రేకులు ఇనుప పైపులను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు టిడిపి ఎండి జహంగీర్. వీఆర్పురం మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు. మామిడి రమణ, మాజీ సర్పంచ్ సోడే శ్రీనివాసరావు. వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పి సాలమన్ రాజు. ట్రస్ట్ సభ్యులు అబ్దుల్ వహీద్. ఎండి అబ్రార్ ఖాన్, మహబూబ్ పాషా, నటరాజ్. పాల్గొన్నారు.

## రాత్రి సమయంలో పోలీస్ గస్తీ ముమ్మరం: ఎస్సై జె. రామకృష్ణ

**ముంచంగిపుట్టు జూలై 3, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ప్రస్తుతం జరుగుతున్న దొంగతనాలు ఇతర ఇతర సంఘటనల దృష్ట్యా రాత్రి వేళలో పోలీస్ గస్తీతో పాటు పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ముంచంగిపుట్టు మండల ఎస్సై జె. రామకృష్ణ తెలిపారు. ప్రజలంతా తమ వంతు సహకారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. రాత్రి 11 గంటల తర్వాత అత్యవసరం అయితే తప్ప రోడ్లపైన ఎవరు సంచరించరాదని. అనవసరంగా సంచరిస్తూ పోలీసులకు పట్టుబడితే వాళ్లను గంజాయి పైలెట్లు లేక దొంగలుగా అనుమానించాల్సి వస్తుందిని. వేళ కాని వేళలో రోడ్లపై సంచరించే వారిపై కేసులో నమోదు చేయడం జరుగుతుంది. కావున ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు. అదేవిధంగా అనుమానాస్పదంగా ఎవరైనా సంచరించినట్లు తెలిస్తే పోలీసులకు వెంటనే ఆ సమాచారాన్ని అందించాలని ఎస్సై కోరారు.

## వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి: గిరిజన సంఘం

**పాడేరు,జూన్3, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రతి పంచాయతీలో మరియు గిరిజన హాస్టల్స్ లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాగిన ధర్మన్న పడాల్ పొద్దు బల్దేవ్ మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో ఇటీవల గత పది రోజుల నుండి కురిసిన వర్షాలు కారణంగా వాతావరణం మార్పులు రావడం వలన ఏజెన్సీ ప్రాంతాల్లో మలేరియా డయేరియా టైఫాడ్ వంటి విష జ్వరాలు వ్యాధులు సోకే అవకాశాలు ఉంది .కావున ప్రతి పంచాయతీ లో ప్రతి ఆశ్రమ హాస్టల్స్ కళాశాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి గిరిజన ప్రజలు విద్యార్థులు విష జ్వరాలు బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## అరకు రైల్వే స్టేషన్‌లో గంజాయి రవాణాపై విస్తృత తనిఖీలు

**పాడేరు, జులై 3, ప్రభాతవార్త**



గంజాయి అక్రమ రవాణా నియంత్రణ కు సంబందించి జాయింట్ రైల్ బెస్డ్ ఆపరేషన్ లో భాగంగా గురువారం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు అరకు వేలి పోలీస్ స్టేషన్ సిబ్బంది, జిఆర్పి మరియు ఆర్ పీఎఫ్ సిబ్బంది ఉమ్మడిగా డాగ్ స్క్వాడ్ సహాయం తో అరకు రైల్వే స్టేషన్ లో గంజాయి కొరకు తనిఖీ నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సుమారు 100 నుండి 150 వరకు బ్యాగులు మరియు ట్రైన్ యొక్క 13 కోచ్ లలో ఉన్న అనుమానాస్పద వ్యక్తులు, ఒక వేగన్ పై తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో అరకు వేలి పోలీస్ స్టేషన్ సిబ్బంది, అల్లూరి సీతా రామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, పాడేరు ఎస్.డి.పి.ఓ, షేక్ షభజ్ అహ్మెద్, అర్ పి ఎఫ్ పీ ఎస్ ఎస్.ఐ. పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## పరవాడపాలెంలో చెత్త సేకరణ కార్యక్రమం

**కసింకోట, జులై 3, ప్రభాతవార్త**



మండలంలోని పరవాడ పాలెం గ్రామంలో గురువారం ఉదయం చెత్త సేకరణ కార్యక్రమం కసింకోట ఎంపీడీవో వివి రవికుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఐవిఆర్ఎస్ విలేజ్ ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సమక్షంలో, పారిశుద్ధ్య కార్మికుల చేత చెత్త సేకరణ కార్యక్రమం ఎన్టీఆర్ కాలనీ లో జరిగింది.

## బావుల్లో క్లోరినేషన్ తప్పనిసారి :యంపిడిఓ ప్రేమ్ సాగర్

**డుంబ్రిగుడరూరల్, జూలై 3, ప్రభాతవార్త**



మండల వ్యాప్తంగా ఉన్న బోరు బావుల్లో క్లోరినేషన్ చేయడం జరిగిందని మండల అభివృద్ధి శాఖ అధికారి ప్రేమ్ సాగర్ అన్నారు. మండలంలోని సొవ్వా, సాగర పంచాయితీలో గురువారం సందర్శించి మంచినీటి అందించే ట్యాంక్ నీరును పరిశీలించి వాటర్ టెస్టింగ్ చేశారు.అలాగే గ్రామ సచివాలయం సిబ్బంది రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పంచాయతీరాజ్ కమిషన్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని బోరుబావుల్లో వాటర్ టెస్టింగ్ నిర్వహించి దాని వేల్యూ వేషన్ తక్కువగా ఉంటే క్లోరినేషన్ చేస్తున్నమన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న బోరు బావులు, చేతి పంపు బోర్లు తోపాటు అన్ని బావులను పరిశీలించి వాటర్ టెస్టింగ్ నిర్వహించి క్లోరినేషన్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి, ఇంజనీర్ అసిస్టెంట్లు, ఆయా పంచాయితీ కార్యదర్శులు యాల సుధ, వల్లి భాయ్, సిబ్బంది నంద, రాములమ్మ, రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## బాబు కళాకారుల బకాయిలు చెల్లించండి

**- మన్య సీమ కళాజాత అధ్యక్షులు అప్పలరాజు**

**డుంబ్రిగుడరూరల్, జూలై 3, ప్రభాతవార్త**



గత 2018 సంవత్సరంలో జన్మభూమి, గ్రామదర్శిని కార్యక్రమాలకు కళాజాత ద్వారా ప్రదర్శించిన బకాయి సొమ్మును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే చెల్లించాలని మన్య సీమ కళాజాత బృందం అధ్యక్షులు ఎం. అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ తరపున అనేక మారుమూల గ్రామాల పంచాయతీల్లో జన్మభూమి, గ్రామదర్శిని వంటి కార్యక్రమాలు కళారూపంలో గిరిజనులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.దానికి సంబంధించిన బకాయి సొమ్ము ఇప్పటివరకు చెల్లించకపోవడంతో కళాకారులు అంత తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని చెప్పారు. కలని నమ్ముకుని జీవనం సాగిస్తున్న కళాకారులకు ఇప్పటివరకు బకాయి సొమ్ములు చెల్లించకపోవడం తీవ్ర విచారకరం అన్నారు. 2018 సంవత్సరంలో అనేకమంది కళాకారులు అప్పులు చేసి అనేక గ్రామాల్లో కార్యక్రమాలు ప్రదర్శించడం జరిగిందన్నారు. బకాయి సొమ్ము కోసం కొంతమంది కళాకారులు పోరాడి అలసిపోయి జీవనం సాగించలేక అప్పులు పాలై మృతి చెందారని కూడా చెప్పారు. కళాకారుల బాధాకరమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కళాకారుల బకాయి సొమ్మును అందించాలని కోరారు.

## ప్రజల అభివృద్ధి,సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో:రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**హుకుంపేట, జూలై 3, ప్రభాతవార్త**



ప్రజల అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్రజిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. అరకు నియోజకవర్గం కొట్నాపల్లి పంచాయతీ కొట్నాపల్లి గ్రామంలో నియోజకవర్గం ఇంచార్జి సియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో జరిగిన సూపరిపాలన, తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలతో ఇంటింటికి తిరిగి పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర ప్రజలకు పున ర్ నిర్మాణ యుగం ప్రారంభమైందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు, పాలనలో జవాబుదారీతనం, పారదర్శకతను నిర్ధారించడమే కూటమి లక్ష్యం,అని ఆయన అన్నారు. అరకు అసెంబ్లీ ఇంచార్జి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రతి ఇంటిలోకి వెళ్లి గడపగడపకూ చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని చాటి చెప్పాలన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో జరిగిన నష్టంతో పాటు ఏడాది కాలంలోనూ ప్రజలుమెచ్చిన పాలన అందించామని గణాంకాలతో అందించాలని వివరించారు. కార్యక్రమంలోటీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ జీసీసీ చైర్మన్ శెట్టి లక్ష్మణుడు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,గూడ సర్పంచ్ కంబిడి జ్ఞాన ప్రకాష్, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు,బి. బొడ్డపుట్ సర్పంచ్ పాడి బాలన్న, మండల అధ్యక్షులు శతక బొంజుబాబు మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం, ఎంపీటీసీ కొమ్మ రమ,మాజీ ఎంపీటీసీ కంబిడి రాంబాబు, అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి కొట్నాపల్లి మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావుఅరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ చప్పాలి శంకర్ రావు, వార్డు మెంబెర్స్ లక్ష్మణ్, నాగబాబు, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

## క్షేత్ర స్థాయి సిబ్బంది విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి విశ్వేశ్వర నాయుడు**

**పాడేరు,జూలై 3, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కలెక్టర్ పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాలు మేరకు గురువారం మాతా శిశు మరణాల సమీక్ష సమావేశం పాడేరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి విశ్వేశ్వర నాయుడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలో మాతా శిశు మరణాలను తగ్గించుట కొరకు ప్రమాధకర గర్భిణీలను ముందుగా గుర్తించి తత్వర చికిత్స చేయించాలని అయన సూచించారు. ప్రతి నెల 9వ తేదీనా ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్వహించు ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష కార్యక్రమం ద్వార ప్రతి గర్భవతికి తప్పనిసరిగా తీసుకొచ్చి అన్ని పరీక్షలు చేయించాలన్నారు. గర్భిణీలకు ఏయిడ్స్ మరియు క్షయ పరీక్షలు జరిపించాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వార పౌష్టిక ఆహారం అందించాలని, కిల్కారి కాల్స్ ద్వార గర్భవతులకు బాలింతలకు అవగాహన కలిపించాలని డా .విశ్వేశ్వర నాయుడు సూచించారు. ప్రసూతి తేదికి వారం రోజులు ముందు దగ్గర్లో ఉన్న ప్రసుతీ నిరీక్షణ కేంద్రానికి లేదా బర్త్ వెయిటింగ్ హోమ్ కు తరలించాలని అయన సూచించారు. 108, 102 వాహనములను ఉపయోగించుకోవాలని అయన సూచనలు చేశా. అంతేకాకుండా, క్షేత్ర స్థాయి సిబ్బంది తమ విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖా పరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలని మాతా శిశు మరణాల సమీక్ష సభ్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ మేనేజ్మెంట్ అధికారి జిల్లా కుష్టు వ్యాధి, ఏయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ ఎం.కిరణ్ కుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.కమల కుమారి, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ పాడేరు స్త్రీ వైద్య నిపుణులు డా. పి. సృజన, జిల్లా డి.పి.హెచ్.ఎన్.ఒ జి. బులోకమ్మ, వివిధ పి.హెచ్.సి వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 7/3/2025 11:19 PM Page 1






# అల్లూరి విగ్రహ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించిన స్పీకర్

**నర్సీపట్నం,జూలై 3,ప్రభాతవార్త**

క్షత్రియ సేవాసమితి నర్సీపట్నం వారి సహకారంతో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో పెదబొడ్డేపల్లి పెద్దమదం వద్ద 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అల్లూరి 128వ జయంతి సందర్భంగా జూలై 4న దీన్ని ప్రారంభించనున్నారు. ఈ విగ్రహ ఆవిష్కరణకు మంత్రి కొల్లు రవీంద్ర, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గారు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, విజయనగరం లోక్ సభ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా హాజరు కానున్నారు. ఈ నేపథ్యం లో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఏర్పాట్లను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం, రేపు జరగబోయే కార్యక్రమానికి సంబంధించిన పలు సూచనలు క్షత్రియ సేవా సమితి సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా క్షత్రియ సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహం ఏర్పాటుతో పాటు పరిసరాల సుందరీకరణకు సుమారు 25 లక్షల వ్యయమైందని తెలిపారు. ఈ విగ్రహం స్థానంలో ఏర్పాటవడం వల్ల ఈ ప్రాంతమంతా సందనవనంగా మారిందని, విప్లవ వీరుడు. అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏర్పాటు అవకాశం తమ క్షత్రియ సేవా సమితికి లభించడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ,కృష్ణప్యాలెస్ బంగారం, మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణరాజు, జంపైన నాగేంద్రరాజు, అధికారులు పాల్గొన్నారు



## పేట నియోజకవర్గంలో టిడిపి మహిళా విభాగాలకు అధ్యక్షులు ఎంపిక

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పాయకరావుపేట నియోజకవర్గం పరిధిలో ఉన్న నాలుగు మండలాలతో పాటు నియోజకవర్గ స్థాయి మహిళ అధ్యక్షులు ఎంపికను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలు మేరకు పాయకరావుపేట నియోజకవర్గం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ గురువారం క్యాంపు కార్యాలయంలో ప్రకటించారు. సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా మల్లపురెడ్డి రామాకుమారి, యస్. రాయవరం మండల మహిళా అధ్యక్షురా లుగా కొమ్మిరెడ్డి నాగలక్ష్మి, నక్కపల్లి మండల మహిళా అధ్యక్షురాలుగా పెద్ద బోధిగల్లం సర్పంచ్ షేక్ మున్నిషా బేగం, కోటవురట్ల మండల మహిళా అధ్యక్షురాలుగా పైలా రామలక్ష్మి లను నియమించడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన వివరాలను ప్రకటించారు. ఎంపికైన పాయకరావుపేట నియోజకవర్గం మహిళ నాయకులను కొప్పిశెట్టి వెంకటేష్‌తో పాటు పాయకరావుపేట మార్కెట్ కమీటి చైర్మన్ దేవరపు సత్యనారాయణ ,యస్ రాయవరం మండల పార్టీ అధ్యక్షలు అమలంకంటి అబద్ధం,పాయకరావుపేట మండల అధ్యక్షలు చించలపు పద్దు,నక్కపల్లి మండల అధ్యక్షలు గింజాల లక్ష్మణరావు,పాయకరావుపేట తన అధ్యక్షలు వరహాలు, మాజీ జెడ్‌పిటిసి కురందాసు నూకరాజు, బొంది కాశీవిశ్వనాధం, వెంకటేశ్వరరావు, పలువురుతో పాటు పలువురు సత్కరించారు.

## నక్కపల్లి మండల టిడిపి మహిళా అధ్యక్షురాలుగా "మున్నీసా బేగం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి మండల టిడిపి మహిళా అధ్యక్షురాలుగా మండలంలోని పెద్ద బోది గల్లం సర్పంచ్ మనిషా బేగం ను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు నియమించినట్లు టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం గురువారం తెలిపారు. తనకు మహిళా అధ్యక్షురాలుగా నియమించడం పట్ల రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తోపాటు మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ మండలంలోని మహిళలను చైతన్య పరిచేందుకు కృషి చేస్తానని పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రచారం చేస్తానని చెప్పారు.

## ఎండిఓ దెందుకూరి ఆకస్మిక తనిఖీలు.. సిబ్బందికి పలు సూచనలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని పలుచోట్ల పడుతున్న వర్షాలకు గ్రామాల్లో ఉన్న పరిస్థితులను తెలుసుకునేందుకు బుధవారం ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈఓఆర్డి మజ్జి శ్రీనివాసరావుతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మండలంలోని పలు గ్రామాల్లో శానిటేషన్ పరిస్థితి ఏ విధంగా ఉంది అనేది క్షుణ్ణంగా పరిశీలించారు. డిఎల్ పురం తో పాటు నెల్లిపూడి, నక్కపల్లి ప్రాంతాల్లో పర్యటించిన అక్కడున్న సచివాలయ, శానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాల్లో ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా కాలువలు గాని, రహదారులు గాని ఉండకూడదని, వాతావరణ పరిస్థితి లను బట్టి సీజనల్ వ్యాధులు సంభవించే అవకాశాలు ఉన్నాయి కనుక ఇంటింటికి ఆరోగ్యపరమైన సూత్రాలు పాటించేటట్లు, మరిగించిన మంచినీటిని తాగేటట్లు అవగాహన కల్పించాలని తెలియజేశారు. అనంతరం అనంతరం సచివాలయానికి అవసరమైన ట్రాక్టరు ప్రారంభించారు. సర్పంచ్ కిల్లాడ కృష్ణ, సచివాలయం కు సంబంధించిన పలు విషయాలను ఎండిఓ దెందుకూరి సీతారామరాజు తెలియజేశారు. చెత్త సంపద కేంద్రం నిర్వహణ చూసి సచివాలయ సిబ్బందిని, కార్యదర్శిని అభినందించారు. కార్యదర్శి నరసింగరావు తోపాటు ఎంపీటీసీ కొండ్ర కాసులు ,మార్కెట్ డైరెక్టర్ ఏడిద సత్యనారాయణ, బిజెపి నాయకులు గిజాల అప్పారావు, ఉప సర్పంచ్ తాతారావు తదితరులు ఉన్నారు.

## రైతులకు మేలు చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే: చైర్మన్ "దేవర"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఈ రాష్ట్రంలో రైతులకు మేలు చేసే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కూటమి ప్రభుత్వమేనని పాయకరావుపేట నియోజకవర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ అన్నారు. మండలంలోని దేవవరం సచివాలయం వద్ద ఖరీఫ్ సీజన్లో భాగంగా రైతులకు గురువారం వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ సంవత్సర కాలంలో ఊహించిన విధంగా రైతులతో పాటు అన్ని వర్గాలకు అనుకూలంగా సంక్షేమ కార్యక్రమాలు అందించగలిగిందని అన్నారు. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం మేలుకరంగా ముందుకు వెళుతుందని కనుక వరుణ దేవుడు కూడా కనికరించడంతో వర్షాలు కురిపించడం వలన రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ ఏడాది ఖరీఫ్లో ఊహించిన విధంగా పంటలు పండి రైతులు మంచి దిగుబడి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది సత్యనారాయణ, టిడిపి నాయకులు కొరిమి సూర్య గణేష్ తదితరులు ఉన్నారు.

## స్పీకర్ కు వినతిపత్రం అందజేసిన బైక్ మెకానిక్‌లు

**నర్సీపట్నం,జూలై 3,ప్రభాతవార్త**



జాతీయ మెకానిక్ డే సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మెకానిక్ లతో పాటు నర్సీపట్నం ప్రాంతంలోని మెకానిక్‌లు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సీపట్నం శ్రీ సద్గురు వినాయక బైక్ మెకానిక్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్పీకర్ అయ్యన్నపాత్రుడును మర్యాదపూర్వకంగా కలిశారు.నర్సీపట్నంలో సుమారు 150 మంది మెకానిక్లు ఉన్నారని, వారు కుటుంబాలను, సమావేశాలు నిర్వహించుకోవడానికి మినీ హాల్ అవసరమైందని పేర్కొంటూ స్పీకర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మెకానిక్ వర్గం సమాజంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. అసోసియేషన్ అడిగిన స్థలాన్ని కేటాయించి, మినీ హాల్ నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ యాకా రామకృష్ణ మాట్లాడుతూ తాము వినతిపత్రం సమర్పించిన వెంటనే స్పందించి స్థలాన్ని కేటాయించాలని అసోసియేషన్ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రెటరీ సమ్మింగ సూరిబాబు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం తయారీ కేంద్రం పై దాడి.. ఇద్దరు నిందితుల అరెస్ట్

**ఎలమంచిలి, జూలై 3, ప్రభాతవార్త**



పట్టణ ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జరిపిన దాడిలో భారీగా కల్తీ మద్యం పట్టుబడింది. వరవాడ కేంద్రంగా తయారవుతోన్న కల్తీ మద్యం కేంద్రంపై దాడి చేసి భారీగా కల్తీ మద్యం, తయారీకి కావాల్సిన వస్తువులను పట్టుకొని సీజ్ చేసినట్లు గురువారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో సీఐ తేజో వెంకట కుమార్ తెలిపారు. అమ్మతావరంలో అనుమానాస్పదంగా తిరుగుతున్నా రుత్తల రాము అనే వ్యక్తి పై నిఘా ఉంచి అతని ఇంటిలో సోదా చేయగా ఈ కల్తీ మద్యం తయారీకి ఉపయోగించే స్పిరిట్అనే రసాయనం లభించిందని, విచారణ మరింత లోతుగా దర్యాప్తు చేయగా యలమంచిలి వెంకటేశ్వరరావు అలియాస్ వెంకటేష్ అనే వ్యక్తి ని అదుపులోకి తీసుకున్నామని, వీరివద్ద నుండి 72 లీటర్ల స్పిరిట్, 455ఖాళీ మద్యం సీసాలు, 1388 మూతలు, మద్యం లేబుల్స్, క్యారమిల్ రసాయనం, సీల్ చేసే యంత్రం స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని సీఐ తెలిపారు.

## అనుమతి పొందిన దుకాణాల నుంచి మద్యం కొనుగోలు చేయండి

**చోడవరం, జూలై 3, ప్రభాతవార్త**



మద్యం ప్రియులు ప్రభుత్వం లైసెన్స్ పొందిన దుకాణాల నుంచి మాత్రమే మద్యం కొనుగోలు చేయాలని చోడవరం ఎక్సైజ్ సీఐ కెవి పాపు నాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అలాగే ప్రభుత్వం అనుమతి లేకుండా అనాధికారికంగా అమ్మకాలు జరుపుతున్న వారి నుండి ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం కొనుగోలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. అక్కడ నకిలీ మద్యం కూడా అమ్మకాలు సాగించే అవకాశం ఉందని, వాటి వల్ల అనారోగ్యాలు మరణాలు సంభవించే అవకాశం ఉందన్నారు. కాబట్టి అనుమతి లేని దుకాణాల వద్దకు వెళ్ళవద్దన్నారు. అలాగే వివాహాలు విందులు వాటి కార్యక్రమానికి తగ్గింపు ధరలకే మద్యం సరఫరా చేస్తామని అనధికార వ్యక్తులు చెబుతారని వాటిని నమ్మవద్దన్నారు. ఈ ప్రాంతాల్లో ఎక్కడైనా సరే అనాధికారి వ్యక్తులు మద్యం విక్రయాలు జరిపితే తమకు సమాచారం అందించాలని కోరారు.

## భోజనం కార్మికులకు పెండింగ్ బిల్లులు వేతనాలు చెల్లించాలి

**చోడవరం, జులై 3, ప్రభాతవార్త**



మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల ధర్నా నిర్వహించి చేసి ఎంఈఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి మాట్లాడుతూ,గత మార్చి నుండి ఇంతవరకు బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదని దానివల్ల మధ్యాహ్నం భోజన కార్మికులు అప్పుల ఊబిలో కూరికపోవడంతో పాటు, మానసిక ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బిల్లులు, వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా వచ్చేనెల తొమ్మిదో తేదీన నిర్వహిస్తున్న జయప్రదం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ ప్రతినిధులు ఆర్ బుచ్చి రాజమ్మ, బి చింతల్లి,లక్ష్మి, దేవి, వరలక్ష్మి, పరదేశమ్మ, సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

## క్వారీల అక్రమాలపై జనసేన రాజు కలెక్టర్‌కు ఫిర్యాదు

**చోడవరం,జూలై 3, ప్రభాతవార్త**



చోడవరం నియోజకవర్గం రోలుగుంట మండలంలో గల 16 క్వారీలలో జరుగుతున్న పలు అక్రమాలపై గనుల శాఖ విజిలెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి సమర్పించిన నివేదికపై సత్వరమే కఠిన చర్యలు తీసుకుని ఈ ప్రాంత ప్రయోజనాలను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణకి చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు గురువారం ఫిర్యాదు చేశారు. గనుల శాఖ విజిలెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఇచ్చిన నివేదికలో క్వారీలలో జరుగుతున్న అక్రమాల గూర్చి సమగ్రంగా అన్ని వివరాలను పొందుపరిచారని దీనిపై చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులను ఆదేశించాలని రాజు కోరారు.ఇప్పటికే ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ ప్రభుత్వ అధికారుల ఆదేశాలను కూడా అపహాస్యం చేస్తూ క్వారీ యజమానులు అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నారన్నారు. ఉదాహరణకు రాజన్నపేట గ్రామానికి దగ్గరలో ఉన్న క్వారీలో చెరువు గర్భంలో వేసిన రహదారిని రోలుగుంట తహసిల్దార్ రెండుసార్లు తొలగించినప్పటికీ మరల రహదారి నిర్మాణం చేయడం ప్రభుత్వ అధికారులను సవాలు చేసినట్లు మైనింగ్ మాఫియా వ్యవహరించిందని రాజు అన్నారు. పరిమితకు మించి అక్రమంగా తవ్వకాలు సాగించిన క్వారీలపై,అలాగే ఎటువంటి అనుమతులు లేకుండా మైనింగ్ జరుగుతున్న క్వారీలపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరిమానాలను విధించి వాటిని మూసివేయడానికి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దీనిపై పూర్తిస్థాయిలో కఠినచర్యలు తీసుకుంటామని ఎంత మాత్రం ఉపేక్షించ జాలమని, సంబంధిత అధికారులు అందరికీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తామని, మైనింగ్ అక్రమాలను అరికడతామని అన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ నోప్లాస్టిక్ దినోత్సవం


**చోడవరం, జులై 3, ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ నో ప్లాస్టిక్‌డే దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకము నిత్యజీవితంలో ఒక భాగమైనదని, అందుకే అంతర్జాతీయ స్థాయిలో ప్లాస్టిక్ వాడకం నిషేధించాలన్నారు. విద్యార్థులుగా చదువుకున్న ప్రతి ఒక్కరిని ప్లాస్టిక్ నిషేధం గురించి తెలియ చెప్పాలని కోరారు. తెలుగు డిపార్ట్మెంట్ డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ప్లాస్టిక్ అనేది తినే వస్తువు దగ్గర నుండి పిల్లలు పెద్దలు అనే తేడా లేకుండా వాడుతున్నారని, విద్యార్థులుగా మనం అవగాహన పెంచుకొని చైతన్యవంతం చేయాలని కోరారు. ప్రోగ్రాం ఆఫీసర్ పిచ్చమ్మ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి క్లాత్, జూట్ సంచులు, పేపర్ సంచులు వాడాలని తెలియజేశారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డీ.మాల్యాద్రి, డాక్టర్ రత్నభారతి, వి అప్పలనాయుడు, సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి, కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మి మంగమ్మ, డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ రాధాకృష్ణ,డాక్టర్ జ్యోతి, డాక్టర్ వాసురాజు, డాక్టర్ సంధ్య శ్రీ, డాక్టర్ సూర్యవతి, డాక్టర్ ఎస్ మల్లి బాబు. వెంకటేష్, కార్యక్రమం లో హిస్టరీ రామలక్ష్మి, సరస్వతి, తదితర అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## శ్రీరామ అవతారంలో జగన్నాథ స్వామి

**కసింకోట, జూలై 3 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కసింకోట వడ్డీ వీధిలో గల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో జగన్నాధుని రథోత్సవాలలో భాగంగా స్వామివారు గురువారం శ్రీరామ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పాల్గొని స్వామి వారికి పూజలు జరిపారు. రేజేటి రామాచార్యులు పర్యవేక్షణలో రేజేటి మారుతి, రేజేటి చక్రవర్తి, రేజిటి కన్నబాబు ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు జరిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## పిట్టా శ్రీను ఆధ్వర్యంలో సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు

**ఎలమంచిలి, జూలై 3, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర జనసేన పార్టీ వ్యవహారాల ప్రతినిధి, ఎమ్మెల్యే సుందర విజయకుమార్ సోదరుడు సుందరపు వెంకట సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు పట్టణంలోని ప్రేమ సమాజంలో మాజీ వైస్ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రేమ సమాజంలోని కేక్ కట్ చేసి పండ్లు రొట్టెలు పంచారు. ఈ కార్యక్రమం లో ఊడి బాబులు, లంకా రాజు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థికి కళాశాల ద్వారా ఆర్థిక సహాయం

**కసింకోట, జూలై 3, ప్రభాతవార్త**



కసింకోట రాజీవ్ గాంధీ ఆర్ఈసిఎస్ పాలిటెక్నిక్ కళాశాల పూర్వా విద్యార్థికి కృత్రిమ కాలు ఏర్పాటుకు కాలేజీ ద్వారా గురువారం కళాశాల ప్రిన్సిపల్ ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉమాశంకర్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన కళాశాల పూర్వ విద్యార్థి పి. వినోద్ కుమారకు కృత్రిమ కాలు ఏర్పాటు చేయవలసి వచ్చింది. అతని సమస్య తెలుసుకున్న కళాశాల విద్యార్థులు 72 వేల రూపాయలు, కళాశాల సిబ్బంది 11 వేలు, కళాశాల ప్రిన్సిపల్ ఉమాశంకర్ తన సొంత నిధులు 25 వేల రూపాయలు జతపరిచి మొత్తం1 లక్ష 8 వేల రూపాయలు వినోద్ కుమార్ కు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉద్దేశించి మనోధైర్యంగా ఉండాలని ఎప్పటికీ కళాశాల వినోద్ కుమార్ కు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అందుకు వినోద్ కుమార్ పాలిటెక్నిక్ కాలేజ్ విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటింటి ప్రచారంలో బుద్ధ

**అనకాపల్లి, జూలై 3, ప్రభాతవార్త**



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు జూలై 2 వ తేదీ నుంచి మొదలైన సుపరిపాలన పై గురువారం 81 డివిజన్ లో మాజీ శాసన మండలి సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. పరమేశ్వరి పార్క్ జంక్షన్, పీలా వెంకటరెడ్డి నాయుడు వీధి, పోలమరశెట్టి వారి వీధి, ఉమెన్స్ కాలేజీ వీధి లలో ప్రజల వద్దకు వారి ఇంటికి వెళ్లి ఇంటి సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకుని తెలుగుదేశం ప్రభుత్వ పాలనపై అభిప్రాయం తెలుసుకొని గత ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాలు మీ ఇంటికి ఏ ఏ పథకాల వచ్చాయో తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్య ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ప్రజలకు అందే విధంగా తొలి ఏడాదిలోనే యువతకు ఉద్యోగ అవకాశాల కోసం మెగా డీఎస్సీ ప్రకటన చేసి 16,347 పోస్టులకు పరీక్షలు నిర్వహిస్తున్నారని, దీపం పథకం ద్వారా ఉచిత దీపం పథకంలో ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు కోసం 2601 కోట్లు, తల్లికి వందనం ప్రతి విద్యార్థికి 15,000 కేటాయించి, అందులో 2000 స్కూల్ మెయింటెనెన్స్ నిమిత్తం ఖర్చు చేస్తున్నారని అన్నారు. దీనిపై వైసీపీ మూకలు కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసి రాజకీయ లబ్ధి కోసం ప్రజలకు తప్పుడు సాంకేతలు ఇస్తున్నారని, దీన్ని ప్రజలు తిప్పుకొడుతున్న వైసీపీకి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని నాగ జగదీష్ ఘాటుగా విమర్శించారు. సూపర్ సిక్స్ పథకంలో ఇప్పటికే మెగా డీఎస్సీ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆగస్టు 15వ తేదీ నుండి ఉచిత బస్ ప్రయాణం మహిళల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రైతు సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం కేంద్రంతో పాటే రాష్ట్ర నిధులు జోడించి వారి ఖాతాల్లో వేస్తున్నారని ప్రజలకు నాగ జగదీష్ వివరించారు. ప్రజలను స్వయంగా కలుసు కోవడంతో కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ఉన్నారని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగించడానికి మా సంపూర్ణ మద్దతును ఎల్లవేళలా ఉంటుందని ప్రజలు కితాభిచ్చారని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో చదరం శివ అప్పారావు కోట్ని రామకృష్ణ పెంటకోట శివ మల్ల గణేష్ కుప్పిలి జగన్మోహన్ విల్లూరి రమణబాబు కర్రీ మల్లేశ్వరరావు పోలిమేర నాయుడు బుద్ధ భువనేశ్వరరావు కాండ్రేగుల రవీంద్ర బుద్ధ లక్ష్మి అప్పారావు సూరిశెట్టి బల్లమ్మ సాలాపు నాయుడు రామోజు శ్యామసుందర్ శ్రీకాకుళం గణపతి కొణతాల బాబురావు కోరిబిల్లి మహాలక్ష్మి నాయుడు కొణతాల బాల దాడి వేణు వేగి నాయుడు కొణతాల శీను బుద్ధ జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

## జోరు వానలో సైతం అన్న సమారాధన

**అనకాపల్లి, జూలై 3, ప్రభాతవార్త**



నాగులాపల్లి గ్రామంలో శ్రీ బలభద్ర సుభద్ర సమేత శ్రీ జగన్నాధ స్వామి వారి నవరాత్రులు ఉత్సవంలో భాగంగా గురువారం జోరు వానలో సైతం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ దేవుడు దొడ్డు వారు వర్షం పడుతున్న భక్తులకు స్వయంగా వండి, స్వామి వారి సన్నిధానం లో పెద్ద సంఖ్యలో భక్తులకు రుచికరమైన అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈరోడ్ లో ప్రయాణించే వాహనదారులంతా అన్న ప్రసాదాన్ని భక్తితో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మళ్ల కాశీ, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## అల్లూరి జయంతి ఏర్పాట్లను పరిశీలించిన డి.స్.పి శ్రీనివాసరావు

**గొలుగొండ జులై 3, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు పార్కును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతుంది. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు రెండు రోజుల క్రితమే పార్కును సందర్శించి ఏర్పాట్లు పై పార్కులో సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలోనే గురువారం నర్సీపట్నం డి. ఎస్. పి శ్రీనివాసరావు రూరల్ సీఐ రావతమ్మతో కలిసి పరిశీలించారు. అల్లూరు పార్కు నలువైపులా కలియ తిరుగుతూ ఏర్పాట్లను పరిశీలించి భద్రతా విషయాలు, స్టేజ్ తోపాటు స్మారక పందిరాలు, అల్లూరి సమాధులు వద్ద ఏర్పాట్లు నిశిదింగా అధ్యయనం చేశారు. జయంతి వేడుకలకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా వేడుకలు నిర్వహించేందుకు ఇద్దరు మంత్రులు, ఇద్దరు ఎంపీలు తో పాటు జిల్లా యంత్రాంగాన్ని, ప్రజా ప్రతినిధులను అన్ని వర్గాల వారిని ఆహ్వానించారని అన్నారు. ఇందుకు తగ్గట్టుగానే ఇక్కడ ఏర్పాటు సంసిద్ధమవుతున్నాయని సిబ్బందికి పని సూచనలు అందజేశారు. ఏర్పాట్లలో గాని భద్రతా విషయంలో గాని అని జాగ్రత్తలు తీసుకుంటున్నామని డిఎస్పి తో పాటు, కూటమి నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ పనుల్లో నిగ్నమై నిమగ్నమై స్థానిక నాయకులు కలుపుకొని సర్వ సర్వం సిద్ధం చేస్తున్నారు. కార్యక్రమంలో ఎస్ ఐ తారకేశ్వరరావు స్థానిక పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామ అవతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడు

**చోడవరం, జూలై 3, ప్రభాతవార్త**



చోడవరంలో జరుగుతున్న శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవాల్లో భాగంగా ఆరో రోజు గురువారం స్వామివారు రామ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు రామ జగన్నాధుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. జూలై 7వ ఆతేదీ వరకు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా స్వామివారు రోజుకు అవతారంలో భక్తులకు దర్శనమిస్తారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## రెండు రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభించండి

**చోడవరం, జులై 3, ప్రభాతవార్త**



నియోజకవర్గంలో ప్రజల అవస్థలు గుర్తించి రెండు రోజుల్లో బిఎన్ రోడ్డులో రహదారి పనులు ప్రారంభించాలని స్థానిక ఎమ్మెల్యే అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం సాయంత్రం ఆయన ఆర్ అండ్ బి అధికారులు, ఎస్ ఈ, కాంట్రాక్టర్ తో కలసి వెంకన్నపాలెం నుండి రోలుగుంట వరకు బియన్ రోడ్డు పరిస్థితి పర్యవేక్షించారు.ప్రజల ఇబ్బంది పడుతున్న దృశ్యాన్ని చూసి అధికారులకు వివరించడం జరిగింది. రెండు రోజుల్లో ఈ రోడ్డుపని మొదలు పెట్టమని అధికారులకు కాంట్రాక్టు కి ఆదేశించడం జరిగింది. అలాగే వారంరోజులలో పని మొదలు పెడతామని మన ఎమ్మెల్యే కి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చోడవరం మండలం బుచ్చయ్య పేట మండలం రావికమతం మండలం రోలుగుంట మండలం నాలుగు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు కూటమి పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మెకానిక్ దినోత్సవం

**నక్కపల్లి, ప్రభాతవార్త**




ప్రపంచ మెకానికుల దినోత్సవ సందర్భంగా మండలంలోని ఉన్న మెకానిక్ అందరూ పట్నంలోని మెకానికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నక్కపల్లి మండల సంఘ నాయకులు బొడ్డు ప్రసాద్, కురం దాసు అప్పలరాజు, సురేష్, మామిడి వరహాలు, శ్రీను ,చిన్న, మదీనా ,రంగబాబులు ఉన్నారు.

Main tab page 2_2_Main tab page 2_2.qxd 7/3/2025 11:57 PM Page 1



## సుందరపు సతీష్ జన్మదిన వేడుకలు

**రాంబిల్లి ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్చార్జి సుందరపు సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు, రాంబిల్లి మండలం వెంకటాపురం గ్రామం జనసేన పార్టీ కార్యాలయం లో నిర్వహించిన వేడుకల్లో ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యుడు సుందరపు విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని సతీష్ కుమార్ తో కేక్ కట్ చేపించారు, ఈ సందర్భంగా సతీష్ కుమార్ ను సత్కరించారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రాజాన సన్యాసినాయుడు, జనపరెడ్డి శ్రీనివాసరావు, పంచకర్ల ప్రసాద్, మోటూరి శ్రీవేణి, భైలపూడి శ్రీరామదాసు, మెరుగు బాపు నాయుడు, డి ఎస్ ఎన్ రాజు, శ్రీనివాసరావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9న దేశవ్యాప్త సమ్మె... సిఐటియు.

**ఎలమంచిలి, జూలై 3, ప్రభాతవార్త**



నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ ఈనెల తొమ్మిదో తారీఖున జరిగే దేశవ్యాప్త సమ్మెను పోస్టర్ను గురువారం కనకమహాలక్ష్మి రిక్షా స్టాండ్ వద్ద సిఐటియు ఎలమంచిలి మండల కార్యదర్శి చింతకాయల శివాజీ జిల్లా కమిటీ సభ్యులు చంద్రక రామకృష్ణ రిక్షా కార్మికులు విడుదల చేశారు. ఈ సందర్భంగా చింతకాయల శివాజీ మాట్లాడుతూ లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ ఈ నెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్తమ్మను జయప్రదం చేయాలని. ఈ కోడ్ లో కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని లాభాలే ముఖ్యంగా భావించే మేనేజ్మెంట్ కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్నాయని కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానం రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కుట్రతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని లేబర్ కోడ్ లను వ్యతిరేకంగా జరిగే సమ్మెలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## పెద్ద గుమ్మలూరు దళితుల డీఫారం భూములను ఆన్లైన్‌లో నమోదు చేయాలి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్. రాయవరం మండలం పెద్దగుమ్ములూరు రెవెన్యూలో 513, 515,521 లలో 23 మంది నిరుపేద దళితులకు 20 ఎకరాలు 2005 సంవత్సరంలో ఆనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఇచ్చిన డిఫారం పట్టాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వరకు సభ్యులు అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ ఢి ఫారం పట్టాలి ఇచ్చిన దళితులలో కొంతమందికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారు,మరి కొంత మంది పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వవలసి ఉంది, అంతే కాకుండా మొత్తం లబ్ధిదారులందరికీ ఆనాటి నుంచి నేటి వరకు రెవెన్యూ అధికారులు ఆన్లైన్లో వన్ బి, అడంగల్ లో నమోదు చేయలేదని అన్నారు. దీని కారణంగా గత ప్రభుత్వం లో రైతు భరోసా, పిఎం కిసాన్ వంటి పథకాలు పొందలేక పోయారన్నారు. వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి పెద్ద గుమ్ములూరు దళితులు యొక్క పేదరికం అర్థం చేసుకొని వెంటనే వారి యొక్క డిఫారం భూములను ఆన్లైన్లో అడంగల్, వన్ బి లో నమోదు చేసి వారికి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన వంటి పథకాలను అమలు చేసి వారిని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం. సత్యనారాయణ లు కోరారు .ఈ కార్యక్రమంలో భాస్కర్, అప్పారావు, క్రృష్ణ,రాజమ్మ, సింహాచలం, సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు

**ఎలమంచిలి ,జులై 3, ప్రభాతవార్త**



పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం లో ఉత్తరాంధ్ర జనసేన పార్టీ వ్యవహారాల ప్రతినిధి సుందరపు వెంకట సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు ఇ చంద్రావు కేక్ కట్ చేసి సతీష్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు రొట్లు పంచారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, కర్రీ ఝాన్సీ,లవుడు లోవరాజు, ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గుర్రాల శేఖర్,పల్లా సత్యనారాయణ, గంధం శివ, ఎం రమేష్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## విత్తన శుద్ధితో తెగులు వ్యాప్తి నివారణ

**గొలుగొండ జులై 3 ప్రభాతవార్త**



విత్తన శుద్ధి ద్వారా తెగులు వ్యాప్తిని నివారించ వచ్చని వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు తెలియజేశారు. కొత్త ఎల్లవరంలో రైతులు డ్వాక్రా సంఘాల మహిళలతో బీజామృత తయారీ విధానం పై అవగాహన కల్పించి బీజామృతం తయారు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు వరి నారుమళ్ళ సిద్ధం చేసుకున్నారని వరి విత్తనాలు వేసేటప్పుడు విత్తన శుద్ధి సరిగా చేయాలన్నారు. తద్వారా నారుమడికి, ఉడుపు తర్వాత వరి పంటకు తెగులు బారి నుండి రక్షణ కల్పిస్తుంది అన్నారు. ఈ పద్ధతిని రైతులందరూ అవలంబించాలని సూచించారు. బీజామృత శిక్షణ కార్యక్రమంలో తయారీ విధానం పై వివరిస్తూ స్వయంగా మహిళలు చే తయారు చేయించారు. ఎరువు వాడకం తగ్గుతుందని బీజామృతంతో పంట గింజ గట్టిదనం పంట నాణ్యత పెరుగుతుందన్నారు. అలాగే ఎడ్ల నాగమణి నీమాస్త్రము కాషాయం తయారు చేయించడం జరిగింది.నీమస్త్రం కాషాయం పంట పైన స్ప్రే చేయడం వలన అన్నీ రసం పీల్చే పురుగులుని నివారించవచ్చని మాస్టర్ ట్రైనర్ కె వరలక్ష్మి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఐ సి ఆర్ పి పార్వతి, నాగమణి, భవాని, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు

**రాంబిల్లి ప్రభాతవార్త**



రాంబిల్లి మండలంలోని లాలం కోడూరు గ్రామంలో తెదేపా నేత స్వర్గీయ లాలం భాస్కరరావు స్వగృహంలో తెదేపా ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, అనకాపల్లి పార్లమెంటు తెదేపా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, జిల్లా పరిషత్తు మాజీ చైర్ పర్సన్ లాలం భవాని సమావేశమయ్యారు, ముందుగా నాయకుడు భాస్కరరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు, తరువాత కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ గుర్తిస్తుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతీ కార్యకర్త ఎటువంటి అపోహాలకు తావివ్వకుండా పార్టీ కోసం పనిచేయాలని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు కోరారు, సమావేశంలో పార్టీ మండల కమిటీని ఎన్నుకున్నారు పార్టీ మండల కమిటీ అధ్యక్షుడిగా లాలం భరత్, ప్రధాన కార్యదర్శిగా కరెడ్ల ఈశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా సూరాడా అప్పలరాజు(రోడ్స్), కార్య నిర్వాహక కార్యదర్శులుగా అండిబోయిన బాబురావు, చిన్ని నారాయణ రావు, కార్యదర్శులుగా కరెడ్ల ఈశ్వరరావు, రమేష్, చెల్లూరి నూకన్నా, కోశాధికారిగా బద్ది ఈశ్వరరావులను ఎన్నుకున్నారు, అలాగే పార్టీ క్లస్టర్ 4 కన్వీనర్‌గా సేనాపతి నాగేశ్వరరావు, కో కన్వీనర్‌గా చచ్చు పట్ల గంగసాయి, క్లస్టర్5 కన్వీనర్‌గా చోడిపల్లి సత్యనారాయణ, కో కన్వీనర్ గా ధర్మాల ఆదిరెడ్డి ఎన్నికయ్యారు, ఈ సమావేశంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శులు ధూళి రంగనాయకులు, రాజాన రమేష్ కుమార్, పార్టీ నాయకులు కె రఘురాజు, బి రవి రాజు గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం చెల్లించి పనులు చేయండి :"కొప్పిశెట్టి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రాజయ్యపేట గ్రామ పంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 293 లో ఉన్న సుమారు 5 ఎకరాల నూకాలమ్మ మాన్యం భూమికి సంబంధించి నష్టపరిహారం చెల్లించాలని ఆ తర్వాతే పనులు చేపట్టాలని తాసిల్దార్ ఆర్‌నరసింహమూర్తికి టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఆ గ్రామస్తులతో కలిసి మాట్లాడారు. దీంతోపాటు రైతులకు సంబంధించిన పలు సమస్యలను తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు పిక్కి కోదండరావ్ పలువురు ఉన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

**రాంబిల్లి, ప్రభాతవార్త**

శుక్రవారం రాంబిల్లి మండలంలో విద్యుత్ నిలుపుతున్నట్లు తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఈఈ రాజశేఖర్ ప్రకటించారు. రాంబిల్లి, గోవిందపాలెం, కొత్తపేట, కొప్పుగుండుపాలెం, వాడ నరసాపురం, కొత్తపట్నం, వాడపాలెం తదితర గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా నిలుపుతామని తెలిపారు. కరెంటు తీగలపై పడుతున్న చెట్ల కొమ్మలను తొలగించే పనులు చేపడుతున్నామని ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

## భారీ వర్షాలకు దుక్కి టెద్దు మృతి



**ముంచంగి పుట్టు జూలై 3 ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం బంగారుమెట్ట పంచాయతీ గ్రామంలో వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి గ్రామానికి చెంది నసమాల.బాబుజీరావు కు చెందిన ఎద్దు బుధవారం రాత్రి మృతి చెందిందని రైతు బాబూజీ రావు తెలిపారు. సుమారు రూ 25000 వేల రూపాయలువిలువ ఉంటుందని బాధితుడు తెలిపారు. వ్యవ్యసాయం దుక్కి దున్ని పొలంపనులు చేసే సమయం ఎద్దు చనిపోవడంతో దుఃఖంతో రైతు బాబుజీరావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ఆర్థికంగా ఆదుకొని నష్టపరిహారం అందేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## గబ్బంగి పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు

**పాడేరు, జూలై 3, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారం ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి మత్యరాస మణికుమారి, మాజీ చైర్మన్ వంజంగి కాంతమ్మ, రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి కోడా.వెంకట సురేష్ కుమార్, సీనియర్ నాయకుడు శోభ శ్రీను,యువనాయకులు తామర మూర్తిబాబు,తామర ప్రసాద్,చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో మృతి చెందిన వాసు కుటుంబాన్ని ఆదుకోవాలి

**చింతపల్లి జూలై 3 ప్రభాతవార్త**



చింతపల్లి మండలం అంజలి శనివారం పంచాయితీ పాలమామిడి గ్రామానికి చెందిన గెమ్మెలి వాసు పాముకాటుతో మృతి చెందడంతో కుటుంబం దిక్కుతోచని పరిస్థితుల్లో ఉందని, ప్రభుత్వం ఆ కుటుంబాన్నీ ఆదుకోవాలని గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి కోరారు. పాల మామిడి గ్రామంలో నివాసముంటున్న వాసు రాత్రి పడుకునే ముందు సెల్ ఫోన్ చార్జింగ్ పెట్టి నిద్రపోయాడన్నారు. ఆ సమయంలో కరెంటు పోవడంతో మొబైల్ తీసుకుని బాత్రూంకి వెళ్లే క్రమంలో చార్జింగ్ పెట్టిన మొబైల్ ను తీస్తూ ఉండగా సెల్ఫోన్ పక్కనే ఉన్న పాము కాటు వేసిందన్నారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన ద్విచక్ర వాహనంపై తాజంగి ఆసుపత్రికి తీసుకు వెళ్లారని, అక్కడ వైద్యం అందించినప్పటికీ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు అన్నారు. మృతిచెందిన గెమ్మెలి వాసు కు భార్య వలసి, ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారిని కాబట్టి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని ఆయన కోరారు. పాల మామిడి గ్రామానికి సరైనటువంటి రోడ్డు సౌకర్యం లేక అంబులెన్స్ రాలేకపోయిందని లేదంటే వాసు బ్రతికేవాడని వాసు కుటుంబానికి ప్రభుత్వమే ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గొంటువానిపాలెం - రమణయ్యపేట రహదారిని పూర్తిచేయించండి

**రాజవొమ్మంగి, జూలై 3, ప్రభాతవార్త**



అల్లూరి, కాకినాడ జిల్లాలు మధ్య జె. అన్నవరం.. రమణయ్యపేట గ్రామాలు మధ్య ప్రమాదకరంగా పెద్ద పెద్ద గోతులుతో ఉన్న ఆర్ అండ్ బి రహదారిని నూతనంగా నిర్మించాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవికి గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, మండల కార్యదర్శి కోండ్ల సూరిబాబు వినతిపత్రం ను ఇచ్చారు. గురువారం మండలంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో వినతిపత్రం ను ఇచ్చి సమస్యను వివరించారు. 10 కి. మీ రహదారికి రూ. 22 కోట్లు నిధులు కేటాయించగా కాంట్రాక్టర్ రూ. 1 కోటి విలువైన పనులు చేస్తే బిల్లులు ప్రభుత్వం నుండి ఇవ్వకపోవడం వల్ల పనులు చేయడం లేదని అధికారులు తెలిపారని ఎమ్మెల్యేకు రామారావు వివరించారు. అల్లూరి జిల్లాలో గల ఐదు ప్రభుత్వ ఆసుపత్రులు నుండి గర్భిణీ లు ప్రసవ సమయం వరకూ ఐదుసార్లు స్కానింగ్ కు ఈరోడ్డుపై ప్రయాణం చేయడానికి నరకాన్ని చూస్తున్నారని రామారావు తెలిపారు. ఐటిడిఏ ద్వారా మన జిల్లా భూభాగంలో రోడ్డు వేయిద్దామని పి. ఓ అన్నారని గిరిజన సంఘ నేతలకు ఎమ్మెల్యే వివరించారు. రోడ్డు అంతా ప్రయాణం చేయాలంటే పూర్తిగా చేయాలని ఎమ్మెల్యేకు సమస్య వివరించారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, గిరిజన సంఘ నేతలు లోతా రామారావు, కోండ్ల సూరిబాబు పాల్గొన్నారు.

## భారతదేశం ఆర్థికంగా ప్రపంచంలో నాలుగో స్థానం

**కూనవరం, జూలై 3, ప్రభాతవార్త**



భారతదేశం ఆర్థికంగా ప్రపంచంలో నాల్గవ స్థానంలో నిలబెట్టిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వమే నని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులవుతున్నారని అల్లూరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు మఠం శాంతకుమారి, జిల్లా ఇన్చార్జి గంగయ్యలో పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్ప సభను విలీన నాలుగు మండలాల ఆధ్వర్యంలో కూనవరంలో గురువారం రోజున నిర్వహించారు. కూనవరం, విఆర్ పురం, ఎరుపాక, చింతూరు మండలాల నుండి సుమారు 800 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సభలో వారు మాట్లాడారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు.ఎటపాక మండలంలో పెద్ద ఎత్తున బిజెపి పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారన్నారు. సుమారు 400 మంది వివిధ గ్రామాల వారు మోదుగు పెరమయ్య, శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో పార్టీలో చేరినట్లు వివరించారు. వారందరికీ పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ సభకు నియోజకవర్గ కో కన్వీనర్ కారం దొరయ్య అధ్యక్షత వహించారు. ఈ సభలో బిజెపి రాష్ట్ర నాయకులు నోముల రామారావు, జిల్లా నాయకులు పాయం వెంకయ్య, బొల్లా ప్రసాద్, చింతా దుర్గారావు, పెరమయ్య, రమణారెడ్డి, సుప్రజ, నోముల సత్యనారాయణ, కృష్ణార్జున రావు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో నకిలీ మద్యం తయారీ

### - మద్యం తయారీ యూనిట్‌పై దాడులు చేసిన ఎక్సైజ్ అధికారులు

### - దందా వెనుక కూటమి నేత హస్తం

**అనకాపల్లి, జూలై 3, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లాలో నకిలీ మద్యం తయారీ గుట్టు రట్టు అయింది. పరవాడ లో స్పిరిట్ తో నకలి మద్యం తయారీ యూనిట్ పై ఎక్సైజ్ అధికారులు దాడులు చేశారు. మండల కేంద్రమైన పరవాడ గ్రామంలో నకిలీ మద్యం తయారీ చేస్తున్న స్థావరం పై ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ అధికారులు బుధవారం రాత్రి దాడులు జరిపారు. ఖాళీ బాటిల్స్ కొని స్పిరిట్ తో నకలి మద్యం తయారు చేసి ఆ పై బాటిల్ మాదిరి సీల్ చేసి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్న సమాచారం రావడం తో అధికారులు దాడులు జరిపారు. గ్రామం లో ఏకంగా యూనిట్ పెట్టి మద్యం మాఫియా సాగిస్తున్నారు. దీని వెనుక ఒక ఘరానా నాయకుడు ఉన్నట్లు సమాచారం. చాలాకాలంగా ఇక్కడ కల్తీ మద్యం తయారీ జరుగుతున్న ప్రచారం అయితే ఉంది. పరవాడ మండల కేంద్రంలో ఈ బాగోతం జరుగుతుంటే అందునా పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో ఈ మాఫియా తన కార్యకలాపాలు సాగిస్తుందంటే వీరికి ఎంత మద్దతు ఉందో తేటతెల్లం అవుతుంది. గ్రామాలలో బెల్ట్ షాపుల నిరోధానికి తెగ కృషి చేస్తున్న ఎక్సైజ్ అధికారులకు కూడా పాపం తెలియలేదట. విషయం బాహాటం అయ్యాక ఎక్సైజ్ అధికారులు దాడులు చేశారు. ఇప్పటి వరకు ఇతర రాష్ట్రాలు నుండి నకలి మద్యాన్ని దిగుమతి చేసుకునే వారికి శ్రమ లేకుండా తాజాగా పరవాడలో తయారీ చేసి జిల్లాలో పలు ప్రాంతాలకు నిర్భయంగా సరఫరా చేసేస్తున్నారు. వివిధ రకాలు స్పిరిట్‌లు, లిక్విడ్లను ఉపయోగించి నకలి మద్యాన్ని తయారు చేసి ప్రభుత్వ ఆదాయానికి దర్జాగా గండి కొడుతుంటే కూటమి నాయకులు ఏం చేస్తున్నట్లు ? పోలీసులు, ఎక్సైజ్ అధికారులు ఏం చేస్తున్నట్లు ? గ్రామాలలో బెల్ట్ షాపులను లక్ష్యంగా చేసుకుని ఈ కల్తీ మద్యం విక్రయాలు సాగిస్తున్నట్లు తెలుస్తుంది. అయితే నకిలీ మద్యం స్థావరంపై దాడి చేసిన ఎక్సైజ్ పోలీసులు మాత్రం ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించలేదు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పి చేతులు దులుపుకున్నారు. ఈ దందా వెనుక కూటమి నాయకుడు ఒకరు ఉండడంతో పాపం అధికారులుకు ఏమి చెయ్యాలో తెలియడం లేదు. మండలంలో గల అన్ని మద్యం దుకాణాలు సిండికేట్‌గా ఏర్పడి ఈ నకిలీ మద్యంను ప్రోత్సహి స్తున్నారా ? నకిలీ మద్యం చెలామణి అవుతుంటే మద్యం వ్యాపారులకే నష్టం వాటిల్లుతుంది. మరి వీరెందుకు మౌనంగా ఉన్నట్లు? పోలీసులకు, ఎక్సైజ్ అధికారులకు, మద్యం వ్యాపారులకు తెలియకుండా ఈ దందా నడుస్తుందా? జగన్ హయాంలో కల్తీ మద్యం తాగి ప్రజలు అనారోగ్యం బారిన పడ్డారని, తమ ప్రభుత్వ హయాంలో అటువంటివి సహించమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పలుమార్లు చెప్పారు. మరి జనసేన ఎమ్మెల్యే ఇలాకాలో ఇలా జరగడం విశేషం. మద్యం సీసాలు, లేబుళ్లు, సీళ్లు తో పక్కాగా ఒరిజినల్ మద్యం తయారీ ఇక్కడ జరుగుతున్నది. విషయం పొక్కడంతో ఎక్సైజ్ అధికారులు దాడులు చేసారు. ఈ విషయంలో నిజాయితీగా విచారణ నిర్వహిస్తారా ? తెర వెనుక కూటమి నేత ఆశీస్సులు ఉన్న ఘరానా వ్యక్తి బండారం బయట పెడతారా ? ఏదేమైనప్పటికీ కూటమి ప్రభుత్వం ను ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్ష వైసీపీ కి మంచి ఆయుధం దొరికింది. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చే ఈ మద్యం మాఫియా దందాపై కఠిన చర్యలు చేపట్టాలని కూటమి పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.

## ప్లాస్టిక్ వద్దు.. పర్యావరణమే ముద్దు

### - చింతపల్లి డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం

**చింతపల్లి జూలై 3 ప్రభాతవార్త**



చింతపల్లి డిగ్రీ కళాశాల లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయభారతి సూచనల మేరకు కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వి రమణ మాట్లాడుతూ ప్లాస్టిక్ అనేది అత్యంత ప్రమాదకరమని దానిని వాడడం వీలైనంతగా మానుకోవడానికి ప్రయత్నం చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించినప్పుడే పర్యావరణాన్ని పరిరక్షించుకోగలమని ఆయన తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించాలని అలాగే ప్లాస్టిక్ సంచులకు బదులుగా వస్త్ర సంచులను వాడాలని ప్లాస్టిక్ సీసాలకు బదులుగా స్టీల్ లేదా గాజు సీసాలను వాడడం ఎంతో శ్రేయస్కరమన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణం పై తీవ్ర ప్రభావం చూపుతాయని అది త్వరగా కుళ్ళిపోకపోవడం వల్ల అది భూమిని నీటి వనరులను కలుషితం చేస్తుందని అన్నారు. అలాగే జంతువులు ప్లాస్టిక్ ను తిని చనిపోవడం లేదా వాటి ఆవాసాలు నాశనం అవ్వడం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకులు రవీంద్ర నాయక్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల అనేక రకాలైన వ్యర్థాలు పర్యావరణ ప్రభావాలు గురించి వివరించారు. ప్లాస్టిక్ ని వినియోగించడం వల్ల భూమి నీటి వన్యప్రాణుల నష్టము ఆరోగ్య సమస్యలు వాతావరణం మార్పులు వంటివి సంభవిస్తాయని ఆయన వివరించారు. ప్లాస్టిక్ వద్దు పర్యావరణమే ముద్దు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి భూమిని కాపాడండి , ప్లాస్టిక్ ను తగ్గించండి పర్యావరణ రక్షించండి అంటూ నినాదాలు విద్యార్థిని విద్యార్థులతో చెప్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలు శ్రీమతి కే లీలా పావని కళాశాల అధ్యాపక సిబ్బంది ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడేరు మెడికల్ కళాశాలను సందర్శించిన రాష్ట్ర మెడికల్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు

**పాడేరు,జూలై3, ప్రభాతవార్త**



పాడేరు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఏపీఎంఎస్ఐడిసి ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావ గురువారం పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా. వంపూరు గంగులయ్య కలిసి సందర్శించారు పాడేరు మెడికల్ కాలేజీ లో వివిధ విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను చైర్మన్ పరిశీలించారు. మెడికల్ కళాశాల క్లాస్ రూమ్లు, మెడికల్ ల్యాబ్, హాస్టల్ వసతి తదితర వాటిని తనిఖీ చేశారు.అక్టోబర్ నాటికి పూర్తవ్వాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.వైద్య కళాశాలలో ఫిజియాలజీ, అనాటమి, హేమాటలజి, ల్యాబులు, లైబ్రరీ, లెక్చర్ హాల్ ఇతర విభాగాలను అయన సందర్శించారు.అలాగే అల్లూరి జిల్లా మెడికల్ కళాశాల సుపరింటెండెంట్ డా.హేమలత దేవి ఛాంబర్లో ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీగా అందుబాటులో ఉన్న సౌకర్యాలు ఇంకనూ కొత్తగా సమకుర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి మెడికల్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస రావు వివరాలు అడిగి తెలుసుకున్నారు.. మెడికల్ కళాశాలకు మార్గదర్శకాలకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ మేరకు కొత్తగా ఏయే సదుపాయాలు వైద్య పరికరాలు, యంత్రాలు అవసరం అన్నది గుర్తిస్తూ సమగ్ర నివేదిక సమర్పించాలని మెడికల్ కళాశాల సుపరింటెండెంట్ అయన ఆదేశించారు. ఈ నివేదిక అనుసరిస్తూ సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు..ఆసుపత్రి, మెడికల్ కాలేజీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తేవాలని సూచించారు.. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు.అన్ని విభాగాల పనితీరు మరింతగా మెరుగుపడేలా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, వైద్య సేవల్లో జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు.తాను క్రమం తప్పకుండా మెడికల్ కాలేజ్ ను తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు.అల్లూరి జిల్లా మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో అందించనున్న అధునాతన వైద్య సేవల గురించి ప్రజలకు తెలిసేలా చూడాలని తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు పట్ల ప్రజల్లో నమ్మకం పెంపొందుతుందని సూచించారు.వైద్య కళాశాలలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తద్వారా అనుమతుల మంజూరిలో ఇబ్బందులకు ఆస్కారం ఉండదని ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు సూచించారు. వైద్య విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా ప్రొఫెసర్ లు అసిస్టెంట్ అసోషియెట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది ఉండాలన్నారు. ఆయా విభాగాలలో ఖాళీలు ఉంటే వాటి వివరాలను సమర్పించాలని కళాశాల సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విశాఖ రూరల్ జిల్లా ఉపాధ్యక్షురాలు కిట్లంగి. పద్మ, జనసేన పార్టీ అధికార ప్రతినిధి బొంకుల.దివ్యలత, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కొర్ర కమల్ హాసన్, ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్, పాడేరు మండల అధ్యక్షులు నందోలి.మురళీ కృష్ణ,టౌన్ ప్రెసిడెంట్ మజ్జి. నగేష్,కార్యనిర్వహణ సభ్యులు వంపూరు. సురేష్, పాడేరు మండల నాయకులు మజ్జి సత్యనారాయణ, కుంచె. దేవేంద్ర ప్రసాద్, అయ్యప్ప పాత్రుడు, వంపూరు రమేష్, ఈశ్వర్, సత్తిబాబు, ఎన్.సిసి.కాంట్రాక్టు సిబ్బంది మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలోనే రాష్ట్రం ప్రగతి బాట: సన్యాసమ్మ

**ముంచంగిపుట్టు, జూలై 3, ప్రభాతవార్త**



కూటమి పాలనలోనే రాష్ట్రం ప్రగతి బాట లో నడవడమే కాకుండా ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని మండల టిడిపి అధ్యక్షురాలు కిలో సన్యాసమ్మ, వనబసింగి సర్పంచ్ వి. లక్ష్మణ్ అన్నారు. గురువారం మండలంలో కించాయి పుట్టు కొత్తూరు గ్రామంలో అరకు నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సివేరి. దొన్నుదొర ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, వనబసింగి సర్పంచ్ వి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షురాలు సన్యాసమ్మ, మాజీ అధ్యక్షులు కిల్లో బలరాం, ఉపాధ్యక్షులు నాయకం శంకర్రావు, సమాల బాబూజీరావులు మండలంలోని కించాయి పుట్టు పంచాయతీ 16వ బూతులో ఇంటింటికి తిరిగి సుపరిపాలెంలో తొలి అడుగు కరపత్రాలను ఇస్తూ ఏడాది కాలంలో టిడిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా వనభసింగి పంచాయతీ కొత్తూరు గ్రామంలో సర్పంచ్ వి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి కొంతేరి. జగత్ రాయ్, క్లస్టర్ ఇంచార్జ్ మజ్జి చిన్నిలు గడపగడపకు వెళ్లి తెలుగుదేశం పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను, గడిచిన ఐదేళ్ల క్రితం వైసిపి ప్రభుత్వం హయాంలో ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా టిడిపి మండల నాయకులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజా అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవనస్థితిని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం ముఖ్యంగా రైతులు మహిళలు యువత మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కించాయిపుట్టు గ్రామస్తులు కే గోపాల్ ఎస్ ఈశ్వర్ ఎస్ శివ జి నాగయ్య మహిళలతో పాటు కొత్తూరు గ్రామంలో వార్డు మెంబర్లు కే బలరాం వి రాంబాబు పంచాయతీ కమిటీ ఎం ధనుర్జాయ్ ఎం సత్యవతి ఎం చామంతి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు

**పాడేరు, జూలై 3, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావ గురువారం పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. చైర్మన్ కు పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా. వంపూరు గంగులయ్య పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.చైర్మన్ అమ్మవారిని దర్శించుకోగా ఆలయంలో అయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా పార్టీ ఇంచార్జి ్గగులయ్య,పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విశాఖ రూరల్ జిల్లా ఉపాధ్యక్షురాలు కిట్లంగి. పద్మ, జనసేన పార్టీ అధికార ప్రతినిధి బొంకుల.దివ్యలత, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కొర్ర కమల్ హాసన్, ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్, పాడేరు మండల అధ్యక్షులు నందోలి.మురళీ కృష్ణ,టౌన్ ప్రెసిడెంట్ మజ్జి. నగేష్,కార్యనిర్వహణ సభ్యులు వంపూరు. సురేష్, పాడేరు మండల నాయకులు మజ్జి సత్యనారాయణ, కుంచె. దేవేంద్ర ప్రసాద్, అయ్యప్ప పాత్రుడు, వంపూరు రమేష్, ఈశ్వర్, సత్తిబాబు, ఎన్.సిసి.కాంట్రాక్టు సిబ్బంది మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

## రైతు సమస్యలు పరిష్కరించాలి'

శృంగవరపుకోట, జూలై 3, ప్రభాతవార్త: అభివృద్ధి కావాలని అలాగే జిందాల్ భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ టూరిజం శాఖ డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి తెలిపారు.గురువారం ఎస్.కోటలో ఆమె విలేకరులతో సమావేశం నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ బొడ్డవర ప్రాంతంలో 2007లో అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటు చేస్తామని జిందాల్ సంస్థ 1166ఎకరాల భూములను తీసుకుందని నేటికీ 18ఏళ్ళు గడిచినా పరిశ్రమ ఏర్పాటు చేయలేదని తెలిపారు.అప్పట్లో జిందాల్ యాజమాన్యం మీకు ఉద్యోగ బద్రత కల్పిస్తామని పరిశ్రమలో షేర్లు ఉంటాయని అన్ని రకాలుగా ఆదుకుంటామని ఎన్నో హామీలు ఇచ్చారని హామీలన్నీ ఇప్పటి వరకు నెరవేర్చలేదని అలాంటప్పుడు మాభూములను తిరిగి ఇచ్చేయాలని తెలిపారు.మీకు రిటైర్మెంట్ వయసు వచ్చిందని ఇక మీదట జీతాలు రావని అన్యాయంగా కొందరు భూనిర్వాసితుల జీతాలు నిలిపివేశారని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు.మరికొందరు ఎంఎస్ఎంఇ పార్కులు రావాలని కోరుతూ నినాదాలు చేస్తున్నారని వారికి ఎటువంటి భూములు లేవని ఆమె తెల్చి చెప్పారు.ఎంఎస్ఎంఇ పార్కుల అభివృద్ధికి భూనిర్వాసితులు వ్యతిరేకం కాదని ముందు సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నామన్నారు.అలాగే భూనిర్వాసితుల పోరాటానికి ప్రజా ప్రతినిధులు,అధికారులు స్పందించక పోవడం అన్యాయమన్నారు. భూనిర్వాసితుల సమస్యలను విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు దృష్టికి తీసుకెళతామని అక్కడ న్యాయం జరుగుతుందని ప్రభుత్వం మీద మాకు నమ్మకం ఉందని ఆమె తెలిపారు.

## గొర్రెల పెంపకంతో మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

గరివిడి,జూలై 3, ప్రభాతవార్త: గొర్రెలు, మేకలు పెంపకం తో మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా పురోగమించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ ఎం.దామోదర్ అన్నారు. స్థానిక పశువైద్య కళాశాలలో 20 మంది దళిత మహిళా రైతులకు మూడు రోజుల పాటు గొర్రెలు, మేకలు పెంపకం పై శిక్షణా కార్యక్రమం ఆహూతులు జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా దళిత రైతుల్లో స్వయం ఉపాధి చూపించేందుకు,నైపుణ్యం మెరుగు పరిచేందుకు,వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు గాను శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ వ్యవసాయ పరిశోధన, నిర్వహణా సంస్థ (హైదరాబాద్), శ్రీ వెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణ కు నార్మ్ సంస్థ ఆర్థిక చేయూత అందించిందన్నారు. కాగా కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను, చీఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ శిరీష,కో కోఆర్డినేటర్ డాక్టర్ జగదాంబ, డాక్టర్ అనిత, డాక్టర్ ఆనందరావు,డాక్టర్ సతీష్, డాక్టర్ దేవిక ,డాక్టర్ సప్నా నాథ్, తదితరులు మాట్లాడుతూ శిక్షణ సద్వినియోగం ద్వారా మహిళలు తమ జీవన విధానాన్ని ఉన్నతంగా మార్చుకోవాలని సూచించారు.

## టీడీపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ జగదేశ్వరి

కురుపాం, జూలై 3, ప్రభాతవార్త: కురుపాం నియోజకవర్గం కురుపాం మండలంలో ఇటీవల మృతి చెందిన పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యలకు ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పరామర్శించారు. వారి స్వగృహాలకు వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు కె .వి. కొండయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, విప్లవ కుమార్, రంజిత్ కుమార్ నాయకో, సుబ్బలక్ష్మి,, శ్రీను, మంజువాణి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్లాస్టిక్ కు స్వస్తి చెప్పి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

కురుపాం,జూలై 3, ప్రభాతవార్త: ప్లాస్టిక్ కు స్వస్తి చెప్పి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కురుపాం తహశీల్దార్ జయ అన్నారు. గురువారం యస్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవంకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది బియ్యాలు వలస పంచాయతీ సర్పంచ్ పువ్వల పత్తి పాల్గొన్నారు.

## సంకల్ప రథం ద్వారా విద్యార్థులకు అవగాహన

నెల్లిమర్ల,జూలై 3, ప్రభాతవార్త: పోలీసులు రూపొందించిన సంకల్ప రథం ద్వారా నెల్లిమర్లలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నెల్లిమర్ల ఎస్ ఐ బి గణేష్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పలు వీడియోలు ద్వారా విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి సారించాలని సూచించారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు వినియోగించిన అమ్మకాలు కొనుగోలు జరిపిన రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని, జీవితం నాశనం అవుతుందని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనందమూర్తి ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ ఉప ముఖ్యమంత్రి

కురుపాం,జూలై 3, ప్రభాతవార్త: కురుపాం మండలం లో గొటివాడ, పి లేవిడి, మొండెంఖల్లు, వెంపటాపురం, నీలకంఠాపురం, బొడ్డమానగూడ గ్రామాలలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలకు సహాయ సహకారాలు అన్ని వేళలా అందిస్తామని అన్నారు. ఆమె వెంట ఎంపీపీ చిట్టి పద్మావతి జడ్పిటిసి సుజాత మాజీ ఎంపీపీ ఇందిరతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామాల్లో మంత్రి సంధ్యారాణి పర్యటన

మక్కువ, జూలై 3, ప్రభాతవార్త: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పనసభద్ర పంచాయతీ దుగ్గేరు, మార్కొండ పుట్టి గ్రామాలలో మంత్రి సంధ్యారాణి పర్యటించారు. గురువారం ఆమె దుగ్గేరులో గడపగడపకు తిరిగి ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామస్తులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. అతి త్వరలోనే దుగ్గేరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పనులు ప్రారంభించ బోతున్నామని తెలిపారు. మండలంలో 20 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సంబంధించి నిధులను తీసుకువచ్చామని గ్రామాలలో కాకుండా గ్రామానికి గ్రామానికి మధ్య రహదారులను నిర్మించుకోవడానికి వీటిని ప్రధానంగా ఉపయోగించబోతున్నామని తెలిపారు. మండల కేంద్రం సువర్ణ ముఖి వంతెన నుండి మజ్జి గౌరమ్మ గుడి వరకు రోడ్ల పనులు విస్తరణకు టెండర్ దశలో ఉందని రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీలు నిర్మిస్తామని వీటికి పంచాయితీతో పని లేకుండా ఐటీడీఏ నిధుల ద్వారా చేపడుతామన్నారు. మక్కువ మేజర్ పంచాయతీకు 18 రోడ్లు మంజూరు చేయగా సర్పంచ్ సహకరించకపోవడంతో మంజూరు చేసిన పనులు నిరుపయోగం అయ్యాయని అన్నారు.

**తోపులు తురుములును పక్కన పెట్టాం:**

ఎన్నికలకు ముందు తనను ఓడించేందుకు ప్రయత్నించిన వారంతా పక్కన పెట్టి మంచి వాళ్లతో పార్టీని నడిపించుకుంటున్నామని ఆమె అన్నారు. వాళ్లేదో తోపులు తురుములు అంటే వాళ్ల దగ్గరికి కూడా వెళ్లానని వాళ్లంతా దొంగలని తేలిపోవడంతో పక్కన పెట్టడం జరిగిందని అన్నారు. అంతా కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించేందుకు ముందుకు రావాలని దాని సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గుల్ల వేణుగోపాల్ నాయుడు, ఎస్ఎంసి చైర్మన్ ఎం సింహాచలం, టిడిపి నాయకులు వీర భోగ వసంత రాయలు, పోతుల దుర్గారావు, చొక్కాపు బుచ్చినాయుడు, బొంగు వాసుదేవరావు, వెంప డాపు స్వామి నాయుడు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుమడాంలో 'సుపరిపాలన తొలి అడుగు'

గజపతినగరం ,జూలై 3, ప్రభాతవార్త: మండలంలోని ఎం గుమడాం గ్రామంలో గురువారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో తమ ప్రభుత్వం అందించిన పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.మండలం క్లస్టర్ 4 ఇన్చార్జి డాకి నారాఅప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు అవుగడ్డి సన్యాసిరావు సీనియర్ నాయకులు లెంకచిన్నం నాయుడు, జగ్గినేని సత్తిబాబు , సత్యన్నారాయణ, సన్యాసిరావు , చిన్నంనాయుడు బూత్ కన్వీనర్స్ క్లస్టర్ పరిధిలో గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జిల్లా పోలీసులకు కొత్త మోటార్ సైకిళ్లు

పార్వతీపురం, జూలై 3, ప్రభాతవార్త: రహదారి భద్రత , ట్రాఫిక్ రెగ్యులేషను విధులను, విసిబుల్ పోలీసింగ్ను సమర్ధవంతంగా నిర్వహించేందుకు పార్వతీపురం మన్యం జిల్లాకు క్రొత్తగా 41 మోటారు సైకిళ్ళను రాష్ట్ర డిజిపి కార్యాలయం కేటాయించిందని విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపినాద్ జట్టి అన్నారు. గురువారం స్థానికంగా నూతనంగా నిర్మించిన పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ స్టేషన్ను ఆయన ప్రారంభించారు. అనంతరం జిల్లా కేటాయించిన 41 మోటార్ సైకిల్ లను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రౌడ్ కంట్రోల్ చేసేందుకు మోటారు సైకిళ్ళకు అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించబడినది అని అన్నారు. హెల్మెట్ ను భారంగా కాకుండా బాధ్యతగా ధరించి ప్రాణ రక్షణ పొందాలని అన్నారు. ఈ మోటారు సైకిళ్ళను సంబంధిత పోలీసు స్టేషను సిబ్బంది వినియోగించి, ట్రాఫిక్ అవాంతరాలు ఏర్పడిన ప్రాంతాలకు, రహదారి ప్రమాదాలు జరిగిన సంఘటన స్థలాలకు శీఘ్రంగా చేరుకొనే అవకాశం ఉంటుందన్నారు. ఫోర్ వీలర్స్ వెళ్ళలేని మారుమూల ప్రాంతాలకు కూడా ఈ మోటారు సైకిళ్లపై త్వరగా చేరుకొనే అవకాశం ఉంటుందన్నారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నామన్నారు. అనంతరం పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి కార్యాలయంలో సోషల్ మీడియా, సైబర్ సెల్, మినీ ట్రైనింగ్ సెంటర్ను ప్రారంభించారు. ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ త్వరలో జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లుకు మోటారు సైకిళ్ళను అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎస్పీ శ్రీమతి అంకిత సురాన, పాలకొండ డిఎస్పీ రాంబాబు, ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఎస్బీ సిఐ రంఘనాధం, దిదిళీ సిఐ అప్పారావు, సైబర్ సెల్ సిఐ శ్రీనివాస రావు, డిసిఆర్బి సిఐ ఆదాం, జిల్లా లోని ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ

సాలూరు, జూలై 3, ప్రభాతవార్త: సాలూరు పట్టణం తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఉదయం ఎలక్షన్ సీఎస్ డీటి శేఖర్ బూత్ లెవెల్ అధికారులు (బి.ఎల్.ఓ) కు శిక్షణ కార్యక్రమం నిర్వహించామని స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు: టిడిపి

గుర్ల, జూన్ 3 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం హాయంలో అర్హులైన వారికి ప్రతి సంక్షేమ పథకం అందజేయడం జరుగుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామ్ మల్లిక నాయుడు పేర్కొన్నారు.గురువారం పున్నపురెడ్డిపేట,కోట గండేడ్ గ్రామాలలో మండల టిడిపి శ్రేణులతో ఇంటింటికి తెలుగుదేశం తొలిఅడుగు సుపరిపాలన కార్యక్రమం టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చనమల మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.అందులో భాగంగా గ ఆయా ఆగ్రామంలో టీడీపీ శ్రేణులతో కలసి ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు.పథకాలు వివరించి కరపత్రాలు పంచారు. మండల నేతలు వెన్నసన్యాసి నాయుడు తిరుమల రాజు కిరణ్ కుమార్, పిల్ల అప్పలనాయుడు ,పునపురెడ్డి శ్రీను, కృష్ణ, ప్రసాద్ తదితర నేతలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి టీడీపీ బ్రాండ్... టీడీపీకి కార్యకర్తలే బ్రాండ్

## ప్రజలకు దగ్గరగా ఉన్న వారే నాకు దగ్గరగా ఉంటారు

కుప్పం, జూలై 3, ప్రభాతవార్త: ఇకపై ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో కార్యకర్తలు భాగస్వాములు కావాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.



సుపరిపాలనలో తొలి అడుగుఇంటింటి ప్రచారం కార్యక్రమ నిర్వహణపై చంద్రబాబు కేడర్ కు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఖిఖి పొలిటికల్ గవర్నెన్స్ చేపడుతున్నాం... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మీరు అంతా పాలుపంచుకోవాలి, నేను ప్రభుత్వ పనితో సమానంగా పార్టీ కోసం పని చేస్తున్నాను. పనులు చేయడం ఎంత ముఖ్యమో.. చేసిన పనిని చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం. నేను మొదటి సారి కుప్పానికి వచ్చినప్పటి కంటే ఇప్పుడు ఎంతో మార్పు వచ్చింది. సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచార కార్యక్రమం మొదలు పెట్టాం. ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు.. దాన్ని ప్రజలకూ తెలియ చెప్పాల్సిన బాధ్యతా ఉంది. గత పాలకులు అరాచకాలు చేసి 11కు పడిపోయారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్ కు గ్యారెంటీ అని చెప్పాం. హామీలిచ్చిన విధంగా పని చేస్తున్నామని ప్రజలకు చెప్పాలి. కార్యకర్తలు ఇంటింటి వెళ్లి ప్రచారం చేసేటప్పుడు ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దండి. గత ప్రభుత్వం పెన్షన్లల్లో కోత పెట్టింది. మనం అర్హులందరికీ పెన్షన్లు ఇస్తున్నాం. అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే.. టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలే. నేతలు అటూ ఇటూ మారతారు కానీ కార్యకర్తలే శాశ్వతంగా ఉంటారు. డబుల్ సంక్షేమం చేస్తున్నాం.. ఫలితం కూడా డబుల్ గానే ఉండాలనే లక్ష్యంతో కేడర్ పని చేయాలి. కుప్పంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే, అవి కూడా ఏసీ బస్సులే ఉండేలా చేస్తాం. కుప్పంలో 100 శాతం సోలార్ రూఫ్ టాప్



చేయించాలి. కుప్పానికి ఎయిర్ పోర్టు రాబోతోంది. అభివృద్ధిని అడ్డుకోవద్దు. కుప్పం అభివృద్ధికి ప్రజల సహకారం కూడా కావాలి. మల్లప్ప కొండ, నన్యాల్ వంటి వాటిని టూరిజం స్పాట్లుగా అభివృద్ధి చేస్తున్నాం. హంద్రీనీవా నీళ్లు వస్తున్నాయి. భవిష్యత్తులో కుప్పంలో కరవు అనేదే లేకుండా చేస్తాం. ప్రజలకు మంచి జరిగితే టీడీపీ కార్యకర్తే గుర్తుకు రావాలి.ఖిఖి అని చంద్రబాబు చెప్పారు.

**టీడీపీ కార్యకర్తకి మంచి పేరు శాశ్వతం కావాలి:**

పజలకు దగ్గరైన వారు నాకు దగ్గరగా ఉంటారనొ, పజల్లో చెడ్డ పేరుంటే నమస్కారం పెట్టి పక్కన పెట్టేస్తాను అని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. కుప్పంలోనే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే ఫార్ములా ఉంటుందన్నారు. టీడీపీ కుటుంబ సభ్యులకు సమాజంలో శాశ్వతంగా మంచి పేరు ఉండాలని, పార్టీ కోసం పని చేసిన వారికి.. గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడ్డ వారికి ప్రయార్టీ ఇవ్వాలన్నారు. టీడీపీది పెద్ద సైన్యమని, ఎవరి పరిధిలో వారు చేస్తే అద్భుతాలు సాధించగలమని అన్నారు. రాబోయే నెల రోజుల్లో 100 శాతం ఇంటింటికి ప్రచారం చేయాలని, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ 56 శాతం పెరగాలన్నారు. లీడర్ షిప్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడతామని టీడీపీ అధినేత వెల్లడించారు. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం తొలిఅడుగులో టీడీపీ శ్రేణులు

సాలూరు, జూలై 3, ప్రభాతవార్త: సాలూరు మండలం పారన్నవలస గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం తొలిఅడుగు సుపరిపాలన కార్యక్రమం టీడీపీ మండలాధ్యాక్షుడు ఆముదాల.పరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.అందులో భాగంగా గురువారం ఉదయం ఆగ్రామంలో టీడీపీ శ్రేణులతో కలసి ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించి అలాగే కరపత్రాలు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇస్తామన్న హామీలు 50 శాతం ప్రభుత్వం నెరవేర్చిందని అలాగే రాబోవు రోజుల్లో మిగిలిన హామీలు పూర్తిచేస్తారని భరోసా కల్పించారు. అంతేకాకుండా ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే మంత్రి సంధ్యారాణి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరి స్తామన్నారు.టీడీపీ నాయకులు భాస్కర్,యుగంధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధినేతను కలిసిన భాస్కర్

గజపతినగరం,జూలై 3, ప్రభాతవార్త: నూతనముగా ఎన్నికైన భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ను గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు మేటికోటి భాస్కరరావు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన పివిఎన్ మాధవ్ను జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ లతో కలిసి వెళ్లి శుభాకాంక్షలు తెలిపినట్లు భాస్కర్ విలేకరులకు తెలిపారు. తనతోపాటు మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆరిశెట్టి ఏడుకొండలు పేర్కొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయం: : ఎమ్మెల్యే బోనలు

పార్వతీపురం,జూలై 3, ప్రభాతవార్త: ప్రజల సమస్యలను తీర్చడానికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బోనలు విజయ్ చంద్ర అన్నారు. మండలంలోని బూర్జ గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే అన్ని శాఖల అధికారులుతో గ్రామంలో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం గ్రామసభ నిర్వహించి ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో తాగునీటి కష్టాలు, రోడ్లు కాలువలు లేకపోవడం, విద్యుత్ సరఫరాలో ఆటంకాలు, అనారోగ్య సమస్యలను ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించారు. వెంటనే ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించి ఆయా సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామంలో చాలామంది జ్వరంతో బాధ పడుతుండటాన్ని గుర్తించిన ఎమ్మెల్యే తక్షణం ఆరోగ్యం శిబిరం ఏర్పాటుచేసి వైద్య సేవలు అందించాలని ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. రోడ్లు కాలువలు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అబ్జర్వ్ అప్పలనాయుడు, టిడిపి, జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## దొంగతనానికి వచ్చి అక్కడే గాఢ నిద్రలోకి !

### చోరీ చేసిన ఇంట్లోనే నింపాదిగా మూడు నిద్దర్లు చేసిన దొంగ

బొబ్బిలి (విజయనగరం జిల్లా), జూలై 3, ప్రభాతవార్త: విజయనగరం జిల్లా బొబ్బిలి నియోజకవర్గంలో ఆసక్తికరమైన సంఘటన జరిగింది. దొంగతనానికి వచ్చిన దొంగ అదే ఇంట్లో మూడు నిద్దర్లు చేశాడు. ఆలశ్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బొబ్బిలి నియోజకవర్గం గొల్లపల్లి గ్రామం అంబేద్కర్ కాలనీలో ఓ ఇంట్లో యాజమాని లేడని గమనించాడు ఓ దొంగ. ఇదే అదను అనుకున్న ఆ చోరుడు గమ్మత్తుగా, మత్తుగా ఆ ఇంట్లో చేరాడు. ఆ తర్వాత అదే ఇంట్లోని కొన్ని చిల్లర సామాన్లు అమ్మేసి పూటుగా తాగేసి పడుకున్నాడు. ఇలా మూడు నాలుగు రోజులు గడిచిపోయాయి. దొంగతనం చేసి ఆ చిల్లర సొమ్ముతోటే ఫుల్‌గా తాగి అదే ఇంట్లో పూర్తిగా గాఢ నిద్రలోకి వెళ్ళిపోయిన ఆగంతకుడిని స్థానికులు గమనించారు. ఇదే విషయాన్ని స్థానికులు యజమానికి ఫోన్ చేసి చెప్పారు. దీంతో సదరు యజమాని ఇంటికి వచ్చి బిత్తరపోయాడు. అప్పటికప్పుడు పోలీసులకు సమాచారం ఇచ్చి సదరు చోరుడిని పోలీసులకు అప్పగించారు. మంగళవారం రాత్రి చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గొల్లపల్లి గ్రామానికి చెందిన సీర శ్రీనివాస జయలక్ష్మి దంపతులకు గొల్లపల్లిలో ఇల్లు ఉంది. వీరిద్దరూ పొలం పనుల నిమిత్తం వెళ్ళి వస్తూ ఉంటారు. ఇదే అదును చూసుకొని పిరిడి గ్రామానికి చెందిన శ్రీను వాళ్ళ ఇంట్లో చోరీకి తెగించాడు. సదరు చోర మహాశయుడు నాలుగైదు రోజుల నుంచి అదే ఇంట్లోంచి బయటికి వెళ్ళి మళ్ళీ వస్తుండేవాడు. కొన్ని వెండి సామాను వస్తువులతో పాటు చిల్లర సామాను అమ్మి ఆ డబ్బుతో మద్యం తాగి, తిరిగి అదే ఇంటికి వచ్చి నింపాదిగా పడుకునేవాడు. ఇది గమనించిన స్థానికులు ఇంటి యజమాని శ్రీనివాసరావుకు సమాచారం అందించారు. విశాఖలో ఐఏఎస్ అకాడమీలో ఫ్యాకల్టీగా పనిచేస్తున్న శ్రీనివాసరావు కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో స్థానిక ఎస్సై రమేష్ వెళ్ళి మద్యం మత్తులో ఉన్న దొంగను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత అతడిని ఆసుపత్రికి తీసుకెళ్ళి వైద్య పరీక్షలు చేయించారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంఈఓ ఆకస్మిక తనిఖీలు

గజపతినగరం, జూలై 3, ప్రభాతవార్త: మండలంలోని పలు ప్రాథమిక పాఠశా లను మండల విద్యాశాఖ అధికారిని ఎస్. విమలమ్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పురిటిపెంట గ్రామంలో ఎం.పీ.పీ.ఎస్ పురిటిపెంట రెగ్యులర్ స్కూల్ కి ప్రార్థనా సమయానికి వెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

## సుపరి పాలనకు మరో అడుగు కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే కూన

ఆమదలవలస,జూలై 3, ప్రభాతవార్త: సుపరిపాలనకు మరో అడుగు కూటమి ప్రభుత్వమని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. గురువారం జొన్నవలస గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు సమర్ధవంతమైన పాలన అందించేందుకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ, రాష్ట్ర కాలింగా కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, నూకరాజు, సనపల డిల్లేశ్వరరావు, మొదలవలస రమేష్, జనసేన మండల నాయకులు వీర గొట్టపు బాలమురళి, తమ్మినేని అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండపల్లి దృష్టికి జిందాల్.. సమస్యలు

శృంగవరపుకోట,జూలై 3, ప్రభాతవార్త: తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ మండలంలోని బొడ్డవర ప్రాంతంలో ఉన్న జిందాల్ భూనిర్వాసితులు గురువారం జిల్లా కేంద్రంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ని కలిశారు.మాయ మాటలు చెప్పి మాభూములను తీసుకుని అల్యూమినియం పరిశ్రమను ఏర్పాటు చేయకుండా జిందాల్ యాజమాన్యం మమ్మల్ని మోసం చేసిందని మాసమస్యలను పరిష్కారించాలని కోరుతున్నామని భూనిర్వాసితులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.మాభూములలో ఎంఎస్ఎంఇ పార్కులను ఏర్పాటు చేస్తే మళ్లి భూసేకరణ చేయాలని 2013 భూచట్టం అమలు చేయాలన్నారు.పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు కార్పొరేషన్ సంస్థలకు కొమ్మకాస్తున్నాయని భూనిర్వాసితుల సమస్యలు పట్టించుకోకుండా పోవడం అన్యాయమన్నారు.న్యాయం చేయాలని శాంతి యుతంగా నిరసనలు వ్యక్తం చేస్తుంటే పోలీసు బలగాలుతో అడ్డుకుంటున్నారని అంతేకాకుండా పలువురు భూనిర్వాసితుల పోరాటానికి మద్దతు తెలుపుతున్న వారిపై అన్యాయంగా బైండోవర్ కేసులు పెట్టారని మంత్రికి వివరించారు.

## ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళు లాంటివి

కురుపాం,జూలై 3, ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళు లాంటివి ఆ లక్ష్యంగానే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ,పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ అన్నారు గురువారం కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండలం, కేదారిపురం పంచాయతీ లో "సుపరిపాలన లో తొలి అడుగు" కార్యక్రమం లో భాగంగా ఇంటి ఇంటి ప్రచార కార్యక్రమం పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన ,చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు గూర్చి ప్రజలకు వివరించి, విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కళావతి మండల పార్టీ అధ్యక్షుడు అడ్డాకుల సురేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోల రంజిత్ కుమార్ ,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామతీర్థంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

నెల్లిమర్ల,జూలై 3, ప్రభాతవార్త: మండలంలోని రామతీర్థం లో గురువారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఖిసుపరిపాలనకు తొలి అడుగుఖి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, పార్టీ సీనియర్ నాయకుడు విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవి శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గ్రామాలను వీధుల్లో పర్యటించి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. బంగారు రాజు, సువ్వాడ రవి శేఖర్ తోపాటు జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు పార్టీ నాయకులు కోటపాటి తిరుపతిరావు, పద్మలత,బొంతు వెంకటరమణ, తాడ్డి సత్యనారాయణ, రమ్య మందాకిని, గురాన అసిరి నాయుడు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు. మండలంలోని లింగాలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి ర్యాలీ గురువారము తీయడం జరిగింది అని ప్రధానోపాధ్యాయులు గురువిల్లి వెంకటరమణ తెలిపారు. ప్రధానంగా ఎస్ ఎస్సి ఏ శ్రీకాకుళం ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ పాఠశాల కోఆర్డినేటర్ కింజరాపు రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం తొలిఅడుగులో టీడీపీ శ్రేణులు

సాలూరు, జూన్ 3, ప్రభాతవార్త : సాలూరు మండలం పారన్నవలస గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం తొలిఅడుగు సుపరిపాలన కార్యక్రమం టీడీపీ మండలాధ్యాక్షుడు ఆముదాల.పరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.అందులో భాగంగా గురువారం ఉదయం ఆగ్రామంలో టీడీపీ శ్రేణులతో కలసి ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించి అలాగే కరపత్రాలు పంచారు. నాయకులు భాస్కర్,యుగంధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం'

గరివిడి, జూలై 3, ప్రభాతవార్త: రాష్ట్రంలో సుపరిపాలన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని చీపురుపల్లి శాసనసభ్యుడు కిమిడి కళా వెంకట రావు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఏడాది కాలంలో జరిగిన సంక్షేమం,అభివృద్ధి ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం మండలం లోని చుక్కవలస గ్రామంలో ఎమ్మెల్యే కిమిడి ప్రారంభించారు. మాజీ ఎంపిపి, సీనియర్ టిడిపి నాయకులు పైల బలరాం,మండల టిడిపి అధ్యక్షుడు సారేపాక సురేష్, వెంపడాపు రమణ మూర్తి, మహంతి రమణ మూర్తి, ముడిల బోడినాయుడు, రెడ్డి గోవింద్, డి.రమేష్,గొట్టిముక్కల సత్తిరాజు, దుక్క రామకృష్ణ, శీరపు శ్రీను,తూట శ్రీను, పాకలపాటి వర్మరాజు,మండల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఆముదాలవలస పురపాలకసంఘం**

**ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు**

రేఖా నెం.529/2025/ఇ2 తేది. 03-07-2025

ఆముదాలవలస పురపాలక సంఘమునకు సంబంధించిన 40 హెచ్.పి. మోటారులు 4, పంప్ సెట్‌లు 4 మరియు ఎ.బి.స్విచ్‌లు ఇ-ప్రొక్యూర్మెంట్ షార్ట్ టెండరు ద్వారా టెండర్లు కోరబడుచున్నవి.

| General Fund | 01 | అంచనా కాంట్రాక్టు విలువ : 3,15,780/- |
| --- | --- | --- |

| | | |
| --- | --- | --- |
| 1 | బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేయుటకు ప్రారంభ తేది : | 04.07.2025 ఉ॥ గం.11.00 లకు |
| 2 | బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేయుటకు ఆఖరు తేది : | 11.07.2025 మ॥ గం. 1.00 లకు |
| 3 | బిడ్ స్వీకరించుటకు ఆఖరు తేది : | 11.07.2025 మ॥ గం. 3.00 లకు |
| 4 | బిడ్ తెరుచు తేది : | 11.07.2025 సా॥ గం. 4.00 లకు |

ఇతర వివరములకు ఆఫీసు పనివేళల్లో సంబంధిత విభాగ అధికారులను సంప్రదించి తెలుసుకోవచ్చును.

కమీషనరు, ఆముదాలవలస పురపాలకసంఘం

# ఉన్నత విద్య బలోపేతానికి సమగ్ర నివేదిక

## త్వరలోనే ప్రభుత్వానికి సమర్పిస్తాం

### రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

**హైదరాబాద్, జూలై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్నత విద్య బలోపేతానికి సమగ్ర నివేదికను సిద్ధం చేయనున్నట్టు తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ తెలిపారు. ఉన్నత విద్య బలోపేతానికి తగు సూచనలతో సమగ్ర నివేదిక ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్, సభ్యులు గురువారం మొదటిసారిగా పాలమూరు యూనివర్సిటీని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ పూస రమేష్ బాబు, తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు, చారకొండ వెంకటేష్, జ్యోత్స్నరెడ్డిలతోపాటు వివిధ విభాగాలధిపతులు బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆకునూరి మురళీ మాట్లాడుతూ విద్యావ్యవస్థలోని సమస్యలను విద్యార్థుల నుంచి వివిధ సంఘాల నాయకుల నుంచి ప్రజాభిప్రాయాలను సేకరించి ఒక సమగ్ర నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. కేజీ టు పీజీ విద్యలో గల సమూల మార్పులకై అధ్యయనం చేస్తున్నామని, యూనివర్సిటీ స్థాయిలో గల వివిధ సమస్యల పైన ప్రత్యక్షంగా విద్యార్థుల నుంచి, మేధావుల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నామని, విద్యా రంగంలో వెనుకబడిన గట్టు మండలంలోని ఆధారంగా చేసుకుని పాలమూరు యూనివర్సిటీని సందర్శించినట్టు చెప్పారు. త్వరలో మరిన్ని యూనివర్సిటీలను సందర్శించి నివేదిక తయారు చేస్తామన్నారు. యూనివర్సిటీ ఉపకులపతి(విసి) ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ సిలబస్ రూపకల్పన మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉందా? లేదా? అని.. చాలామంది విద్యార్థులు మంచి పర్సంటేజ్‌తో పాస్ అయినప్పటికీ జీవితంలో స్థిరపడడం లేదని, సమాజ అవసరాల కొరకు సిలబస్ రూపకల్పన జరగాలని, విద్యా కమిషన్ సభ్యులు యూనివర్సిటీలో సమస్యలను చర్చించి ఒక నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేయడంలో సహకరించాలని సూచించారు. యూనివర్సిటీ అధ్యాపకులు అధ్యాపకేతరులు, విద్యార్థులు వివిధ సంఘాల నాయకుల నుంచి అభిప్రాయాలు సేకరించారు.

# స్మార్ట్ మీటర్లు ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాల్సిందే :సిపిఎం



ఇంటింటికీ తిరుగుతూ అవగాహన కల్పిస్తున్న సిపిఎం నేతలు

**అనంతపురం, జూలై 3 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం నగరంలోని శ్రీనగర్‌లో క్యూ ఆర్ కోడ్ ద్వారా ముఖ్యమంత్రికి ప్రజలు ఫిర్యాదు చేశారు. ప్రజలపై విద్యుత్ భారాలు మోపేలా ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్మార్ట్ మీటర్లను అమర్చరాదని, ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో శ్రీ నగర్‌లో విద్యుత్ భారాలను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం దృష్టికి ఈ ప్రజా సమస్యలను తీసుకెళ్లేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదులు చేసేలా క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఇంటింటికి పంపిణీ చేసి ప్రజలు ఫిర్యాదు చేసేలా అవగాహన కల్పించారు. సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. సెకి ఒప్పందాలను రద్దు చేయాలన్నారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు భారాలపై ప్రభుత్వానికి అర్జీ పెట్టాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి రాకముందు లోకేష్ స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి విద్యుత్ ఛార్జీలు పెంచమని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి స్మార్ట్ మీటర్లు బిగింపు వేగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ స్మార్ట్ మీటర్లను కమర్షియల్ కనెక్షన్లకు బిగిస్తున్నారని తెలిపారు. అపార్ట్మెంట్‌లకు బిగించడానికి సిద్ధం చేస్తున్నారని రాబోవు కాలంలో ఇంటి వినియోగదారులకి రైతులకు మోటార్లకు కూడా స్మార్ట్ మీటర్లు బిగిస్తారని తెలిపారు. దీని వల్ల విద్యుత్ భారం పెరుగుతుందన్నారు. సెకిఒప్పందాలను రద్దు చేయాలని స్మార్ట్ మోటార్లను బిగింపు ఆపాలని, ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలని కోరుతూ ఒప్పందాలను రద్దు చేయాలని విద్యుత్ వినియోగదారులకి పిలుపునిచ్చారు. సెల్ ఫోన్‌లో క్యూ ఆర్ కోడ్‌ను క్లిక్ చేసి ప్రభుత్వానికి మీ వ్యతిరేకతను తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు వలి, ప్రకాష్, జీవ, కుమార్, రాఘవ, హరికృష్ణ, పాల్, మాబు తదితరులు పాల్గొన్నారు.

# పసుపు రైతుల కోసం జాతీయ సహకార ఎగుమతి సంస్థ

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 3, ప్రభాతవార్త:** పసుపు రైతుల కోసం జాతీయ సహకార ఎగుమతి లిమిటెడ్ (ఎన్‌సీఈఎల్), జాతీయ సహకార ఆర్గానిక్స్ లిమిటెడ్ (ఎన్‌సీవోఎల్)ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు ఈ విషయాన్ని గురువారం ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ సంస్థలను తెలంగాణలోని నిజామాబాద్‌లో స్థాపించాలని కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ సహకార సంస్థలు పసుపు దిగుమతులను పెంపొందించడంలో పూర్తి సహాయ సహకారాలను అందిస్తాయన్నారు. అలాగే సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలోను, రైతులకు న్యాయమైన లాభాలను అందించడంలో ఆయా సంస్థలు కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

# డిమాండ్లను అమలు చేయకపోతే ఆగస్టు 13న 'దివ్యాంగుల మహాగర్జన' నగర దిగ్బంధనం

**హైదరాబాద్ (సైఫాబాద్), జూలై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే అమలు చేయాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు, విహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆగస్టు 13న 'దివ్యాంగుల మహాగర్జన' పేరిట హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధం చేస్తామని ఆయన హెచ్చరించారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన దివ్యాంగుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు దాటిందని, అన్ని అవయవాలు ఉండి ఏదో ఒకపని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వర్గాలకు హామీలు అమలు చేస్తూ అవయవ లోపాలతో ఎలాంటి పనులు చేసుకోలేక నిరాశ, నిస ృహలతో ఉన్న దివ్యాంగుల హామీ లను అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. సమావేశంలో వివిధ దివ్యాంగ సంఘాల నాయకులు ఎల్.గోపాల్‌రావు, అందె రాంబాబు, సుజాత, సామినేని భవాని చౌదరి, కొల్లి నాగేశ్వర్‌రావు, ఎం.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# 18న ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు అనుమతి ఇవ్వండి

### పోలీసు ఉన్నతాధికారులకు మాజీ సర్పంచ్ జెఎసి విజ్ఞప్తి

**హైదరాబాద్ జూలై, 3, ప్రభాతవార్త:** మాజీ సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 18న ఇందిరా పార్కు వద్ద నిర్వహించే ధర్నాకు అనుమతి ఇవ్వాలని మాజీ సర్పంచ్‌ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఆయన తెలంగాణ సెంటర్ జోన్ డీజీపీ, చిక్కడపల్లి దోమలగూడ సిఐని కలిసి వినతిపత్రం అందజేశారు. 2019 నుంచి 24 వరకు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల గురించి ప్రభుత్వానికి ఎన్నిసార్లు వినిపించిన తమ సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. డబ్బులు వడ్డీలకు తెచ్చి అభివృద్ధి పనులు చేసి బిల్లులు రానందువల్ల కొంతమంది ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించాలని హైదరాబాద్ ఇందిరాపార్క్ దగ్గర ధర్నాచౌక్ మాజీ సర్పంచులు ధర్నా చేసేందుకు అవకాశం ఇవ్వాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.

# అంగన్‌వాడీ హెల్పర్ల పదోన్నతుల వయోపరిమితి పెంపు

**హైదరాబాద్, జూలై 3, ప్రభాతవార్త:** అంగన్వాడీ హెల్పర్లు టీచర్లుగా పదోన్నతి పొందేందుకు వయోపరిమితిని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గురువారం వాటికి సంబంధించిన ఫైలుకు అమోదం తెలిపింది. ఈ నిర్ణయం ప్రకారం పదోన్నతికి గాను గరిష్ట వయోపరిమితిని 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4,322 మంది అంగన్వాడీ హెల్పర్లకు టీచర్లుగా పదోన్నతి పొందే అవకాశం ఏర్పడనుంది. గతంలో 45 ఏళ్లు దాటిన తర్వాత ప్రమోషన్ కోసం అవకాశాలు లేకపోయినా, ఇప్పుడు వారికీ మళ్ళీ అవకాశం లభించనుంది. గరిష్ట వయోపరిమితిని పెంచాలని అంగన్వాడీ హెల్పర్ యూనియన్ల నుంచి ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు వచ్చాయి. అర్హతలు ఉన్న 50 ఏళ్ల లోపు హెల్పర్లకు టీచర్ పదోన్నతి ఇవ్వడంలో ఎలాంటి అడ్డంకులు లేవని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ అధికారులు నివేదిక సమర్పించారు. 50 ఏళ్ల వయస్సులో టీచర్ గా పదోన్నతి పొందే హెల్పర్లు మరో 15 ఏళ్లు విధులు నిర్వర్తించవచ్చని అందులో సూచించారు. 45 యేళ్లు దాటిన అర్హులైన హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వడంలో ఎలాంటి ఇబ్బంది లేదని అధికారులు స్పష్టం చేయడంతో ప్రభుత్వం దానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

# బిల్లులు చెల్లించాకే 'స్థానిక' ఎన్నికలు నిర్వహించాలి

### మంత్రి సీతక్కకు సుర్వి యాదయ్యగౌడ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూలై 3, ప్రభాతవార్త:** మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి చెల్లించిన తర్వాతే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ మాజీ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ పంచాయతీరాజ్ మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం సచివాలయంలో మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి సీతక్కకు తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించామని అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మంత్రిని కలిసి వినతి పత్రం అందచేసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షు గుంటి మధుసూదన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, కార్యదర్శి మల్లయ్య, అరవింద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# తల్లి సాయంతో తండ్రి హత్య

### ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన నాగోల్ పోలీసులు

**హైదరాబాద్ (ఎల్‌బినగర్), జూలై 3, ప్రభాతవార్త:** తల్లి సాయంతో తండ్రిని ఓ మైనర్ బాలుడు హత్య చేశాడు. ఈ సంఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హత్యకు పాల్పడిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన అశోక్‌మహతొ అనే వ్యక్తి పదేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చి కాచిగూడలో జ్యూస్ పాయింట్ పెట్టుకొని నివసిస్తుండగా, మూడు సంవత్సరాల క్రితం తన కుటుంబసభ్యులు కూడా కాచిగూడకు వచ్చి అశోక్‌మహతొ జ్యూస్ పాయింట్ ఎదురుగానే మరో జ్యూస్ పాయింట్ పెట్టుకొని జీవనం కొనసాగిస్తూ కాచిగూడలోని వీరన్నగుట్టలో నివాసం ఉంటున్నారు. అయితే అశోక్‌మహతొ సంపాదించిన డబ్బులను తన కుటుంబసభ్యులకు ఇవ్వకుండా, తన తమ్ముళ్లకు ఇవ్వడంతో తన కుమారుడికి, భార్యకు తనకు మధ్య గొడవ జరగగా అశోక్‌మహతొ గత అయిదు రోజుల క్రితం తనకు తెలిసిన వ్యక్తిని పంపించి తన పెద్ద కుమారుడిని కొట్టించాడు. అది మనసులో పెట్టుకొని అశోక్ మహతొ పెద్ద కుమారుడు అయిన రాజేందర్ కుమార్‌యాదవ్ (20), భార్య క్రాంతిదేవి (40) కలిసి అశోక్ మహతొను ఒక పథకం ప్రకారం మైనర్ బాలుడి సహాయంతో చంపాలని నిర్ణయించుకున్నారు. అశోక్‌మహతొను జూన్ 30వ తేదీ రాత్రి 1:00 గంటల సమయంలో తన కొత్తపేటలోని పెద్ద కుమారుడి టీ కౌంటర్‌ను చూసివద్దామని చెప్పి మైనర్‌ను వెంటపెట్టుకొని తన స్కూటీ పైన కొత్తపేట్ నుండి నాగోల్ నుంచి ఒఆర్‌ఆర్ మార్గంలో పసుమాముల గ్రామం వద్ద నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి పథకం ప్రకారం వారి వెంట తీసుకువచ్చిన ఐస్‌ను కొట్టే బ్యాటు సహాయంతో బాలుడు, రాజేందర్‌కుమార్‌యాదవ్ కలిసి అశోక్‌మహతొను తలపైన తీవ్రంగా కొట్టారు. దీంతో అశోక్‌మహతొ తలకు బలమైన గాయాలు కాగా అతను అక్కడికక్కడే చనిపోయాడు. నిందితులు తమ ఫోన్‌లను స్విచ్‌ఆఫ్ చేసుకొని పారిపోయారు. సమాచారం తెలుసుకున్న నాగోల్ పోలీసులు విచారణ చేపట్టి ఈ నెల 2న నిందితులను పట్టుకొని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినారు. హత్య కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన నాగోల్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏ. సూర్యనాయక్, సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.శివనాగప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ శంషుద్దీన్, కానిస్టేబుల్ సుభాష్, సాయిష్‌లను డిసిపి ప్రవీణ్ కుమార్ అభినందించారు.

# ఎప్‌సెట్-2025 కౌన్సెలింగ్‌కు 88,802 మంది దరఖాస్తు

### 6 నుంచి వెబ్‌ఆప్షన్లు.. 40,561 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు..13న మాక్ సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, జూలై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్ సెట్-2025 కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటి వరకు 88,802 మంది కౌన్సెలింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. జూన్ 28 నుంచే కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా.. ఈ నెల 1 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభమైంది. ఇప్పటి వరకు 40,561 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరయ్యారు. ఈ నెల 7 వరకు విద్యార్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకొని స్లాట్‌బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. అలాగే ఈ నెల 8 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగనుంది.

ఈ నెల 6 నుంచి 10 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. మొదటిసారిగా మాక్ సీట్ అలాట్‌మెంట్‌ను ప్రవేశపెట్టగా..ఈ నెల 13న మాక్ సీట్ అలాట్‌మెంట్ చేయనున్నారు. అందులో మార్పులు చేసుకోవడానికి ఈ నెల 14, 15 తేదిల్లో అవకాశం కల్పించారు. అనంతరం ఈ నెల 18లోపు మొదటి విడత సీట్ల కేటాయింపు చేయనున్నారు.

మొదటి విడతలో సీటు పొందిన విద్యార్థులు ఈనెల 18 నుంచి 22 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో ఈనెల 25న వివరాలను అప్‌లోడ్ చేసుకోవాలి. 26న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. 26, 27 తేదిల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. 30లోపు రెండోవిడత సీట్ల కేటాయింపు చేస్తారు. ఈ నెల 30 నుంచి ఆగస్టు 1 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి.

# బిసి రిజర్వేషన్ల తర్వాతే 'స్థానిక' ఎన్నికలు నిర్వహించాలి

### ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు లేఖ రాస్తున్నా: ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూలై 3:** బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితఎఔ అన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తానన్న సీఎం ఇంకా తీసుకెళ్లలేదని విమర్శించారు. జూలై 8 లోపు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌లోని బీసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీ బిల్లు విషయంపై బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకి లేఖ రాస్తున్నామని చెప్పారు. ఈ నెల 17న బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం జాగృతి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైల్ రోకు విజయంతం చేయాలన్నారు. రైల్ రోకోకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైల్ రోకో కార్యక్రమానికి వివిధ పార్టీల మద్దతు కూడగట్టామన్నారు.

బీసీ బిల్లుపై బీజేపీ చొరవ తీసుకోవాలని, ఈ విషయమై ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుకు లేఖ రాశామని చెప్పారు. ఆయన చొరవ తీసుకొని బీజేపీ అధ్యక్ష హోదాలో తొలి విజయం నమోదు చేసుకోవాలని సూచించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నారని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ బీసీల కోసం పార్లమెంట్‌లో ఎన్నడూ మాట్లాడలేదని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా బీజేపీపై ఖర్గే ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పాత లెక్కలే చెబుతున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీల వారీగా కులగణన వివరాలు బయట పెట్టాలన్నారు. జూలై 17న రైల్ రోకో నిర్వహించి తెలంగాణ నుంచి ఢిల్లీ వెళ్లే ప్రతి రైలును ఆపుతామన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధించేందుకు బీజేపీపై ఒత్తిడి తెస్తామని వెల్లడించారు. గోదావరిబనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి కనబరుస్తున్నదని విమర్శించారు. ఏపీ సీఎం చంద్రబాబును ఒక్క మాట కూడా అనలేదని ధ్వజమెత్తారు. కొందరి కాంట్రాక్టుల కోసమే బనకచర్ల ప్రాజెక్టు అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని చెప్పారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బనకచర్లను ఆపాలని గట్టిగా కొట్లాడాలని చెప్పారు.



# ఐటి కారిడార్‌లో బోనాల జాతర

### శిల్పకళావేదిక నుంచి దేవస్థానానికి శోభాయాత్ర

**హైదరాబాద్ జూలై, 3, ప్రభాతవార్త:** తెలంగాణ సాంప్రదాయాలకు ఆధునికతను మేళవిస్తూ, తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు టీహబ్ వేదికగా తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టీటా) బోనాలు 2025 పోస్టరు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీటా గ్లోబల్ అధ్యక్షుడు సందీప్‌కుమార్ మక్తాలా, బోనాల నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ యేడాది ఐటీ బోనాలు వేడుకలు, తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ భాగస్వామ్యంలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సందీప్ మక్తాలా, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి. హరికృష్ణకు సంస్కృతి పరిరక్షణలో అందిస్తున్న అప్రతిహత మద్దతుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆషాఢ మాసం రెండో ఆదివారం, జూలై 6న జరగనున్న ఈ ఐటీ బోనాలు సంప్రదాయం నిలిపే ఈ వేడుకలు ఎంతో గొప్పవని, టీటా ద్వారా ఈ సంస్కృతి ఆధారిత కదలిక ఐటీ కారిడార్లో నిలబెట్టడం అభినందనీయమని మంత్రి శ్రీధర్‌బాబు ప్రశంసించారు. ఈ సంవత్సరం వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా, శిల్పకళావేదిక నుంచి చిన్న పెద్దమ్మ దేవస్థానానికి భారీ ఊరేగింపు నిర్వహించనున్నారు. ఊరేగింపు ప్రారంభానికి ముందు సందీప్ ముక్తాలా కుటుంబం, అమ్మవారికి చీరెసారెలతో, ఒడి బియ్యాన్ని సమర్పించి ప్రత్యేక సంప్రదాయ పూజ నిర్వహిస్తారు. భక్తితోపాటు సంగీతం, సంప్రదాయం, ఐక్యత నిండిన ఈ ప్రదర్శన ఉద్యోగులకు ఓ సాంస్కృతిక పండుగను రుచి చూపించనుంది. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి వాకిటీ, శ్రీనివాస్ మారి, హరిని గోలీ, యామిని, మనసా, దినేష్, కీర్తన్, ప్రణీత్, వెంకట్ బూర వంటి బోనాల కమిటీ సభులు పాల్గొన్నారు.

# త్వరలో జిపిఒలకు నియామక పత్రాలు

### రెవెన్యూ జెఎసి చైర్మన్ లచ్చిరెడ్డి

**హైదరాబాద్ జూలై, 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అతి త్వరలోనే గ్రామ పరిపాలన అధికారులు (జీపీఓ)కు నియామక పత్రాలను అందజేసి విధుల్లోకి తీసుకోనున్నారని రెవెన్యూ జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి అన్నారు. ఇప్పటికే జీపీఓ నియామకం కోసం పరీక్ష రాసి అర్హత సాధించిన 3,454 మందికి మొదటి విడతలో ఈ అవకాశం దక్కుతుందన్నారు.

ప్రిన్సిపల్ సెక్రటరీ, సిసిఎల్‌ఏలోకేష్ కుమార్ గురువారం రెవెన్యూ ఉద్యోగ సంఘాలు డిప్యూటీ కలెక్టర్ల సంఘం, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్‌ఏ లోకేష్ కుమార్ దృష్టికి పలు విషయాలను లచ్చిరెడ్డి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ఉన్న 10,954 గ్రామాలలో అదే సంఖ్యలో జీపీఓల నియామకం చేయాలన్నారు. కానీ ప్రస్తుతం 3,454 మంది మాత్రమే ఎంపిక అయ్యారని గుర్తు చేశారు. ఇదే కాకుండా ఆసక్తి కలిగిన పూర్వ వీఆర్‌ఏ, వీఆర్వోలకు మరో సారి జీపీఓ అర్హత పరీక్ష రాసేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

61 ఏళ్లు దాటిన వీఆర్‌ఏల వారసులకు సైతం జీపీఓలుగా అవకాశం కల్పించాలని కోరారు. ఇంకా మిగిలిన పోస్టులకు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేసేలా చూడాలన్నారు. అలాగే వీఆర్వోలను ఇతర డిపార్ట్‌మెంట్‌లలో సర్దుబాటు చేసే సమయం కంటే మృతి చెందిన వారి కుటుంబాలలో కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు.

సర్దుబాటు సమయంలో ఇతర జిల్లాలకు పంపిన పూర్వ వీఆర్‌ఎలను సొంత జిల్లాలకు బదిలీ చేయాల న్నారు. అన్ని అంశాలపై సీసీఎల్ఏ లోకేష్ కుమార్ సానుకూలంగా స్పందించారు. ఎంపికైన జీపీఓల, ఇతర విషయాలను రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో చర్చించి అతి త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పని ఒత్తిడిని బట్టి కార్యాలయాలలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్లతో కూడా భూభారతి సదస్సుల దరఖాస్తులు ఎంక్వైరీ చేయించడానికి జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు ఇస్తామన్నారు.

# గంట్యాడ, రాజాం మండల సమాఖ్యలకు జాతీయస్థాయిలో ఆత్మనిర్భర్ సంఘటన్ అవార్డ్స్



**విజయనగరం, జూలై 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు జాతీయ స్థాయిలో 'ఆత్మనిర్భర్ సంఘటన్ అవార్డ్స్ 2024'కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరం జిల్లాలో రెండు మండల మహిళా సమాఖ్యలు ఎంపిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విజయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహిళలు, పేదల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తోందని ఆయన చెప్పారు. గ్రామీణాభివృద్ధి శాఖ, భారత ప్రభుత్వం అమలు చేస్తున్న దీన్ దయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా ఈ అవార్డులు ప్రకటించబడ్డాయని, స్వయం సహాయక సంఘాలు, గ్రామ సమాఖ్యలు మరియు క్లస్టర్ స్థాయి సమాఖ్యలు గ్రామీణ మహిళల జీవనోపాధిని మెరుగుపరిచిన విధానాన్ని గుర్తించి ఉత్తమ సమాఖ్యలను ప్రోత్సహించటమే ఈ అవార్డుల ముఖ్య ఉద్దేశ్యం. దేశవ్యాప్తంగా నాలుగు ప్రాంతాల నుండి మొత్తం 22 సిఎల్ఎఫ్‌లు (మండల మహిళా సమాఖ్యలు/క్లస్టర్ మహిళా సమాఖ్యలు) ఎంపిక చేయబడగా, ఐదు సంవత్సరాల పైబడిన కేటగిరీలో విజయనగరం జిల్లా గంట్యాడ మండల మహిళా సమాఖ్య ప్రథమ బహుమతిని, శ్రీకాకుళం జిల్లా రాజాం మండల మహిళా సమాఖ్యతృతీయ బహుమతిని అందుకోనుండటం విశేషం. ఈ అవార్డుల ప్రధానోత్సవం 10 జూలై 2025న న్యూఢిల్లీలో నిర్వహించబడుతుంది. ఎంపికైన సమాఖ్యల కార్యవర్గ సభ్యులకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రివర్యులు స్వయంగా అవార్డులు ప్రదానం చేయనున్నారు.

ఈ గౌరవం సాధించడంలో కీలక పాత్ర పోషించిన గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు. వారి నిరంతర సహకారం మరియు మార్గదర్శకతతో సమాఖ్యలు మరింత సమర్థవంతంగా పనిచేసినందుకు శుభాకాంక్షలు. ఈ విజయం ద్వారా దక్షిణాది రాష్ట్రాల నుండి ఐదు సంవత్సరాల పైబడిన కేటగిరీలో రెండు సిఎల్ఎఫ్‌లు (మండల మహిళా సమాఖ్యలు/క్లస్టర్ మహిళా సమాఖ్యలు) ఎంపిక కావటం మన రాష్ట్రానికి అరుదైన గౌరవంగా నిలుస్తుంది.



ధర్నాలో నినాదాలు చేస్తున్న ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు

# కంటిన్యుయేషన్ ఆర్డర్లను తక్షణమే జారీ చేయాలి

### ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూలై 3, ప్రభాతవార్త:** నాలుగు నెలల నుండి పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కంటిన్యుయేషన్ ఆర్డర్లను తక్షణమే జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కంటిన్యుయేషన్ సాధనకై ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జె.వెంకటేష్, ఉపాధ్యక్షురాలు పద్మశ్రీ, రాష్ట్ర కార్యదర్శి జే.కుమారస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.కృష్ణారెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశపడ్డారని, కానీ 20 నెలలు గడుస్తున్నప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంస్థలు, శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో కంటిన్యుయేషన్ ఆర్డర్లు జారీ చేయాలి, కానీ అనేక సంస్థలలో, శాఖలలో ఇప్పటి వరకు కొనసాగింపు ఉత్తర్వులు రాకపోవటంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నేతలు వై.సోమన్న, టి.సాంబయ్యలతోపాటు వివిధ యూనియన్ నాయకులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

4- 7pg 9 Cheli.qxd:4- 7pg 9 Cheli.qxd 1/1/02 7:53 AM Page 1



# గోరింటా పూసింది



ఆషాడ మాసపు వర్షపు జల్లులకు కొత్త చిపుర్లు తొడిగి, నిండా ఆకులతో ఉల్లాసంగా కనిపిస్తుంది. గోరింట చెట్టు. అత్తవారింటే నుంచిపుట్టింటికి చేరిన నవ వధువు, మరదలిని ఆటపట్టించే వదినలు, ఆజాయిషీ చేస్తూ తిరిగే అత్తలు, ఆటపాటలతో సందడి చేసే యువతులు.. అందరినీ కట్టిపడేసి కుదురుగా కూర్చోబెట్టి, ఎర్రని పంట కోసం ఎదురు చూపుల సహనాన్ని అలవాటు చేస్తుంది కోరింట.

ఈ కాలమే ఎందు కంటే..

- ఆషాడంలో వర్షాలు పడు తుంటాయి. ఇన్ఫెక్షన్లు, అంటు వ్యాధుల వ్యాప్తికి అవకాశాలు ఎక్కువ. అలాగే, చల్లబడిన బయటి వాతావరణానికి, శారీరక వేడికి సమతుల్యత లోపిస్తుంది. దీనిని బ్యాలెన్స్ చేసి శక్తి గోరింటాకకు ఉంటుందనేది పెద్ద చెప్పే మాట.
- . వర్షాల కారణంగా నీళ్లలో తరచూ పాదాలు తడుస్తుంటాయి. ఇలాంటప్పుడు పాదాల చర్మానికి సూక్ష్మక్రిముల వల్ల ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుతుంది.
- . గోళ్లకు కూడా గోరింటాకు పెట్టడం వల్ల గోళ్లు పెళుసుబారడం, గోరుచుట్టు రావడం వంటి సమస్యలు దరిచేరవు.
- ఎర్రగా పండిన చేతులను చూసుకొని ఎంతగానో మురిసిపోయే వనితలు గోరింటాకును సౌభాగ్యానికి ప్రతీకగానూ భావిస్తారు.



గోరింటాకు ప్రాముఖ్యతను తెలుసుకోవడమే కాదు మహిళలంతా ఒకచోట చేరి, వేడుకలా మార్చుకుంటున్నారు. వివాహ వేడుకల్లో మెహందీ ఫంక్షన్‌కు ఉన్న ప్రాధాన్యత ఆషాడం గోరింటాకుకూ వర్తింపజేస్తున్నారు. □

# ఎయిమ్స్‌లో తొలి మహిళా డైరెక్టర్



**ఆమె స్నేహ్ భార్గవ రేడియాలజిస్ట్, అడ్మినిస్ట్రేటర్ పనిచేశారు. ప్రొఫెసర్ ప్రత్యేక ఎయిమ్స్ చరిత్రలోనే డైరెక్టర్‌గా చేసిన ఒకే ఒక్క మహిళ, భారతీయ తొలి మహిళా రేడియాలజిస్ట్ విశేష కృషి దక్షిణాసియాలోనే తొలి సీటీ స్కానర్ ఎయిమ్స్‌లో ఏర్పాటయ్యేలా చేయడం. ప్రస్తుతం రచన, వైద్యశాస్త్రంలోని కొత్త ఆవిష్కరణ ఏఐ గురించి తెలుసుకోవడం. 'ద ఉమెన్ హూ రాన్ ఎయిమ్స్' పుస్తకంతో వార్తల్లో నిలిచారు. ఇందులో ఆమె రాసుకన్న కొన్ని సంగతులు తెలుసుకుందాం.**

అక్టోబర్ 31, 1994 ఎయిమ్స్ డైరెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నా. ఇంకా డెస్క్‌లో కూర్చోలేదు. ప్రధాని వచ్చారని ముందుగా చెప్పకుండా రాదుకదా అనుకుంటూ వెళ్లేసరికి కనిపించారు. ఇందిర...స్ట్రెచర్‌మీద రక్తమయం.. షాక్ నుంచి తేరుకుని ఆపరేషన్‌థియేటర్‌కి పంపించమని చెబుతూనే పల్స్ చూశాం అప్పటికే నాడి అందడం లేదు అమెను బతికించడానికి శాయశక్తులా ప్రయుత్నంచాం ఆపై రాజీవ్ గాంధీ వచ్చే వరకు విషయాన్ని బయటకు పొక్కకుండా చికిత్స చేస్తున్నామని నమ్మించల్సిన పరిస్థితి. అలా ఆ రోజు నేను డైరెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నదీ.. ఇందిరాగాంధీ మరణించినదీ ఒకే రోజు కావడం బాధాకరం. దాన్నుంచి తేరుకుని జనాగ్రహం నుంచి మా సిక్కు మత సిబ్బంది, విద్యార్థుల రక్షణ కోసం పోలీసుల సాయం తీసుకున్నా. ఆ సమయంలో ఢిల్లీలో చేలరేగిన హింసలో ఎంతోమంది గాయపడ్డారు. వాళ్లంతా ఆసుపత్రులకి వెళ్లే పరిస్థితీ లేదు. దాంతో మా వైద్యుల్నే వాళ్ల ఇళ్లకి దగ్గర్లోని పాఠశాలల్లో ఓపి విధుల్ని నిర్వర్తించేలా చేశాను. రోగనిర్ధారణలో అపార నైపుణ్యం గడిచా. మా విభాగంలో ఓ బోర్డు మీద మనసుకు తెలియనది కన్ను చూడదు అని రాసుండేది. అందుకే సబ్జెక్టులో అప్ టు డేట్‌గా ఉంటూ రోగాన్ని కచ్చితంగా కనిపెట్టేదాన్ని. దాంతో నాకు మూడోకన్ను ఉందనేవారు. ఎయిమ్స్‌లో వివిఐపి సంస్కృతి ఎక్కువ. ఒకసారి మంత్రి బంధువులు నిబంధనలకి విరుద్ధంగా గదిలో ఉన్నారు. నేను వాళ్లను బయటకు వెళ్లమంటే.. అదే జరిగితే ఆసుపత్రి పగులుగొడతా అన్నారాయన. బదులుగా సంస్థ గోడలు, నా భుజాలు మరీ అంత బలహీనంగా లేవు. నేను ఇక్కడున్నంతవరకూ నిబంధనలు పాటించాల్సిందే అన్నా. 1961లో ఎయిమ్స్ రేడియాలజీ విభాగంలో చేరా. అప్పటికి అక్కడ ఇద్దరు టెక్నీషియన్లు, పాత సామాన్లే ఉండేవి. అప్పట్లో రోగి శరీరంలోపల చూడటానికి ఏకైక మార్గం ఎక్స్-రే. అయినా రేడియాలజీ పట్ల గౌరవం లేదు. వాళ్లనో ఫొటోగ్రాఫర్లుగా బ్యాక్ ఆఫీస్ ఉద్యోగులుగా చూసేవారు. ఆ విభాగానికికో గుర్తింపు తేవడానికి చాలా కష్టపడ్డా. ఇందిగాంధీ నన్ను డైరెక్టర్‌గా నియమించారు. కానీ కొన్ని ఫార్మాలిటీస్ మిగిలున్నాయి. దాంతో నా నియామకం చెల్లదనే అన్నారంతా. ఎయిమ్స్‌లాంటి సంస్థను ఓ మహిళ నడపగలదా అన్నది మరికొందరి సందేహం. అయితే ప్రధానిగా రాజీవ్‌గాంధీ సంతకం చేసిన తొలి ఫైళ్లలో నాదీ ఒకటి. ఓ మహిళ దేశానికి ప్రధానిగా చేయగలిగినప్పుడు నేను ఎయిమ్స్ డైరెక్టర్‌గా చేయలేనా అనుకున్నా. ఆరేళ్ల పూర్తి పదవీ కాలాన్ని బాధ్యతగా నిర్వర్తించా శక్తిమంతమైన నాయకురాలిగా పేరు తెచ్చుకున్నా. రేడియాలజీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన నాకు, మొదట్లో అదేమీ ఇష్టం కాదు. ఢిల్లీలో ఎంబిబిఎస్ అయ్యాక స్పెషలైజేషన్ ఎందులో చేయాలా అని ఆలోచించా. పిజి కోసం లండన్‌కి వెళ్లినప్పుడు రేడియాలజీలోనే సీటు వచ్చింది. ఆ బ్యాచ్‌లో ఏకైక మహిళను రేడియాలజిస్ట్ అర్హత సాధించిన తొలి భారతీయురాలిని కూడా. 70లో న్యూయార్క్ కాన్ఫరేన్స్‌కి వెళ్లినప్పుడు-గాడ్ ఫ్రే హౌన్స్‌ఫీల్డ్ ప్రపంచానికి పరిచయం చేసిన సీటి స్కానర్ చూసి ఆశ్చర్యపోయా. మెదడు లోపల చూడగలగడం. ఎంత గొప్ప సంగతి. అది రేడియాలజీలోనే పెద్ద విప్లవం. ఎలాగైనా ఆ పరికరాన్ని ఎయిమ్స్‌కు తీసుకురావాలనుకున్నా. వృథా ఖర్చు అని కొందరు వెనక్కి లాగారు. కానీ పట్టుదలతో దక్షిణాసియాలోనే తొలి సిటీ స్కానర్ ఎయిమ్స్‌లో ఏర్పాటయ్యేలా చేశా. అల్ట్రాసౌండ్ మెషీన్, బ్లడ్ స్టోరేజ్ యూనిట్, ఫెర్టిలిటీ సెంటర్ రావడానికీ కృషిచేశా. మూడు దశాబ్దాల పదవీకాలంలో ఎన్నో కొత్తననగాలతోపాటు మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకీ కృషిచేశా. 'ద నేషనల్ మెడికల్ జర్నల్ ఆఫ్ ఇండియా' స్థాపనమునకు కారణమైన సభ్యుల్లో నేనూ ఉన్నా.



ఎయిమ్స్‌లో రిటైరయ్యాక రెండు ఆసుపత్రుల్లో తొంభై ఏళ్లు వచ్చే వరకూ పనిచేశా. ఆపై కొవిడ్ కారణంగా ఇంటికే పరిమితమై పుస్తకాలు రాస్తున్నా. ఇప్పటికీ బిజీగా ఉండటమే ఇష్టం. ఈ వయసులోనూ ఉదయాన్నే కాసేపు నడుస్తా. 40ల నుంచి గార్డెనింగ్, యోగాలను అలవాట్లుగా మార్చుకున్నా. గ్రీన్ టీ, కొబ్బరినీళ్లు, ఇంట్లో చేసిన ఢోక్లా.. నా రోజువారీ ఆహారంలో తప్పక ఉంటాయి. ఇవే నా ఆరోగ్య రహస్యం.

ఓ రేడియాలజిస్ట్‌గా ఎఐ ద్వారా మానవ శరీరాన్ని మరింత లోతుగా పరిశీలించాలని ఉంది. అప్పట్లో నాకా అవకాశం లేదు. ఏఐ మెడికల్ పరీక్షలకు ఎంతో దోహదపడుతుంది. అయితే పేషెంట్ హిస్టరీ అనేదీ కీలకమే. పరీక్షల్లో ఎంత గొప్ప పురోగతి ఉన్నా రోగి స్వయంగా చెప్పేది వినడం అత్యవసరం. ఈ తరం ఆ రెండిటినీ కలిపి వైద్యం చేయాలి. ప్రతిరోజూ పని చేశాను. నేనెప్పుడూ డైరీ నోట్స్ రాయలేదు. కానీ గుర్తున్నవన్నీ ఈ పుస్తకంలో కచ్చితంగా రాశా. అంటూ ఆమె రాసుకొచ్చిన 'ద ఉమన్ హూ ర్యాన్ ఎయిమ్స్' బుక్‌లో వ్యక్తిగతం కన్నా ఓ వైద్యురాలి క్రమశిక్షణ. భారతీయ వైద్య రంగాన్ని అభివృద్ధి చేయాలన్న తపన.. వంటివే ఎక్కువగా కనిపిస్తాయి. □

# దోమలు కుట్టకుండా..

జోరున వర్షాలు కురుస్తున్నాయి. ఎక్కడో ఓ చోట కాసిని నీళ్లు నిలబడినా.. దోమలు మన ఇంటిని చుట్టుముట్టేస్తాయి. దాంతో జ్వరాల బారిన పడక తప్పడం లేదు. అలాగని మస్కిటో రెపెల్లెంట్, మస్కిటో మ్యాట్‌లు వాడితే వాటి రసాయనాల వల్ల మన ఆరోగ్యానికే చేటు. అలాకాకూడదంటే ఈ సహజ చిట్కాలు పాటించి చూడండి.

- మూడు టేబుల్ స్పూన్ల ఎప్సమ్ సాల్ట్‌ని ఒక బకెట్ గోరువెచ్చని నీటిలో వేసుకుని స్నానం చేయండి. దోమ కాటు నుంచి మీ శరీరాన్ని కాపాడుకోవచ్చు.
- కొందర్ని దోమలెక్కువగా కుడతాయి. మీరూ బాధితులే అయితే.. వేపనూనెకి రెండుచుక్కల కొబ్బరినూనె చేర్చి ఒంటికి రాసుకోండి. కనీసం ఎనిమిది గంటలపాటు దోమలు మీ దరిచేరవు.
- యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఎక్కువగా ఉండే వేప క్రిమికీటకాలనే కాదు దోమలనూ అరికడుతుంది. కాస్త కర్పూరం, వేప ఆకులు కలిపి నలిపి పొడి చేసి కిటికీలు, గుమ్మాల దగ్గరా పొగ వేయండి. ఆ వాసనకు పరారవుతాయి.
- సాయం సంధ్యవేళలో కాస్త సాంబ్రాణి తీసుకుని పొగ వేసి తలుపులు మూసేయండి. ఇది దోమల్నిఇంట్లోకి దూరనీయదు.
- కప్పు నీళ్లల్లో యూకలిప్టస్ ఆయిల్ రెండు చుక్కలు కలిపి ఇల్లంతా స్ప్రే చేస్తే సరి. ఆ ఘాటైన పరిమళం దెబ్బకి దోమలు పోతాయి.
- నాలుగు వెల్లుల్లిపాయలను దంచి దానికి కాస్త కర్పూరం, కొద్దిగా ఏదైనా నూనె చేర్చి.. వెలిగస్తే సరి మీ సమస్య దూరమవుతుంది.
- బంతి ఆకుల్ని నలిపి కిటికీ దగ్గర పెట్టండి. లేదా బంతిపూల రేకల్ని నీళ్లల్లో వేసి మరిగించి ఆ నీటిని ఇల్లంతా చిలకరించండి



దోమల బెడద తప్పుతుంది. □

**పట్టు దుస్తులంటే ప్రతి ఒక్కరికీ ఓ ఎమోషన్. ప్రత్యేక సందర్భాలకోసం కొన్ని వీటిని ఎంతో జాగ్రత్తగా భద్రపరుచుకుంటాం.** అయితే, మెరిసేదంతా బంగారం కాదన్నట్లు. పట్టు పేరుతో అమ్మేదంతా స్వచ్ఛమైనదీ కాదు. అచ్చమైన జరీ అంచుల్ని తలపించేలా అనుకరణ రకాలెన్నో మార్కెట్‌ని ముంచెత్తుతున్నాయి. అయితే అసలైన జరీ, సింథటిక్ మెరుపుల మధ్య

# జరీ నిజమైనదేనా ?



తేడాను అర్థం చేసుకోగలగాలి. ప్యూర్ జరీని రాగితో ఎలక్ట్రోప్లేట్ చేసిన పట్టు దారాలను ఉపయోగించి చేస్తారు. ఆపై వెండితో చుట్టి బంగారు పూతతో పూర్తి చేస్తారు. అయితే, దీనికి విరుద్ధంగా టెస్టెడ్ జరీ అనుకరణలు, కౌకైన లోహాల చుట్టూ ప్లాస్టిక్, ల్యూరెక్స్ వంటివి ఉపయోగించి చేస్తారు. దూరం నుంచి చూస్తే ఆ మెరుపు మనల్ని మాయ చేయొచ్చు. కానీ, ఇవి ఎక్కువ కాలం మన్నవు. ఇక ప్యూర్ జరీ సాఫ్ట్‌గా, వార్మ్‌టోన్‌తో ఉంటుంది. కానీ, సింథటిక్ జరీ ఎక్కువ మెరుపుతో, మెటాలిక్‌లుక్‌తో మెరిసిపోతుంది. కృత్రిమ రకాలతో పోల్చితే స్వచ్ఛమైన జరీ బరువుగా ఉంటుంది. పైగా ఇది గట్టిగా నేసి ఉంటుంది. ఫ్యాబ్రిక్ వెనుకభాగం వదులుగా గజిబిజిగా ఉంటే అది స్వచ్ఛమైనది కాదు. వెనుక దారాలు లేకుండా చక్కగా ఉండాలి. వీటిని టెస్టు చేయడానికి ప్రసిద్ధ బ్రాండ్‌లు ప్రత్యేక యంత్రాలనూ ఉపయోగిస్తున్నాయి చెక్ చేసుకోవచ్చు. □



**ఇన్‌స్టంట్‌గా అప్పటికప్పుడు చేసుకునే వాటిల్లో నూడుల్స్ ఒకటి. ఇది చాలా రుచిగా ఉంది,** మనందరికీ నచ్చుతుందంటే.. అందులో వేసే పొడి వల్లే కదా! ఆ పౌడర్‌ను ఇంట్లోనే చేసుకోవచ్చు.

# నూడుల్స్ మసాలా పౌడర్



ఎలాగంటారా? ముందుగా ధనియాల పొడి 4 చెంచాలు, పంచదార పొడి, సోంపు, ఆనియన్ పౌడర్, ఆమ్‌చూర్ పౌడర్, మొక్కజొన్న పిండి, జీలకర్ర పొడి, కారం, గరంమసాలా, డ్రైజింజర్ పౌడర్, గార్లిక్ పౌండర్, మిరియాల పొడి..ఇవన్నీ అర చెంచా చొప్పున, పసుపు పావు చెంచా,రుచికి సరిపోయేంత ఉప్పు సిద్ధంగా ఉంచుకోవాలి. ఇక చేయడం ఎలాగంటే ఒక పాత్రలో ధనియాల పొడి, జీలకర్ర పొడి, కారం, గరంమసాలా, పసుపు వేసి కలపాలి. అందులో.. డ్రై.జింజర్ పౌడర్, గార్లిక్ పౌడర్, ఆనియన్ పౌడర్, ఆమ్‌చూర్ పౌడర్, మిరియాల పొడి, పంచదార పొడి, ఉప్పు, మొక్కజొన్న పిండి వేసి మళ్లీ కలపాలి. అన్నీ బాగా కలిశాయనుకున్నాక. తడి లేని, గాలి చొరబడని సీసాలో భద్రం చేయాలి. ఈ కొలతల ప్రకారం మరింత కూడా చేసుకోవచ్చు. కానీ మరీ ఎక్కువ పరిమాణంలో చేసి నిలవుంచితే రుచి తగ్గుతుంది. అందువల్ల మితంగా కలపడమే మంచిది. □

# నలబై దాటాక పొట్ట పెరుగుతోందా ?



అప్పటిదాకా నాజూగ్గా, సన్నజాజి తీగలా ఉన్న నడుము కొలతలు పిల్లలు పుట్టాక, వయసు పెరుగుతున్న కొద్దీ మారుపోతుంటాయి. పొట్ట పెరగడం, నడుం చుట్టూ కొవ్వు పేరుకుపోవడంతో అక్కడి చర్మం వేలాడినట్లుగా కనిపిస్తుంటుంది. ఇక మెనోపాజ్ తర్వాత చాలామంది మహిళల్లో ఈ మార్పు కనిపించడం చూస్తుంటాం. దీన్ని మహిళలు జీర్ణించుకోలేరు. తిరిగి పూర్వ స్థితికి రావడానికి ప్రత్యామ్నాయ మార్గాల కోసం అన్వేషిస్తుంటారు. అయితే అందం విషయం కాసేపు పక్కన పెడితే.. ఇలా పెరిగే పొట్ట ఇతర అనారోగ్యాలకూ దారి తీస్తుందంటున్నారు నిపుణులు. అందుకే నలబై దాటాక/మెనోపాజ్ దశలో చక్కటి పోషకాహారం తీసుకోవడం వల్ల పెరిగే పొట్టను తగ్గించు కోవచ్చంటున్నారు. అదెలాగో తెలుసుకుందాం..

**హార్మోన్ల ప్రభావమే ...** హార్మోన్ల ప్రభావం కారణంగా మన శరీరంలో వివిధ మార్పులు చోటుచేసుకుంటాయి. మెనోపాజ్ దశలో పొట్ట పెరగడానికీ ఇవే కారణమంటున్నారు నిపుణులు. ఈ దశలో ఈస్ట్రోజెన్ వంటి హార్మోన్లు తక్కువగా ఉత్పత్తవడం వల్లన వాటి స్థాయుల్లో సమతుల్యత లోపిస్తుంది. ఇది పొట్ట చుట్టూ, పొత్తి కడుపు దగ్గర కొవ్వులు పేరుకుపోయేందుకు ప్రేరేపిస్తుంది. కొంతమందిలో శరీర బరువు పెరగకపోయినా ఇలా పొట్ట పెరిగేసరికి అసౌకర్యానికి గురవుతుంటారు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే.. క్రమంగా బరువు పెరిగి శ్వాస సంబంధిత సమస్యలు, గుండె సమస్యలు, టైప్-2 మధుమేహం. వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. అందుకే ముందే జాగ్రత్త పడి. కొన్ని ఆహార పదార్థాల్ని మెనూలో చేర్చుకోవడం వల్ల ఫలితం ఉంటుందంటున్నారు.

**ఈ ఆహారంతో...**

- అవిసె గింజలు ఆరోగ్యానికే కాదు.. అధిక బరువు తగ్గించడానికీ దోహదం చేస్తాయి. వీటిలో ఉండే మోనోఅన్‌శ్చాచురేటెడ్ కొవ్వులే ఇందుకు కారణం. ఇవి శరీరంలో అధిక నీరు చేరకుండా చేయడంతోపాటు ఈస్ట్రోజెన్ స్థాయుల్నీ క్రమబద్ధీకరిస్తాయి.
- మన శరీరంలో విడుదలయ్యే కార్టిసాల్ హార్మోన్ ఒత్తిడికి కారణమవుతుంది. ఇదీ పొట్టభాగంలో కొవ్వు పేరుకుపోయేందుకు కారణమవుతుంది. కాబట్టి ఈ హార్మోన్ స్థాయుల్ని తగ్గించడంలో దాల్చిన చెక్క సమర్థంగా పని చేస్తుంది.
- సబ్జా గింజల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది పేగు కదలికల్ని ప్రేరేపించి వివిధ జీర్ణ సంబంధిత సమస్యల్ని దూరం చేస్తుంది. అంతేకాదు.. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు కరుగుతుందని పలు అధ్యయనాలు కూడా రుజువు చేశాయి.
- చెడు కొవ్వుల్ని కరిగించడంలో యాపిల్ సైడర్ వెనిగర్ సమర్థంగా పనిచేస్తుంది. పైగా ఇందులో క్యాలరీలు కూడా తక్కువే! కాబట్టి పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వునుకరిగించాలంటే ఇది చక్కటి ప్రత్యామ్నాయం అంటున్నారు నిపుణులు. ఈ ఫలితం పొందాలంటే. గ్లాసు నీటిలో టేబుల్‌స్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ వేసుకొని పరగడుపున తీసుకోవాలి.
- . పప్పులు, కాయధాన్యాల్లో ఫోలికామ్లం, మెగ్నీషియం, పొటాసియం, విటమిన్ 'బి', ఫైబర్, ప్రొటీన్..వంటి పోషకాలుంటయి. ఇవి పొట్ట చుట్టూ పేరుకున్న కొవ్వుల్ని కరిగించడానికి దోహదం చేస్తాయి.
- . ఆకుకూరల్లో మెగ్నీషియం పుష్కలంగా లభిస్తుంది. ఇది ఒత్తిడి, ఆందోళన, యాంగ్జైటీ వంటి మానసిక సమస్యల్ని తగ్గించడంలో దోహదపడుతుంది. అంటే పరోక్షంగా శరీరంలో పేరుకున్న చెడు కొవ్వులు, పొట్టనూ తగ్గిస్తుందన్నమాట.
- . మెనోపాజ్ దశలో తలెత్తే దుష్ప్రభావాలే మహిళల్లో వివిధ మానసిక సమస్యలకు కారణమవుతుంటాయి. వీటిని దూరం చేసుకోవాలంటే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే చేపలు, సీ-ఫుడ్, వాల్‌నట్స్‌ని డైట్‌లో చేర్చుకోవాలని చెబుతోంది ఓ అధ్యయనం !

ఇక వీటితో పాటు బరువులెత్తడం, నడక, పరుగు, ఈత, సైక్లింగ్..వంటి వ్యాయామాలు కూడా నలబై దాటిక పొట్టను తగ్గించడంలో సహకరిస్తాయంటూన్నరు నిపుణులు. అయితే ఈ నియమాలు పాటిస్తున్నా ఫలితం లేకపోతే, ఇతర సమస్యలేవైనా ఎదురైతే..ఆలస్యం చేయకుండా వైద్యుల్ని సంప్రదించడం ఉత్తమం అంటున్నారు. □

# పవిత్రమైన రోజు

హిందూ ధార్మిక పంచాంగంలో అత్యంత పవిత్రమైన ఏకాదశులలో శయన ఏకాదశి (ఆషాఢ శుక్ల ఏకాదశి) విశిష్ట స్థానం కలిగి ఉంది. ఈ ఏకాదశికి ఇతర పేర్లు కూడా ఉన్నాయి పద్మ ఏకాదశి, దేవశయనీ ఏకాదశి, హరి శయన ఏకాదశి, ఆషాఢ ఏకాదశి. ఈ రోజు నుండి శ్రీ మహా విష్ణువు నాలుగు నెలలు యోగ నిద్రలోకి ప్రవేశిస్తాడన్న విశ్వాసం ఉంది. ఈ కాలాన్ని చాతుర్మాస్యం అని పిలుస్తారు. చాతుర్మాస్యం అంటే నాలుగు నెలల ఆధ్యాత్మిక నియమాల కాలం. ఇది శయన ఏకాదశి నుంచి ప్రారంభమై ప్రబోధినీ ఏకాదశి వరకు సాగుతుంది. ఈ సమయంలో సాధువులు ఏకస్థాన వాసంలో ఉంటూ ధ్యానం, జపం, వేదపఠనం, ఉపవాసం, మౌనవ్రతం వంటి కఠిన నియమాలను పాటిస్తారు. మాంసాహారం, ఉల్లిపాయ వంటివి వర్జించటం, రాత్రి భోజనం మానటం వంటి నియమాలు ఈ కాలంలో అనుసరిస్తారు. ప్రజలకు ధర్మబోధ చేస్తూ సత్సంగాలను నిర్వహిస్తారు. ఇది ఇంద్రియ నిగ్రహానికి, మానసిక స్థిరత్వానికి, భక్తిలో లోతుకు మార్గం. కార్తీక మాసంలో దీపారాధన, పుణ్యస్నానాలతో చాతుర్మాస్యం ముగుస్తుంది. ఈ దినం నుండి కార్తీక శుద్ధ ఏకాదశి వరకు భగవంతుడు శేషతలపై క్షీరసాగరంలో నిద్రిస్తాడు. భక్తులు ఉపవాసంతో, జాగరణతో, శ్రీహరి సేవలో నిమగ్నమవుతారు. శాస్త్రప్రకారం ఈ రోజు ఉపవాసం, దానధర్మాలు, భగవన్నామ స్మరణలు చేయడం వల్ల పాపక్షయమవుతుంది, పుణ్యఫలాలు లభిస్తాయి. పురాణాల ప్రకారం, దేవతలు ఈ నాలుగు నెలలపాటు దేవుడి నిద్రను గౌరవిస్తూ, అతని సేవలో ఉండాలని భక్తులకు ఉపదేశించారు. గృహస్థులు ఈ చాతుర్మాస్యంలో కొన్ని నియమాలను పాటిస్తూ, భక్తి మార్గాన్ని అనుసరించడం సంప్రదాయం. శయన ఏకాదశి నాటి ఉపవాసం వల్ల శరీర శుద్ధి, మనస్సు స్థిరత, ఆధ్యాత్మిక చైతన్యం ఏర్పడుతాయి. ఇది శ్రద్ధతో జరిపిన ఒకే ఒక్క ఏకాదశి అయినా, ఎన్నో ఏకాదశులకు సమానంగా ఫలితాన్నిస్తుంది అని స్కంద పురాణంలో చెప్పబడింది. శయన ఏకాదశి భగవంతుడి నిద్రలో మన భక్తిని సమర్పించుకునే పవిత్ర దినం. విశ్రాంతిలోని ఆధ్యాత్మిక జాగృతి – జీవన మార్గాన్ని ధర్మసంపన్నంగా మలచుకునే

-సి.హెచ్.ప్రతాప్

ఆధ్యాత్మికం

# పిల్లలకు నత్తి ఎందుకు వస్తుంది..



**ప్రపంచంలోని ఆరుశాతం** పిల్లలూ, ఒక్క శాతం పెద్దల్లోనూ నత్తి ఉంటుందట. మాట్లాడేటప్పుడు మెదడు అనవసరమైన మాతృతకి గురికావడమే ఇందుకు కారణమని వైద్యులు ఎప్పటి నుంచో చెబుతూ వస్తున్నారు. అయినా మెదడులో ఏ భాగంలో ఈ సమస్య ఏర్పడుతుందో పసిగట్టలేకపోయారు. తాజాగా ఆ భాగమేదో కనిపెట్టారు ఫిన్‌లాండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ తుర్కు శాస్త్రవేత్తలు. మన మెదడులో ఆవేశాలని అదుపు చేసేందుకు 'అమిగ్దలా' అని, కదలికల్ని నియంత్రించేందుకు 'పుటేమన్' అనీ, మనకొచ్చే భిన్న సాచారాల్ని విశ్లేషించేందుకు 'క్లాస్ట్రమ్' అనీ మూడు విభాగాలుంటాయి. ఆ మూడింటినీ కలిపే న్యూరాన్‌ల విథభాగం కూడా ఒకటుందట. ఆ భాగంలోని మెదడు కణాల్లో ఏర్పడే చిన్నపాటి అంతరాయమే నత్తికి కారణమని తాజాగా కనిపెట్టారు శాస్త్రవేత్తలు. వేలాది బ్రెయిన్ స్కానర్‌లని 'ఎఐ'తో విశ్వేలషించడం ద్వారా దీన్ని సాధించారట. ఈ భాగాన్ని గుర్తించడం వల్ల అక్కడ చిన్నపాటి విద్యుత్తు ప్రేరణలు (స్టిమ్యులేషన్) ఇవ్వడం ద్వారా నత్తి సమస్యని అధిగమించొచ్చని చెబుతున్నారు. ఆ దిశగా చికిత్సా విధానాలనీ రూపొందిస్తున్నారు. □

# 'సోలో బాయ్' విడుదలకు సిద్ధం

సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బిగ్ బాస్ ఫేమ్ గౌతమ్ కృష్ణ హీరోగా రమ్య పసుపులేటి, శ్వేత అవస్తి హీరోయిన్స్‌గా నవీన్ కుమార్ దర్శకత్వంలో సతీష్ నిర్మాతగా జులై 4వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సోలో బాయ్. త్రిలోక్ సుద్దు ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా చేయగా ప్రవీణ్ పూడి ఎడిటింగ్ చేశారు. సోలో బాయ్ సినిమా విడుదలకు సిద్ధమవుతున్న ఈ తరుణంలో చిత్ర నిర్మాత సతీష్ మీడియా వారితో ఇంటర్వ్యూలో పాల్గొని మీడియావారు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం జరిగింది. **సోలో బాయ్ చిత్ర ప్రస్థానం ఎలా మొదలైంది?**




సోలో బాయ్ చిత్ర హీరో గౌతమ్ కృష్ణ నాకు చాలా మంచి స్నేహితుడు. అతను ఈ సినిమా లైన్ చెప్పినప్పుడు మధ్యతరగతి కుటుంబంలోని 17 సంవత్సరాల నుండి సెటిల్ అవ్వడానికి పడే కష్టం తాలూకా పాయింట్ నాకు చాలా బాగా నచ్చింది. **ప్రొడక్షన్ విషయంలో మీరు తీసుకున్న జాగ్రత్తలు ఏంటి?** అనవసరమైన ఖర్చులు ఎక్కడ పెట్టకుండా ప్రతి విషయంలో జాగ్రత్తపడి ఖర్చు పెట్టాము. చిత్రానికి పనిచేసిన యంగ్ టీం అంతా తక్కువ రెమ్యూనరేషన్ తీసుకుంటూ సినిమాకు బాగా సపోర్ట్ చేశారు. **ప్రస్తుత సినిమాలపై, బయట మార్కెట్ పై మీ ఉద్దేశం ఏంటి?** గతంలో బట్టల రామకృష్ణ బయోపిక్ సినిమా తీసినప్పుడు ఒక ఎక్స్పరిమెంట్ లాగా చేశాము. అది మాకు వర్కౌట్ అయింది. ఇప్పుడు ఆ సమయంలో నేర్చుకున్న వాటిని బేస్ చేసుకుని తగ్గ జాగ్రత్తలు తీసుకుంటూ సోలో బాయ్ సినిమా చేశాము. **సినిమా రన్ టైమ్ ఎం? ఎన్ని థియేటర్లలో విడుదల కానుంది?** ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకునేప్పటికీ రెండు గంటల పది నిమిషాలు ఫైనల్ అవుట్ పుట్ వచ్చింది. గౌతమ్ కృష్ణ బిగ్బాస్ ఫేమ్ **సినిమాకు ఎంతవరకు ప్లస్ అవుతుంది?** గౌతమ్ ఈ సినిమా ప్రమోషన్లలో 100 మంచి సపోర్ట్ ఇస్తున్నారు. బిగ్ బాస్ రెండు సీజన్లో ఉండటం వల్ల అతని ఫేమ్ ఈ సినిమాకు మరింత తోడ్పడు తుంది అనుకుంటున్నాను.

# 'హరి హర వీరమల్లు' ట్రైలర్ లాంచ్

పవన్ కళ్యాణ్ చారిత్రక యోధుడిగా కనువిందు చేయనున్న చిత్రం హరి హర వీరమల్లు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ.దయాకర్ రావు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం.జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. జూలై 24న విడుదల కానున్న హరి హర వీరమల్లు సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలకు విశేష స్పందన లభించింది. తాజాగా విడుదలైన ట్రైలర్‌తో అంచనాలు రెట్టింపు అయ్యాయి. జూలై3 (గురువారం) హైదరాబాద్‌లోని విమల్ థియేటర్‌లో హరి హర వీరమల్లు ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. అలాగే అభిమానుల కోసం దేశవ్యాప్తంగా పలు థియేటర్లలో ట్రైలర్‌ను ప్రదర్శించారు. భారీ సంఖ్యలో అభిమానులు తరలి రావడంతో థియేటర్లన్నీ కళకళలాడాయి. హరి హర వీరమల్లు ట్రైలర్‌ను మూడు నిమిషాల నిడివితో రూపొందించారు. ట్రైలర్‌లో ప్రతి ఫ్రేమ్ అద్భుతంగా ఉంది. పవన్ కళ్యాణ్ మునుపెన్నడూ చూడని విధంగా సరికొత్తగా కనిపిస్తున్నారు. ఢిల్లీ సుల్తానుల నుండి సనాతన ధర్మాన్ని రక్షి ంచడానికి నడుం బిగించిన యోధుడు, మొఘల్ శక్తిని ధిక్కరించిన వీరుడు వీరమల్లుగా పవన్ కళ్యాణ్ కనిపించిన తీరు కట్టిపడేసింది. మొఘల్ సామ్రాజ్యంలో అత్యంత అపఖ్యాతి పాలైన పాలకులలో ఒకరైన ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్ భయంకరంగా కనిపిస్తున్నారు. కోహినూర్ వజ్రం కోసం పోరాటం, మొఘలులతో వీరమల్లు తలపడటం వంటి సన్నివేశాలతో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. గంభీరమైన రూపాన్ని కనబరుస్తూ, సనాతన ధర్మం పట్ల మక్కువను వ్యక్తపరుస్తూ.. భయమనేది ఎరుగని వీరుడు వీరమల్లుగా పవన్ కళ్యాణ్ కనిపించిన తీరు నభూతో నభవిష్యత్. వీరమల్లు పాత్ర కోసం తనని తాను మలచుకున్న తీరు అమోఘం. యాక్షన్ సన్నివేశాల్లో పవన్ కళ్యాణ్ మరింతగా ఆకట్టుకున్నారు. తన అద్భుతమైన అభినయం, ఆహార్యంతో వీరమల్లు పాత్రకు ప్రాణం పోశారు. ట్రైలర్‌లోని ఆంధి వచ్చేసింది అనే డైలాగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పవన్ కళ్యాణ్ స్ఫూర్తి దాయక



రాజకీయ ప్రయాణాన్నిఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ చెప్పిన మాటను గుర్తు చేసేలా ఉన్న ఈ డైలాగ్.. అభిమానుల రోమాలు నిక్కబొడిచేలా చేస్తోంది. అందరూ నేను రావాలని దేవుడిని ప్రార్థిస్తారు.. కానీ మీరు మాత్రం నేను రాకూడదని కోరుకొంటున్నారు అనే మరో డైలాగ్ కూడా పవన్ కళ్యాణ్ ప్రస్తుత ఇమేజ్ కి తగ్గట్టుగా అభిమానులు మెచ్చేలా ఉంది.




# 25న 'ఫెంటాస్టిక్ ఫోర్:ఫస్ట్ స్టెప్స్' రిలీజ్

రీడ్ రిచర్డ్స్ (మిస్టర్ ఫెంటాస్టిక్) పాత్రలో పెడ్రోపాస్కల్ ఫెంటాస్టిక్ ఫోర్ నాయకుడు, రీడ్ రిచర్డ్స్ తన శరీరాన్ని తిరిగి ఆకృతి చేయడానికి తన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాడు. కానీ ఈ వెర్షన్ ఒక కొత్త మలుపును పరిచయం చేస్తుంది: రీడ్ రబ్బరు లాగా ఉండడమే కాకుండా, అతను స్థలాన్ని కూడా తారుమారు చేస్తాడు, దాదాపు అపరిమిత స్థితిస్థాపకతను అనుమతిస్తాడు. అతని మానవాతీత తెలివితేటలతో కలిపి, అతను యొక్క అత్యంత బలీయమైన శాస్త్రీయ మనస్సులలో ఒకరిగా మిగిలిపోయాడు. అతని సాగతీత క్వాంటం షిమ్మర్‌తో చిత్రీకరించబడింది. సూ స్టార్మ్ (ఇన్విజిబుల్ ఉమెన్)గా వెనెస్సా కిర్బీ తరచుగా తక్కువ అంచనా వేయబడిన సూ స్టార్మ్ జట్టు యొక్క వ్యూహాత్మక మరియు భావోద్వేగ మిళితమైన వ్యక్తిగా ఉద్భవిస్తుంది. ఆమె తనను మరియు ఇతరులను అదృశ్యంగా మార్చుకోగలదు, కానీ ఆమె నిజమైన బలం క్షి పణుల నుండి ఇంటర్ డైమెన్షనల్ శక్తి వరకు దాడులను నిరోధించేంత శక్తివంతమైన సైయోనిక్ శక్తి క్షేత్రాలను ఉత్పత్తి చేయడంలో ఉంది.




# బెస్ట్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ మూవీ 'తమ్ముడు'

సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ తమ్ముడు. నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమ్ముడు సినిమా ఈ నెల 4న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్‌ను ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో తెలిపారు ప్రొడ్యూసర్ దిల్ రాజు. శ్రీరామ్ వేణు మా సంస్థలో ఆర్య నుంచి వర్క్ చేస్తున్నాడు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా, అసోసియేట్ డైరెక్టర్‌గా, స్క్రిప్ట్ రైటర్‌గా మాతోనే ట్రావెల్ చేస్తున్నాడు. శ్రీరామ్ వేణు మా దగ్గరనే ఉన్నాడంటే అందుకు మా మధ్య ఉన్న రిలేషన్, వేవ్ లెంగ్త్ కారణం. ఇండస్ట్రీలో డబ్బుతోనే పనులు జరుగుతుంటాయి. నాది భిన్నమైన పద్ధతి. నేను వేవ్ లెంగ్త్ కలిసిన వాళ్లతోనే జర్నీ చేస్తుంటాను. అనిల్ రావిపూడి, శ్రీకాంత్ అడ్డాల, హరీశ్ శంకర్, వంశీ పైడిపల్లి, దశరథ్..ఇలా డైరెక్టర్స్ మా సంస్థలో వర్క్ చేసి హిట్ చిత్రాలు ఇచ్చారు. శ్రీరామ్ వేణు మా సంస్థలోనే ట్రావెల్ అవుతున్నాడంటే అతనికి భారీగా డబ్బు ఇవ్వడం వల్ల కాదు. మాతో ఆయనకు ఒక కంఫర్ట్ ఉంటుంది. అనిల్ రావిపూడితో నాకొక బాండింగ్ ఉంది. ఆ బాండింగ్ లో ఒక కంఫర్ట్ ఉంటుంది. ఈ డైరెక్టర్స్ టాలెంట్ నాకు తెలుసు. కాబట్టి కథ టైమ్ లో, ఎడిటింగ్ టేబుల్ దగ్గర నాకు అనిపించినవి అడుగుతా. నేను క్వశ్చన్ అడిగితే ఎందుకు అడిగాడు అని ఆలోచిస్తారు. అంతే గానీ వారి పనిలో ఇంటర్ ఫియర్ కాను. తమ్ముడు మూవీ మొదటి 20 నిమిషాల తర్వాత మిగిలిన కథంతా ఒక్కరోజులో జరుగుతుంది. ఐదారు యాక్షన్ ఎపిసోడ్స్ ఉంటాయి. వాటిలో రెండు యాక్షన్ ఎపిసోడ్స్ వైలెంట్‌గా ఉన్నాయని ఎ సర్టిఫికెట్ ఇస్తామని సెన్సార్ వాళ్లు చెప్పారు. ఆ రెండు ఎపిసోడ్స్ తీసేస్తే యు బై ఎ ఇస్తామని చెప్పారు. ఈ సినిమాను థియేటర్ ఎక్స్‌పీరియన్స్ కోసమే చేశాం కాబట్టి ఆ ఫైట్ సీక్వెన్సులు తీసేయకుండా ఎ సర్టిఫికెట్ కు అంగీకరించాం. ఇది సంక్రాంతికి వస్తున్నాం లాంటి ఎంటర్ టైనర్ అయితే ఫ్యామిలీ ఆడియెన్స్ అందరూ రండి అని చెబుతాం. తమ్ముడు మూవీ యాక్షన్ ఓరియెంటెడ్ కంటెంట్ ఉన్న మూవీ. థియేటర్స్‌కు వచ్చిన వాళ్లకైనా సంతృప్తి పరచాలి కదా అని ఎ సర్టిఫికెట్ తీసుకున్నాం. ఈ చిత్రాన్ని 150 రోజులు చిత్రీకరించారు. 80 పర్సెంట్ మూవీ అడవిలో ఉంటుంది. విజువల్స్, సౌండింగ్ హై క్వాలిటీతో ఉంటూ థియేటర్‌లో ఎంజాయ్ చేసేలా రూపొందించారు దర్శకుడు శ్రీరామ్ వేణు. పైరసీ అరికట్టేందుకు ఇండస్ట్రీ నుంచి గట్టి చర్యలు తీసుకుంటున్నాం. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో సపోర్ట్ చేస్తోంది.




# 'అఖండ 2'లో భజరంగీ భాయీజాన్ బాలనటి

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ అఖండ 2: తాండవం కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. ఈ హైఆక్టేన్ సీక్వెల్ కథ, స్కేల్, నిర్మాణం, సాంకేతిక నైపుణ్యం.. ప్రతి అంశంలో అఖండను మించి ఉంటుదని హామీ ఇస్తోంది. ప్రతిష్టాత్మకమైన 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట అత్యంత భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎం. తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు. మేకర్స్ జననిగా హర్షాలీ మల్హోత్రా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. సల్మాన్ ఖాన్ బజరంగీ భాయిజాన్‌లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా కనిపించిన హర్షాలీ మల్హోత్రా అఖండ 2తో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. ఆమె సాంప్రదాయ చీరలో అందమైన చిరునవ్వుతో అద్భుతంగా కనిపిస్తుంది. ఈ చిత్ర టీజర్‌కు నేషనల్ వైడ్‌గా ట్రెమెండస్ రెస్పాన్స్ వచ్చింది. టీజర్‌లో బాలకృష్ణ మునుపెన్నడూ చూడని అవతార్‌లో కనిపించారు. టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తున్నారు. ఆది పినిశెట్టి పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. సి రాంప్రసాద్ డీవోపీగా పని చేస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. ఎఎస్‌ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్. అఖండ 2 దసరా కానుకగా సెప్టెంబర్ 25న భారీ స్థాయిలో పాన్‌ఇండియా రిలీజ్ కానుంది. నటీనటులు: గాడ్‌ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సంయుక్త, ఆది పినిశెట్టి, హర్షాలి మల్హోత్రా.



# 'మార్గన్' సక్సెస్ మీట్


విజయ్ ఆంటోని నటిస్తూ, నిర్మించిన మార్గన్ చిత్రానికి లియో జాన్ పాల్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంతో తన మేనల్లుడు అయిన అజయ్ ధీషన్‌ను విజయ్ ఆంటోని తెరకు పరిచయం చేశారు. ఈ సినిమాను విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ నిర్మించగా, సర్వాంత్ రామ్ క్రియేషన్స్ బానర్‌పై జె.రామాంజనేయులు సగర్వంగా సమర్పిం చారు. ఈ సినిమాను జూన్ 27న సురేష్ బాబు తెలుగులో రిలీజ్ చేశారు. రిలీజ్ అయిన ఈ చిత్రానికి మంచి రెస్పాన్స్ దక్కింది. ఈ క్రమంలో చిత్రయూనిట్ థాంక్యూ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో.. విజయ్ ఆంటోని మాట్లాడుతూ, మార్గన్ సినిమాను సురేష్ బాబు, రామాంజనేయులు చాలా గ్రాండ్‌గా తెలుగులో రిలీజ్ చేశారు. ఇకపై నా సినిమాల్ని తెలుగులో రిలీజ్ చేస్తానని సురేష్ బాబు అన్నారు. నాకు ఇంత మంచి మూవీని ఇచ్చిన లియో జాన్ పాల్‌కు థాంక్స్. అజయ్‌ను ఇంత బాగా లాంచ్ చేసినందుకు నాకు చాలా సంతోషంగా అనిపించింది. తెలుగు, తమిళంలో అజయ్‌కు మంచి పేరు వచ్చింది. అజయ్ ఇకపై ఇలానే మంచి కంటెంట్ చిత్రాల్ని చేస్తూ ఆడియెన్స్ నుంచి ప్రేమను సంపాదిస్తూనే ఉండాలి. బిచ్చగాడు 2, రోమియో చిత్రాలకు అజయ్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా కూడా పని చేశారు. అజయ్‌తో కలిసి నేను ఇక స్ట్రెయిట్ తెలుగు



సినిమాల్ని నిర్మిస్తాను. తమిళంలో ప్రస్తుతం ఏడు చిత్రాల్ని చేస్తున్నాను. అందులో తెలుగు డబ్బింగ్ కోసం మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటాను. త్వరలోనే భద్రకాళి రానుంది. అదొక పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్. మార్గన్‌ను ఇంత పెద్ద సక్సెస్ చేసిన తెలుగు ఆడియెన్స్‌కు థాంక్స్ అని అన్నారు. అజయ్ ధీషన్ మాట్లాడుతూ, మార్గన్ సినిమాకు తెలుగులో ఇంత సక్సెస్ వస్తుందని అనుకోలేదు. ఇది తమిళ చిత్రం అయినా కూడా తెలుగు ఆడియెన్స్ పెద్ద విజయాన్ని అందించారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన విజయ్ ఆంటోనీకి, ఫాతిమా విజయ్ ఆంటోనికి థాంక్స్. నాకు సపోర్ట్ చేసిన లియో జాన్ పాల్‌కి థాంక్స్. మా మూవీని తెలుగు లో ఇంతబాగా రిలీజ్‌చేసిన సురేష్, రామాజనేయులు కి థాంక్స్ అని అన్నారు. భాష్య శ్రీ మాట్లా డుతూ, మార్గన్ మూవీని ఫస్ట్ నుంచి లాస్ట్ వరకు కూడా ఆడియెన్స్ అలా సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా ఫీల్ అయ్యారు. ఈ చిత్రానికి నేను మాటలు, పాటలు రాశాను. నా మీద నమ్మకంతో నాకు ఈ అవకాశం ఇచ్చిన విజయ్ ఆంటోనికి థాంక్స్ అని అన్నారు.

# నా మాటల్ని అపార్థం చేసుకోవద్దు: నిర్మాత శిరీష్ రెడ్డి

తెలుగు సినీ ప్రేక్షకులకు, మెగా అభిమానులకు నమస్కారం. మా ఎస్వీసీ సంస్థకు, రామ్ చరణ్‌కి, చిరంజీవికి ఎంతో అవినాభావ సంబం ధం ఉంది. చరణ్‌కి నాకు మంచి అనుబంధం ఉంది. నేను అభిమానించే హీరోల్లో రామ్ చరణ్‌ఒకరు. ఆయన్ని అవమానపరచడం గాని, కించపరచడం గాని నా జన్మలో ఎప్పుడూ చేయను. నేను ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన గురించి చిన్న మాట దొర్లినా అది నా తప్పే. అది జరిగిందని అభిమానులు అనుకుంటున్నారు కాబట్టి నిజంగానే క్షమాపణలు చెబుతున్నాను. చరణ్ గారికి కూడా క్షమాపణలు చెబుతున్నాను. చరణ్‌తో నాకు ఉన్నటువంటి రిలేషన్‌షిప్‌ను పాడుచేసుకోదల్చుకోలేదు. ఈరోజు జనం మాట్లాడుకుంటున్న మాటలు, బయట ట్రోలింగ్, అభిమానుల బాధలు నేను అర్థం చేసుకోగలను. ఎందుకంటే ఒక హీరోని అలా అన్నప్పుడు ఎవరూ భరించలేరు. నేను అన్న ఇంటెన్షన్ అది కాదు. మాకున్న రిలేషన్‌షిప్ క్లోజ్‌నెస్‌లో నేను మాట దొర్లాను తప్పా ఆయన్ని అవమానపరచడానికి కాదు. మెగా హీరోలందరి తోనూ మాకు మంచి అనుబంధం ఉంది. వరుణ్ తేజ్‌తో ఫిదా చేశాం. సాయితేజ్‌తో రెండు సినిమాలు చేశాం. చరణ్‌తో రెండు సినిమాలు చేశాం. చిరంజీవి దిల్‌రాజుతో, మాతో మాట్లాడుతూనే ఉంటారు. ఇంత మంచి అనుబంధం ఉన్నవారిని అవమానపరిచే అంత మూర్ఖుడిని కాదు. దయచేసి అభిమానులందరూ అర్థం చేసుకోవాలి. సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం చరణ్ ఒప్పుకోకపోతే ఆ సినిమా రిలీజ్ అయ్యేది కాదు. ఆయన మనసు గొప్పది కాబట్టి ఆ సినిమాను కూడా రిలీజ్ చేసుకోండి అని ఒక గొప్ప మనసుతో ఒప్పుకున్న వ్యక్తి చరణ్. ఆయన్ని ఎందుకు అవమాన పరుస్తాం. నా మాటల్ని అపార్థం చేసుకోవద్దని కోరుతున్నాను. ఫ్యాన్స్‌కి క్షమాపణలు చెబుతున్నాను. దయచేసి మా రిలేషన్‌ను పాడు చేయొద్దు. మళ్లీ నెక్స్ట్ ఒక ప్రాజెక్టు రెడీ అయింది. నెక్స్ట్ చరణ్‌తో సినిమా తీయబోతున్నాను. మా ఇద్దరి మధ్య ఎలాంటి అభిప్రాయ భేదాలు తీసుకురావద్దని అందర్నీ వేడుకుంటున్నాను. తెలుగు ప్రజలందరూ కూడా గమనించాలి. నాకు చరణ్‌తో మంచి రిలేషన్ ఉంది. ఆయన గురించి నేను ఎప్పుడూ తప్పుగా మాట్లాడను. నేను ఫస్ట్ ఇంటర్వ్యూ ఇచ్చాను కాబట్టి, నాకు తెలియకుండా ఏదైనా మాట దొర్లిందేమో. అది కూడా అర్థం చేసుకోవాలని అందరిని కోరుతున్నాను. థాంక్యూ వెరీ మచ్.



# నేడే విడుదల 'షోటైం'

అనిల్ సుంకర ప్రౌడ్లీ ప్రెజెంట్.. స్కై లైన్ మూవీస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కిషోర్ గరికిపాటి నిర్మాతగా మదన్ దక్షిణామూర్తి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం షో టైం. నవీన్ చంద్ర హీరోగా కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటిస్తున్న వినూత్నమైన థ్రిల్లర్ చిత్రం జూలై 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు రంగం సిద్ధమైంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర ప్రజెంట్ చేస్తున్నారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించారు. షో టైమ్ మూవీ జర్నీ ఎలా స్టార్ట్ అయింది అనే ప్రశ్నకు నవీన్ చంద్ర సమాధానం చెప్పారు. డైరెక్టర్ మదన్ స్టోరీ చెప్పినప్పుడు చాలా ఆసక్తికరంగా అనిపించింది. ఒక ఫ్యామిలీలో తక్కువ క్యారెక్టర్ల నడుమ సాగే ఈ కథలో ఎన్నో మలుపులు ఉన్నాయి. ప్రతీ అంశం ప్రేక్షకుడిని రంజింప చేస్తుంది అన్నారు. పోలీసు ఆఫీసర్ కామెడీనా? స్ట్రిక్ట్ ఆఫీసర్ అంటే క్యారెక్టర్ యాక్టర్ రాజా రవింద్ర మాట్లాడు.. ఇందులో చాలా మంచి పోలీసు క్యారెక్టర్ చేశాను అన్నారు. అయితే క్యారెక్టర్ చాలా సీరియస్‌గా ఉన్నా.. ప్రేక్షకులకు మాత్రం మంచి ఎంటర్ టైన్ మెంట్ ఇస్తుందన్నారు. ఆఫీసర్ లుక్ కోసం తీసుకున్న జాగ్రత్తలు గురించి మాట్లాడుతూ, పెద్దగా కష్టపడలేదు కానీ ఫిట్ నెస్ మేయింటైన్ చేసినట్లు చెప్పారు. ఇదే ప్రశ్నకు హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ, రాజా రవింద్రది ఒక విచిత్రమైన పర్సనాలిటీ అని ఆయన పాత్రలో ఇట్టే పరకాయ ప్రవేశం చేస్తారు. అందిరిలా మెథడ్ యాక్టింగ్ ఫాలో కాదు... అందరితో నవ్వుతూ.. నవ్విస్తూ.. సరదగా ఉంటాడు.. ఆయన షాట్ రెడీ అవగానే స్ట్రిక్ట్ గా మారిపోతాడు అని చెప్పారు. ఇలాంటి జోనర్స్ మలయాళంలో ఎక్కువగా వస్తాయి.. తెలుగులో వర్కౌట్ అవుతాయా? అంటే కచ్చితంగా ప్రేక్షకులు ఆదరిస్తారని డైరెక్టర్ మదన్ దక్షిణామూర్తి చెప్పారు. దృశ్యం సినిమాలా అనిపించింది.. ఇది కూడా ఫ్యామిలీని కాపాడే కథే కదా అనే ప్రశ్నకు.. డైరెక్టర్ సమాధానం చెబుతూ.. అంత పెద్ద సినిమాతో పోల్చడం సంతోషంగా ఉంది కానీ ఇది దృశ్యం సినిమాకు భిన్నంగా ఉంటుంది. ట్రైలర్ చూసి ఇదే సినిమా ఫిక్స్ అవకండి... సినిమా చాలా కొత్తగా, చాలా ఆసక్తిగా ఉంటుందన్నారు. షో టైమ్ అని టైటిల్ పెట్టడానికి కారణం ఏంటి? అని మీడియా ప్రశ్నకు.. ఈ సినిమా చూసిన తరువాత ఈ టైటిల్ కరెక్ట్ అని ప్రేక్షకులే అంటారు. ఇది కచ్చితంగా షో టైమ్ అని చెప్పారు. ఎక్కువగా థ్రిల్లర్ జోనర్లే ఎందుకు ఎంచుకుంటు న్నారు అని నవీన్ చంద్రను ప్రశ్నించగా.. ఒకే రకమైన సినిమాలు చేయాలని ఎవరికి ఉండదు.. కానీ ఇది సీరి యస్ ఇన్విస్టిగేషన్ సినిమా కాదు.. ఇందులో ప్రేక్షకు లను ఆకర్షించే అనేక అంశాలు ఉన్నాయి అని చెప్పారు. స్క్రిప్ట్ సెలెక్షన్స్ చాలా బాగుంటాయి కదా... ఏమైన జాగ్రత్తలు తీసుకుంటారా అంటే.. కచ్చితంగా మంచి స్క్రిప్ట్ ను ప్రేక్షకులకు అందించాలనే తపన ఉంటుంది అని హీరో నవీన్‌చంద్ర చెప్పారు. నరేష్ లాయర్‌గా చేశారు, రాజారవింద్ర పోలీసుగా చేశారు కదా.. వీరిద్దరి మధ్య కాంబినేషన్ సీన్స్ ఎలా ఉంటాయి అంటే.. వీరిద్దరి కాంబినేషన్ చాలా బాగుంటుంది. థియేటర్లో వీరి కాంబినేషన్ వచ్చినప్పుడు నవ్వులే నవ్వులు.. ఇంకో రెండురోజుల్లో ఆ మ్యాజిక్ చూస్తారు కదా అంటూ హీరో సమాధానమిచ్చారు. విడుదలైన ట్రయిలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రేక్షకుడిని థియేటర్లో కట్టిపడేసి, అన్ని వర్గాల ప్రేక్షకులను రంజింపజేసే అద్భుతమైన థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో పాటు కడుపుబ్బ నవ్వించే కామెడీ ఉందని తెలుస్తుంది.



04-07pg10exHMNWJQEBAKP.qxd:04-07pg10exHMNWJQEBAKP.qxd 1/1/02 7:58 AM Page 1









# టెస్ట్ క్రికెట్‌లో.. జెట్ స్పీడ్ హీరోలు

## డబుల్ సెంచరీలతో మెరిసిన బ్యాటర్స్

### త్రిబుల్ సెంచరీలతో సెహ్వాగ్

**న్యూఢిల్లీ:** టెస్ట్ క్రికెట్‌లో డబుల్ సెంచరీ కొట్టడం అనేది ఏ బ్యాట్స్‌మన్‌కైనా ఒక గొప్ప లక్షణం. అది కూడా అత్యంత వేగవంతంగా డబుల్ సెంచరీ చేయడం ప్లేయర్ల సత్తాపై ఆధారపడి ఉంటుంది. భారీ స్కోర్లు చేయడంలో, స్వేచ్ఛగా డబుల్ సెంచరీలు చేయడంలో నైపుణ్యం కలిగిన బ్యాటర్లు పలువురు ఉన్నారు. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్న వ్యక్తి న్యూజిలాండ్‌కు చెందిన నాథన్ ఆస్టల్. 2002లో 153 బంతుల్లో డబుల్ సెంచరీ చేశాడు. క్రైస్ట్‌చర్చ్ మైదానంలో వెలుగులోకి వచ్చిన అతని వీరోచిత ప్రదర్శనలు, ఆ పోటీలో ఆధిపత్యం చెలాయింప చేసింది. అలాగే ఇంగ్లీష్ శిబిరంలో బ్యాటింగ్‌లో దిట్ట అయిన బెన్ స్టోక్స్ మీడియం పేస్ బౌలర్‌గా కూడా పేరుగాంచాడు. టెస్ట్ మ్యాచ్లో ఇప్పటివరకు నమోదైన రెండవ వేగవంతమైన డబుల్ సెంచరీ సాధించిన ఆటగాడిగా గుర్తింపు పొందాడు. స్టోక్స్ తన డబుల్ సెంచరీని చేరుకోవడానికి తీసుకున్న 163 బంతుల్లోనే ఈ సెంచరీ వచ్చింది. బెన్ స్టోక్స్ 198 బంతుల్లో 258 పరుగులు చేసి ఆధిపత్యం చెలాయించాడు. అతను 30 ఫోర్లు బాదాడు, 11 సిక్సర్లు బాదాడు. టెస్ట్ క్రికెట్లో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీలు సాధించిన వారి జాబితాలో భారత్‌కు చెందిన వీరేంద్ర సెహ్వాగ్ ఒకరుగా ఉన్నాడు. సెహ్వాగ్ టెస్ట్ క్రికెట్‌లో ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా మూడు డబుల్ సెంచరీలు సాధించాడు. శ్రీలంకపై 168 బంతుల్లో డబుల్ సెంచరీ చేసిన అతను, ఆ తర్వాత లాహోర్లో పాకిస్థాన్‌పై 182 బంతుల్లో డబుల్ సెంచరీ చేశాడు. ఆ సందర్భంలో అతను మొత్తం 254 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. చివరకు కుడిచేతి వాటం బౌలర్ 2008లో దక్షిణాఫ్రికాపై 194 బంతుల్లో డబుల్ సెంచరీ చేశాడు. ఇక క్రికెట్ బంతిని నిజంగా స్మాష్ చేసే వ్యక్తి బ్రెండన్ మెకల్లమ్ ఒక లెజెండ్ అయ్యాడు. మెకల్లమ్ కేవలం 186 బంతుల్లోనే తన టెస్టు డబుల్ మైలు రాయిని చేరుకున్నాడు. అంతేకాకుండా ఈ మ్యాచ్‌లో 11 సిక్సర్లు సైతం కొట్టి అద్భుత ప్రదర్శన చేశాడు. కాగా యూనివర్స్ బాస్ క్రిస్టోఫర్ హెన్రీ గేల్ తన బ్యాటింగ్‌లో బిగ్ సిక్స్ కొట్టడం ద్వారా స్కోరును పరుగు పెట్టించాడు. ఈ ఎడమ చేతి వాటం బౌలర్స్ టెస్టు మ్యాచ్‌లో 98 సిక్సర్లు కొట్టాడు. తన కెరీర్‌లో పదో వంతు సిక్సర్లు కొట్టడానికి ఒకే ఇన్నింగ్స్ పట్టింది. ఆ సమయంలో శ్రీలంకపై క్రిస్ గేల్ 333 ట్రిపుల్ సెంచరీలు సాధించాడు. ఆ ఇన్నింగ్స్‌లో గిల్ కేవలం 221 బంతుల్లోనే తన ట్రిబుల్ సెంచరీ పూర్తి చేశాడు.

# టీమిండియా భారీ స్కోరు

## ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో 564 పరుగులతో పటిష్ట స్థితి

### 265 రన్స్‌తో గిల్ డబుల్, అర్ధ సెంచరీ

**న్యూఢిల్లీ:** బర్మింగ్‌హామ్ లో ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు భారీ స్కోరు సాధించింది. గురువారం రాత్రి 8.30 గంటలకు టీ సమయానికి భారత్ 7 వికెట్లు కోల్పోయి 564 పరుగులతో కొనసాగుతోంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుతమైన డబుల్ సెంచరీ, అర్ధ సెంచరీతో చెలరేగడంతో టీమిండియా పటిష్ఠ స్థితిలో నిలిచింది. యువ ఆటగాడు గిల్ కు కెరీర్ లో ఇదే తొలి డబుల్ సెంచరీ. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో రెండో రోజు ఆట లంచ్ అనంతర సెషన్ లో భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 7 వికెట్ల నష్టానికి 564 పరుగులు చేసింది.టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు బౌలింగ్ ఎంచుకోగా, భారత బ్యాటర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. ముఖ్యంగా కెప్టెన్ శుభ్‌మన్




గిల్ ముందుండి జట్టును నడిపించాడు. ఓపికగా ఆడుతూ ఇంగ్లండ్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న గిల్, 380 బంతుల్లో 30 ఫోర్లు, 3 సిక్సర్లతో 265 పరుగులు చేసి అజేయంగా క్రీజులో ఉన్నాడు. అతనికి రవీంద్ర జడేజా (89), యశస్వి జైస్వాల్ (87), వాషింగ్టన్ సుందర్ (42) చక్కటి సహకారం అందించారు. ఆరంభంలో కేఎల్ రాహుల్ (2) వికెట్‌ను త్వరగానే కోల్పోయినా, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు బాధ్యతాయుతంగా ఆడారు. జైస్వాల్, జడేజా ఔటైన తర్వాత, గిల్, వాషింగ్టన్ సుందర్ (42)తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపిస్తున్నాడు. కానీ ఇదే సమయంలో జో రూట్ చేతిలో ఔటయ్యాడు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్ రెండు వికెట్లు పడగొట్టగా, బెన్ స్టోక్స్, షోయబ్ బషీర్, జోష్ టంగ్, బ్రైడన్ కార్స్, జో రూట్ తలో వికెట్ తీశారు. భారీ స్కోరు సాధించిన టీమిండియా ఈ మ్యాచ్‌పై పట్టు బిగించింది.



## వరల్డ్ మహిళా బాక్సింగ్ కప్ సెమీస్‌కు

# భారత్ బాక్సర్లు

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ కప్-2025లో భారత్ బాక్సర్లు బలమైన ఆరంభాన్ని ప్రదర్శించారు. కజకిస్తాన్‌లోని అస్తానాలోని బీలైన్ అరీనాలో పూజా రాణి,సంజు,మీనాక్షి తమతమ విభాగాల సెమీఫైనల్‌కు చేరుకోవడంతో ప్రపంచ బాక్సింగ్ కప్ సర్క్యూట్‌లో భారత్ బాక్సర్లు అద్భుతమైన అరంగేట్రం చేసి ఆకట్టుకున్నారు. మహిళల 48 కిలోల క్వార్టర్ ఫైనల్‌తో తొలి రోజు ప్రారంభమైంది. ఇక్కడ మినాక్షి చైనీస్ తైపీకి చెందిన యిజువాన్ గువోపై 5-0 తేడాతో ఆధిపత్య విజయం సాధించి బలమైన ప్రదర్శన ఇచ్చింది, తద్వారా ఈ ఈవెంట్‌లో ఆమెకు పతకం ఖాయమైంది. అంతకు ముందు జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా బాక్సర్ మడేలిన్ బోవెన్‌పై విజయం సాధించిన మినాక్షి కిది ప్రాథమిక రౌండ్ తర్వాత టోర్నమెంట్‌లో ఇది రెండవ బౌట్. ఆమె తర్వాత, అనుభవజ్ఞురాలైన రెండుసార్లు ఆసియా ఛాంపియన్ పూజా రాణి కూడా మహిళల 80 కిలోల విభాగంలో కజకిస్తాన్‌కు చెందిన గుల్సయా యెర్జాన్‌పై స్ప్లిట్ డెసిషన్ 4-1 విజయంతో ఆమెకు పతకాన్ని నిర్ధారించింది. సాయంత్రం సెషన్‌లో, సంజు 60 కిలోల విభాగంలో అమెరికన్ బాక్సర్ జజైరా గొంజాలెజ్‌పై 5-0 తేడాతో విజయం సాధించి ఫైనల్ ఫోర్‌లో తన స్థానాన్ని బుక్ చేసుకుంది. ఇక పురుషుల విభాగంలో బ్రెజిల్ ప్రపంచ కప్ కాంస్య పతక విజేత లైట్ వెయిట్ బాక్సర్ జదుమణి సింగ్ (50 కిలోలు) 2-3 తేడాతో ఫిలిప్పీన్స్ బాక్సర్ జే బ్రయాన్ బారికువాట్రో చేతిలో క్వార్టర్ ఫైనల్లో నిష్క్రమించాడు. మరోవైపు, మనీష్ రాథోడ్ (పురుషులు 50 కిలోలు), సనమ్చా చాను (మహిళలు 70 కిలోలు) ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో పోటీ నుండి నిష్క్రమించగా, ముస్కాన్ (75 కిలోలు) తన క్వార్టర్ ఫైనల్ బౌట్‌లో ఓడిపోయారు.

## వింబుల్డన్‌లో భారత్ లెజెండ్

# బోపన్న నిష్క్రమణ

### ముందంజలో శ్రీరామ్

**న్యూఢిల్లీ:** వింబుల్డన్‌లో రోహన్ బోపన్న అనూహ్యంగా ఓటమిపాలవ్వగా, శ్రీరామ్ బాలాజీ ముందంజలో ఉన్నాడు. వింబుల్డన్-2025 ప్రారంభ రౌండ్‌లో పురుషుల డబుల్స్ పోటీ నుండి భారత లెజెండరీ ఆటగాడు రోహన్ బోపన్న మరియు అతని భాగస్వామి సాండర్ గిల్లె నిష్క్రమించారు. అనుభవజ్ఞుడైన బోపన్న అలవోకగా గెలుస్తాడనుకుంటే తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. ఈ జోడీ ఒక గంటా నాలుగు నిమిషాల్లో మూడో సీడ్ జర్మన్ జంట కెవిన్ క్రావిట్జ్ మరియు టిమ్ పుయెట్జ్ చేతిలో 3-6, 4-6 తేడాతో పరాజయం పాలయ్యాడు. అయితే పురుషుల డబుల్స్‌లో శ్రీరామ్ బాలాజీ ముందంజ వేశాడు. గురువారం జరిగిన తొలి రౌండ్‌లో శ్రీరామ్ మిగెల్ రెయ్స్(మెక్సికో) ద్వయం అమెరికా జంటను చిత్తు చేసింది. ఆద్యంతం ఉత్కంఠగా సాగిన పోరులో లెర్నర్ థియెన్, అలెగ్జాండర్ కొవసెవిక్ ద్వయంపై 64, 64తో జయకేతనం ఎగురవేసింది. దాంతో, ఈ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో రెండో రౌండ్‌కు దూసుకెళ్లిన మూడో భారత ఆటగాడిగా నిలిచాడు శ్రీరామ్. లండన్ వేదికగా జరుగుతున్న వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో యుకీ బాంబ్రీ, రిత్విక్ బొల్లిపల్లి దూసుకెళ్లారు. ఇప్పుడు శ్రీరామ్ కూడా తొలి రౌండ్ దాటాడు. రెండో రౌండ్‌లో శ్రీరామ్ ద్వయం నాలుగో సీడ్‌తో తలపడనుంది. భారత డబుల్స్ స్టార్ యుకీ భాంబ్రీ మరియు అతని అమెరికన్ భాగస్వామి రాబర్ట్ గాల్లోవే, ఫ్రాన్స్‌కు చెందిన మాన్యుయెల్ గినార్డ్ మరియు మొనాకోకు చెందిన రొమైన్ ఆర్నియోడోలను వరుస సెట్లలో ఓడించి వింబుల్డన్ పురుషుల డబుల్స్ పోటీలో రెండవ రౌండ్‌కు చేరుకున్నారు. గంటా 49 నిమిషాల పాటు జరిగిన మొదటి రౌండ్ పోరులో, 16వ సీడ్ ఇండోఅమెరికన్ ద్వయం ఆర్నియోడో మరియు గినార్డ్‌ను 7-6(8), 6-4 తేడాతో ఓడించింది. గ్రాండ్‌స్లామ్‌కు సిద్ధమయ్యే క్రమంలో, మల్లోర్కా ఓపెన్‌లో రన్నరప్‌గా నిలిచిన తర్వాత వారు తమ ప్రదర్శనను మరింత పెంచుకున్నారు.




## కెనడా ఓపెన్ ఉత్కంఠ పోరులో

# శ్రీకాంత్ విజయం

### మహిళల సింగిల్స్‌లో శ్రీయాన్షి గెలుపు

**న్యూఢిల్లీ:** కెనడా ఓపెన్-2025లో ప్రియాంషు రజావత్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో భారత్ ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్ విజయం సాధించాడు. అలాగే మహిళల సింగిల్స్ విభాగంలో భారత్ యువ క్రీడాకారిణి వలిశెట్టి శ్రీయాన్షి గెలుపొందింది. కెనడా ఓపెన్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత ఆటగాడు కిదాంబి శ్రీకాంత్ తన స్వదేశీయుడు ప్రియాంషు రాజవత్‌పై మూడు గేమ్‌ల ఉత్కంఠభరితమైన విజయంతో పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌కు చేరుకున్నాడు. 2021 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ల రజత పతక విజేత, మేలో జరిగిన మలేషియా మాస్టర్స్‌లో రన్నరప్‌గా నిలిచిన శ్రీకాంత్, 53 నిమిషాల పాటు జరిగిన ఉత్కంఠభరితమైన ప్రారంభ రౌండ్ పోరులో 18-21, 21-19, 21-14 తేడాతో విజయం సాధించాడు. ఇంతకు ముందు రెండుసార్లు తలపడిన ఈ ఇద్దరు అకాడమీ సహచరుల మధ్య ఇది తీవ్రమైన పోరాటం. రాజవత్ రెండు సందర్భాలలోనూ విజయం సాధించాడు. అలాగే ఇద్దరు భారతీయ పురుషులు తలపడిన మరో పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో శంకర్ సుబ్రమణియన్ తొలి రౌండ్‌లో ఆయుష్ శెట్టిని ఓడించాడు. 23-21, 21-12 తేడాతో అద్భుతమైన విజయాన్ని సాధించాడు. మొదటి గేమ్ హోరాహోరీగా సాగింది, చివరికి సుబ్రమణియన్ 23-21తో ఆధిక్యంలో నిలిచాడు. ఇక మహిళల సింగిల్స్‌లో, యువ క్రీడాకారిణి వలిశెట్టి శ్రీయాన్షి 21-18, 22-20 తేడాతో ఉక్రెయిన్‌కు చెందిన ఏడో సీడ్ పోలినా భూరోవాను ఓడించింది. ఇరా శర్మ మరియు తాన్య హేమంత్ తమప్రారంభ రౌండ్ ప్రత్యర్థులను అధిగమించడంలో విఫలమవడంతో, మహిళల సింగిల్స్ రౌండ్ ఆఫ్ 16 డ్రాలో ఉన్న ఏకైక భారతీయురాలుగా శ్రీయాన్షి నిలిచింది. మరోవైపు, టాప్ సీడ్ మిక్స్‌డ్ డబుల్స్ ద్వయం తనీషా క్రాస్టో మరియు ధ్రువ్ కపిల వరుసగా రెండో మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించారు, స్పానిష్ జంట చేతిలో 15-21, 19ı21 తేడాతో వరుస గేమ్‌లలో ఓడిపోయారు.

# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిఇఒపై క్రిమినల్ కేసు

**ముంబై, జులై 3:** ముంబైలోని లీలావతి ఆసుపత్రి ట్రస్టీలు తనపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయడంతో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ శశిధర్ జగదీషన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్రిమినల్ కేసులో బలమైన ఆధారాలేవీ లేవని, పెండింగ్ చెల్లింపులపై ఒత్తిడి తప్పా మరేమీ కాదని జగదీషన్ తరపు న్యాయవాది కోర్టులో వాదించారు. జగదీషన్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ సుప్రీంకోర్టులో వాదనలు వినిపిస్తూ ఆసుపత్రి ట్రస్టీలు నమోదు చేయించిన ఎఫ్ఐఆర్‌కు బలమైన ఆధారాలు లేవని, ఆసుపత్రి నుంచి డబ్బు రికవరీ చేయడానికి బ్యాంకు ప్రయత్నిస్తున్నందునే ఎఫ్ఐఆర్ దాఖలు చేశారని వాదించారు. ఈ కేసును బాండే హైకోర్టులోని మూడు వేర్వేరు బెంచ్‌లు పలుమార్లు ప్రయత్నాలు చేసినప్పటికీ విచారించలేకపోయాయని ఆయన అన్నారు. కొద్దిసేపు వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్ కేసును శుక్రవారంకు వాయిదా వేశారు. దేశంలోని అతిపెద్ద ప్రైవేట్




బ్యాంకుల్లో ఒకటైన హెచ్‌డిఎఫ్‌సి చీఫ్‌పై ఇలా ఎఫ్ఐఆర్ నమోదు కావడానికి గల కచ్చితమైన కారణాలను ఇరువర్గాలు పంచుకోలేదు. అయితే కొన్ని సంస్థలు తెలిపిన వివరాలు కింది విధంగా ఉన్నాయి. ట్రస్ట్ పాలపై అనవసర నియంత్రణ కోసం జగదీషన్ మాజీ ట్రస్టీ చేత్ మెహతా నుంచి అనధికారికంగా రూ.2.05కోట్లు తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. హెచ్‌డిహెచ్‌సి బ్యాంకు సిఇఒగా ఆయన స్వచ్ఛంద సంస్థ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునానరని ట్రస్ట్ పేర్కొంది. లీలావతి ఆసుపత్రిలో జగదీషన్, తన కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యంఅందించారని తెలిపింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో ట్రస్ట్ డిపాజిట్ల కింద రూ.48కోట్లు ఉన్నాయని చెప్పింది.

# అమల్లోకి వస్తున్న ఇండియా-అమెరికా మినీ ట్రేడ్ డీల్

**వాషింగ్టన్, జులై 3:** భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు జోరుగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో రెండు దేశాల మధ్య మినీ ట్రేడ్ డీల్ (మధ్యంతర వాణిజ్య ఒప్పందం) కుదరనున్నట్లు తెలుస్తోంది. 48 గంటల్లో అది ఖరారు కావొచ్చని, ఆ దిశగా వాషింగ్టన్‌లో చర్చలు జరుగుతున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంలో వ్యవసాయం, ఆటోమొబైల్, ఇండస్ట్రియల్ గూడ్స్, లేబర్ ఇంటెన్సివ్ ప్రొడక్ట్‌ల పైనే దృష్టిపెట్టారు. ముఖ్యంగా వ్యవసాయం, డెయిరీ రంగాల విషయంలో ఇరుదేశాల మధ్య చిక్కుముడులు నెలకొన్నాయి. భారత్ పాల ఉత్పత్తుల మార్కెట్‌ను విదేశీ సంస్థల కోసం తెరిచేందుకు సిద్ధంగా లేదు. మరోవైపు అమెరికా కొన్నిరకాల ఇండస్ట్రియల్ గూడ్స్‌కు, ఆటోమొబైల్ రంగంలో రాయితీలు కోరుతోంది. విద్యుత్తు కార్లు, వైన్స్, పెట్రోకెమికల్స్, డెయిరీ, యాపిల్, నట్స్, జన్యుపరమైన మార్పులు చేసిన పంటల విషయంలో లబ్ధి కోసం పట్టుబడు



తోంది. ఇక, భారత్ నుంచి చేసుకొనే దిగుమతులపై ట్రంప్ యంత్రాంగం విధించిన 26 శాతం టారిఫ్‌లు జులై 9 వరకు అమల్లోకి రావు. ఇక బేస్‌లైన్ టారిఫ్ 10శాతం మాత్రం వర్తిస్తోంది. ఈ చర్చల సందర్భంగా భారత్ 26శాతం పన్నుపై రాయితీ కోరుతోంది. మరోవైపు.. వాణిజ్య ఒప్పందంపై కీలక ప్రకటన జులై 8 కంటే ముందే వెలువడవచ్చని నిన్న వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ చర్చలకు నాయకత్వం వహిస్తున్న వాణిజ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ వాషింగ్టన్‌లో ఉండి తుదివిడత సంప్రదింపులు మొదలుపెట్టారు. ఇప్పటికే ట్రంప్ విధించిన టారిఫ్‌ల సస్పెన్షన్ జులై 9వ తేదీ వరకు మాత్రమే అమల్లో ఉంటుంది. ఎందుకంటే ఈ డెడ్‌లైన్‌ను మరోసారి పొడిగించే ఉద్దేశం తనకు లేదని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు. అతిత్వరలోనే టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మినీ ట్రేడ్ డీల్ జరగొచ్చని తెలుస్తోంది.

# పతంజలికి ఢిల్లీ హైకోర్టు వార్నింగ్



**న్యూఢిల్లీ, జులై 3:** డాబర్ చ్యవన్‌ప్రాశ్‌ను లక్ష్యంగా చేసుకొని పతంజలి ఆయుర్వేద్ జారీ చేసిన ప్రకటనలను వెంటనే నిలిపి వేయాలని ఢిల్లీ హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు జస్టిస్ మణి పుష్కర్ణ ఆదేశాలిచ్చారు. అంతకుముందు.. తమ ప్రముఖ ఉత్పత్తులను అవమానిస్తూ పతంజలి వాణిజ్య ప్రకటనలు జారీ చేస్తోందని డాబర్ సంస్థ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన న్యాయమూర్తి తాజాగా ఈ ఆదేశాలు జారీ చేశారు. ఆయుర్వేద గ్రంథాల్లో చెప్పినట్లు కేవలం తాము మాత్రమే చ్యవన్‌ప్రాశ్‌ను తయారుచేస్తామని పతంజలి తమ ప్రకటనలో చెబుతోంది. ఇతర సంస్థలు సరైన పరిజ్ఞానంతో ఉత్పత్తులు చేయడం లేదని వెల్లడించింది. దీంతో డాబర్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈవాణిజ్య ప్రకటనలను నిలిపి వేయడంతో పాటు.. తమపేరుకు భంగం కలిగించినందుకు రూ.2కోట్ల మేరకు నష్టపరిహారం ఇప్పించాలని కోరింది. తమ ఉత్పత్తే సరైందని పతంజలి వాణిజ్య ప్రకటనల్లో తప్పుగా క్లెయిమ్ చేస్తోందని ఆరోపించింది. ఈ అంశంపై న్యాయస్థానం జులై14న తదుపరి విచారణను చేపట్టనుంది. గతంలో కరోనా వైద్యం విషయంలో పతంజలి తప్పుడుప్రచారం చేసినప్పుడు సుప్రీంకోర్టు ఆసంస్థపైచర్యలు తీసు కొన్న విషయంతెలిసిందే. నాడు ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ ఆ సంస్థపై న్యాయ పోరాటం చేసింది.

# రూ.4250 కోట్లకు మీషో ఐపిఒ

**ముంబై, జులై 3:** ఇ-కామర్స్ కంపెనీ మీషో ఐపిఒకు వస్తోంది. సెబి వద్ద తన డిఆర్‌హెచ్‌పి దరఖాస్తులను అత్యంత గోప్యంగా దాఖలు చేసింది. సాఫ్ట్‌బ్యాంక్ అధీనంలోని ఈ సంస్థ 497.30 మిలియన్ డాలర్లు అంటే భారతీయ కరెన్సీలో 4250 కోట్ల విలువైన నిధులు సమీకరించేందుకు నిర్ణయించింది. ప్రస్తుత సంస్థలో ఉన్న ఇన్వెస్టర్లుకూడా తమ వాటాలను విక్రయించుకునే అవకాశం ఉంది. మీషో సెబి అనుమతులతో సెప్టెంబరు లేదా అక్టోబరులో మార్కెట్లకు రావచ్చని తేలింది. అమెరికా, భారత్‌లోని వాటాదారుల ఆమోదం తర్వాత లిస్టింగ్ కూడా పూర్తవుతుంది. మీషో తమ వాటాదారుల తాజా ఆమోదంకూడా పొందామని, మూలధన వనరుల సమీకరణకు ఐపిఒకు వస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. గతనెలలోనే నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్సీఎల్టీ) కంపెనీ కేంద్ర కార్యాలయాన్ని డెలావేర్‌నుంచి భారత్‌కు మార్చేందుకు అనుమతించింది. దీనితో మీషో ఇపుడు యుఎస్ సంస్థ నుంచి వేరుపడి భారత సంస్థగా కొనసాగుతుంది. అలాగే కార్పొరేట్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు చెపుతోంది. భారత్‌లో తన ఉనికిని మరింత పటిష్టంచేసుకునే దిశగా ఈ ఐపిఒ వస్తోంది. కస్టమర్లు, విక్రేతలు, సృష్టికర్తలు, వాల్మో భాగస్వాములు ఇప్పటికే ఇక్కడ ఉన్నారు. ఈరీలొకేషన్ కారణంగా కంపెనీ 288 మిలియన్ డాలర్లుపన్నులరూపంలో చెల్లించాల్సి వస్తోంది. మీషోకు అనేకపెట్టుబడిసంస్థలున్నాయి. ప్రోసస్; ఎలివేషన్ క్యాపిటల్, వెస్ట్‌బ్రిడ్జి క్యాపిటల్; సాఫ్ట్‌బ్యాంకు, పీక్ 15 భాగస్వాములుగా ఉన్నారన్నది తెలిసిందే. 2024లో కంపెనీ నష్టాలు 53 కోట్లకు తగ్గాయి. రాబడులు కూడా 33 శాతంపెరిగి 7615 కోట్లకు చేరాయి. స్థూల వాణిజ్య విలువలు 2025లో 6.2 బిలియన్ డాలర్లకు చేరాయి. దీనితో మీషో ఇపుడు భారత్‌లోనే విలువలపరంగా మూడో అతిపెద్ద ఇ-కామర్స్ సంస్థగా నిలిచింది.




# చివరి క్షణంలో అమ్మకాల జోరు.. నష్టాల్లో సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, జులై 3:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. భారత్ అమెరికా మధ్య మినీట్రేడ్ డీల్ మరికొన్ని గంటల్లో కుదరొచ్చన్న వార్తల నేపథ్యంలో లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. లాభాల స్వీకరణతో వరుసగా రెండోరోజూ నష్టాల్లో ముగిశాయి. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఉదయం 83,540.74 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,409.69) లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. మధ్యాహ్నం వరకు లాభాల్లోనే కొనసాగాయి. ఇంట్రాడేలో83,850.09 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీలు.. తర్వాత అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి 170.22 పాయింట్ల నష్టంతో 83,239.47 వద్ద ముగిసింది. నిఫ్టీ 48.10 పాయింట్ల నష్టంతో 25,405.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.31గా ఉంది. కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, ట్రెంట్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. మారుతీ సుజుకీ, ఇన్ఫోసిస్, ఎన్టీపీసీ, ఏషియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.71 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3,356 డాలర్ల వద్ద ట్రేడయింది.




# వాణిజ్యం

## భారత్ ఆర్థికవృద్ధి 6.7%

### సిఐఐ కొత్త అధ్యక్షుడు రాజీవ్‌మెమాని

**న్యూఢిల్లీ, జులై 3:** భారత్ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.4 నుంచి 6.7శాతం వరకూ నమోదుకావచ్చని భారత వాణిజ్య మండలి (సిఐఐ) ప్రకటించింది. భౌగోళిక ఉద్రిక్తతలు ఎదురవుతున్నా, ఇతర సమస్యలు సవాళ్లు ఉన్నప్పటికీ ఆర్థికవృద్ధి ఆగడం మాత్రం ఉండదని సిఐఐ అధ్యక్షుడు రాజీవ్‌మెమాని గురువారం వెల్లడించారు. సిఐఐ అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి మీడియా సమావేశంలో ప్రసంగించిన మెమాని భారత్ ఆర్థికవృద్ధికి అన్ని సంకేతాలున్నాయన్నారు. మంచి రుతుపవనాలు, నగదు లభ్యంత అందుబాటులోకి రావడం,ఆర్బీఐ సిఆర్ఆర్ కోతలు, వడ్డీరేట్ల తగ్గింపులు వంటి దేశ ఆర్థికవృద్ధికి దోహదం చేస్తాయని ప్రకటించారు. గతనెలలోనే ఆర్బీఐ నగదునిల్వల నిష్పత్తిని 100 బేసిస్ పాయింట్లకు తగ్గించింది. దీనితో బ్యాంకింగ్ వ్యవస్థలోకి 2.5 లక్షల కోట్లు



అందుబాటులోకి వచ్చాయి. ఫలితంగా విభిన్న ఉత్పత్తిరంగాలకు రుణపరపతి సులువుగా అందే అవకాశం లభించింది. బెంచ్‌మార్క్ వడ్డీరేట్లు కూడా 50 బేసిస్ పాయింట్లు తగ్గించి 5.5శాతానికి చేర్చింది. ఈ కారణాలవల్లనే సిఐఐ 6.4 నుంచి 6.7శాతం వరకూ భారత ఆర్థికవ్యవస్థ వృద్ధిచెందే అవకాశం ఉందని రాజీవ్‌మెమాని అన్నారు. బయటినుంచి వచ్చే సవాళ్లు ఎక్కువగానే ఉన్నాయని, అయినప్పటికీ కూడా దేశీయంగా ఆర్థిక పటిష్టతకు అన్ని వనరులున్నట్లు మెమానీ చెప్పారు. భౌగోళిక అనిశ్చితితో బయటిప్రాంత రిస్కులు ఉన్నప్పటికీ దేశీయంగా డిమాండ్ మరింతగా ఉండటంతో అనివార్యంగా వృద్ధి పెరుగుతుందన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.